ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 42 సంచిక : 10 అభివృద్ధి మాసపత్రిక ఆగష్టు 2014 రూ. 20

ప్రత్యేక సంచిక


**కేంద్రబడ్జెట్ 2014-15 వ్యూహాత్మక పునరేకీకరణ**
అషిమా గోయల్

**ఆర్థిక సుస్థిరతకు ఆశావహ దృక్పథం**
చరణ్‌సింగ్ & శారదా షింపి

**మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో లక్ష్యాలు, ప్రాధాన్యాలపై దృష్టి**
రవీంద్ర ధొలాకియా

**రైల్వే బడ్జెట్ 2014 వాస్తవికత దిశగా ...**
ఎస్. శ్రీరామన్

ప్రత్యేక వ్యాసం
**యమునా నది ప్రక్షాళన**
**సవాళ్ళు - ప్రతిచర్యలు**
దీపశిఖ శర్మ


## కేంద్ర బడ్జెట్
## 2014-2015




యోజన పాఠకులకు
67వ
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

ISSN : 0971-8729

సంపుటి : 42 సంచిక : 10

ఆగస్టు 2014

# యోజన

చీఫ్ ఎడిటర్ : రాజేష్ కె.ఝా
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. ధోపే
e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. ఆర్థిక సుస్థిరతకై ఆశావహ దృక్పథం — 5
చరణ్‌సింగ్, శారద షింపీ
2. కేంద్ర బడ్జెట్ 2014-15 : వ్యూహాత్మక పునరేకీకరణ — 8
అషిమా గోయల్
3. యమునా నది ప్రక్షాళన సవాళ్లు - ప్రతిచర్యలు — 10
దీపశిఖ శర్మ
4. మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో లక్ష్యాలు, ప్రాధాన్యాలపై దృష్టి — 13
రవీంద్ర ధొలాకియ
5. బడ్జెట్‌లో వ్యవస్థాపన - ఇంధన రంగాల సమీక్ష — 16
డా. హిరణ్మయిరాయ్, డా. అనీల్ కుమార్
6. వనరుల సమీకరణ: కేంద్ర బడ్జెట్ 2014-15 — 18
రోహిత్ జ్యోతిష్, పూజ రంగ ప్రసాద్
7. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ - 2014లోని స్థూల ఆర్థికాంశాలు — 20
లేఖా చక్రవర్తి
8. ఆర్థికలోటు-ధోరణులు, సమస్యలు — 22
డాక్టర్ అమియకుమార్ మహోపాత్ర,
9. పేదరికం-పోషకాహార లోపాల నిర్వహణ - పరిష్కార మార్గాలు — 26
ఆశాకపూర్ మెహతా, సంజయ్ ప్రతాప్
10. యూఐడీ ప్రాజెక్ట్: సాక్ష్యం అవసరమా? - రీతికా ఖేరా — 29
11. కేంద్ర బడ్జెట్ 2014-15 : వాస్తవాలు, గణాంకాలు, పరిశీలనలు — 32
సోనా మిత్రా
12. విశ్వ వీక్షణం - యోజన సంపాదకవర్గం — 36
13. విజ్ఞాన విపంచి - ప్రాతూరి పోతయ్య శర్మ — 38
14. తాజా వార్షిక బడ్జెట్ : ఒక సమగ్రరూపం — 43
పత్రికా సమాచార కార్యాలయం, భారత ప్రభుత్వం, హైదరాబాద్
15. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం - రైల్వే బడ్జెట్ — 47
పత్రికా సమాచార కార్యాలయం, భారత ప్రభుత్వం, హైదరాబాద్
16. రైల్వే బడ్జెట్ 2014 వాస్తవికత దిశగా — 49
ఎస్. శ్రీరామన్
17. అధికరణ - 370 - కె. ప్రతాప్‌రెడ్డి — 54
18. అస్పృశ్యతపై పోరాడిన 'నారాయణగురు' — 58
డా. మంతెన సూర్యనారాయణ రాజు
19. పిల్లలకు తల్లి పాలే అమృతం - బొల్లం తిరుపతి — 60
20. మీకు తెలుసా? యోజన సంపాదకవర్గం — 63
21. బయోడీజిల్ - ప్రపంచ భవిష్య ఇంధనం — 64
కె. కమల్‌దాస్
22. బ్రిక్స్ బ్యాంకు : నూతన అభివృద్ధి బ్యాంకు — 65
వేదగిరి విజయకుమార్,
23. హాజియా మార్జియా - కార్గిల్ నుంచి ఓ రాజకీయ ప్రేరణ — 67
చరఖా ఫీచర్స్
24. మలేరియా నిర్మూలన డా. రోనాల్డ్ రాస్ నిర్విరామ పరిశోధన — 68
గుమ్మడి లక్ష్మీనారాయణ
25. చట్ట సభలలో మహిళ ప్రాతినిధ్యం - ఒక పరిశీలన — 70
అజ్మేరా శంకర్
26. భూతాపం - మానవాళి భవిష్యత్తు - కొల్లు శ్రీనివాస్ — 73

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డర్డు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు), 10-2-1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్,

మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు


# యోజన

చీఫ్ ఎడిటర్ డెస్క్

## కొనసాగింపులు - మార్పులు

ఏదేశంలోనైనా ఆర్థిక నిర్వహణను ఆదేశపు యథార్థరాజకీయ పరిస్థితి నుండి విడదీసి చూడలేము. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం కేంద్రంలో మే నెలలో అధికారం స్వీకరించిన నాటి నుండి చేస్తున్న ప్రకటనలనుచూడాల్సి ఉంటుంది. వర్తమాన ఆర్థిక సంవత్సరం (2014-15)వార్షిక బడ్జెట్‌ను నూతన ప్రభుత్వపు మొదటి పెద్ద విధాన ప్రకటన పత్రంగా చూడవచ్చు. ఉత్తుంగతరంగంలా ఎగసిన భారతీయత మద్దతుతో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం కేవలం 45 రోజులలోనే ఈ బడ్జెట్‌ను సమర్పించాల్సి వచ్చింది. దేశం నలుమూలల నుండి వివిధ వర్గాల నుండి కమ్ముకొస్తున్న అసంఖ్యాక డిమాండ్ల నేపథ్యంలో ఇది ఖచ్చితంగా అసమానమైన చర్యే. అంతేకాదు గత మూడు దశాబ్దాలలో మొదటిసారి ఒక పార్టీ స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి వచ్చింది. సంకీర్ణ రాజకీయాల అవరోధాలు తొలగి ప్రభుత్వం బహుముఖ మద్దతును పొందింది. దీనితో అనేక విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వానికి వీలైంది. అయినప్పటికీ, మన దేశం వంటి బహుళ సంక్లిష్టతలు కలిగిన దేశాలలో కోట్లాది ప్రజల జీవితాలను ప్రభావితం చేసే ప్రాధాన్య అంశాలపై సమగ్ర అధ్యయనం లేకుండా తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం అంతసులభంకాదు. కేంద్రబడ్జెట్ 2014-15 చేసింది ఖచ్చితంగా ఇదే! విధాన నిర్ణయాల్లో మార్పును స్పష్టంగా ప్రస్తావిస్తూ గతం నుండి సంక్రమించిన కార్యక్రమాల కొనసాగింపును ప్రకటించింది.

అభివృద్ధి గమనాన్ని కొనసాగిస్తూనే ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడం ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు. గత రెండు ఆర్థిక సంవత్సరాలలో స్థూలదేశీయోత్పత్తి 4.5శాతం, 4.7శాతాలకు తగ్గింది. ఈ మందగమనం ప్రధానంగా ఉత్పత్తి రంగం, నిర్మాణ రంగం, గనుల తవ్వకాలు, రవాణా రంగాలలో ప్రస్ఫుటంగా కనిపించింది. వృద్ధిరేటులోని ఈ క్షీణత అదనపు మూలధన ఉత్పత్తి నిష్పత్తిలో(incremental capital outpurt ratio- ICOR) ప్రతిఫలించింది. ఈ ఐసిఓఆర్ నిష్పత్తి 2009-11 నాటి 4.1శాతం నుండి గత రెండు సంవత్సరాలలో గణనీయంగా పెరిగింది. ఇది ప్రధానంగా సామర్థ్యాన్ని సమగ్రంగా వినియోగించుకలేక పోవడంవల్ల జరిగింది. కనుకనే నూతన ప్రభుత్వానికి పెట్టుబడులను వేగవంతం చేసి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ఒక ప్రధాన కర్తవ్యమైంది. ప్రభుత్వ వ్యయంలో భారీ ఎత్తున కూడికలు, తీసివేతలపై చర్చకొనసాగుతుండగానే ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం, నేరుగా విదేశీ పెట్టుబడులు వంటి అనేక సంస్థాగత మార్పుల ద్వారా ప్రోత్సాహక చర్యలను చేపట్టింది. నూతన బడ్జెట్‌లో పెట్టుబడులను ప్రోత్సహించడానికీ వాటిని సంస్థాగతంగా నిర్వహించడానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. తాత్కాలిక పన్ను రుణాలను వందకోట్ల రూపాయల నుండి 25 కోట్లకు తగ్గించడం, నిర్ణయాలను వేగంగా తీసుకోవడం రక్షణ బీమా రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, మొదలైన చర్యలను ఇందుకోసం చేపట్టారు.




అభివృద్ధి ప్రేరక లక్ష్యాలు ఆర్థిక స్థిరత్వ సాధనలమధ్య దోబూచులాటకొనసాగుతున్నది. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడంలోనే అసలు రహస్యం దాగుంది. పన్ను పరిధిని పెంచడం, రాయితీలను తగ్గించడం ద్వారా ఆర్థిక లోటును నియంత్రించడానికి ఈ బడ్జెట్ యత్నించింది. వర్తమాన ఆర్థిక సం. కి ఆర్థిక లోటు నియంత్రణ లక్ష్యాన్ని స్థూలదేశీయోత్పత్తిలో 4.1శాతంస్థాయిలోనే నిలిపి, వచ్చే ఆర్థిక సం.కి (2015-16) ఈ లోటు 3.6శాతానికి, ఆ తర్వాతి సం.కి అంటే 2016-17 కి మూడు శాతానికి తగ్గగలదని అంచనావేశారు. అదే సమయంలో స్థూల దేశీయోత్పత్తిలో స్థూలపన్ను వసూళ్ళ ఆదాయం 2013-14 నాటి 10.2 శాతం నుండి 2016-17 నాటికి 11.2 శాతానికి పెరగగలదని అంచనా. పన్ను ఆదాయాన్ని పెంచడంలో పన్నురేట్లను పెంచడం ద్వారా కాక మరిన్ని నూతన అంశాలను పన్నుల జాబితాలో చేర్చడంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తారు. దీనికోసం పన్ను వసూళ్ళను మరింత పరిపుష్టంచేసి సేవపన్నులను పెంచుతారు. దీనికోసం సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారు. వీటితోపాటు రాయితీల మొత్తాన్ని స్థూలదేశీయోత్పతిలో రెండుశాతానికి మించకుండానూ అనర్హులైన వారికి రాయితీలు వృధాకాకుండాను చూస్తారు.

ఏమైనప్పటికీ ఈ అంకెల గారడీలకు అతీతంగా ధరల పెరుగుదల, ఉపాధి అవకాశాలు, ఆరోగ్యం, విద్య, రోడ్లు, విద్యుత్, సుహృద్భావపూరిత సామాజిక వాతావరణం సమాజంలోని అన్ని వర్గాలకు సమానమైన ఆర్థికఅవకాశాలు వంటివి ప్రథమ ప్రాధామ్యాలు. సామాన్యమానవుని దైనందిన జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసే అంశాలు. ఏ ప్రభుత్వవిధానమైనా విజయవంతం కావాలంటే ఈప్రాధాన్యాలపై దృష్టి అనివార్యం. ఉత్పాదకత పెంపు, మరిన్ని ఉపాధి అవకాశాల కల్పన, మానవ సామర్థ్యాన్ని పెంచటం వంటి క్రియాశీలక అంశాలు లేకుండా సమ్మిళిత వృద్ధి సాధ్యంకాదు.

# ఆర్థిక సుస్థిరతకై ఆశావహ దృక్పథం

**నేపథ్యం:**

కేంద్ర వార్షిక బడ్జెట్ 2014 ఎన్నో ప్రతికూలతలు పలు ఆర్థిక సవాళ్ల మధ్య ప్రవేశ పెట్టబడింది. ఇక నేపథ్యం విషయానికి వస్తే కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టే నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక పుంజీకరణ స్థిరంగా కొనసాగకపోవడంతో పాటు, పలు ఫైనాన్షియల్ మార్కెట్లు అస్థిరత్వంలో కూరుకుపోయాయి. యూరోపియన్ కార్పొరేషన్ బ్యాంక్ రుణాత్మక వడ్డీ రేట్లు ప్రకటిస్తే, అమెరికా ఇంకా పొదుపు చర్యలను ప్రకటనలు చేయనేలేదు. అలాగే వర్ధమాన దేశాల్లో వృద్ధి రేటు మందగమనంలో ఉండగా, బ్రిక్స్ దేశాల వృద్ధిరేటు సైతం స్థిరమైన సరళిని ప్రదర్శించలేని పరిస్థితి నెలకొంది. ఇక ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల్ని కుప్పకూల్చిన ఆర్థిక మాంద్యం నేపథ్యాన్ని తట్టుకొని నిలబడ్డ దేశాల్లో భారత్ కూడా ఒకటి. కానీ వృద్ధి మాత్రం గడచిన 2012-13, 2013-14 ఆర్థిక సంవత్సరాల్లో 5శాతం కన్నా తక్కువగా నమోదయ్యింది. ఈ తగ్గుముఖం పట్టిన ధోరణి దాదాపు అన్ని ఆర్థిక వ్యవస్థలను ఆవరించింది. వాటిలో ప్రధానమైనవి వ్యవసాయం, పారిశ్రామిక రంగంతో పాటు సేవా రంగాలు ఉన్నాయి. వృద్ధి రేటు మందగమనంతో పాటు, ద్రవ్యోల్బణం సైతం గరిష్ఠ స్థాయికి చేరుకున్నది. ఇక సగటు ద్రవ్యోల్బణాన్ని కొలిచే టోకు ధరల సూచీ సైతం 2013-14 ఆర్థిక సంవత్సరంలో ఆరు శాతానికి పడిపోయింది. ఇది ఇప్పటికి సానుకూల రేటు కన్నా అధికంగానే ఉంది. అలాగే అధిక ఆహార ద్రవ్యోల్బణం సైతం ఒక సవాలుగా నిలిచింది. అయితే ప్రభుత్వం తీసుకున్న క్రమబద్ధీకరణ చర్యల్లో ప్రధానంగా బంగారం దిగుమతులను తగ్గించేందుకు చర్యలకు ఉపక్రమించడంతో పాటు 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూపాయి విలువ పతనంతో ఒక్కసారిగా ఎగుమతులను పెంచేందుకు చర్యలు తీసుకున్నారు. ఫలితంగా కరెంటు ఖాతా లోటు 2012-13లో జీడీపీలో 4.7 శాతం పునరుద్ధరణ కాగా 2013-14లో 1.7 శాతం అయ్యింది.

**ఆర్థిక సూచికలు**


కేంద్ర బడ్జెట్ 2014-15 ద్వారా నూతన ప్రభుత్వం ఎన్డీఏ ఎంచుకున్న మౌలిక విధానాలేమిటో స్పష్టమయ్యాయి. చిన్న ప్రభుత్వానికి పూర్తి స్థాయి పరిపాలనే మౌలికాంశంగా కనిపించింది. అయితే, పైన పేర్కొన్న నేపథ్యం దరిమిలా జూలై 2014లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో లోటు కనిపించిందే కానీ పెద్ద ఎత్తున రుణాల గురించి ప్రస్తావించలేదు. అయితే బడ్జెట్‌లో రానున్న 3, 4 ఏళ్లలో 7 నుంచి 8శాతం వృద్ధి రేటు లక్ష్యంగా నిర్దేశించుకుంది. అలాగే కరెంటు ఖాతా లోటును కూడా తగ్గించుకునేలా లక్ష్యాలు నిర్దేశించుకున్నారు. అలాగే ఆర్థిక లోటుతో పాటు ద్రవ్యోల్బణాన్ని తగ్గించుకునే చర్యలను బడ్జెట్ లక్ష్యాలుగా పేర్కొన్నారు. ఆర్థిక స్థిరీకరణ ప్రణాళికలో భాగంగా 2015-16 నాటికి ఆర్థిక లోటును 3.6 శాతం తగ్గించుకోవాలని నిర్దేశించుకోగా 2016-17 నాటికి 3శాతానికి తగ్గించుకోవాలనేది లక్ష్యం.

**పట్టిక: 1 జీడీపీలో లోటు శాతం**

| సంవత్సరం | ఆర్‌డి | జిఎఫ్‌డి | పిడి |
|---|---|---|---|
| 1980-81 | 1.4 | 5.7 | 3.9 |
| 1990-91 | 3.3 | 7.8 | 4.1 |
| 2000-01 | 4.1 | 5.7 | 0.9 |
| 2010-11 | 3.3 | 4.9 | 1.8 |
| 2012-13 | 3.6 | 4.9 | 1.8 |
| 2013-14(ఆర్ఇ) | 3.3 | 4.6 | 1.3 |
| 2014-15 (బిఇ) | 3.0 | 4.1 | 0.8 |

**ఆధారం: ఆర్‌బీఐ మరియు కేంద్ర బడ్జెట్**

Figure 1: Current Account Deficit (Percentage of GDP)




**డా. చరణ్‌సింగ్,** ఆర్.బి.ఐ. చైర్ ప్రొఫెసర్, ఐ.ఐ.ఎం, బెంగుళూరు. e-mail : charansingh@iimb.crnet.in

**శారద షింపీ,** పరిశోధక సహాయకురాలు, ఐ.ఐ.ఎం. బెంగుళూరు. e-mail : shardash@iimb.crnet.in

ఆర్థిక రంగ మందగమనం వల్ల దాని ప్రభావం పన్నుల వసూళ్లపై పడింది. 2013-14 ఆర్థిక సంవత్సరపు రెవెన్యూ వసూళ్లు ఇంకా రాబట్టాల్సి ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ వసూళ్లలో పెరుగుదల కనిపించే అవకాశం ఉంది. ఇక ఖర్చు విషయంలో రక్షణ రంగంపై స్థిరంగా ఉన్నప్పటికీ వడ్డీ చెల్లింపుల విషయంలో క్రమంగా తగ్గుముఖంపట్టాయి. ఇక సబ్సిడీల విషయంలో ఆహార సబ్సిడీలే ప్రధానంగా ఉన్నాయి.

**పట్టిక 2: ఎంపిక చేసిన ఆర్థిక సూచీలు జీడీపీ శాతంలో**

| సంవత్సరం | టాక్స్‌రిసిప్ట్ | వడ్డీపేమెంట్ | సబ్సిడీ | డిఫెన్స్ |
|---|---|---|---|---|
| 1980 -81 | 9.1 | 1.8 | 1.4 | 2.5 |
| 1990-91 | 10.1 | 3.8 | 2.1 | 2.7 |
| 2000-01 | 9.0 | 4.7 | 1.3 | 2.3 |
| 2010-11 | 10.3 | 3.1 | 2.3 | 2.0 |
| 2012-13 | 10.6 | 3.3 | 2.0 | 1.8 |
| 2013-14(ఆర్ఇ) | 10.2 | 3.3 | 2.0 | 1.8 |
| 2014-15 (బిఇ) | 10.4 | 3.1 | 2.6 | 1.8 |

**పట్టిక 3: రాయితీలు**

| వివరాలు | 2012-13 | 2013-14(ఆర్ఇ) | 2014-15(బిఇ) |
|---|---|---|---|
| మేజర్ రాయితీ | 247493 | 245452 | 251397 |
| ఫర్టిలైజర్స్ రాయితీ | 65613 | 67972 | 72970 |
| ఆహార రాయితీ | 85000 | 92000 | 115000 |
| పెట్రోలియం రాయితీ | 96880 | 85480 | 63427 |
| వడ్డీ రాయితీ | 7270 | 8175 | 8313 |
| ఇతర రాయితీ | 2316 | 1890 | 947 |
| మొత్తం రాయితీలు | 257079 | 255516 | 260658 |

సేకరణ : ఆర్‌బిఐ & యూనియన్ బడ్జెట్

కేంద్ర వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, మౌలిక రంగాల్లో అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ అలాగే వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలను సృష్టించే చర్యలు , అన్ని రంగాల్లో ఆర్థిక వృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.

దేశంలో ఎక్కువ శాతం ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగం ఇతర ఆధారిత రంగాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడంతో పాటు ఇతర రంగాలతో పోటీ పడేలా ముందుకు సాగేందుకు బడ్జెట్‌లో చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం వ్యవసాయ కార్యక్రమాలకు ప్రత్యేకంగా కిసాన్ టెలివిజన్, గిడ్డంగుల మౌలిక సదుపాయాల నిధి, ధరల స్థిరీకరణ నిధి, కిసాన్ వికాస పత్రం, అలాగే నాబార్డ్ ద్వారా దీర్ఘకాలిక గ్రామీణ రుణనిధి పథకాలను ప్రవేశపెట్టారు. ఫలితంగా దేశంలో రెండవ హరిత విప్లవానికి నాంది పలికేందుకు బడ్జెట్ ఆశలు కల్పించింది. అలాగే అధిక మొత్తంలో ఉత్పాదకత సాధించడం ద్వారా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం కలిపించింది.

ఇక ఆర్థిక వృద్ధికి దోహదపడే మరో రంగం నిర్మాణ రంగం. గృహనిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాలు ఉపాధి కల్పనలో ప్రధాన పాత్ర వహించడంతో పాటు ఇతర రంగాల అభివృద్ధిలో కీలక భూమిక వహిస్తున్నాయి. అందుకే ప్రస్తుత బడ్జెట్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వాటిలో ప్రధానంగా రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లను ఏర్పాటు చేశారు. మౌలిక రంగానికి చెందిన ప్రాజెక్టులు సాధారణంగా దీర్ఘకాలికంగా కొనసాగుతాయి. అలాగే వాటికి నిరంతరాయంగా నిధులు అందాల్సిన అవసరం ఉంది. మౌలిక రంగానికి ఆర్థిక దన్నుతో పాటు, అంతర్జాతీయ స్థాయి నిధులు సమకూర్చుకునే సదుపాయం కలుగుతుంది.

దేశం ఎదుర్కొంటున్న సవాళ్లలో ప్రధానమైంది గృహనిర్మాణం. 2012 నాటికి పట్టణాల్లో 1.9 కోట్ల యూనిట్లు మాత్రమే ఉన్నాయి. అయితే ప్రస్తుత బడ్జెట్‌లో నేషనల్ హౌసింగ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. దీని ప్రధాన ఉద్దేశ్యం గృహనిర్మాణ పట్టణ పేదల అభివృద్ధి మంత్రిత్వ శాఖకు ప్రత్యేక నిధులు కేటాయించడం. తద్వారా తక్కువ ఖర్చుతో కనీస సదుపాయాలతో పెద్ద ఎత్తున గృహాలు నిర్మించే మిషన్‌ను ప్రారంభించారు.

ఆర్థిక వ్యవస్థ పురోగమించేందుకు కావాల్సిన అంశాల్లో ప్రధానమైనవి. ఉత్తమ జీవనశైలి అలాగే ఉపాధి అవకాశాలు అందుకే ఈ బడ్జెట్‌లో 100 స్మార్ట్ సిటీల రూపకల్పన కు కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా క్రమబద్ధమైన ఆధునీకరణతో పాటు రియల్ ఎస్టేట్ రంగం, మౌలిక రంగాలకు సానుకూల ధోరణి ఏర్పడుతుంది. ఫలితంగా ఆధునిక సాంకేతిక సమాచార వ్యవస్థతో పాటు పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయి. టెలికాం రంగం, ఐటీ రంగం స్మార్ట్ సిటీల ద్వారా అభివృద్ధి బాట పట్టే అవకాశం ఉంది.

అలాగే ఎన్నాళ్ల నుంచో నానుతూ వస్తున్న సాధారణ అమ్మకపు పన్ను వివాదానికి పరిష్కారం లభించింది. వస్తుసేవల పన్ను(జీఎస్‌టీ) ను అమలు చేసేందుకు వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవడంతో పాటు అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచించింది. ధరల ఏకీకృతం విధానం కోసం ఉద్దేశించిన జీఎస్‌టీ విధానంలో కేంద్రం రాష్ట్రం రెండింటి మాట చెల్లుబాటు అయ్యేలా నిర్ణయం తీసుకుంటామని బడ్జెట్ 2014లో ఆర్థిక మంత్రి పేర్కొనడం విశేషం.

అలాగే స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధితో స్థానిక సంస్థలూ బలోపేతం అవుతాయి.

ఇక ఇదే బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ పథకం పౌరుల ఆరోగ్య భద్రతకు అదనపు బలం చేకూర్చింది. ముఖ్యంగా శిశు మరణాల రేటును తగ్గించడంతో పాటు, డయేరియా లాంటి వ్యాధుల నివారణకు తోడ్పాటు అందించనుంది.

చివరగా మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం రెండు పథకాలు ఈ బడ్జెట్‌లో ప్రవేశ పెట్టారు. అవి బేటీ బచావ్, బేటీ పఢావో యోజన ఈ పథకాల వల్ల ఆడపిల్లల గౌరవాన్ని నిలబెట్టడంతో పాటు బాలిక విద్యకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉన్నతమైన విద్యతోనే బలమైన ఆర్థిక వ్యవస్థను రూపుదిద్దగలము. ఈ పథకాల వల్ల దేశంలోని సగం మానవనరులుగా ఉన్న మహిళలు దేశాభివృద్ధిలోభాగస్వాములవుతారు.

**బడ్జెట్‌పై ఆర్థిక ప్రభావము**

ఇక కేంద్ర బడ్జెట్‌ను బాగా ప్రభావితం చేసిన అంశాల విషయానికి వస్తే ఎన్నికల సమయంలో దేశ వ్యాప్తంగా మూడు అంశాలపై చర్చ జరిగింది. అవి ఆర్థిక వృద్ధి మందగమనం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం. అయితే ప్రస్తుత బడ్జెట్ పై మూడు సవాళ్లను పరిష్కరించేందుకు చర్యలకు ఉపక్రమించింది.

ప్రధానంగా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు నిర్మాణ రంగ వృద్ధే కీలక పాత్ర పోషించనున్నదని కేంద్రం భావించింది. అందుకే బడ్జెట్‌లో ప్రకటించిన రియల్ ఎస్టేట్ మరియు మౌలిక సదుపాయాల ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌ల వల్ల నిర్మాణ రంగం జోరందుకోనుంది. అలాగే గృహ నిర్మాణానికి పన్ను ప్రోత్సాహకాలు, నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా నిధుల సేకరణ, అలాగే స్మార్ట్ సిటీల నిర్మాణం, టైర్ 1 మరియు టైర్ 2 నగరాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణం ద్వారా ఆర్థికాభివృద్ధి జోరందుకోనున్నది. ఇక నిర్మాణ రంగానికి అందించే ప్రోత్సాహకాలతో ఆ రంగంతో ముడిపడి ఉన్న 269 పరిశ్రమలు వృద్ధి చెందుతాయి. ఫలితంగా దేశీయ పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందటంతో పాటు ఉపాధి కల్పనకు పెద్ద ఎత్తున ఆస్కారం ఏర్పడుతుంది. వీటికి అదనంగా పర్యాటక రంగానికి ప్రోత్సాహం కల్పించడంతో ఉపాధి అవకాశాలు మరిన్ని పెరుగుతాయి. ప్రధానంగా హోటల్, వినోదం, రవాణా, విమానయాన రంగం తత్సంబంధిత ఇతర రంగాల వృద్ధి రేటు పెరగడంలో భాగస్వాములవుతాయి.

**ఇక 15 ఆగస్టు, 2014 నుంచి ప్రారంభించనున్న 'ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్' మిషన్ ద్వారా అట్టడుగు వర్గాల ప్రజలను అలాగే గ్రామీణ ప్రజలను దేశీయ బ్యాంకింగ్ రంగంలో భాగస్వామ్యం చేయనున్నారు.** ఈ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున బ్యాంకింగ్ సేవల్ని విస్తరింప చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోనుంది. ఇందుకు గానూ పెద్ద ఎత్తున సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు మొదలయ్యాయి.. బ్యాంకింగ్ రంగంలో మరిన్ని ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు దేశ ప్రజలందరి చేతా బ్యాంకు ఖాతాలు తెరిపించడం ఈ పథకం యొక్క ముఖ్యోద్దేశ్యం. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో మెజారిటీ ప్రజలకు బ్యాంకింగ్ వ్యవహారాలపై అవగాహన పెరగడంతో పాటు ఆర్థిక సేవలు మరింత విస్తృతమవుతాయి.

ఉపాధి అవకాశాలను మరింత పెంచేందుకు కేంద్రం బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని పెంచింది. బీమా రంగం వృద్ధి జీడీపీలో వృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతుంది. వాస్తవానికి మన దేశంలో నాలుగు శాతం కన్నా తక్కువ జనాభా బీమా రంగంలో భాగస్వాములై ఉన్నారు. గత దశాబ్ద కాలంగా బీమారంగాన్ని విస్తరింపజేసేందుకు కేంద్రం ఎన్నో చర్యలు తీసుకుంది. ప్రయివేటు సంస్థలను సైతం ఆహ్వానించింది. కానీ ఫలితం కనిపించలేదు. ఒక వేళ దేశ జనాభాలో 25 శాతం కన్నా తక్కువ జనాభాను బీమా రంగంలోకి తీసుకువస్తే విస్తృతమైన ఉపాధి అవకాశాలు మరింత పెరిగే అవకాశం ఉంది.

యువ జనాభా అధికంగా గల మన దేశంలో ఈ బడ్జెట్‌లో తీసుకున్న కొన్ని నిర్ణయాలు జాతీయతను ప్రేరేపించాయి. వాటిలో భాగమైన వార్ మెమోరియల్ ఏర్పాటు, అలాగే స్టాట్యూ ఆఫ్ యూనిటీ నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఇలాంటి నిర్మాణాల ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతో పాటు వాణిజ్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి. అలాగే నూతనంగా స్థాపించనున్న ఐఐటీ, ఐఐఎంల, ఎయిమ్స్, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలతో దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగనున్నాయి. ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను అన్ని రాష్ట్రాల్లో స్థాపించేందుకు ఈ బడ్జెట్‌లో దిశానిర్దేశనం చేశారు. ఇలాంటి విద్యాసంస్థల ద్వారా దేశ, విదేశాల్లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగయ్యే అవకాశం ఉంది.

గడిచిన కొద్ది నెలలుగా దేశం ఎదుర్కొంటున్న మరో సమస్య ద్రవ్యోల్బణం. ముఖ్యంగా ఆహార ద్రవ్యోల్బణం పెద్ద సమస్యగా పరిణమించింది. సాధారణ ద్రవ్యోల్బణానికి ద్రవ్య విధానంలో లోపాలు కారణం కాగా, ఆహార ద్రవ్యోల్బణానికి పంపిణీ వ్యవస్థలో లోపాలే ప్రధాన కారణం. పంపిణీ వ్యవస్థను సంస్కరించేందుకు వేర్‌హౌసింగ్ విధానాన్ని ప్రోత్సహించాలి. తద్వారా గ్రామీణ, వ్యవసాయ రంగాలు అభివృద్ధి చెందుతాయి. అలాగే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్కరణల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ మెరుగవడంతో పాటు, పంపిణీ వ్యవస్థలో వృథాను అరికట్టే మార్గాలను అన్వేషించే వీలు కలుగనుంది.

**విధానాలపై సూచనలు**

ప్రస్తుత బడ్జెట్‌ను ఒక విస్తృత ప్రాధాన్యతను గుర్తించిన బడ్జెట్‌గా పేర్కొనవచ్చు. ఈ బడ్జెట్ ద్వారా..ఆర్థికాభివృద్ధి మెరుగుపడే చర్యలు తీసుకున్నారు. అయితే పథకాలకు సంబంధించి సూచనలు ఉన్నాయి.

ఎ) ఆహార సబ్సిడీకి సంబంధించి, పంపిణీ వ్యవస్థలో పలు

***తరువాయి 41వ పేజీలో...***

# కేంద్ర బడ్జెట్ 2014-15 : వ్యూహాత్మక పునరేకీకరణ

కొత్తగా ఏర్పడిన కేంద్రప్రభుత్వ తొలి బడ్జెట్‌ను ప్రణాళికా బద్ధంగా, స్పష్టంగా అమలయ్యేలా రూపకల్పన చేసినట్టుగా కనిపిస్తుంది. భారీ వృద్ధి, ఉపాధి మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలు, ఆకర్షణీయమయిన పారదర్శక పాలన కొనసాగేవిధంగా వున్నప్పటికీ అవి ఏ విధంగా సాగించగలమో అనే స్పష్టతను ఇవ్వలేకపోయింది. ఇది దురదృష్టకరం. ఎందువల్లనంటే దీనిలో అనేక అంశాలు పొందుపర్చినప్పటికీ అవన్నీ కొనసాగించే విధంగా కట్టుదిట్టమయిన పర్యవేక్షణ జరగాలి. లేకపోతే ఏవర్గాల అభ్యున్నతి కోసం ఈ బడ్జెట్ రూపొందించామని చెప్తున్నారో ఆ ఆకాంక్షలు నెరవేరగలిగే నిలకడ కనిపించడం లేదు.

**స్థూల ఆర్థిక వృద్ధి నిర్ణయకాలు (పట్టిక ప్రక్కపేజీలో)**

స్థూల ఆర్థిక వృద్ధి స్థాయిలో అనేక రకాల ప్రేరణలు చోటు చేసుకున్నాయి. దీనివల్ల పెట్టుబడి, కుటుంబ పొదుపు వృద్ధి చెందుతుందంటున్నారు. అంచనాలు పెంచడం వల్ల వ్యయం పెరిగి ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. దిగువనిచ్చిన పట్టికలోని మూడవ వరుసలో కూడా గత ప్రభుత్వ మధ్యంతర బడ్జెట్ ఇదే విధంగా వాగ్దానం చేసింది. నాల్గో వరుసలో హామీలు కార్యరూపం దాల్చేవిగా కనిపిస్తున్నాయి. గత 2013-14, 2012-13 బడ్జెట్‌ల అనుభవాల నేపథ్యంలో ఇవి సాధ్యమయ్యే అవకాశం వుంది.

పట్టికలోని తొలివరుస గణాంకాల ప్రకారం ప్రస్తుత బడ్జెట్‌లో వున్న వివిధ రకాల ఉత్పత్తి వ్యయాలు వృద్ధిచేయడం మధ్యంతర బడ్జెట్‌లో పేర్కొన్న అంశమే. రెండవ వరుసలో గణనీయమయిన పెరుగుదల నాల్గో వరసతో పోలిస్తే ప్రణాళిక, ప్రణాళికేతర మూలధన వ్యయంలో మార్పు ద్వారా మూలధన కల్పన జరుగుతుంది.

సరళీకరణ విధానాలతో ప్రభుత్వ పెట్టుబడి పెరిగినట్టయితే అభివృద్ధి అంచు ప్రజానీకం చుట్టూ ప్రభుత్వ పెట్టుబడి చోటు చేసుకొని తద్వారా ఉత్పాదక పెరిగి ప్రైవేటు రంగం హవా తగ్గుతుంది. ఉత్పాదక రంగం ప్రోత్సాకాల్లో భాగంగా పన్ను రాయితీ రూ.100 కోట్ల నుంచి రూ.25 కోట్లకు కుదించడం జరిగింది. ఈ నిర్ణయక మార్పు కారణంగా చాలా చిన్నతరహా తయారీ సంస్థలకు పన్నుల రాయితీ అర్హత లభిస్తుంది. ఈ విధంగా పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో స్థానికస్థాయిలో నిర్ణయాలు జరిగి రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అభివృద్ధి సుగమనమవుతుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా ఇ-బిజ్ (ఎలక్ట్రానిక్ బిజినెస్) సింగిల్ విండో ద్వారా కేంద్ర ప్రభుత్వం సమన్వయం చేస్తుంది. దీని ద్వారా చిన్న చిన్న విభాగాలుగా పారిశ్రామిక సమూహాలు (ఇండస్ట్రియల్ కారిడర్) అభివృద్ధి చెందడానికి అవకాశం వుంది.

రక్షణ, ఉత్పత్తి, బీమా మొదలయిన కీలక రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా ప్రత్యక్ష పెట్టుబడుల పెరుగుదల స్థానిక ఉద్యోగాలు, సాంకేతికత, మరియు విత్తరంగ అభివృద్ధి మూలధన కల్పన ముఖ్యంగా తక్కువ ఖర్చుతో కూడిన గృహనిర్మాణం, అన్ని వసతులతో కూడిన నగరాల నిర్మాణం సాధ్యమవుతుంది.

అదనపు పెట్టుబడి కోసం గృహపొదుపును ప్రోత్సహించే చర్యలు చేపట్టాలి. భవిష్యనిధి పరిమితి పెంచి పన్నుల మినహాయింపునకు అర్హత కల్పించాలి. బ్యాంకు లావాదేవీ ద్వారా మరియు డిమాట్ ఖాతాలు తెరచి పొదుపు ద్వారా పెట్టుబడిని పెంచాలి. రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు కొద్ది మేర పన్నుల మినహాయింపు ఇవ్వాలి. బ్యాంకులు కూడా చిల్లర వర్తకాన్ని ప్రోత్సహించడానికి పెట్టుబడి పెట్టాలి. దీని ద్వారా గృహ అవసరాలు తీరడంతో పాటు వినియోగదారులకు న్యాయం చేకూరుతుంది.

పన్ను భారం అధికంగా పడే ఉద్యోగతరగతి కొన్ని మినహాయింపులు, అలాగే కొన్ని పరిశ్రమలకు ఎక్సైజ్ మినహాయింపులు కూడా ఇవ్వడం ఈ బడ్జెట్‌లో కనిపిస్తుంది. పన్నుల ద్వారా వస్తున్న ఆదాయానికి కోత పడుతున్నప్పటికి పెట్టుబడి పొదుపు వల్ల వచ్చే పన్నులు పెంచడం ద్వారా అభివృద్ధి జరగడానికి అవకాశం వుంది.

**అషిమా గోయల్,** ప్రొఫెసర్, ఐ.జి.ఐ.డి.ఆర్, ముంబాయి. e-mail : ashima@igidr.ac.in

**కీలక బడ్జెట్ గణాంకాలు (పెంపుదల శాతం)**

| పునర్నిర్మాణం | అంచనాప్రభావం ప్రస్తుత బడ్జెట్ వ్యయం (బిఇ) | అంచనా ప్రభావం మధ్యంతరం బడ్జెట్ వ్యయం (ఐబిఇ) | | సంభావ్యత |
|---|---|---|---|---|
| | **బిఇ పై వ్యత్యాసం** | **బిఇ పెరుగుదల గత ఆర్ఐపై** | **గత ఆర్ఐ పెరుగుదల 2012-13 పై వాస్తవ సంఖ్యలు** | |
| | 1 | 2 | 3 | 4 |
| ఆదాయ లోటు శాతం | -3.33 | -12.12 | -9.09 | -8.33 |
| విత్తనలోటు శాతం | 0.00 | -10.87 | -10.87 | -4.17 |
| ప్రాథమిక ఆదాయ లోటు | 0.00 | -38.46 | -38.46 | -27.78 |
| ప్రణాళికేతర మూలధన వ్యయం | 5.17 | 20.72 | 14.79 | 5.79 |
| మొత్తం ప్రణాళిక వ్యయం | 4.00 | 20.90 | 16.80 | 14.97 |
| ప్రణాళిక రెవెన్యూ వ్యయం | 2.54 | 21.96 | 18.94 | 12.95 |
| ప్రణాళిక మూలధన వ్యయం | 7.47 | 17.18 | 9.04 | 22.82 |
| మొత్తం రెవెన్యూ వ్యయం | 15.80 | 12.86 | -2.54 | 12.77 |
| మూలధన ఆస్తుల ఏర్పాటుకు కేటాయింపులు | 14.68 | 21.61 | 6.04 | 19.46 |
| ప్రణాళికేతర ఆర్థిక వ్యయం | 0.62 | 8.46 | 7.79 | 12.40 |
| రాయితీలు | 1.94 | 2.01 | 0.08 | -0.61 |
| సామాజిక రంగాల & హెల్త్, విద్య మొదలైనవి | 2.03 | -0.40 | -2.40 | 20.17 |
| మొత్తం మూలధన వ్యయం | 6.39 | 18.80 | 11.66 | 14.41 |
| రెవెన్యూ వసూళ్లు | 1.94 | 15.59 | 13.40 | 17.06 |
| మూలధన వసూళ్లు | 1.52 | 7.83 | 6.22 | 5.66 |

మూలం : indiabudget.nic.inనుంచి సేకరించిన గణాంకాల ద్వారా.

ఆహార ద్రవ్యోల్బణం తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలను నిర్దేశించాలి. దీని ద్వారా ఆహార నిల్వలను హామీలకు తగ్గట్టు అమ్మకాలు జరిగేందుకు నిర్మాణాత్మక చర్యలు దోహదపడతాయి. దీనిని సాధ్యం చేయడం కోసం బడ్జెట్‌లో రాష్ట్రాల సమన్వయంతో పనిచేయవలసిన అవసరాన్ని మరియు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చర్యలను చేపట్టినట్టయితే వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడానికి మౌలిక సదుపాయాలు, నీటిపారుదల, వాటర్‌షెడ్ అభివృద్ధి, విద్యుత్ ఫీడర్ నిర్మాణాలు, రహదారులు, గృహనిర్మాణం, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపుల ఇచ్చి ఆ నిధులు ఆస్తుల సృష్టికి దోహదం చేసే విధంగా వుండాలని కాంక్షిస్తున్నారు. అలాగే వ్యవసాయానికి రుణ సదుపాయాన్ని కొనసాగించాలి. మరియు గ్రామీణ వ్యవస్థాపనకు ఒక మూలనిధిని ఏర్పాటు చేసి ఆ నిధి నుంచి ఆహార నిల్వ మరియు వినియోగదారునికి అందించే విధంగా దోహదపడుతుంది. గత సంవత్సరం కరెంటు ఖాతా లోటు, రూపాయిని బలపర్చే చర్యలు, మరియు దేశీయ మార్కెట్లను బలోపేతం చేయడం, అలాగే దేశీయ ఆర్థిక పొదుపును పెంచడం అనేది ముఖ్యమయిన, అతిముఖ్యమైన చర్యలుగా పరిగణిస్తూ ఇవి స్థిరమైన బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్‌కి దోహదపడుతుంది. ఇలాంటి చర్యలు ఆర్థిక మార్కెట్‌ను పటిష్టం చేస్తాయి. ఈ బడ్జెట్‌లో ఆర్థికమంత్రి విదేశీ రుణ సరఫరాలను మరింత సరళీకృతం చేయకపోవడం విశేషం. దేశీయ ఆర్థిక మార్కెట్‌కు సంబంధించి దేశీయ సరఫరా అవరోధాలను అధిగమించిన తర్వాతే ఈ చర్యలను చేపట్టడం మంచిది. దేశీయ వ్యాపార వాతావరణాన్ని అభివృద్ధి మెరుగుపర్చి ఎగుమతులను ప్రోత్సహించవచ్చు. ఎగుమతులను పెంచే లక్ష్యంతో మరియు ప్రత్యేక ఆర్థిక మండళ్ళను ప్రోత్సహించడం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

***తరువాయి 51వ పేజీలో...***

ప్రత్యేక వ్యాసం

# యమునా నది ప్రక్షాళన సవాళ్లు - ప్రతిచర్యలు

**పరిచయం**

ప్రపంచవ్యాప్తంగా అనేక నదులు కాలుష్యంబారిన పడుతున్నాయి. స్కాండినేవియన్ దేశాలు సహా రైన్ (ఐరోపా), సెయిన్ (ఫ్రాన్స్), మినెసోటా (అమెరికా) వగైరా ఏవీ ఇందుకు మినహాయింపు కాదు. నదీ కాలుష్య ప్రభావం భారత్‌మీద కూడా పడింది. గంగా, బ్రహ్మపుత్ర వంటి నదుల పరీవాహక ప్రాంతాలన్నీ కాలుష్యంతో నిండిపోయాయి (కేంద్ర కాలుష్య నివారణ మండలి నివేదిక 2006-07). మౌలిక సదుపాయాలు, విధానాల వైఫల్యమే నదీ కాలుష్యానికి ప్రధాన కారణం. ఐక్యరాజ్యసమితి ప్రపంచ జల అధ్యయన కార్యక్రమం (యూఎన్‌డబ్ల్యూడబ్ల్యూఏపీ, 2003) ప్రకారం ప్రపంచంలోని 277 అతిపెద్ద నదులలో నిరంతర ప్రవాహానికి వాటిపై నిర్మించిన ఆనకట్టలు తదితర మౌలిక నిర్మాణాల వల్లే 60 శాతం ఆటంకాలు కారణ మవుతున్నాయి. దిగువ ప్రవాహంలో తగ్గుదల ఫలితంగా పూడిక, పోషకాల బదిలీ ప్రభావితమవుతోంది. పర్యవసానంగా జల నాణ్యత క్షీణించడమేగాక పర్యావరణం దెబ్బతింటోంది. ఈ కోవలోనే దేశ రాజధాని ఢిల్లీలో రోజుకు 300 కోట్ల లీటర్ల వ్యర్థ జలాలు విడుదలవుతున్నాయి. ఇందులో సుమారు సగం శుద్ధి చేస్తుండగా మిగిలిన అశుద్ధ జలాలనంతా యమునా నదితోపాటు గంగానది ఉప పరీవాహక ప్రాంతంలోకి వదిలేస్తున్నారు (యూనిసెఫ్, 2008).

గంగానదీ జలాల నాణ్యత పునరుద్ధరణ కోసం 1985లో చేపట్టిన 'గంగా కార్యాచరణ ప్రణాళిక' (గంగాయాక్షన్ ప్లాన్)తో భారత్‌లో నదుల ప్రక్షాళన ప్రారంభమైంది. అటుపైన కేంద్ర కాలుష్య నియంత్రణ సంస్థ అధ్యయనం ఆధారంగా యమునా నది శుద్ధికి భారత ప్రభుత్వం 1993లో 'యమునా కార్యాచరణ ప్రణాళిక' (యాప్-1) తొలిదశను ప్రారంభించింది. జపాన్ అంతర్జాతీయ సహకార బ్యాంకు (జేబీఐసీ) ఆర్థిక సహాయంతో కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎఫ్) పరిధిలోని జాతీయ నదీ పరిరక్షణ సంచాలక విభాగం (ఎన్ఆర్‌సీడీ) నిర్వహణ బాధ్యతను స్వీకరించింది. ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల పరిధిలో ఈ ప్రణాళికను అమలు చేశారు. ఆ మేరకు ఉత్తరప్రదేశ్ జల్ నిగమ్ (యూపీజేఎన్), హర్యానాలోని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ (పీహెచ్ఈడీ), న్యూఢిల్లీలోని ఢిల్లీ జల్ బోర్డు (డీజేబీ), మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసీడీ) ఈ ప్రణాళిక అమలు సంస్థలుగా బాధ్యతలు నిర్వర్తించాయి. నిర్దేశిత వ్యవధి ప్రకారం యాప్-1 ప్రణాళిక 2002 ఏప్రిల్‌కల్లా పూర్తికావాల్సి ఉన్నా 2003దాకా కొనసాగింది. మూడు రాష్ట్రాల్లోని 15 పట్టణాల (హర్యానా-6, ఉత్తరప్రదేశ్-8, ఢిల్లీ -1) పరిధిలో యమునలోకి కాలుష్య ప్రవాహాన్ని నిరోధించడమే వాస్తవ ప్రణాళిక లక్ష్యం. ఇందుకోసం జేబీఐసీ అతి తక్కువ వడ్డీకి రూ.1777 కోట్ల యెన్‌లు (జపాన్ కరెన్సీ- భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.450కోట్లు) ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఈ నిధులతో హర్యానా (సుమారు రూ.180 కోట్లు), ఉత్తరప్రదేశ్ (రమారమి రూ.200 కోట్లు), ఢిల్లీ (దాదాపు రూ.120 కోట్లు) నగరాలలో జల కాలుష్య నివారణ చేపట్టారు. అయితే, హర్యానాలోని మరో ఆరు పట్టణాలను యాప్-1 కింద చేర్చాలని సుప్రీం కోర్టు 1996 ఏప్రిల్‌లో ఆదేశించింది. వీటికోసం అటవీ, పర్యావరణ శాఖ ప్రణాళిక నిధులనుంచి ప్రభుత్వం సొమ్ము సమకూర్చింది. మొత్తంమీద యాప్-1 కింద 21 పట్టణాల్లో కాలుష్య శుద్ధి సాగింది. ఈ మేరకు నిత్యం 75.30కోట్ల లీటర్ల వ్యర్థజల శుద్ధి సామర్థ్యం సమకూరిందని, యాప్-1 పూర్తయిందని 2003 మార్చి నెలలో ప్రభుత్వం ప్రకటించింది.

యాప్-1 కింద చేపట్టిన పనులకు ఖర్చుపెట్టిన మొత్తం 509 కోట్ల యెన్‌లు. అయితే, జపాన్ కరెన్సీ విలువ పెరిగినందువల్ల జేబీఐసీ

**దీపశిఖ శర్మ,** మేనేజర్, డబ్ల్యూఆర్ఏ-విండ్‌ఫోర్స్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, గుర్‌గావ్. e-mail.deepshikha.k.sharma@gmail.com

అందజేసిన ఆర్థిక సహాయంలో 800 కోట్ల యెన్ (సుమారు రూ.300 కోట్లు)లు పొదుపయ్యాయి. ఈ సొమ్మును అదే 15 పట్టణాల్లో అదనపు పనులు చేపట్టడం కోసం జేబీఐసీ అందజేసింది. దీంతో యాప్-1ను ఫిబ్రవరి 2003వరకూ పొడిగించారు. అంతకుముందు విస్తరించిన ప్రణాళిక అమలు కోసం 2001 మే నెలలో అదనంగా రూ.222 కోట్లకు ఆమోదం లభించింది. ఇందులో హర్యానాకు రూ.22.28 కోట్లు, ఢిల్లీకి రూ.166 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు రూ.29.65 కోట్లు వంతున కేటాయించారు. మరో రూ.4.50 కోట్లను భారత్-జపాన్ సంప్రదింపుల సంస్థకు రుసుము కింద చెల్లించారు. అదనపు ప్యాకేజీలతో కలిపి యాప్-1 పనుల విలువ రూ.732 కోట్లకు చేరింది. ఈ కార్యాచరణ ప్రణాళికకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన వాటాలో నిధులను సమకూర్చాయి. అయితే, 2001లో కేంద్ర వాటా దాదాపు రెట్టింపు కాగా, రాష్ట్రాల వాటా 30 శాతం మేర మాత్రమేపెరిగింది (ప్లానింగ్ కమిషన్, 2007). యాప్-1 కింద విభిన్న కార్యక్రమాలు నిర్వహించినా నదీ జలనాణ్యత మాత్రం ఆశించిన ప్రమాణాలను చేరలేకపోయింది (సీపీసీబీ, 2006-07). ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో మురుగు పరిమాణాన్ని తక్కువగా లెక్కగట్టారు. దీంతోపాటు ప్రభుత్వం కల్పించిన వ్యర్థాల శుద్ధి సదుపాయం (ఎస్టీపీ) పూర్తి సామర్థ్యం మేరకు సద్వినియోగం కాలేదని స్పష్టమైంది (సీపీసీబీ 2006-07).

అందువల్లనే నిర్దేశిత నదీ నాణ్యత ప్రమాణాన్ని అందు కునేందుకు భారత ప్రభుత్వం, అటవీ-పర్యావరణ శాఖ 2004 డిసెంబర్‌లో యాప్-2ను ప్రారంభించాయి. దీన్ని 2008 సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని సంకల్పించాయి. ఇక యాప్-1 కింద పూర్తిచేసిన పనుల ఆధారంగా 2003 మార్చి 31న జేబీఐసీ 1333 కోట్ల యెన్‌ల రుణం మంజూరు చేసేలా ఒప్పందం మీద సంతకాలు జరిగాయి. యాప్-2 కింద చేపట్టదలచిన పనులకు అయ్యే వ్యయంలో ఇది 85 శాతంగా లెక్కవేశారు. యాప్-2కు మంజూరైన బడ్జెట్ రూ.624 కోట్లు కాగా, డిల్లీకి రూ.387 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు రూ.124 కోట్లు, హర్యానాకు రూ.63 కోట్లు, సామర్థ్య నిర్మాణ కసరత్తు కోసం రూ.50 కోట్లు (పీఎంసీ-టీఈసీ కన్సార్టియం, ఎన్.ఎ) చొప్పున కేటాయించారు. కానీ, 2008 నాటికి పనులు పూర్తికాని కారణంగా ప్రణాళికను 2011 మార్చిదాకా పొడిగించగా వ్యర్థాల శుద్ధి సామర్థ్యాన్ని రోజుకు 18.90 కోట్ల లీటర్లుగా నిర్దేశించారు . ఇలా అదనపు నిధులు, అదనపు సమయం కూడా వెచ్చించినా నదిలోకి కాలుష్య ప్రవాహ పరిమాణం పెరిగిందే తప్ప తగ్గుముఖం పట్టలేదు. నదిలోకి చేరాల్సిన జీవ రసాయన ఆక్సిజన్ సరఫరా (బీవోడీ) 1980లో రోజుకు 117 టన్నులు (టీపీడీ) కాగా, 2008నాటికి అది 270 టీపీడీకి పెరగటమే ఇందుకు నిదర్శనమని విజ్ఞాన, పర్యావరణ కేంద్రం (సీఎస్ఈ, 2009) నివేదిక స్పష్టం చేసింది. యాప్-2 ప్రభావాన్ని గమనించిన భారత ప్రభుత్వం 2011 డిసెంబర్‌లో రూ.1656 కోట్ల అంచనా వ్యయంతో యాప్-3కి ఆమోదం తెలిపింది. ఇందులో ప్రధానంగా ఢిల్లీపైనే దృష్టిపెట్టింది. కాబట్టి ఢిల్లీలో యమునా నది ప్రవహించినంత మేర తీసుకున్న కాలుష్య నియంత్రణ చర్యలను అధ్యయనం చేయడం అవశ్యం.

**ఢిల్లీలో యమునా నది కాలుష్యం**

దేశ రాజధాని ఢిల్లీ నగరం పొడవునా ప్రవహిస్తున్నంత మేర యమునా నది అత్యధికంగా కలుషితమవుతోంది. యాప్-1, 2 ప్రణాళికలు పూర్తయిన తర్వాత కూడా నదిలో జల నాణ్యత నిర్దేశిత ప్రమాణాలను అందుకోలేదని అధ్యయనంలో తేటతెల్లమైంది. ఖర్చు, సమయంపరంగా గణనీయ స్థాయిలో నిధులు వెచ్చించినా ఫలితం కానరాని కారణంగా నదీ కార్యాచరణ ప్రణాళికలను భవిష్యత్ ప్రభావిత అంశాల ప్రాతిపదికన తాజాగా రూపొందించుకోవాల్సి ఉంది. యమునా నది 224 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత పల్లా గ్రామం వద్ద ఢిల్లీ నగరంలోకి ప్రవేశిస్తుంది. అటుపైన వజీరాబాద్‌వద్ద నగరానికి తాగునీటి సరఫరా కోసం నిర్మించిన బ్యారేజికి చేరుతుంది. అక్కడినుంచి దిగువకు ప్రవాహం అతిస్వల్పం లేదా దాదాపు శూన్యమేనని చెప్పవచ్చు. ఆ తర్వాత ఆ స్వల్ప ప్రవాహంలోకి శుద్ధిచేయని గృహ వినియోగ, పాక్షికంగా శుద్ధిచేసిన పారిశ్రామిక వ్యర్థ జలాలు ప్రవేశిస్తాయి. అలా 25 కిలోమీటర్లు ప్రయాణించాక, వ్యవసాయం కోసం ఆగ్రా సాగునీటి కాలువకు నీటిని మళ్లించి ఓఖ్లా బ్యారేజివద్ద నిల్వ చేస్తారు. ఇది పూర్తిగా నిండితేగానీ అక్కడినుంచి నీరు దిగువకు ప్రవహించే అవకాశమే లేదు. అలా ఓఖ్లా బ్యారేజినుంచి వచ్చే కొద్దిపాటి ప్రవాహానికి తూర్పు ఢిల్లీ , నోయిడా, షహీబాబాద్ ప్రాంతాల నుంచి షాద్రా కాలువద్వారా గృహ, పారిశ్రామిక వ్యర్థ జలాలు కలుస్తాయి. చివరకు ఇతర ఉపనదుల నుంచి చేరే నీటితో యమునా నది 1370 కిలోమీటర్లు ప్రవహించి, భూగర్భంలో సాగే సరస్వతి నదితోపాటు ప్రయాగ (అలహాబాద్)వద్ద గంగా నదిలో కలుస్తుంది.

ఈ పరీవాహక ప్రాంతం దేశ విస్తీర్ణంలో 10.7 శాతానికి సమానం. యమునపై నిర్మించిన ఐదు బ్యారేజీల వల్ల ఏడాది పొడవునా ప్రవాహ పరిస్థితులు విభిన్నంగా ఉంటాయి. అక్టోబర్ నుంచి జూన్ వరకు అనేకచోట్ల నది దాదాపు ఎండిపోవటమో లేదా అతికొద్ది ప్రవాహం కనిపించడమో సర్వసాధారణం. అయితే, రుతుపవనాల సమయంలో అంటే... జూలై-సెప్టెంబర్ నెలల మధ్య మాత్రం వరద పోటెత్తుతుంది. నది పరీవాహక ప్రాంతం పొడవునా దాదాపు 60 లక్షల హెక్టార్ల భూములు సాగవుతున్నాయి. నదీ జలాలను సాగు కోసమే కాకుండా గృహ, పారిశ్రామిక వినియోగానికీ వాడుకుంటుంటారు. మొత్తంమీద ప్రత్యక్ష, పరోక్ష మార్గాల్లో నది కలుషితం అవుతుందన్నది మాత్రం నూటికి నూరుపాళ్లు వాస్తవమే అయినా, ఇందులో ఢిల్లీ నగరం ప్రధాన దోషికాగా ఆగ్రా, మధుర నగరాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

**ఢిల్లీలో జలాలు, వ్యర్థ జల అవస్థాపన**

రాజధాని నగరానికి మూడు ప్రధాన నీటి వనరులున్నాయి. అవి... ఉపరితల, భూగర్భ, వర్షపాత జలాలు. ఇక ఇళ్లలో, పరిశ్రమలలో వాడిన వ్యర్థ జలాలు మురుగు శుద్ధి కేంద్రా(ఎస్టీపీ)లకు, ఉమ్మడి శుద్ధి కేంద్రా (సీఈటీపీ)లకు కాలువలద్వారా చేరుతాయి. అయితే, పొలాల్లో వినియోగంద్వారా ఇంకిపోయే నీరు భూగర్భ జలంగా మారుతుంది. ఇక ఉమ్మడి శుద్ధికేంద్రాల నుంచి వెలువడే నీరు వ్యర్థజల శుద్ధికేంద్రాలకు చేరుతుంది. ఏదైతేనేం ఎస్టీపీల నుంచి అంతిమంగా వర్షపు నీటి కాలువలద్వారా అన్నిరకాల వ్యర్థ జలాలు యమునా నదిలోకే ప్రవేశిస్తాయి. ఆ విధంగా అవి ప్రత్యక్షంగా నదిని కలుషితం చేస్తున్నాయి. దీనికితోడు రుతుపవన ప్రభావం, పట్టణీకరణ కారణంగా దారిమళ్లే పరోక్ష కాలుష్యం కూడా వర్షపు నీటి కాలువలద్వారానే నదిలోకి చేరుతుంది. ఏదేమైనా నగరం నుంచి వెలువడే వ్యర్థ జలాల్లో 80 శాతం 17 ఎస్టీపీలు, 13 సీఈటీపీలకు సరఫరా, శుద్ధి తర్వాత వచ్చి యమునలో కలుస్తున్నవేనని చెప్పవచ్చు. ఢిల్లీలోని వజీరాబాద్ బ్యారేజితోపాటు 13 కాలువలు పాక్షికంగా శుద్ధిచేసిన లేదా అసలు శుద్ధిచేయని గృహ, పారిశ్రామిక వ్యర్థ జలాలను నదిలోకి కలిపేస్తుండటం, తాజా జలాలు రాకపోవడంతో దిగువ ప్రవాహంలో జలాల నాణ్యత దారుణంగా క్షీణిస్తోంది. నగరంలో రోజుకు 655.5 మిలియన్ గ్యాలన్ల (ఎంజీడీ) గృహ వ్యర్థజలాలు తయారవుతుండగా, అందులో కేవలం 316.7 ఎంజీడీలు మాత్రమే రాజధాని సమీపంలోని ఎస్టీపీలలో శుద్ధి అవుతున్నాయి. దీన్నిబట్టి ఢిల్లీలోని సీఈటీపీలు, ఎస్టీపీలను వాటి సామర్థ్యంకన్నా తక్కువగా వినియోగించుకుంటున్నట్లు కనిపిస్తోంది. హిండన్ కట్ పేరిట నది మళ్లింపు ప్రాంతం నుంచి కూడా యమునలోకి వ్యర్థాలు చేరుతున్నాయి. అలాగే ఢిల్లీలో మొదలయ్యే కల్కాజి, సరితావిహార్, తుగ్లకాబాద్, షాదా, ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్, సరితా విహార్ వంతెన, తెహ్ఖండ్ కాలువలు ఓఖ్లా బ్యారేజి వద్ద దిగువ ప్రవాహంలో కలుస్తాయి. అయితే, వీటన్నిటిపైనా అధ్యయనానికి అవకాశం లేదు. ఇక మొత్తం వ్యర్థజల ప్రవాహంలో 72.7 శాతం, జీవ రసాయన ఆక్సిజన్‌లో 61 శాతం నజఫ్‌గఢ్ కాలువద్వారానే నదిలో చేరుతాయి. కారొనేషన్ పిల్లర్, కేశోపూర్, రితాలా, సేన్ నర్సింగ్ హోమ్ శుద్ధి కేంద్రాల నుంచి 37.7, 19.91, 5, 2.2 ఎంజీడీల వంతున శుద్ధి చేసిన వ్యర్థ జలాలు కూడా యమునలోకి ప్రవహిస్తాయి.

ఢిల్లీ మాస్టర్ ప్లాన్–2021 ప్రకారం ఎస్టీపీలు, సీఈటీపీల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాలని డీజేబీ తలపెట్టింది. తద్వారా నీటిని శుద్ధిచేసి, నగర అవసరాలకు తగినట్లు తిరిగి వినియోగిస్తారు. దీనివల్ల యమునా నదిలోకి ప్రవహించే వ్యర్థజలాల పరిమాణం చాలావరకు తగ్గుతుంది. దీంతోపాటు అన్ని జోన్లలో ప్రతిపాదిత 'హరిత వలయం' (గ్రీన్ బెల్ట్)పైనా మాస్టర్ ప్లాన్‌లో లెక్కలు కట్టారు. ఇలాంటి ప్రాంతాలను వ్యవసాయ అవసరాలు, వ్యవసాయ క్షేత్రాలు, రోడ్ల పక్కన మొక్కల పెంపకం కోసం వినియోగిస్తారు. దీంతోపాటు నదీ కాలుష్యాన్ని తగ్గించే దిశగా మురుగు పారుదలను అడ్డుకునే ప్రణాళికను కూడా డీజేబీ ప్రతిపాదించింది.

**ఢిల్లీలో యమునా నది శుద్ధికి తీసుకోవాల్సిన చర్యలు**

- ఎస్టీపీ, సీఈటీపీల విస్తరణ
- మురుగు పారుదల వ్యవస్థను నిరోధించే ఏర్పాటు
- మూడో అంచె శుద్ధికి తగిన ఏర్పాట్లు
- పునఃశుద్ధి, పునరుపయోగ సదుపాయం
- మురుగు పారుదల విస్తరణ

పునఃశుద్ధి, పునరుపయోగ చర్యలతోపాటు మూడో అంచె శుద్ధి నేపథ్యంలోనూ నదిలో జల నాణ్యతపై ప్రభావం కనిపించలేదు. ప్రక్షాళన కార్యాచరణ ప్రణాళిక తర్వాత కూడా యమున 'సి' తరగతి నదుల్లో చేరే అర్హతకు దూరంగా ఉండిపోయింది. కాబట్టి నదికి మంచినీటి పారుదలను జత చేయడంద్వారా మాత్రమే సదరు అర్హత సాధించడం సాధ్యం. కానీ, నీటికోసం డిమాండ్ అధికంగా ఉన్న దృష్ట్యా ఒత్తిడి పెరుగుతున్న పరిస్థితుల్లో నదీజలాల పంపకంపై రాష్ట్రాల మధ్య వివాదాల కారణంగా ఆశించిన స్థాయిలో ఢిల్లీ నగరం యమునలోకి మంచినీటి పారుదలకు అవకాశం పొందడం దుర్లభమే. అందువల్ల మురుగు పెరుగుదలను అరికట్టడం, వ్యర్థ జలాలు నదిలోకి ప్రవహించకుండా చూడటమే అత్యంత ముఖ్యమైన కర్తవ్యం. ఇందుకోసం పునఃశుద్ధి, పునరుపయోగ సదుపాయాలతో ఎస్టీపీలను నిర్మించుకోవడం అవసరం. తద్వారా నగరంలో మురుగు శుద్ధి మౌలిక వసతులు మెరుగుపడటంతోపాటు నదిలోకి కాలుష్య ప్రవాహం కనీస స్థాయికి తగ్గుతుంది. అయినప్పటికీ వ్యర్థ జలాల విడుదల అత్యధికంగా ఉన్నందువల్ల యమునా నదికి 'సి' తరగతి గుర్తింపు లభించకపోవచ్చు. యాప్ కింద ఇప్పటివరకూ నిధుల ప్రవాహం కొనసాగిన నేపథ్యంలో ఢిల్లీ పొడవునా... ప్రవహించినంత మేర యమునను 'సి' తరగతిలో చేర్చడంపై పునఃపరిశీలన చేపట్టడం ముఖ్యం.

**ఇవీ సిఫారసులు**

యాప్ కింద తీసుకున్న చర్యలు సరైన మార్గంలో సాగినవిగానే భావించవచ్చు. కానీ, వీటిని ప్రభావవంతంగా అమలు చేయాలన్న యోచనకు ఇంజనీరింగ్ నిపుణుల స్థాయిలో అదనపు సమాచారం అవసరం. నదిలోకి మంచినీటి ప్రవాహ పరిమాణాన్ని పెంచడం ఎలాగన్నది ఇందులో ప్రధానమైనది. ఈ దిశగా నదీజల నాణ్యత పునరుద్ధరణకు దిగువ సూచించిన అంశాలు దోహదపడగలవు.

**మురుగు పారుదల వ్యవస్థ మెరుగు**

రాజధాని మొత్తాన్ని అనుసంధానించే విధంగా మురుగు పారుదల వ్యవస్థను మెరుగుపరచాలి. వ్యర్థ జలాలన్నిటినీ (అవసరమైతే పంపింగ్‌ద్వారానైనా) ఎట్టి పరిస్థితుల్లో నేరుగా నదిలోకి పోనివ్వకుండా కచ్చితంగా శుద్ధి కేంద్రాలకు చేరేలా చూడాలి. ఇందుకోసం ప్రస్తుత

*తరువాయి 42వ పేజీలో...*

# మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో లక్ష్యాలు, ప్రాధాన్యాలపై దృష్టి

ఈ బడ్జెట్ ప్రధానంగా వర్తమాన ఆర్థిక సంవత్సరంలోని మిగిలిన ఎనిమిదినెలలకు మాత్రమే చెందినదని తెలిసిందే. విప్లవాత్మకమైన మార్పులకు, ఫిబ్రవరి 2014లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ప్రాధాన్యతల మార్పుకు ఎక్కువ అవకాశంలేదు. సాధారణ ప్రజలు నూతన ప్రభుత్వ మొదటి బడ్జెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ, గత ప్రభుత్వ వాగ్దానాల దృష్ట్యా ప్రస్తుత ఆర్థిక మంత్రికి ఎదురౌతున్న ప్రతిబంధకాలు ఆర్థికవేత్తలకు తెలుసు. అంతేకాదు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాహక్కు, ఉపాధి, ఆహార హామీ వంటి ఎన్నో పథకాల కారణంగా సమగ్రమైన అధ్యయనం లేకుండా వీటి నుండి దృష్టి మళ్ళించటానికి ఆర్థికమంత్రికి అవకాశంలేదు. ప్రభుత్వ ప్రమాణ స్వీకారం నుండి బడ్జెట్ సమర్పించే తేదీకి కేవలం 45 రోజుల వ్యవధిమాత్రమే ఉండటం వల్ల ఇలాంటి పథకాలను తగురీతిన విశ్లేషించడానికి సమయం చాలా లేదు. అందువల్ల తొందరపడి నష్టాలను ప్రమాదాలను ఆహ్వానించకుండా జాగ్రత్తగా అడుగులు వేయాల్సి వచ్చింది.

మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతుందనుకుంటున్న ఐదు బడ్జెట్‌లలో ఇది మొదటిది. ఈ బడ్జెట్‌ను ఇదే అంచనాలతో విశ్లేషించాలి. దీనితోపాటు మారుతున్న ఆర్థిక వ్యవస్థను జాగ్రత్తగా గమనిస్తూండాలి. ఎందుకంటే ఇలాంటి మార్పులు ప్రాధాన్యతను కూడా మారుస్తాయి కనుక.

ఆర్థిక వాతావరణం – బడ్జెట్ ప్రాధాన్యతలు. గత రెండు సంవత్సరాలుగా మన ఆర్థిక స్థితిగతులను గురించి ఎన్నో విషయాలను మనం చర్చించుకున్నాం. వృద్ధిరేటు 4.5శాతం నుండి 4.7శాతం పడిపోయిన ఈ కాలంలో వ్యవసాయ రంగంలో పెరుగుదల మాత్రం సరాసరి మూడుశాతంగానే ఉన్నది. గనుల రంగం వృద్ధిరేటు మాత్రం రుణాత్మకంగా రికార్డయింది. ఉత్పాదక, నిర్మాణ రంగాల్లో స్తబ్ధత ఏర్పడింది. వాణిజ్య రవాణా రంగాలు కూడా తిరోగమనంలో ఉన్నాయి. ద్రవ్యోల్బణ రేటు మొండిగా నిలబడటం వల్ల, నిత్యావసరాల ధరలు పెరుగుతూనే ఉండటంవల్ల ప్రజలు మన ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణం ఉచ్చులో చిక్కుకుందని భావించారు. విదేశీ చెల్లింపులు ఇంకా ప్రతికూలంగానే ఉండటం వల్లనూ కరెంటు ఖాతా నిల్వచెల్లింపులు కూడా ప్రతికూలంగానే ఉండటం వల్లకరెంటు ఖాతా నిల్వ మూడు శాతంగా ఎప్పటిలాగే ముచ్చెమటలు పట్టించి చివరకు దిగుమతులలో తగ్గుదల వల్ల 1.7 శాతానికి చేరింది.

వృద్ధిరేటులో క్షీణత, ఉత్పత్తి కార్యకలాపాల్లో స్తబ్ధత సహజంగానే నైపుణ్యంగల / లేని కార్మికుల ఉపాధి అవకాశాలను తగ్గిస్తుంది. **ఉత్పత్తి పెరుగుదల శాతంలో ఒక్కపాయింట్ తగ్గితే ఉపాధి అవకాశాలలో 0.18శాతం తగ్గుదల, పేదరికపు రేఖకు దిగువన జీవిస్తున్న ప్రజలలో 0.19శాతం పెరుగుదల రికార్డవుతుంది. మరో విధంగా చెప్పాలంటే ఒక్కశాతం వృద్ధిరేటు తగ్గితే 22 లక్షల మంది ఉపాధి కోల్పోతారు.** దీనర్థం నిత్యావసరాల్లో భారీ ద్రవ్యోల్బణం పేదలపై మరింత తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని. అనవసరమైన, అనుత్పాదక వ్యయాన్ని నియంత్రించకపోవడంతో ప్రభుత్వానికి పేదరికాన్ని తగ్గించే లేదా వృద్ధిరేటును మరింత పెంచేందుకు ఎటువంటి చర్యలను చేపట్టే ఆర్థిక వెసులుబాటు లేకుండా పోయింది. ఫిబ్రవరి 2014లో తన చేతికి వచ్చిన కార్యక్రమాలను / పథకాలను కొనసాగించడంమినహా మన ఆర్థిక మంత్రికి మరో ప్రత్యామ్నాయంకూడా లేకుండా పోయింది. అందువలన వీలైనంత వరకూ ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ వృద్ధిరేటుకు ప్రోది చేసే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వవలసి వచ్చింది. అయితే ఇది పెట్టుబడిదారుల నమ్మకాన్ని నిలుపుకోవడంతోటే సాధ్యమవుతుంది.

**ఈ బడ్జెట్ నుండి ఏం ఆశిస్తున్నాం?**

నూతన ప్రభుత్వ మొదటి బడ్జెట్ నుండి వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ క్రెడిట్ రేటింగ్ ఏజన్సీలు భవిష్యత్ లక్ష్యాలను విజయవంతంగా నెరవేర్చడానికి, వృద్ధిరేటును పురోగమన స్థితిలో ఉంచడానికి సంస్కరణలను, తగిన వ్యూహాన్ని ఆశిస్తున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగం కార్యకలాపాలలో పారదర్శకతను,

**రవీంద్ర ఢొలాకియ**

ఐ.ఐ.ఎం. అహ్మదాబాద్. e-mail.rdholkia@iimahd.ernet.in

స్వచ్ఛతను ఆశిస్తున్నాయి. అదే సమయంలో దేశ పన్ను ఆదాయంలో సింహభాగాన్ని అందచేస్తున్న మధ్య తరగతి ప్రజలు కొంత వెసులుబాటును కోరుతున్నారు.

ఈ వార్షిక బడ్జెట్ 2013-14 సంవత్సరపు ఆర్థిక సర్వేపై ఎటువంటి ప్రస్తావనను నేరుగా చేయనప్పటికీ, ఈ సర్వేపత్రము ఆర్థిక మంత్రికి బడ్జెట్ రూపకల్పనలో మార్గదర్శకంగానిలిచింది. బడ్జెట్ ప్రాధాన్యాలను నిర్ణయించే క్రమంలో ఈ ఆర్థిక సర్వేపత్రము మన ఆర్థిక వ్యవస్థపై స్వాట్ (ఎస్‌డబ్ల్యుఓటి) విశ్లేషణను (S=strength బలాలు, W = Weakness బలహీనతలు, O-Opportunities అవకాశాలు మరియు T - threats ప్రమాదాలు) అందచేస్తున్నది. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పార్లమెంటులో తన బడ్జెట్ ప్రసంగంలో మరో రెండు మాటలు దీనిని గురించి చేర్చిఉన్నట్లయితే అనవసర విమర్శలన్నింటినీ నివారించగలిగి ఉండేవారు, అయినప్పటికీ, బహిరంగంగా ప్రకటించ కుండా సర్వేలోని అనేక సూచనలను ఆర్థికమంత్రి నేరుగా పరిగణనలోకి తీసుకున్నారు. మార్కెట్ వైఫల్యాలలను నిరోధించే చట్టాలను, నిబంధనలను మార్చాలని ఆర్థిక సర్వే ప్రస్ఫుటంగా సూచించింది. ఈ విషయాన్ని ఆర్థికమంత్రి బహిరంగంగా ప్రస్తావించి ఉన్నట్లయితే భవిష్యత్ సంస్కరణలకు మార్గం సుగమమయ్యేది.

అయినప్పటికి కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీ ప్రధాన మార్గనిర్దేశక విధానపత్రంలో స్థిరత్వాన్ని నిలుపుతానని వాగ్దానం చేశారు. విధాన నిర్ణయాలు, పన్నుల విధానాల్లో మార్పులు ఏవీ కూడా వెనుకటి తేదీల నుండి అమలు చేయమని హామీ ఇచ్చారు. అదే సమయంలో మన నూతనప్రభుత్వం ప్రాజెక్టులు అనుమతులకు కాలదోషంపట్టించే విధాన పరమైన పక్షపాతాల వెన్నువిరవడానికి వేగంగా చర్యలు తీసుకున్నది.

**వృద్ధిరేటునుపురోగమింపచేసే చర్యలు**

ఒక సంవత్సరంలో ఆర్థికాభివృద్ధిని ఆ సంవత్సరంలో పొదుపు ప్రేరిత పెట్టుబడులకు అదనపు పెట్టుబడులను చేర్చి ప్రతిభావంతమైన ఉత్పత్తికి దోహదం చేయించడంగా చెప్పవచ్చు. అదనపు ఉత్పత్తికి అదనంగా ఎంత పెట్టుబడి అవసరమో ICOR ( Incremental capital output ratio) ద్వారా నిర్ణయించవచ్చు. మనపెట్టుబడి రేటు 2009-11 సం.రాలలో 36.7 శాతం ఉండగా వృద్ధిరేటు సగటున 0.9శాతంగా రికార్డయింది. అంటే దీని ఐసిఓఆర్ 4.1. అంటే సుమారు 4.1శాతం పెట్టుబడి స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో ఒక్కశాతం పెరుగుదలకు దోహదం చేస్తుంది.

సత్వర ఫలితాలనిచ్చే నిర్ణయాలు ఐసిఓఆర్ తగ్గించడానికీ, తదనుగుణంగా వృద్ధిరేటును మరింత పెంచడానికి ఉపయోగపడతాయి. పొదుపు రేటును పెంచడం, పారిశ్రామిక రంగానికి తగిన రాయితీలనివ్వడం వంటి చర్యల ద్వారా వృద్ధిరేటును ఇతోధికంగా పెంచడానికి బడ్జెట్ ఉపక్రమించింది. సమర్థమైన ఆర్థిక క్రమశిక్షణ ద్వారా, వ్యాపార దోరణులను ప్రోత్సహించడం, అనుత్పాదక రాయితీలను నిర్దాక్షిణ్యంగా తొలగించడం వంటి చర్యల ద్వారా ఆదాయాలను పెంచేందుకు ప్రభుత్వ రంగం ఉద్యుక్తమైంది.

పొదుపు రేటు అధికంగా ఉండడంవల్ల వడ్డీరేట్ల భారం కాకుండా మరింత పెట్టుబడికి మార్గం సుగమమయింది. దీనివల్ల దేశీ / విదేశీ పెట్టుబడులకు కూడా ప్రోత్సాహం లభిస్తున్నది. అదే సమయంలో వ్యవయరంగంలో తీసుకున్న అనేక నిర్ణయాలు కూడా వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తున్నాయి. దాదాపు 8500 కిమీల రోడ్డు నిర్మాణము, స్వేచ్ఛా వాణిజ్య మండళ్లకు పచ్చజెండా, బొగ్గు సరఫరా పెంచడం, నూతనంగా 100 స్మార్ట్ నగరాల నిర్మాణం, జౌళి, రియల్ ఎస్టేట్, గిడ్డంగుల, మధ్యతరహా-చిన్న పరిశ్రమలు, విమాన /నౌకాశ్రయాలు, ఇంధన వనరుల పెంపుదల వంటి చర్యలు ఆర్థికాభివృద్ధికి చేయూత నిస్తాయనడంలో సందేహంలేదు.

**ద్రవ్యోల్బణ ధోరణుల నియంత్రణ**

దేశంలో ప్రస్తుత ద్రవ్యోల్బణ ధోరణులకు ఆహార ధరలు ప్రధాన కారణమన్న విషయం తెలిసిందే. కనుకనే ఆహార వృథాను నియంత్రించేందుకు, పండ్లు కూరగాయలు, ఆహార ధాన్యాల నిల్వ సౌకర్యాలను పెంచడం, వ్యవసాయ ధరలనియంత్రణ వ్యవస్థను సంస్కరించడం వంటి చర్యలకు బడ్జెట్ ఊతమిస్తున్నది. బడ్జెట్ ద్వారా, బడ్జెటేతరమైన ఇటువంటి చర్యలన్నీ వృద్ధిరేటును4.7శాతం నుండి ఆరుశాతానికి పెంచడానికి తోడ్పడుతాయని ఆశిస్తున్నారు.

తర్వాత సమిష్టి డిమాండును నియంత్రించే విషయానికి వస్తే అది కేవలం రిజర్వు బ్యాంకు బాధ్యతమాత్రమేననే అపప్రథ చాలా మందిలో ఉన్నది. దీనితో రిజర్వు బ్యాంకుఒత్తిడికి గురయి వడ్డీరేట్లలో మార్పులు చేస్తూ ఉంటుంది. కానీ యథార్థానికి ప్రభుత్వం ద్రవ్యవిధానం మాత్రమే డిమాండును ప్రభావితం చేస్తుంది. గతంలో స్థూల దేశీయ ఉత్పత్తిలో 14శాతం ఉండే ప్రభుత్వ వ్యయాన్ని కేవలం 13.7శాతానికి తగ్గించడం వల్ల ప్రైవేటు రంగానికి అదనపు కేటాయింపులు వీలైనాయి. పన్ను రాయితీల వల్ల ప్రైవేటు పొదుపు మరింత పెరిగి ప్రైవేటు వినియోగము, పెట్టుబడులు మరింత పెరుగుతాయి.

**విత్త క్రమశిక్షణ**

ఏ బడ్జెట్‌కైనా విత్త క్రమశిక్షణ అత్యంత ప్రధానమైంది. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రభుత్వ పరువు మర్యాదలు విత్త క్రమశిక్షణపైనే ప్రధానంగా ఆధారపడి ఉన్నాయి. గత మూడు సంవత్సరాల వ్యయ ధోరణులనుసరించి వర్తమాన సంవత్సరానికి వ్యయ ప్రాధాన్యాలను ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ & బడ్జెట్ మేనేజ్‌మెంట్ (ఎఫ్.ఆర్.బి.ఎం.) అనుగుణంగా నిర్ణయించే విధానాన్ని గత ఫిబ్రవరిలో ప్రారంభించారు. గత ప్రభుత్వం ఈ లక్ష్యసాధనలో విఫలం కావడంతో నూతన ప్రభుత్వంపై ఈ బాధ్యత మరింత పెరిగింది.

ఈ సవాలును ఆర్థిక మంత్రి జైట్లీ తన పార్టీ సిద్ధాంతాలకనుగుణంగా అంటే తక్కువమందితో మరింత ప్రతిభావంతమైన పాలన అనే సూత్ర ప్రాతిపదికగా స్వీకరించారు. మొత్తం ప్రభుత్వ వ్యయం స్థూల దేశీయోత్పత్తిలో ఎంత శాతంగా ఉందో

చూస్తే ప్రభుత్వ పరిమాణం అవగతమవుతుంది. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రభుత్వ నిర్వహణ వ్యవయం 14శాతం నుండి 13.7శాతానికి తగ్గింది. 2016-17 నాటికి ఇది 12 శాతానికి చేరగలదని అంచనా! ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడమంటే కార్య కాలాపాలను తగ్గించడం కాదు. ప్రైవేటు రంగం, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో కార్యపరిధి విస్తరిస్తూనే ఉంటుంది. స్థూలదేశీయో త్పత్తిలో స్థూలపన్ను వసూళ్ళు 2013-14లోని 10.2శాతం నుండి 2016-17 నాటికి 11.2 శాతానికి పెరుగుతాయని అంచనా! పన్నులరేట్లను పెంచడం ద్వారా కూడా పన్ను పరిధిని మరింత విస్తృతం చేయడం ద్వారా ఇది సాధ్యం. ఆర్థికత కోలుకున్న కొలదీ మధ్యతరగతి వర్గానికి మరిన్ని ప్రయోజనాలు కలుగచేస్తామని ఆర్థికమంత్రి అన్నారు.

రాయితీలు, వడ్డీ చెల్లింపులు ప్రధానంగా ఋణభారాన్ని పెంచుతాయి. ఆర్థికలోటును క్రమంగా తగ్గించడం ద్వారా బయట నుండి తెచ్చే రుణాలు సహజంగానే తగ్గుతాయి. దానితో జిడిపిలో రుణ నిష్పత్తి క్రమంగా కనిష్ఠస్థాయికి చేరుతుంది. ఆర్థిక నిర్వహణలో రాయితీలు ప్రధాన సమస్య. గత ఆర్థిక సంవత్సరానికి రికార్డయిన 2.6 లక్షల కోట్లు రూపాయల రాయితీ భారంలో ఆహార, ఎరువుల, పెట్రోలియం రాయితీలు మూడూ కలిసి 2.5 లక్షల కోట్లు రూపాయలుగా ఉన్నాయి. వీటిలో పెట్రోలియం రాయితీని 85,480 కోట్లు రూపాయల స్థాయి నుండి 63427కోట్లు రూపాయల స్థాయికి తగ్గించారు. అయితే మిగిలిన రెండు ప్రధాన రాయితీలు కొద్దిశాతం పెరగవచ్చు. ఏంచేతనంటే ఈ భారాన్ని 1.5 శాతం మేరకే నియంత్రించారు. వచ్చే సంవత్సరం ఈ మూడురాయితీలు నాలుగుశాతం మేర తగ్గవచ్చు. మరోమాటలో చెప్పాలంటే 2013-14 లో జిడిపిలో 2.3శాతంగా నున్న రాయితీలను 2016-17 నాటికి 1.6శాతానికి తగ్గించడమన్నమాట! ఈ లక్ష్య సాధనకోసమే జైట్లీ తన బడ్జెట్‌లో ప్రభుత్వ వ్యయ నిర్వహణ సంస్థ (Public Expenditure Management Commission, PEMC) ప్రతిపాదించారు.

మరో ఘనవిజమేమంటే 2015-16 వార్షిక ప్రణాళిక కాలానికి రెవెన్యూలోటును పూర్తిగా (సున్నాస్థాయికి) నియంత్రించడం! దీనితో ఇకపై కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే గ్రాంటులను కేవలం మూలధన ఆస్తులను కల్పనలకు మాత్రమే వినియోగిస్తారు.

**ముగింపు :**

ఈ బడ్జెట్ నిజంగా ఒకసవాలు వంటిదే! ఎందుకంటే కేవలం 45 రోజులలో దీని రూపకల్పన జరిగింది. అంతేకాదు స్థూల ఆర్థిక అస్పష్టతలను ఎన్నింటినో పరిష్కరించింది. అయితే దురదృష్టవశాత్తు ఆర్థికమంత్రిగా జైట్లీ కొత్తకావడం వలన ప్రతిపాదనలను మరింత ప్రతిభావంతంగా సమర్పించలేకపోయారు. ఆయన తన ప్రసంగంలో ఆర్థిక సర్వేని మరింతగా ప్రస్తావించి ఉండవలసింది. మొత్తం మీద ఈ బడ్జెట్ వార్షిక ప్రణాళికలో ద్రవ్యోల్బణ ధోరణులను అరికట్టి వాణిజ్యము, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంలో మాత్రం పూర్తిగా విజయవంతం అయింది. ■

## ఆర్థిక మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక

దేశ ఆర్థిక ఆరోగ్యం కనపడుతున్నంత బాగా ఏమీలేదు. నరేంద్రమోడీ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో సమర్పించడానికీ ఒకరోజు ముందు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ విడుదల చేసిన వార్షిక నివేదికలో ద్రవ్యోల్బణాన్ని తక్షణం నియంత్రణలోకి తేవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఆసియాఖండంలోని మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థ యథార్థస్థితి ఎలా ఉందంటే....

**ఆర్థిక లోటు :** దేశ ఆర్థిక పరిపుష్టికి రాయితీలను ప్రధానంగా సంస్కరించాల్సి ఉంది. స్థూల దేశీయోత్పత్తిలో పన్ను నిష్పత్తిని ఇంకా పెంచాల్సి ఉంది. అంతర్గత వనరుల సమీకరణతో నిధులు లేమిని అధిగమించాలని సూచించింది. స్థూలదేశీయోత్పత్తి 2014-15 సంవత్సరానికి 5.4శాతం నుండి 5.9 శాతానికి పెరిగింది. క్షామ పరిస్థితులు, రుతుపవనాల నిశ్శబ్దము సమస్యను ఇంకా పెంచాయి. అయితే విదేశీ చెల్లింపుల స్థితిమాత్రం 2013-14 సంవత్సరానికి మెరుగుపడి దిగుమతులు పరిమాణం తగ్గింది. అయితే ఎరువులు, ఆహార సబ్సిడీని మాత్రం మరింత హేతుబద్ధం చేయాల్సిన తరుణం వచ్చింది. ధరలపై రాయితీ ఇవ్వడం కన్నా, ఆదాయానికి మద్దతు పెంచాలని నిర్ణయించారు.

పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేసి కొన్ని పన్నులు తగ్గించడం వస్తు సేవలపై ఒకే రకమైన పన్ను విధింపు వంటి చర్యలకు పూనుకున్నారు. పరోక్ష పన్నులలో అమ్మకపు పన్నుకు మరింత ప్రాధాన్యమిచ్చారు.

సాధారణంగా విదేశీ మారక నిధులు ఏర్పాటులో రిజర్వుబ్యాంకు మద్దతు ఉంటుంది. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక స్థితిని మరింత సుస్థిరం చేసి ఎలాగైనా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలని నిర్ణయించారు. వృద్ధిరేటు క్షామ పరిస్థితుల వల్ల తగ్గే ప్రమాదం ఉన్నందున లక్ష్యాన్ని కనీసం 5.4 శాతం వద్ద నిర్ణయించారు. మార్చి 2015 నాటికి ఆర్థిక మంత్రి బడ్జెట్‌లోటును 4.3 శాతం నుండి 4.5శాతం స్థాయిలో నియంత్రించగలరన్న ఆశాభావాన్ని వార్షిక నివేదిక వ్యక్తం చేసింది.

గత ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరాంతానికి ఆర్థిక లోటును 4.1శాతానికి తగ్గించాలని లక్ష్యంగా నిర్ణయించింది. అయితే ఈ లక్ష్యసాధన సాధ్యంకాకపోవచ్చుననే ఆర్థిక వేత్తల అభిప్రాయం. వృద్ధిరేటును వేగవంతం చేసి ప్రతినెల ఒక మిలియన్ ఉపాధి అవకాశాలను కల్పిస్తాననే వాగ్దానంతో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చారు. గత 25 సంవత్సరాలుగా ఐదు శాతం కన్నా తక్కువ వృద్ధిరేటుతో కొట్టుమిట్టాడుతున్నామన్న ఆర్థిక వ్యవస్థ మోడిగారి సమర్థ నాయకత్వంలో నూతన జవజీవాలను సంతరించుకోగలదని ఆశిద్దాం.

*యోజన సంపాదకవర్గం*

# బడ్జెట్‌లో వ్యవస్థాపన - ఇంధన రంగాల సమీక్ష

నూతన ప్రభుత్వం యొక్క మొదటి బడ్జెట్ నిధులకొరతతో అల్లాడుతున్న వ్యవస్థాపన రంగానికి దీర్ఘకాలిక నిధులు సేకరణకు మార్గం సుగమం చేసింది. వ్యవస్థాపన పెట్టుబడి నిధులు, నిర్మాణరంగం పెట్టుబడి నిధులను ప్రతిపాదించింది. ఈ రెండు నిధులకు ప్రపంచ మార్కెట్‌లో జవజీవాలనివ్వడానికి కేంద్ర ప్రభుత్వం అనేక పన్ను మినహాయింపులను, పెట్టుబడులను వేగంగా ప్రోది చేసే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలను ప్రకటించి ఊపిరులూదింది.

ఈ నిధులలో భాగస్వాములుగా చేరే పెట్టుబడిదారులను మూలధనప్రయోజనాలకోసం కంపెనీలతో సమంగా పరిగణిస్తారు. ఈపెట్టుబడులకు పన్ను మినహాయింపు ఉంటుంది. అంతేకాదు, ఈ నిధులు ఆర్జించే డివిడెండును కూడా పన్నులేని లాభంరూపంలో భాగస్తులైన పెట్టుబడిదారులకు పంచుతారు. గ్రామీణ వ్యవస్థాపన అభివృద్ధి నిధుల (ఆర్ఐడిఎఫ్)కు మధ్యంతర బడ్జెట్‌లో కేటాయించిన రూ. 5వేల కోట్ల మూలధనానికి మరో రూ. 25వేల కోట్లను చేర్చాలని నిర్ణయించారు. దీనివల్ల వ్యవసాయ, గ్రామీణ రంగాల్లో మరిన్ని వ్యవస్థాపక సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి వీలవుతుంది.

వ్యవసాయ ఉత్పత్తుల నిల్వసామర్థ్యాన్ని పెంచుతూ మరిన్ని గిడ్డంగులను నిర్మించాలని దీనికి తగిన శాస్త్రీయమైన చర్యలు తీసుకోవడానికి వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రూ. 5వేల కోట్లు కేటాయించారు. వ్యవస్థాపన సౌకర్యాలకు ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకుంటున్న దేశాలలో 900లకు పైగా ప్రాజెక్టులతో మన దేశం అగ్రస్థానంలో ఉన్నది. ఈ రకంగా మనం ఏర్పాటు చేసుకున్న విమానాశ్రయాలు, ఓడరేవులు రహదారులు మిగిలిన ప్రపంచానికి నమూనాలుగా నిలిచాయి. అయితే మన దేశంలో ఈ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యానికి కఠినమైన ప్రభుత్వ నిబంధనల వంటి ఆటంకాలు కూడా లేకపోలేదు. దీనికోసం ప్రతిభావంతమైన అధునాతన సమస్య పరిష్కారయంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈవిధంగా ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించటానికి ఆర్థిక మంత్రిత్వశాఖ రూ. 500 కోట్లు కేటాయించింది.

వాణిజ్యాన్ని ఉపాధి అవకాశాలను పెంచే విధంగా తగిన సౌకర్యాల కల్పనకు 16 కొత్త ఓడరేవులను ప్రైవేటు భాగస్వామ్యంలోకి తీసుకురావాలని నిర్ణయం. తమిళనాడులోని టూటికోరిన్ ఓడరేవు మొదటి దశకు, కాండ్లా – ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఓడరేవుల్లో ప్రత్యేక ఆర్థిక మండళ్ళు నిర్మించడానికి రూ. 11,635 కోట్లు కేటాయించారు. దీనితోపాటు దేశంలోని ఓడరేవుల నిర్మాణాల ప్రోత్సాహానికి ఒక సమగ్ర విధాన పత్రాన్ని వర్తమాన ఆర్థిక సంవత్సరంలో వెలువరిస్తారు.

ఎయిర్‌పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ద్వారా నూతన విమానాశ్రయాల నిర్మాణాన్ని ప్రధాన నగరాలు, ద్వితీయ స్థాయి నగరాల్లో ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రారంభిస్తారు. ఇక రోడ్డు రవాణా విషయానికి వస్తే, ఇక్కడ భారీ పెట్టుబడులు అవసరం. దీనికోసం జాతీయ రహదారుల ప్రాధికార (ఎన్.హెచ్.ఎ.ఐ) సంస్థకు ఈశాన్య రాష్ట్రాల్లోని రోడ్లకు రూ. 300 కోట్లతో సహా మొత్తం రూ. 37,880 కోట్లు కేటాయించారు. దీనిలో భాగంగా వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 850 కిమీల జాతీయ రహదారులను అభివృద్ధి పరుస్తారు. పారిశ్రామిక వాడలకు సమాంతరంగా ఎంపిక చేసిన

**డా. హిరణ్మయిరాయ్, డా. అనీల్ కుమార్,** అధ్యాపకులు, యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం & ఎనర్జీ స్టడీస్, డెహరాడూన్

ప్రాంతాలలో 'ఎక్స్‌ప్రెస్' హైవేల నిర్మాణాన్ని కూడా చేపడతారు. ఈ ప్రణాళికల రూపకల్పనకు ఎన్.హెచ్.ఎ.ఐ. రూ. 100కోట్లు కేటాయిస్తుంది.

ఇక ఇంధన రంగ విషయానికి వస్తే బొగ్గురేటుపై టన్నుకు వందరూపాయలు చొప్పున హరితపన్ను విధించడం వల్ల విద్యుచ్ఛక్తి రేటు యూనిట్‌కు 3.5పైసలు చొప్పున అత్యల్పంగా పెరగవచ్చు. గృహాలలో సౌరవిద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు రూ. 1000కోట్ల కేటాయింపు జరిగింది. విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు కూడా 10 సంవత్సరాల పన్నురాయితీ రూపంలో ఒక పెద్ద సహాయాన్ని పొందాయి. సెక్షన్ 80 ఐఎ క్రింద ఈ మినహాయింపు విద్యుత్ ఉత్పత్తి సరఫరా, పంపిణీ చేసే అన్ని కంపెనీలకు 31 మార్చి, 2017 వరకు వర్తిస్తుంది. జమ్ముకాశ్మీర్, రాజస్థాన్, తమిళనాడు, లడఖ్‌లలో నాలుగువేల మెగావాట్ల సామర్థ్యం వరకు సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల స్థాపనకు ఆర్థిక మంత్రి రూ. 500కోట్లు కేటాయించారు. ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న దేశవ్యాప్తంగా ఉన్న లక్షపంపుసెట్లను సౌరవిద్యుత్ ఆధారితంగా మార్చేందుకు మరో రూ. 500కోట్లను కేటాయించారు. ఒక్కొక్క ప్రాజెక్టు నుండి కనీసం ఒక మెగావాట్ సౌరవిద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సౌర పలకలకు మరో వందకోట్ల రూపాయలు కేటాయించారు. గృహాలలో సౌరవిద్యుత్ ఉత్పత్తి ప్రోత్సహించేందుకు సౌరపలకలు, రాగివైరు మొదలైన వాటిపై దిగుమతి సుంకాలను ఐదుశాతానికి తగ్గించారు. అదే సమయంలో పవన విద్యుత్ తయారీలో వినియోగించే బేరింగులను తయారు చేసే కొన్ని లోహాల దిగుమతి సుంకాన్ని కూడా తగ్గించారు. అయితే ఈ బేరింగుల స్వదేశీ తయారీదారులు ఈ రాయితీ చాలా అల్పంగాను, అలస్యంగాను వచ్చిందని అభిప్రాయం వ్యక్తపరిచారు. ఈ రాయితీతో విదేశీ తయారీదారులు తమ ఉత్పత్తులను గుట్టగా మనపై కుమ్మరించే ప్రమాదాన్ని కూడా శంకిస్తున్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో నాణ్యతకు, శుభ్రతకు పెద్ద పీట వేస్తూ నూతన సాంకేతిక పరిజ్ఞానానికి రూ. 100కోట్లు కేటాయించారు.

బొగ్గు పెళ్ళలను చిన్న సైజులో సరఫరా చేయడం, శుభ్రపరచడం వంటి చర్యలకు ప్రాధాన్యతనిస్తూ బొగ్గు ఉత్పత్తిలో నాణ్యత పరిరక్షణకు, పర్యావరణ రక్షణకు సమగ్రమైన చర్యలను ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న మరియు మార్చి 2015 నాటికి ఉత్పత్తి ప్రారంభించనున్న విద్యుత్ కేంద్రాలకు బొగ్గుసరఫరాలోనున్న కొరతను తీరుస్తూ ఆర్థికమంత్రి తగిన ఆదేశాలను కూడా జారీ చేశారు. హరిత వనాలను ప్రోత్సహిస్తు నదులు, కాలువల వెంట సౌరవిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు వందకోట్ల రూపాయలను అదనంగా కేటాయించారు.

బొగ్గు ఆధార మిథేన్ నిల్వల ఉత్పత్తికి ప్రోత్సాహానికి ఈ బడ్జెట్‌లో ప్రత్యేక చర్యలను చేపట్టారు. వీలైనంతవరకు పర్యావరణానికి హానికలించని పెట్రోలియం సహజవాయువు ఉత్పత్తికే అధిక ప్రాధాన్యామిస్తారు. మన దేశంలో ప్రస్తుతం 1500 కిమీ గ్యాసు పైపులైను ఉన్నది. దేశంలోని గ్యాస్‌గ్రిడ్‌ను పూర్తి చేయడానికి మరో 1500కిమీలపైప్‌లైన్ అవసరం ఉంది. దీనిని ప్రైవేటు భాగస్వామ్యం తో పూర్తిచేయాలని ప్రభుత్వం తలపెట్టింది.

గనుల రంగంలో పెట్టుబడులను కూడా ఈబడ్జెట్ ఇతోధికంగా ప్రోత్సహించింది. పర్యావరణానికి హానికలుగకుండా అవసరమైన మేరకు తవ్వకాలు జరిపించాలనేది విధానం. ఖనిజాల వెలికితీతతలో రాష్ట్రాలకు చెల్లించే రాయల్టి సొమ్మును పెంచి ఈ రేటును నిర్ణీత కాలంలో సవరిస్తూ రాష్ట్రాలకు లాభదాయకంగా ఉండేటట్లు చేయడం ప్రభుత్వ ఉద్దేశ్యము. ప్రస్తుతమున్న రాయల్టీని మూడు సంవత్సరాలకు ఒకసారి సవరించే విధానం ప్రకారం తాజా సవరణ ఆగస్టు 2009లో జరిగింది. దీన్ని ప్రస్తుతం రివైజ్ చేయడానికి రాష్ట్రాలకు ఆర్థికమంత్రి తన మద్దతు ప్రకటించారు.

ఈ చర్యలన్నీ 2014-15 వార్షిక బడ్జెట్‌లో ప్రకటించినవే. భవిష్యత్తులో వీటి ఫలాలు వ్యవసాయ రంగాలపై ఆశావహమైన ప్రభావాన్ని చూపుతాయని ఆశిద్దాం! ■

## సమ్మిళిత ఆర్థిక వృద్ధిలో నూతన పోకడ

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక సంస్కరణలలో భాగంగా సమ్మిళిత ఆర్థికాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నది. ఆర్థిక వ్యవస్థలో అనేక రంగాలు, వ్యవస్థలు పరస్పర పూరకాలుగా ఉన్నందున ఈ సమ్మిళిత ఆర్థికాభివృద్ధి మార్గాన్ని ఎంచుకుని యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. ఈ విధానంలో ఇంత వరకు వ్యక్తుల పొదుపు రుణాలు, చెల్లింపులు, బీమా, పెన్షన్ వంటి అంశాలను దేనికి దానినే నిర్వహిస్తున్నారు. కానీ సంక్లిష్టమైన ఈ విధానాలను సులభతరం చేస్తూ అన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తేనున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రభుత్వ రంగ బ్యాంకుల ఇతర ఆర్థిక సంస్థల ప్రధానాధికారులతో చర్చించారు.

ప్రభుత్వం తన కార్యక్రమాలలో గ్రామాలను కాక కుటుంబాలను లక్ష్యాలుగా చేయనున్నది. ప్రస్తుతం దేశంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 7.5కోట్ల కుటుంబాలకు నేటి వరకు ఎటువంటి బ్యాంకు ఖాతా లేదు. ప్రతి గ్రామంలోనూ కనీసం ఒక బ్యాంకు సేవలను అందుబాటులో ఉంచాలనీ, ప్రతికుటుంబానికి కనీసం ఒక బ్యాంకు ఖాతా తెరవాలనీ, మొదటి సంవత్సరం ఒక లక్ష్యంగా నిర్ణయించారు. ప్రాథమిక వ్యవస్థాపన సౌకర్యాలు కనెక్టివిటీ చాలా తక్కువగా ఉండటం వల్ల ఈ లక్ష్యం క్లిష్టంగా ఉన్నది.

*యోజన సంపాదకవర్గం*

# వనరుల సమీకరణ : కేంద్ర బడ్జెట్ 2014-15

ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే అధికంగా వనరులను సమీకరించుకోవాల్సిన తక్షణ అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

పన్నులు, స్థూల దేశీయోత్పత్తి మధ్యనున్న నిష్పత్తి ఎరగాలని ఆయన సూచించారు. గణనీయంగా ఆదాయం పెంచుకోవడం కంటే ప్రధానంగా ఖర్చుతగ్గించుకొని తద్వారా ద్రవ్యలోటును తగ్గించాలని ఆయన అభిప్రాయపడ్డారు.


గత ఆర్థికమంత్రి చిదంబరం కూడా దేశంలో పన్నులకు స్థూలదేశీయోత్పత్తి (జిడిపి) కి మధ్యనున్న నిష్పత్తిని పెంచుకోవాల్సిన అవసరాన్ని గుర్తించారు. 2013లో బడ్జెట్ ప్రవేశపెడుతూ, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటైన భారతదేశంలో పన్నులకు స్థూల దేశీయోత్పత్తి మధ్యనున్న నిష్పత్తి కనిష్ఠ స్థాయిలో ఉందని, అభివృద్ధిని కొనసాగించాలంటే ఇటువంటి కనిష్ఠ స్థాయి నిష్పత్తితో వనరుల సమీకరణ సాధ్యంకాదన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రులు గుర్తించిన దేశంలో పన్నులకు స్థూల దేశీయోత్పత్తికి మధ్యనున్న నిష్పత్తి విదేశాలతోపోలిస్తే 20 దేశాలలో కనిష్ఠ స్థాయిలో ఉంది. బ్రిక్స్ దేశాలలో అట్టడుగు స్థాయిలో ఉంది.

**పన్నులు స్థూల దేశీయోత్పత్తి మధ్య నిష్పత్తి విధాన వ్యత్యాసం**

ఆర్థిక సర్వే 2013 -14 ప్రకారం పన్ను బడ్జెట్‌లో ప్రతిపాదించిన దానికంటే తక్కువగానున్న రెవెన్యూ పన్నుల ఆదాయం ముఖ్యంగా పరోక్షపన్నుల అంశంలో, అంత ఆశాజనకంగా లేదు. వనరుల పెంపునకు ప్రభుత్వం చేపట్టే చర్యలకు అవరోధంగా పరిణమించే ప్రమాదముంది. దురదృష్టవశాత్తూ, ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెటరీ మేనేజ్‌మెంట్ చట్టం - 2003లో నిర్దేశించిన ఆర్థికలోటు లక్ష్యాలను చేరుకునే దిశలో గత ప్రభుత్వాలు ఖర్చులో కోత విధించాయి. ఆర్థిక మనుగడకు ఫిస్కల్ కన్సాలిడేషన్ చాలా ముఖ్యం. సామాజిక ఖర్చులలో కోత విధించడందా్వరా దీనినిసాధించే ప్రక్రియలో ఆర్థిక విధాన వ్యత్యాసాలలక్షణాలను మరలా ఒకసారి అధ్యయనం చేయడంఅవసరం.

ప్రభుత్వ ఖర్చు పరిమాణాన్ని ఫిస్కల్ స్పేస్‌గా పరిగణిస్తారు. ఫిస్కల్‌స్పేస్ మానవాభివృద్ధిలో పౌష్టికాహారలోపం, ఆకలి, పేదరికం, పరిశుభ్రమైన త్రాగునీరు లభ్యంకాకపోవడం, అపరిశుభ్రత వంటి విశ్వవ్యాప్త సమస్యల పరిష్కారానికి ప్రజలకు సేవలందేలా చేస్తుంది. తనకు అందుబాటులో నున్న రాబడుల ఆధారంగా దీనిని నిర్ధారిస్తారు. పన్నులకి జిడిపికి మధ్యనున్న నిష్పత్తి అంశంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలు, సమకాలీన అభివృద్ధి చెందుతున్న దేశాలకంటే ఎంతో వెనుకబడి ఉంది. బ్రెజిల్ ఈ నిష్పత్తి 33.2శాతం భారతదేశంలో ఈ నిష్పత్తి 16.3శాతంగా నమోదైంది.

మధ్యంతర బడ్జెట్‌తో పోలిస్తే కేంద్రప్రభుత్వ వార్షిక బడ్జెట్ రూ. 31వేల కోట్లు హెచ్చు. బడ్జెట్ ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పరిమాణాన్ని జిడిపిలో 139శాతంగా నిర్వచించాయి. 2009-10లో బడ్జెట్ పరిమాణంలో జిడిపి 15.9శాతంగా ఉండేది. ప్రస్తుతం ఇది గతంలోకంటే తగ్గింది. రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌వారీ ఖర్చులను కలగలిపి చూస్తే, అత్యధిక కేంద్ర, రాష్ట్రాల మొత్తం బడ్జెట్ ఖర్చు 2009-10లో 28శాతం గా నమోదైంది. ఆర్థిక వ్యవస్థ పరిమాణంతోపోలిస్తే ప్రభుత్వ ఖర్చు తీవ్రత అభివృద్ధి చెందిన






**రోహిత్ జ్యోతిష్,** రీసెర్చ్ కన్సల్టెంట్, సిబిజిఏ, e-mail.rohit@cbgaindia.org.

**పూజ రంగ ప్రసాద్,** సీనియర్ ప్రోగ్రాం కన్సల్టెంట్, సిబిజిఏ. e-mail.rpooja@cbgaindia.org

దేశాలలోను, కొన్ని సమకాలీన అభివృద్ధిచెందుతున్న దేశాలలోనూ చాలా హెచ్చు. ఉదాహరణకు ఇది బ్రెజిల్‌లో 39.9శాతం ఆర్థిక సహకారం మరియు అభివృద్ధి సంస్థ (ఓఇసిడి) దేశాలలో ఇది 2010లో 46.3శాతంగా నమోదైంది.

**ప్రభుత్వ ప్రధాన ఆదాయ వనరులు**

గత నాలుగేళ్లలో సమర్పించిన బడ్జెట్‌లో పేర్కొన్న వివిధ ఆదాయ వనరులు వీటిలో స్పష్టంగా కనిపించే పన్ను రాబడిలోటును పన్నేతర రాబడి పెంపుద్వారా పూడ్చటం. మధ్యస్థ విత్తన విధానం వ్యూహం ప్రకారం, 2013-14లో 10శాతం పన్నేతర రాబడి పెరగాలంటే గ్యారంటీ రిడింప్షన్ ఫండ్ వంటి ప్రజా ఖాతాలో ఖర్చుకాకుండా మిగిలిన వనరులను వెలుగులోకి తేవాలి. పన్ను రాబడి మధ్యంతర బడ్జెట్‌లో 21.15శాతం పెరుగుతాయని అంచనా. అయితే ఇది 2013-14 సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం ఈ పెరుగుదల 17.24శాతంగా నమోదైంది. ఈ సవరణ అనంతరం కూడా పన్ను ఆదాయంలో ఆశించిన వృద్ధి ఆశాజనకంగా ఉంది.




పన్నేతర ఆదాయానికి డివిడెండ్లు మరియు లాభాలు ప్రధాన వనరుగా ఉంది. (దీనిలో ప్రభుత్వ రంగ సంస్థలనుంచి వచ్చే డివిడెండ్లు రిజర్వుబ్యాంక్ వద్దనున్న మిగులు నిధులు, జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థలనుంచి ప్రభుత్వానికి సమకూరే డివిడెండ్లు మిళితమై ఉన్నాయి. సమకూరిన పన్నేతర రాబడి రూ. 90,229.28 కోట్లు మధ్యంతర బడ్జెట్‌లో సూచించినదానికంటే 16.8శాతం ఎక్కువగా నమోదైంది. ఆర్థిక సేవల ద్వారా సమకూరిన పన్నేతర రాబడి రూ. రూ.79,535.63కోట్లు. ఇది మధ్యంతర బడ్జెట్‌లో సూచించినమొత్తం కన్నా 23.7శాతం హెచ్చు ద్రవ్యోల్బణం హెచ్చుగా ఉన్న సమయంలో ఆర్థిక సేవల ద్వారా సమకూరే పన్నేతర రాబడి ప్రభావం ఆర్థిక వ్యవస్థపై ఏ మేరకు ఉంటుందో విశ్లేషించవలసిన అవసరం ఉంది. ఋణేతర క్యాపిటల్ రాబడులు, ఋణాలు తిరిగి చెల్లింపును మినహాయిస్తే, అంచనాలు, అడ్వాన్సు చెల్లింపులు (పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా సమకూరిన నిధులు) ద్వారా సమకూరే నిధులు మధ్యంతర బడ్జెట్‌లో రూ. 63,425 కోట్లు ఉంటుందని అంచనా.


(In Percent)

Table 3

| Year | Total Direct Tax (Percent GDP) | Total Indirect Tax (Percent GDP) | Tax-GDP Ratio (Percent) |
|---|---|---|---|
| **2008-09** | 5.9 | 10.5 | 16.4 |
| **2009-10** | 5.8 | 9.7 | 15.5 |
| **2010-11** | 5.8 | 10.5 | 16.3 |
| **2011-12 (RE)** | 5.6 | 10.7 | 16.4 |
| **2012-13 (BE)** | 5.7 | 11.6 | 17.2 |

**బడ్జెట్ 2014-15 వ్యూహాలు**

ప్రభుత్వం ఒక ఏడాదిలో వస్తువులు, సేవల పన్నును (జిఎస్‌టి) విధించడానికి పూనుకొంది. సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభిప్రాయాల మేరకు ప్రస్తుతం అమలౌతున్న ప్రత్యక్ష పన్నుల కోడ్ బిల్లును సమీక్షించడానికి నిర్ణయించింది. స్థిరమైన ఎవరికి హాని కలిగించని పన్నుల విధానాన్ని ప్రవేశపెట్టడం అనే ఎన్నికల హామీలో భాగంగా, పన్నులకు సంబంధించిన విభేదాలను తగ్గించడానికి కొన్ని చర్యలు ప్రభుత్వం చేపట్టింది. ముందస్తు ధరల ఒప్పందం (ఎపిఎ) అనే చర్య, పన్నుల అధికారులకూ, వ్యాపారసంస్థలకూ కూడా ఉపయోగకరంగా ఉండే చర్య. దీని ప్రకారం వ్యాపార సంస్థలు నిర్దిష్టమైన బదలాయింపు ధర నిర్ణయం విధానాలపై ఆడిట్ నిర్వహించుటకు అంగీకారం తెలపవలసి ఉంటుంది. దీనిని పన్నుల విభేదాలు కనిష్ఠస్థాయిలో పరిష్కరించడానికి ఏ విధంగా నిర్వర్తించాలో బడ్జెట్‌లో పేర్కొన్నారు. 'రోల్‌బ్యాక్' వెసులుబాటు ద్వారా భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యకలాపాలకు సంబంధించి వార్షిక కొనుగోలు ఒప్పందాలు కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో గత నాలుగు సంవత్సరాలలో చేపట్టిన అంతర్జాతీయంగా చేపట్టిన కార్యకలాపాలకూ వర్తిస్తుంది. ఆర్మ్స్ లెన్త్ ప్రైజ్ లెక్కించడానికి రేంజి కాన్సెప్ట్‌ను, ఒకే కార్యకలాపానికి సంబంధించి గత కొన్నేళ్లుగా అమలైన ధరల విధానాన్ని సరిపోల్చడం వంటి విధానాలను బడ్జెట్లో ప్రకటించారు. గత కొద్ది కాలంగా వ్యాపార, పరిశ్రమ వర్గాలు బహుళజాతి సంస్థలు ఇటువంటి బదలాయింపు ధరల విధానాన్నే అమలు చేయమని కోరుతున్నప్పటికీ, ఆదాయం పెరుగుదల పై వీటి ప్రభావం ఏ విధంగా ఉంటుందో పరిశీలించవలసి ఉంటుంది.




*తరువాయి 56వ పేజీలో...*

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ - 2014లోని స్థూల ఆర్థికాంశాలు

కేంద్రంలో ఇప్పుడున్నది కొత్త ప్రభుత్వం. పాత ప్రభుత్వంనుండి వారసత్వంగా అందుకున్న ఆర్థిక వ్యవస్థలో ప్రముఖంగా చెప్పుకోదగినవి–వృద్ధి క్షీణత, అధిక ద్రవ్యోల్బణం, అధిక కరెంట్ ఖాతా లోటు, పెద్దఎత్తున ఆర్థిక అసమానతలు. 2014–15 సంవత్సరానికి ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్‌ను చూడంగానే నాకు ఆర్థిక గణాంకాలు కనబడలేదు. అంతకంటే ఎక్కువగా స్థూల ఆర్థికవ్యవస్థ చట్రం కనిపించింది. ఆర్థిక మంత్రి చేసిన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక–ద్రవ్య విధానాలను ఎలా సమన్వయం చేయబోతున్నారో సూచనలు కనిపించాయి. మరీ ముఖ్యంగా ఆయన "నూతన ద్రవ్య విధానం" ప్రకటన చేసినప్పుడు ఇది మరీ ప్రముఖంగా కనిపించింది. బడ్జెట్ కేటాయింపులు, విధాననిర్ణయాలకు సంబంధించిన ఆర్థిక గణాంకాలకంటే స్థూల ఆర్థిక వ్యవస్థ చట్రంమీద ఈ వ్యాసాన్ని కేంద్రీకృతం చేస్తున్నాను.

మనదేశంలో మొదటినుండి ద్రవ్యవిధానంకంటే ఆర్థికవ్యవస్థ ఆధిపత్యం ఎక్కువ. ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనను భారత రిజర్వుబ్యాంకు (ఆర్‌బిఐ) చాలా చురుగ్గా తీసుకుంటున్న కొన్ని చర్యలతో సమన్వయపరుస్తూ పరశీలించాల్సిన అవసరముంది. ఉర్జిత్ పటేల్ కమిటీ నివేదిక నేపథ్యంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి, స్థూల ఆర్థికవ్యవస్థలో తనవంతు పాత్ర నిర్వహించడానికి మరింత స్వేచ్ఛకావాలని ఆర్‌బిఐ కోరుతున్నది.

స్థూల ఆర్థిక వ్యవస్థ చట్రం ప్రస్తుత ప్రభుత్వానికి సంబంధించిన రెండు ప్రాధాన్యతలను వెల్లడిస్తున్నది. 1. వృద్ధిని పునరుజ్జీవింపచేయడం 2. స్థూల ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వాన్ని సాధించడం. వీటితో వ్యవస్థ గాడిలో పడుతుంది. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం పాత ప్రభుత్వ విధానాల "కొనసాగింపు", "మార్పు"...రెండింటినీ పాటిస్తామని చెబుతున్నది. బడ్జెట్‌లో "కొనసాగింపు" అవకాశాలు దేనికి సంబంధించి ఉంటాయంటే...జాతి ప్రయోజనాలకు సంబంధించినవి, ముఖ్యంగా గత ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక స్థిరీకరణ పద్ధతులు. అయితే కొత్త ద్రవ్య విధాన చట్రం అని బడ్జెట్‌లో పేర్కొన్న అంశం మాత్రం కొంత ఆందోళన కలిగిస్తున్నది.

**1. ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ**

వృద్ధి పునరుజ్జీవం, ఆర్థిక స్థిరీకరణ అంటే ఘర్షణలు, రాజీలతో కూడుకున్నది. ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంమాత్రం ఆర్థిక చతురతకున్న విశిష్టతను ప్రస్ఫుటం చేస్తున్నది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్థూల దేశీయోత్పత్తి(జిడిపి) లో 4.1 శాతానికి ఆర్థికలోటును నియంత్రించడం ప్రభుత్వం ముందున్న పెనుసవాల్ అని నిజాయితీగా అంగీకరించారు. ఆర్థిక స్థిరీకరణ మార్గాన్ని ఈ బడ్జెట్ మధ్యకాలికంగా పరిగణించింది. అంటే ఆర్థికలోటును 2015–16 లో 3.6శాతానికి, 2016–17లో జిడిపిని 3శాతానికి తగ్గించాలనేది దీని లక్ష్యం.

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చాలా పదునైన మార్పులు చేయాలని ఆర్థిక సర్వేలు ఘోషించినా ఆర్థిక లోటుకు సంబంధించి జిడిపిని 3శాతానికి తగ్గించాలన్న లక్ష్యం మినహా బడ్జెట్‌లో మరే ఇతర ప్రస్తావన లేదు. అయితే ఖర్చులు తగ్గించుకోవడంకంటే రాబడిని పెంచడం ద్వారా ఆర్థిక స్థిరీకరణ లక్ష్యాలను సాధిస్తామని కొంత అస్పష్టంగా చెప్పినా, ఇది నిజంగా స్వాగతించాల్సిన చర్య. కానీ లోటు లక్ష్యాలకు సంబంధించి తాత్కాలిక బడ్జెట్‌తో పోలిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో పెద్ద మార్పులేమీలేవు.

**పట్టిక–1**

**లోటు లక్ష్యాలు**

| | 2013–14 సవరించిన అంచనాలు | | 2014–15 బడ్జెట్ అంచనాల | |
|---|---|---|---|---|
| జిడిపి | తాత్కాలిక బడ్జెట్ | సాధారణ బడ్జెట్ | తాత్కాలిక బడ్జెట్ | సాధారణ బడ్జెట్ |
| రాబడిలోటు అంచనా | 2.2 | 2.0 | 1.8 | 1.6 |
| రాబడిలోటు | 3.3 | 3.3 | 3.0 | 2.9 |
| ఆర్థిక లోటు | 4.6 | 4.6 | 4.1 | 4.1 |

**లేఖా చక్రవర్తి**

అసోసియేట్ ప్రొఫెసర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ & పాలసీ, న్యూఢిల్లీ e-mail : lekha.chakraborty@nipfp.org.in

| | 2015-16 లక్ష్యం | | 2016-17 లక్ష్యం | |
|---|---|---|---|---|
| రాబడిలోటు అంచనా | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| రాబడిలోటు | 2.0 | 2.2 | 1.5 | 1.6 |
| ఆర్థిక లోటు | 3.6 | 3.6 | 3.0 | 3.0 |

సెప్టెంబర్, 2012లో ఆమోదం పొందిన కొత్త ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (ఎఫ్ ఆర్‌బిఎం) చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఈ లోటు లక్ష్యాలున్నాయి. ఈ నిబంధనల ప్రకారం రాబడి లోటును 2015-16కల్లా పూరిస్తారు. అదే సమయంలో జిడిపిలో 2శాతానికి ఉండేవిధంగా నియంత్రిస్తారు. లక్ష్యాలను అలాగే ఉంచినప్పటికీ, ఆర్థిక స్థిరత్వానికి అవలంబించే మార్గాన్ని ఈ బడ్జెట్‌లో విభిన్నంగా ప్రతిపాదించారు. జిడిపిలో 1.4శాతం పన్నేతర రాబడి అంచనాలను 2014-15 బడ్జెట్‌లో 1.7శాతంగా పెరిగే అవకాశాలపై ఈ మార్గం ఆధారపడి ఉంటుందన్నారు. జూన్, 2014లో వార్షిక ఖాతాల ముగింపుకు సంబంధించి మాలేగామ్ ప్యానల్ సిఫార్సులను అమల్లో పెట్టడం ద్వారా ఆర్‌బిఐ డివిడెండ్లను సవరించడంవల్ల పన్నేతర రాబడి పెరుగుతుందని అంచనా వేశారు. 2013-14లో ప్రభుత్వానికి చెల్లించిన రు.33వేల కోట్ల డివిడెండ్‌తో పోలిస్తే 2014-15లో ఇది రు.46వేలకోట్లకు పెరుగుతుందని అంచనా. రుణేతర పెట్టుబడి వసూళ్లనుండి కూడా రాబడి వస్తుందన్న అంచనాలతో ప్రభుత్వేతర కంపెనీల్లో ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ అంచనాలు రు.15వేల కోట్లవద్ద అలాగే ఉంచుతూ. 2014-15కు ప్రతిపాదించిన తాత్కాలిక బడ్జెట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలను రు.36,925కోట్లనుంచి రు.43,425 కోట్లకు పెంచారు.

ఆర్థికమంత్రి బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చిన ఆర్థిక స్థిరత్వ చట్టాన్ని విశ్లేషిస్తే అది మునుపటిలాంటిది కాదని అర్థమవుతున్నది. ఆశ్చర్యకరంగా ఆయన ఆర్థికలోటుకు సంబంధించిన అదరణీయమైన పద్ధతులకు కూడా ప్రాధాన్యత ఇవ్వలేదు. ఈపద్ధతుల్లో ఆర్థికలోటు ప్రైవేట్ పెట్టుబడులను రానీయదు, పైగా వడ్డీ రేట్లను పెంచుతుంది. అయితే చక్రవర్తి, వినోద్‌ల అధ్యయనాలను పరిశీలిస్తే ఆర్థికలోటువల్ల వడ్డీరేట్ల పెరుగుతాయనడానికి, ప్రైవేట్ పెట్టుబడులు రావనడానికి సాక్ష్యాలు లేవని తేలుతుంది. అయితే కేంద్ర మంత్రి ప్రతిపాదించిన ఆర్థిక స్థిరత్వంలో 'తరాల మధ్య రుణభారం-ఇవ్వాల్టి రుణం రేపటితరానికి పన్ను భారం' అన్న అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఇది బాగుంది. లోటును మౌలిక సదుపాయాల పెట్టుబడులతో సహా ఉత్పాదకతకు ఉపయోగించడంలో ప్రైవేట్ కార్పొరేట్ పెట్టుబడులు రావనే సమస్య ఉండదు. కచ్చితంగా వస్తాయి. ఆయన ఏ పద్ధతి అనుసరిస్తే ఏమిటి, తలాతోకాలేని ప్రజాదరణ పథకాలను పక్కనబెట్టి ఆర్థికలోటు తగ్గించడానికి ప్రాధాన్యమిచ్చారు.

**కొత్త ద్రవ్య విధానం**

స్థూల ఆర్థిక స్థిరత్వం, వృద్ధిని సాధించడానికి ద్రవ్యోల్బణం చాలా ముఖ్యమైన అవరోధం అని మనం వాదనకోసం అనుకున్నా, ద్రవ్యోల్బణం అనేది భారత్‌లో కేవలం ద్రవ్యానికి సంబంధించిన ఒక ప్రక్రియేనా అనే ప్రశ్న మిగిలిపోతుంది. ద్రవ్యసంబంధమైన వాటితోపాటూ సరఫరారంగంలో ఎదురయ్యే కుదుపులు కూడా కారణం అంటే అంగీకరించాల్సిన పరిస్థితి. 2014-15 బడ్జెట్ వ్యవసాయ రంగంలో ధరల ఊగిసలాట సమస్యను పరిష్కరించాలన్న అంశాన్ని గుర్తించింది. రు.500 కోట్లతో స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేసింది. అయితే ఇరాక్ యుద్ధం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు సరఫరా రంగంలో అక్రమాలకు కారణంకాగా, ద్రవ్యోల్బణ నియంత్రణకు ఆర్థికమంత్రి బడ్జెట్‌లో మరింత స్పష్టతనివ్వాల్సింది. అలా ఇవ్వకపోగా కొత్త ద్రవ్య విధానానికి ప్రాధాన్యతనిచ్చారు. పాత పద్ధతులకు ఇది విరుద్ధం.

మనదేశంలో మొదటినుంచీ ఆర్థిక విధానాల ఆధిపత్యానికే అలవాటుపడి విధాన నిర్ణయాల సమయంలో బడ్జెట్ రూపకర్తలకే తొలి నిర్ణయావకాశం ఇచ్చాం. ఆర్థిక విధానాల ఆధిపత్యం అంటే లోటును పూడ్చడం. అంటే ముద్రించిన కరెన్సీ కట్టలతో కానేకాదు. కొన్ని దశాబ్దాల క్రితం అలాగే చేశారు. ఇప్పుడు దాన్నుంచి బయట పడ్డాం. కొత్త స్థూల ఆర్థిక విధానాల్లో ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఆర్‌బిఐకి స్వేచ్ఛ ఇవ్వడానికి వ్యక్తమయిన ఏకాభిప్రాయాన్ని ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించదలుచుకున్నా. ఒకవేళ ఇదే నిజమయితే కొత్త బడ్జెట్ ఆందోళనకరమే. స్థూల ఆర్థిక విధానం పట్ల ఏకాభిప్రాయం అంటే ఇదేనా ?

ఆర్.బి.ఐకి, ప్రభుత్వానికి మధ్య సంబంధాలు అంటే ద్రవ్య విధానానికీ, ఆర్థిక విధానానికీ మధ్య సంబంధాల వెసులుబాటుపట్ల ఆర్‌బిఐ, 2014 నివేదిక కొంత ఆందోళన వ్యక్తంచేసింది. కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బిఐ ప్రాథమిక లక్ష్యం ధరల స్థిరీకరణేనని మూడు నివేదికలు స్పష్టంగా చెప్పాయి.

ద్రవ్యోల్బణం అనేది ద్రవ్యసంబంధమైన సమస్య అయినందున, వడ్డీరేటు మార్పులద్వారా మాత్రమే దాన్ని నియంత్రించే అవకాశం ఉన్నందువల్ల ద్రవ్య విధానం ద్వారా ధరల స్థిరీకరణను సాధించవచ్చని స్థూల ఆర్థిక విధానాలపట్ల నూతన ఏకాభిప్రాయం (ఎన్‌సిఎం) వివరించింది. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ద్రవ్య విధానమే

*తరువాయి 53వ పేజీలో...*

# ఆర్థికలోటు-ధోరణులు, సమస్యలు

కేంద్ర బడ్జెట్ అంటే ప్రభుత్వ ఖర్చులు, ఆదాయం లెక్కలు మాత్రమే కాదు. ఈ దేశ పౌరుల ఆర్థిక-సామాజిక స్థితిగతుల్లో నిర్మాణాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు సమర్థ సాధనం. బడ్జెట్ దృక్పథం, నిర్దేశిత లక్ష్యాలను బట్టి ఆర్థిక వృద్ధి రేటు, సమ్మిళిత అభివృద్ధిలో దేశం ఎంతవేగంగా ముందుకు వెళుతుందనే అంశం ఆధారపడి ఉంటుంది. దీనికితోడు స్థూలంగా వివిధ రంగాలు, ప్రాంతాల అభివృద్ధి, ప్రత్యేకించి అభివృద్ధి ఫలాలందని వర్గాల సంక్షేమానికి ఇచ్చే ప్రాధాన్యాన్ని బట్టి బడ్జెట్ ప్రాముఖ్యాన్ని, ప్రభావాన్ని విశ్లేషించాల్సిఉంటుంది. ముఖ్యంగా దారిద్ర్య నిర్మూలన, అసమానతల తగ్గింపు, ఉపాధి అవకాశాల పెంపుతో నిరుద్యోగాన్ని రూపుమాపడం, ధరలను అదుపు చేయడం, సమాజంలోని అన్నివర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆర్థికాభివృద్ధిని పట్టాలెక్కించడం బడ్జెట్ ప్రధాన ఉద్దేశ్యంగా ఉండాలి.

కొన్నేళ్లుగా ప్రపంచ ఆర్థికరంగంలో అస్థిరత, దేశ అంతర్గత ఆర్థిక ఒడిదుడుకులు, ద్రవ్యవిధానం మన ఆర్థిక విధానంలో ప్రముఖంగా వినిపించే అంశాలు. దేశ ఆర్థికాభివృద్ధి ప్రధానంగా ద్రవ్య క్రమశిక్షణ, స్థిరత్వం, అన్నింటికి మించి ద్రవ్యలోటును నిర్దేశిత స్థాయికి కట్టడి చేయడంపై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో ద్రవ్యలోటు, దాని ప్రభావం, భారత ఆర్థికవ్యవస్థకు అది కలిగించే చిక్కులు తదితర అంశాలపై ప్రాథమిక అవగాహన కలిగించడం ఈవ్యాసం ఉద్దేశ్యం.

**ద్రవ్యలోటు-దాని ప్రభావం**

ద్రవ్యలోటు అంటే (ప్రభుత్వ రుణాలు మినహా) ప్రభుత్వానికి సమకూరే నిధుల కంటే, వ్యయం బాగా పెరిగిపోవడం. రుణాలు మినహా అని ఎందుకంటే ప్రభుత్వాని జమ అయ్యే/కానున్న మొత్తం రెవెన్యూలో రుణాలను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల ప్రభుత్వ ఆదాయ, వ్యయాల మధ్య వ్యత్యాసం స్పష్టంగా తెలుస్తుంది. మరింత స్పష్టంగా చెప్పుకోవాలంటే ప్రతిపాదిత ఆర్థిక సంవత్సరంలో నిధుల లోటును భర్తీ చేయడానికి ఎంత మొత్తంలో రుణాలు చేయాల్సి ఉంటుందనే విషయాన్ని ఈ ద్రవ్యలోటు సూచిస్తుంది. ఈ ద్రవ్యలోటు ముఖ్యంగా రెవెన్యూలోటు, మూలధన వ్యయం అనే రెండు అంశాలతో ముడిపడి ఉంటుంది. ప్రభుత్వ వ్యయం విషయంలో రుణ సేకరణపై ఎంతగా ఆధారపడి ఉన్నామో ఇది తేటతెల్లం చేస్తుంది. ద్రవ్యలోటు అనేది ఇటు ఒక దేశ ఆర్థిక వృద్ధి రేటు, దాని రుణభారాన్ని లెక్కించడానికి సాధనంగా ఉపయోగిస్తారు. పై అంశాలన్నీ ఒక దేశ ఆర్థిక సౌష్టవాన్ని, ప్రజల ఆర్థిక స్థితిగతులను నిర్ధారిస్తాయి. ద్రవ్యలోటు ప్రభావం ఆర్థికరంగ పురోభివృద్ధిని ఎంతగా ఉత్తేజితం చేస్తుందో, సరైన విధంగా నియంత్రించకపోతే అంతగానూ నష్టాన్ని కలుగజేస్తుంది.

**ద్రవ్యలోటుతో సహజంగా వచ్చే విపరిణామాలు**

- ఒక ఆర్థిక సంవత్సరంలో ఏకమొత్తంలో ఎంత రుణ సేకరణ అవసరమో ద్రవ్యలోటు లెక్కిస్తుంది.
- రుణాలు పెరిగిపోతే తదనుగుణంగా వడ్డీభారం పెరిగి రుణాల చెల్లింపును భవిష్యత్తులో క్లిష్టతరం చేస్తుంది.
- ద్రవ్యలోటు భారం పెరిగితే వడ్డీ చెల్లింపులకే కొత్తగా రుణాలు చేయాల్సి రావచ్చు. చివరకు దేశం రుణ ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఉత్పన్నం కావొచ్చు.
- ద్రవ్యలోటును విదేశీ రుణాల ద్వారా భర్తీ చేయాలంటే రాజకీయపరమైన సమస్యలకు దారితీస్తుంది. దేశ రోజువారి ఆర్థిక కార్యకలాపాల్లో విదేశీ పెత్తనానికి ఆస్కారం ఏర్పడుతుంది.
- వడ్డీ చెల్లింపుల కారణంగా రెవెన్యూ వ్యయం పెరిగితే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం వెచ్చించే నిధుల్లో అనివార్యంగా కోతపడుతుంది. ఇది వృద్ధిని దెబ్బతీస్తుంది.
- ద్రవ్యలోటును అధిగమించడానికి మార్కెట్ నుంచి భారీ మొత్తంలో ప్రభుత్వం రుణ సేకరణ జరపడం వల్ల అది వడ్డీ రేట్లపై ప్రభావం చూపుతుంది. వడ్డీ రేట్లు పెరిగితే ప్రైవేటు రంగానికి రుణ సేకరణ భారమై పెట్టుబడులు సన్నగిల్లే అవకాశం ఉంది. అది పరోక్షంగా దేశ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

**డాక్టర్ అమియకుమార్ మహోపాత్ర**

అధ్యాపకుడు, ఏపిజె స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, న్యూఢిల్లీ. e-mail : amiyacademics@gmail.com

### నిర్దిష్టమైన నష్టాలు

గ్లోబల్ మాంద్య పరిస్థితులకు తోడు, నానాటికి పెరుగుతున్న కరెంట్ అకౌంట్ లోటు, తగ్గిపోతున్న స్థూల జాతీయ పొదుపు, పడిపోతున్న వినియోగం తదితర స్థూల ఆర్థిక కారణాలతో గడచిన ఐదేళ్లుగా వృద్ధి మందగించింది. దీంతో విధాన నిర్ణేతలు ద్రవ్యలోటును తలకెత్తుకోవాల్సి వచ్చింది. మందగమనంలో ఉన్న ఆర్థికవ్యవస్థకు ఊపిరులూదడానికి దీనినొక ప్రతిచర్యగా ఉద్దేశించారు. అయితే ద్రవ్యలోటు అదుపు తప్పి ఆర్థిక రంగం భారీ మూల్యం చెల్లించుకోవాల్సివచ్చింది. దీంతో ద్రవ్య స్థిరత్వాన్ని సాధించడానికి ప్రభుత్వం ఏటా 0.6శాతం మేరకు జీడీపీలో ద్రవ్యలోటును తగ్గించుకుని 12వ పంచవర్ష ప్రణాళికా కాలం ముగిసేనాటికి (2016-17) జీడీపీలో దానిని 3 శాతానికి పరిమితం చేయాలని సాహసోపేత చర్యలు ప్రారంభించింది. అందుకోసమే 2014-15 బడ్జెట్‌లో ప్రభుత్వం ద్రవ్యలోటును 4.1శాతంగా నిర్దేశించింది.

భారీగా పెరిగిన ద్రవ్యలోటు కారణంగా ఆర్థికరంగానికి కలిగిన చేటును చక్కదిద్దడానికి, బడ్జెట్ కేటాయింపుల విషయంలో సమర్థంగా, సమన్వయంతో వ్యవహరించడానికి భారత ప్రభుత్వం ద్రవ్యజవాబుదారీ, బడ్జెట్ యాజమాన్య చట్టం(ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజిమెంట్ యాక్ట్-2003 (ఎఫ్ఆర్ఎంబీఏ)ను అమలులోకి తెచ్చింది. ఫలితంగా ద్రవ్యలోటు అంశం ఇటీవలి కాలంలో ప్రాముఖ్యం సంతరించుకుంది. ప్రజల దృష్టిని ఆకర్షించింది.

### గణాంక విశ్లేషణ-ద్రవ్యలోటుపై ప్రస్తుత ధోరణులు


#### జీడీపీలో శాతాల విశ్లేషణ ఆధారంగా..

గడచిన దశాబ్దకాలంలో (2004-05 నుంచి 2014-15) ద్రవ్యలోటు అంచనాలను పరిశీలించి, దాని ప్రభావం ఇటీవలి పరిస్థితులతో పోల్చి అధ్యయనం చేయడం వలన ఈ అంశంపై సమగ్రమైన అవగాహనకు రావడానికి వీలు కలుగుతుంది. ఈ కింది పట్టికలో 2004-05 నుంచి 2014-15 మధ్యకాలంలో భారత్‌లో ద్రవ్యలోటు అంచనాలు, ఎఫ్ఆర్‌బీఎంఏ అమలు తరువాత పరిణామాలను విశ్లేషణ అందించడం జరిగింది.

పట్టిక 1 ప్రకారం 2004-05 నుంచి 2008-09 మధ్యకాలంలో ద్రవ్యలోటు జీడీపీలో 4.4 శాతం, 4.3శాతం, 3.8 శాతం, 2.5 శాతంగా క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఇది కేవలం ద్రవ్య స్థిరత్వ విధానం ఫలితమే. ఎఫ్ఆర్‌బీఎంఏ అమలులోకి వచ్చిన తరువాత పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కన్పించి 2008 వరకూ ద్రవ్యస్థితి అదుపులో ఉంది. కానీ ఆ తరువాత మళ్లీ ద్రవ్యలోటు భారీగా పెరిగి 2009-10 నాటికి జీడీపీ 6.9శాతానికి చేరుకుంది. గ్లోబల్ మాంద్యాన్ని ఎదుర్కొని దేశంలో వృద్ధి రేటుకు ఊతం ఇవ్వడానికి నిధుల కల్పన ద్వారా తిరిగి ద్రవ్యలోటు పెరిగింది.

2009-10 అనంతర కాలంలో ద్రవ్యలోటు అంచనా తగ్గుముఖం పట్టి 2010-11లో జీడీపీలో 5.5శాతం, 2011-12లో మరింతగా తగ్గి 4.6శాతంగా ఉంది. ద్రవ్య స్థిరత్వాన్ని సాధించాలన్న ప్రభుత్వ సంకల్పంతో ఎఫ్ఆర్‌బీఎంఏను పటిష్టంగా అమలు చేయడం వల్ల ద్రవ్యలోటు అదుపులోకి వచ్చింది. అయితే 2012-13లో యూరో సంక్షోభం, దేశ ఆర్థికరంగంలో స్వల్పస్థాయి మాంద్య పరిస్థితుల వల్ల అది స్వల్పంగా 5.1శాతానికి పెరిగి, తిరిగి 2013-14లో 4.8శాతానికి దిగి వచ్చింది. కానీ ఇటీవల కేంద్ర బడ్జెట్ (2014-15)లో ఆర్థిక మంత్రి కేల్కర్ సిఫారసులకు అనుగుణంగా స్పష్టంగా ద్రవ్యలోటును జీడీపీలో 4.1శాతంగా పరిమితం చేయనున్నట్టు పేర్కొన్నారు. **ఏదేమైనా 2016-17 కల్లా ద్రవ్యలోటును గణనీయంగా తగ్గించి జీడీపీలో 3శాతానికి పరిమితం చేయాలన్న సంకల్పం ప్రస్తుత బడ్జెట్లో వ్యక్తమైంది.**

ద్రవ్యలోటు అంచనా (జిడిపిలో శాతంగా)




పట్టిక 1 : ద్రవ్యలోటు అంచనా (జీడీపీలో శాతం)

| సంవత్సరం | 2004-05 | 05-06 | 06-07 | 07-08 | 08-09 | 09-10 |
|---|---|---|---|---|---|---|
| అంచనా | 4.4 | 4.3 | 3.8 | 3.3 | 2.5 | 6.9 |

పట్టిక1ఎ :

| సం. | 2010-11 | 11-12 | 12-13 | 13-14 |
|---|---|---|---|---|
| అంచనా | 5.5 | 4.6 | 5.1 | 4.8 |

ఆధారం : బడ్జెట్ డాక్యుమెంట్ల ఆధారంగా రచయిత క్రోడీకరణ

**పట్టిక 2: ద్రవ్యలోటు...అంచనా, వాస్తవికతల వ్యత్యాసం**

| సంవత్సరం 2 | 004-05 | 05-06 | 06-07 | 07-08 | 08-09 | 09-10 |
|---|---|---|---|---|---|---|
| ద్రవ్యలోటు | | | | | | |
| అంచనా | 4.4 | 4.3 | 3.8 | 3.3 | 2.5 | 6.8 |
| వాస్తవలోటు | 4 | 4.1 | 3.5 | 2.7 | 6.0 | 6.4 |
| వ్యత్యాసం | 0.4 | 0.2 | 0.3 | 0.6 | -3.5 | 0.4 |

పట్టిక 2ఎ

| సంవత్సరం | 2010-11 | 2011-12 | 2012-13 | 2013-14 | 2014-15 | |
|---|---|---|---|---|---|---|
| ద్రవ్యలోటు అంచనా | 5.5 | 4.6 | 5.1 | 4.8 | 4.1 | |
| వాస్తవలోటు | 4.9 | 5.7 | 4.8 | - | - | |
| వ్యత్యాసం | 0.6 | -1.1 | 0.3 | - | - | |


**ఆధారం : బడ్జెట్ పత్రాల ఆధారంగా రచయిత క్రోడీకరణ**

**అంచనాలు, వాస్తవ లోటు నడుమ వ్యత్యాసం ఆధారంగా విశ్లేషణ**

ఎఫ్ఆర్‌బీఎంఏ-2003 అమలులోకి వచ్చిన తరువాత 2008-09లో ద్రవ్యలోటు అంచనాలకు, వాస్తవానికి భారీ వ్యత్యాసం కనిపించింది. ద్రవ్యజవాబుదారీ చట్టం అమలులో వైఫల్యాన్ని సుస్పష్టం చేస్తూ వాస్తవ ద్రవ్యలోటు జీడీపీలో 3.5శాతంగా ఉంది. (చూడుదు పట్టిక 2).

ప్రణాళికకు, వాస్తవ లక్ష్యసాధనకు మధ్య ఎంత వ్యత్యాసం ఉందో సమగ్ర విశ్లేషణ కోసం 2004-05 నుంచి 2012-13 నడుమ ద్రవ్యలోటు అంచనా, వాస్తవలోటు గణాంకాలను తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణను ప్రతిబింబించే ఈ వ్యత్యాస 04-05 నుంచి 2007-08 మధ్యకాలంలో 0.2 శాతం నుంచి 0.6 శాతంగా అదుపులో ఉన్నట్టు సుస్పష్టం చేస్తుంది. కానీ 2008-09లో గ్లోబల్ మాంద్యం వల్ల దేశంలో తలెత్తిన ఆర్థిక అస్థిర పరిస్థితుల్లో ప్రభుత్వం వృద్ధికి చేయూత ఇవ్వడానికి ద్రవ్యఉదారత ప్రదర్శించడంతో తిరిగి లోటు పెరిగి జీడీపీలో 6శాతానికి ఎగబాకింది. ఇది ఉద్దేశించిన అంచనా (2.5శాతం) కంటే బాగా ఎక్కువ. అనంతర కాలంలో 0.4 నుంచి 1.1 శాతంగా అదుపులో కనిపిస్తున్న ఈ వ్యత్యాసాలు ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణకు, సమర్థ ద్రవ్యయాజమాన్యానికి తీసుకున్న చర్యలకు అద్దం పడతాయి.

**ద్రవ్యలోటు అంచనా (యథార్థాలు శాతంలో)**




**స్పష్టమైన నిధుల మొత్తం ఆధారంగా విశ్లేషణ**

ద్రవ్యలోటు తగ్గింపును కేవలం జీడీపీ శాతాల్లో లెక్కించడం కాకుండా ద్రవ్య వినిమయంలో వాస్తవిక, అంచనాల మధ్య వ్యత్యాసాలను విశ్లేషించాల్సి ఉంటుంది. అందుకోసం దేశంలో మొత్తంగా నిధుల వినిమయాన్ని, రుణ భారాన్ని అర్థం చేసుకోవడానికి ఈ పరిపూర్ణ గణాంకాలను అందించడం జరిగింది.

**పట్టిక 3 : భారత్‌లో ద్రవ్యలోటు వృద్ధి**


**భారత్‌లో ద్రవ్యలోటు వృద్ధి : ఎఫ్ఆర్ఎంబీఏ అనంతర కాల విశ్లేషణ(రూ.కోట్లలో)**

| సం | **2004-05** | **05-06** | **06-07** | **07-08** | **08-09** | |
|---|---|---|---|---|---|---|
| అంచనా | 137407 | 151144 | 148686 | 150948 | 133287 | |
| వాస్తవిక | 125202 | 146435 | 142573 | 126912 | 336992 | |
| సం | **09-10** | **10-11** | **11-12** | **12-13** | **13-14** | **14-15** |
| అంచనా | 400996 | 381408 | 412817 | 513590 | 542499 | 531177 |
| వాస్తవలోటు | 418482 | 373591 | 515990 | 490190 | - | - |

ఆధారం : బడ్జెట్ అంచనాలు

2004-05 సంవత్సరంలో వస్తవంగా వ్యయం చేసింది రూ. 1,25,202 కోట్లు. కానీ తదనంతర ఆర్థిక సంవత్సరాల్లో 2006-07 వరకు ఈ వ్యయం గణణీయ స్థాయిలో పెరిగింది. కఠిన నియమాలతో ఎఫ్ఆర్‌బీఎంఏ అమలులోకి వచ్చిన తరువాత వాస్తవ ప్రభుత్వ వ్యయం పరిశీలిస్తే 2007-08లో రూ. 1,26,912కోట్లకు తగ్గింది. అలాగే 2008-09లో అంతక్రితం ఏడాదితో పోలిస్తే ఒక్కసారిగా (బడ్జెట్ అంచనా రూ. 1,33,287కోట్లు మాత్రమే) రూ. 3,36,993 కోట్లకు ఎగబాకింది. ఈ మొత్తం అంతక్రితం ఏ ఆర్థిక సంవత్సరంలోని వ్యయంతో పోల్చి చూసినా రెండు రెట్లు అధికం.


బడ్జెట్ అంచనాల ప్రకారం చూస్తే 2010-11లో ద్రవ్యలోటు అంచనా రూ. 3,81,408 కోట్లు. ఈ వ్యయం 2009-10తో పోలిస్తే స్వల్పంగా తక్కువ. కానీ మొత్తంగా గడిచిన ఆర్థిక సంవత్సరాల్లో ప్రభుత్వ వ్యయాలను పరిశీలిస్తే అది క్రమానుగతంగా పెరుగుతున్నట్టు తెలుస్తుంది. తద్వారా బడ్జెట్ అంచనాల్లో ద్రవ్యలోటుకు సంబంధించి భారీ పెరుగుదల (రూ. 4,00,996 కోట్ల నుంచి రూ. 5,31,177కోట్లు వరకు) కనిపిస్తుంది. జీడీపీతో పోల్చి చూసి శాతాల్లో ద్రవ్యలోటు తగ్గినట్టు కనిపించినా, వాస్తవ వ్యయాలను పరిశీలిస్తే ప్రభుత్వ వాస్తవ రుణావసరాలు గణనీయంగా పెరిగాయన్నది ఈ గణాంకాలను బట్టి తెలుస్తుంది. ఇది ఆందోళనకర పరిణామమే. జీడీపీ శాతం ప్రకారం చూసినా, వాస్తవ వ్యయాల ప్రకారం చూసినా ద్రవ్యలోటును కట్టడి చేయడం ద్వారానే దేశ ఆర్థిక సౌష్టవాన్ని కాపాడుకోగలం.




ప్రభుత్వ వ్యయానికి సంబంధించి అంచనా, వాస్తవ నిధుల వెచ్చింపులను పోల్చి చూస్తే 2008-09 నుంచి 2014-15 మధ్యకాలంలో (2010-11, 2013-14 మినహా) మొత్తంగా ప్రభుత్వ వ్యయం బాగా పెరిగినట్టు స్పష్టమవుతుంది.

**ప్రభుత్వ చర్యలు**

ఎన్నో అంశాలను పరిశీలిస్తేగానీ వ్యయ నియంత్రణ సాధ్యంకాదు ద్రవ్యక్రమశిక్షణ చట్టం నిర్దేశించినట్లు 2016-17 నాటికి ద్రవ్యలోటును




మూడు శాతానికి నియంత్రించాలంటే ఆర్థిక వ్యవస్థను విస్తరించడం, పన్ను వసూళ్ళు, నియంత్రణను మరింత సమర్థవంతం చేయడం, ప్రజల ప్రాతినిధ్యంతో సమర్థమైన ప్రభుత్వనిర్వహణ వంటి ఎన్నో చర్యలు అవసరం.

**ఈ చర్యలను మనం క్రింది విధంగా వివరించవచ్చు**

**వ్యయహేతుబద్ధీకరణ**

వ్యయ నియంత్రణ అంటే ఎన్నో చర్యల సమాహారం. ఆహారం, ఎరువుల, పెట్రోలియం ఉత్పత్తులపై ఇస్తునటువంటి భారీ రాయితీలకు కత్తెర వేయాలి. వ్యయ సంస్కరణల సంఘాన్ని ఒకదాన్ని ఏర్పాటు చేసి, వివిధ పద్దులకు కేటాయించిన మొత్తాలను పునర్విమర్శచేయాలి. రాయితీలు, ఇతర కేటాయింపులు షెడ్యూలు కులాలు, జాతులు, మహిళలు, పేదల వంటి లక్షిత వర్గాలకు ఖచ్చితంగా చేరేటట్లు చూడాలి.

**పెట్టుబడుల ఉపసంహరణ**

ప్రభుత్వ రంగ సంస్థల నుండి పెట్టుబడులను ఉపసంహరించడమంటే కుటుంబంలోని వెండి బంగారాలను అమ్ముకోవడమే. దీనివల్ల ఉపాధి అవకాశాలు ఆదాయ వనరులు సన్నగిల్లుతాయి. అంతేకాదు రాజ్యాంగం నిర్దేశించిన సమసమాజ స్థాపన లక్ష్యాలు దెబ్బతింటాయి. మిగులు వనరులున్న సంస్థల నిధులు కూనారిల్లుతున్న సంస్థలకు చేయూతనిస్తే ప్రభుత్వ ఆదాయానికి గండిపడదు.

**పన్ను - పన్నేతర ఆదాయాల పెంపు**

పన్నులు, పన్నేతర ఆదాయ వనరులు పరిధిని పెంచి రాబడిని పెంచాలి. ద్రవ్యలోటును నిర్దేశిత పరిధిలోనే నియంత్రంచడం లక్ష్యం.

ప్రజల సామాజిక ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించాలి. పేదలు నిరుపేదల, బలహీన వర్గాలకు అభివృద్ధిఫలాలు అందకపోతే ప్రజాస్వామ్యమే అపహాస్యంపాలువుతంది. కనుకనే ప్రభుత్వం బడ్జెట్ రూపకల్పనను చేపట్టి తద్వారా సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషిచేయాలి. ■

# పేదరికం-పోషకాహార లోపాల నిర్వహణ - పరిష్కార మార్గాలు

కేంద్రంలో ఇప్పుడు కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ప్రజలకు కూడా ఎన్నో చేస్తామని వాగ్దానాలు చేస్తున్నది. ఆ మేరకు నిర్ణయాలు కూడా తీసుకుంటున్నది. వాటిలో ప్రముఖంగా చెప్పుకోదగినది–ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం. అలాగే తీవ్రమైన పేదరికం, పోషకాహార లోపం సమస్యలకు జాతీయ స్థాయి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించడం. 2014–15 బడ్జెట్‌లో ఈ హామీల అమలుకు కేటాయింపులు కూడా జరిగాయి. అయితే ఇవేమీ మనకు కొత్త కాదు. వింటూనే ఉన్నాం. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండీ పేదరికం, పోషకాహార సమస్యలమీద లెక్కలేనన్ని కార్యక్రమాలు, పథకాలు అమలయ్యాయి. సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసిడిఎస్) 40 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. ఇక జాతీయ గ్రామీణ ఆరోగ్య కార్యక్రమం(ఎన్ ఆర్ హెచ్ ఎం) ఇటీవలే మొదలైంది. పలు జాతీయ ఉపాధి కల్పనా పథకాల అనుభవాన్ని రంగరించి ప్రకటించిన పథకం –పనిహక్కు కల్పిస్తూ ఇచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ.)

**1. ఎక్కడ చూసినా పేదరికం...ఇంకానా ! ! ! ఎందుకు ?**

పేదరికం ఎన్ని రూపాల్లో ఉన్నా తొలగించడానికి మన దగ్గర బోలెడన్ని కార్యక్రమాలు, పథకాలు ఉన్నాయి. వీటిలో ఏ ఒక్కటి కూడా ఒక మనిషికి వ్యక్తిగతంగా కానీ, కుటుంబం మొత్తానికిగానీ, కనీస స్థాయిలో జరుగుబాటుకు అవకాశమిచ్చేదిగా లేదు. ఇక ఉపాధి, స్వయంఉపాధి వంటి పథకాల్లోనయితే ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.పి. ఒక కుటుంబాన్ని పేదరికం నుండి బయటపడేయడానికి సరిపడాసాలీనా ఖర్చుకూడా హామీ ఇచ్చేటట్టు లేదు. స్వయం ఉపాధి, స్వయం సహాయక బృందాలు సంపాదించగల ఆదాయం కూడా వారిని పేదరికంబారిన పడకుండా కాపాడేవిధంగా ఉండడంలేదు. ఈ పథకాల ద్వారా ఆదాయం పెరుగుదల వారివారి పెట్టుబడులు, వాటినుంచి వచ్చే రాబడిమీద ఆధారపడి ఉంది.

పేదరికం పరిధిలోలేని కుటుంబాల్లోకూడా స్త్రీలు, వృద్ధులు వికలాంగులు పేదలుగా ఉండవచ్చు. జాతీయ వృద్ధాప్యపింఛను పథకంకానీ, వితంతు పింఛను పథకంకానీ, వికలాంగుల పింఛను పథకం కానీ వీరికి కనీస జరుగుబాటుకు సరిపడా ఆదుకోలేవు.

అన్ని ప్రభుత్వ శాఖలు ఉమ్మడిగా సమన్వయంతో పేదరికం మీద దాడిచేయాలన్న చిత్తశుద్ధి ఎక్కడా కన్పిచడంలేదు. పేదరికాన్ని తొలగించడానికిగానీ, పేదరికంబారిన పడకుండా ఉండడానికి గానీ మూకుమ్మడిగా అన్ని పథకాలు, కార్యక్రమాలను అమలు చేయకుండా ముక్కలు ముక్కలుగా దేనికది అమలుచేస్తున్నారు. నిజానికి జరగాల్సిందేమిటి? **వాస్తవంగా ఎవరు పేదలు, వారలా ఎందుకయ్యారన్నది గుర్తించాలి. పేదరికం నుండి ఎవరు బయటపడ్డారు? ఎలా బయటపడ్డారు? లోగడ పేదలు కానివారు ఇప్పుడెలా అయ్యారు. వారిని పేదరికంలోకి నెట్టబడకుండా ఎలా నివారించగలం?** పేద కుటుంబంలో పుట్టారు కాబట్టి ఒక వ్యక్తి పేదవాడయ్యాడా లేక అనారోగ్యంతోనా, నిరక్షరాస్యతవల్లనా, పనులుచేతకాకనా, ఆస్తులు పోగొట్టుకోనా....ఎలా..వారెలా పేద వారయ్యారు? వాళ్ళు పేదరికంనుంచి బయటపడాలంటే నిర్దిష్టంగా చేయాల్సిందేమిటి? ఒక గ్రామంలో ప్రజలు పేదరికంనుండి బయటపడ్డారని రాష్ట్ర ప్రభుత్వం ఎలా తెలుసుకుంటుంది? 2014లో పేదగా ఉన్న ఒక కుటుంబం 2015, 2016లో పేదరికం ఛాయలు వదిలించుకుందని ఎవరు నిర్ధారిస్తారు ? పేదరిక నిర్మూలన చర్యలవల్ల ఒక గ్రామంకానీ, పట్టణంకానీ పూర్తిగా పేదరికం నుండి వైదొలగిందని పరిశీలించి చెప్పే ప్రయత్నాలు జరిగాయా? పేదరికంలో లేనివారు పేదరికం బారినపడకుండా ఏం చర్యలు తీసుకున్నారు? అసలు వారిని పేదరికంలోకి నెడుతున్న పరిస్థితులేమిటి? వాటికి పరిష్కారాలేమిటి? ఆ పరిస్థితులు వ్యక్తులకు ఎదురవుతున్నాయా? లేక వృత్తులవారికీ, బృందాలకు లేదా ప్రాంతాలకు ఎదురవుతున్నాయా? వీటినన్నింటినీ తక్షణం పరిష్కరించాల్సి ఉంది.

**ఆశాకపూర్ మెహతా,** అధ్యాపకులు, ఐఐపిఎ. e-mail : aashakapurmehta@gmail.com
**సంజయ్ ప్రతాప్,** పరిశోధనాధికారి, ఐఐపిఎ, e-mail : sanjay.prtp@gmail.com

**సమగ్ర శిశు అభివృద్ధి సేవాపథకం (ఐసిడిఎస్) - జాతీయ గ్రామీణ ఆరోగ్య కార్యక్రమం (ఎన్.ఆర్.హెచ్.ఎం)**

పేదరికాన్ని తొలగించడానికి మనకున్న అనేక కార్యక్రమాల ద్వారా సత్ఫలితాలను ఎలా రాబట్టగలం ? సక్సేనా నివేదిక ప్రకారం పోషకాహార లోపానికి చాలా కారణాలున్నాయి. వైద్యచికిత్స, టీకాలవంటివి అందుబాటులో లేకపోవడం, ప్రసవ సంబంధమైనవి, సంస్థాగత సదుపాయాలు తక్కువగా ఉండడం, ముదిరిన రోగాలు, ఆహారం, పోషక విలువవున్న పదార్థాలు, వైద్యవిద్యవంటివి అందుబాటులో లేకపోవడం, బాల్య వివాహాలు, బాల గర్భిణులు, స్త్రీలల్లో రక్తహీనత, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, మూఢాచారాలు, త్రాగునీటి నాణ్యత, పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవడంవీటి నివారణకు పరిష్కారాలను గుర్తించడంతోపాటూ ఐసిడిఎస్, ఎన్.ఆర్.హెచ్.ఎంలు ఈ విషయంలో కీలక పాత్ర వహిస్తాయని కూడా గుర్తించడం ముఖ్యం.2014-15 బడ్జెట్లో ఐసిడిఎస్ను పునరుద్ధరించి, పటిష్టం చేసారు. అందరికీ అందుబాటులో ఉండేవిధంగా మార్పులు చేశారు.

2014-15 బడ్జెట్లో ఐసిడిఎస్కు రు.18,995కోట్లు కేటాయించారు. దీన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి 14లక్షల అంగన్వాడీ కేంద్రాలను 7,076 ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. ఇప్పుడు ఐసిడిఎస్ పథకాన్ని ప్రోత్సాహపథకం ప్రపంచబ్యాంకు సాయం పొందే అదనపు మొత్తం రూ. 18.691 కోట్లు రూపాయలు కేటాయించారు.

ప్రజల అవసరాల మేరకు ప్రామాణికమైన వైద్యసదుపాయాలు చౌకగా అందించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఆరోగ్య కార్యక్రమ (ఎన్ఆర్హెచ్ఎం)ని జాతీయ ఆరోగ్య కార్యక్రమం (ఎన్హెచ్ఎం) గా పేరు మార్చారు. మాతా శిశు మరణాలను తగ్గించడానికి, టీకాలను పెంచడానికి, మానవ వనరుల అభివృద్ధికి, వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి చర్యలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఆశ, ఆయుష్ కార్యక్రమాలను కూడా అవసరమయిన వర్గాలవారికి అందుబాటులోకి తెచ్చారు.

**సత్ఫలితాలకోసం మెరుగైన కార్యక్రమాలు**

**ప్రాదేశిక చిత్రపటాలు :** జిల్లా, తాలూకా స్థాయిలోనే కాక గ్రామ స్థాయిలో వీటిని రూపొందిండంవల్ల అంగన్వాడీ కేంద్రాలు(ఎడబ్ల్యుసి) ఎక్కడికక్కడ ఉన్నాయి. ఇంకా ఎక్కడ అవసరమవుతాయి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర వైద్య సౌకర్యాలు ఎన్ని అవసరమవుతాయి అనేది కూడా గుర్తించవచ్చు.

**సమస్య తీవ్రత ఉన్న ప్రాంతాలు :** ప్రతి పంచాయతీలో, మండలంలో, జిల్లాలో సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్న చోట్ల దృష్టి, వనరులు, శ్రమ ఎక్కువగా కేంద్రీకరించాలి. క్షయ, కుష్టువంటి నిర్దిష్ట రోగాలను పూర్తిగా నిర్మూలించాలన్నా, పోషకాహార లోపాలు తగ్గించాలన్నా ఇది తప్పనిసరి. అస్సాం, కేరళలలో సంచార, వైద్యశాలలు మారుమూలప్రాంతాలకు సేవలందిస్తున్నాయి.

**మౌలిక సదుపాయాలు :** అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రదేశాలు కానీ, వాటిలో మౌలిక సదుపాయాలు కానీ సరిగా ఉండడంలేదు. మరుగుదొడ్లు కూడా ఉండడం లేదు. 12వ ప్రణాళికలో వీటిని 'ఆడుతూ పాడుతూ నేర్చుకునే' కేంద్రాలుగా మలిచే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పక్కా సదుపాయాలతో వీటిని నడిపే పథకాలు రచించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలి. సిబ్బందికొరత తీర్చడం, మందుల నిల్వలు పెంచడం, సేవలు అందరికీ అందేటట్లు చేయడంవంటి చర్యలు తీసుకోవాలి. చేతిలో డబ్బులు లేని కారణంగా వైద్య సదుపాయం అందలేదనే మాట ఎక్కడా వినబడకూడదు.

**పనిభారం, ప్రేరణ, శిక్షణ :** ఐసిడిఎస్, ఎన్హెచ్ఎం వంటి పథకాల అమలు విజయవంతం కావాలంటే సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాల్సి ఉంటుంది. ఉద్యోగాల ఖాళీలు నింపడం, నిధుల కేటాయింపు హేతుబద్ధం చేయడం, పర్యవేక్షణ పెంచడం, శ్రమదోపిడీ నివారించడం వంటి వాటిపై శ్రద్ధచూపాలి. వారికి నిర్దేశించిన లక్ష్యాలకు అదనంగా ఇతరత్రా పథకాల పనులు, కార్యక్రమాలు అప్పగించకూడదు.

ఐసిడిఎస్ కార్యక్రమం పర్యవేక్షణలో 20-25 అంగన్వాడీ కేంద్రాల తనిఖీకి ఒక సూపర్వైజర్ చేయాలి. రవాణా సౌకర్యాలు సరిగాలేని మారుమూల ప్రాంతాలుకూడా ఒకదానికొకటి దూరంగా ఉన్నప్పుడు వాహన సదుపాయం లేకుండా తనఖీలు చేయడం కష్ట సాధ్యం. తనిఖీ కేంద్రాల సంఖ్యను తగ్గించాలి.సిబ్బంది నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచాలి.

**పని స్వచ్ఛందం, చెల్లింపులు నామమాత్రం :** ఐసిడిఎస్, ఎన్హెచ్ఎం ప్రయోజనాలను సమర్థంగా లబ్దిదారులకు అందచేయడంలో కీలకపాత్ర స్వచ్ఛంద సేవకులదే. వీరు అంగన్వాడీవారైనా, ఎడబ్ల్యుహెచ్ వారైనా, 'ఆశా'వారైనా కావచ్చు. అయితే వీరికి గౌరవ వేతనం చెల్లిస్తారు. ఉద్యోగ భద్రత ఉండదు. పథకాలు సద్వినియోగం కావాలంటే చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న వీరి డిమాండ్లు నెరవేర్చాలి.

**గమ్యం :** అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలవద్దకే ప్రజలు వస్తారని ఎదురుచూస్తూ కూర్చోకుండా లక్ష్యంగా నిర్దేశించుకుని ప్రజల వద్దకే వెళ్ళడం మొదలుపెడితే ఫలితాలు అనూహ్యంగా ఉంటాయి. ఒడిషా, ఛత్తీస్గఢ్లో పోషకాహారలోపం చాలావరకు తగ్గడానికి కారణం అక్కడ అమలుచేసిన 'మితానిన్' కార్యక్రమం. (మితానిన్ అంటే వారి స్థానిక భాషలో స్నేహితురాలని అర్థం). స్థానిక ప్రజలు ఎంపికచేసి పంపిన మితానిన్లకు అవసరమయిన శిక్షణ ఇచ్చి మారుమూల ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్ళి సేవలు అందించే

ఏర్పాటుచేసారు. అందువల్ల ప్రజలకు వారి గడప దగ్గరే వారి సమస్యలు పరిష్కారం చేయడానికి ఐసిడిఎస్, ఎన్‌హెచ్‌ఎం కార్యకర్తల పనితీరును సమీక్షించి పంచాయతీ స్థాయిలో సరైన యంత్రాంగాన్ని రూపొందించాలి.

**ఊరుమ్మడి యాజమాన్యం :** ఐసిడిఎస్ ను పటిష్టం చేయడానికి మధ్యప్రదేశ్‌లోని రత్లాం జిల్లాలో నాందీ ఫౌండేషన్ వాళ్ళు 'బచ్‌పన్' నమూనా అమలుచేశారు. దీనివల్ల కూడా పోషకాహార లోపం బాగా తగ్గింది. 'ఏక్‌తా సమూహ్'లను ఏర్పాటుచేసి వీటిద్వారా పథకాల పర్యవేక్షణ జరిపారు. ఏక్‌తా సమూహ్‌లలో పంచాయతీ సభ్యులు, గ్రామస్థాయి ప్రభుత్వ సిబ్బంది, పౌరులుంటారు. అలాగే ఒడిషాలో గ్రామస్థాయిలో ఏర్పాటుచేసిన జాంచ్‌కమిటీ(నిఘా సంఘం) మంచి ఫలితాలనిస్తున్నది. ఐసిడిఎస్ పర్యవేక్షణతోపాటూ ధాన్యాల కొనుగోలు వికేంద్రీకరణపై, గ్రామ సంఘాలు,స్వయం సహాయక సంఘాలు, మహిళా మండళ్ళు నిర్వహించే భోజన ఏర్పాట్లపై నిఘా వేసి ఉంచుతుంది.

**బడ్జెట్ :** బడ్జెట్ కేటాయింపులు సరిపడాలేకపోయినా సకాలంలో నిధులు విడుదల చేయకపోయినా పథకాల అమలుకు ఆటంకాలేర్పడతాయి. కేంద్రంనుండి రాష్ట్రాలకు నిధులు విడుదల కావడంలో జాప్యానికి చాలా కారణాలుంటాయి. బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధంకాకపోవడం, యుటిలైజేషన్ సర్టిఫికేట్లు లేకపోవడం వంటివి వాటిలో కొన్ని. రాష్ట్రాలు వాటి వాటా నిధులు అవి ఇవ్వకపోయినా కేంద్ర గ్రాంటులు అమలుకావు. ఆరోగ్య సంరక్షణకు సంబంధించి భారత ప్రభుత్వం చేసే వ్యయం ప్రపంచదేశాలకన్నింటికంటే తక్కువ. ప్రతికుటుంబం వారి ఆదాయంలో 71.13శాతం ఆరోగ్య సంరక్షణకు ఖర్చు పెడుతుంటే ప్రభుత్వం తన మొత్తం వ్యయంలో 19.67శాతం మాత్రమే ఖర్చుపెడుతున్నది. అదే ఆరోగ్యానికి పెట్టే మొత్తం ఖర్చులో బ్రిటన్ 87శాతం, ఫ్రాన్స్ 80శాతం, థాయ్‌లాండ్ 64శాతం ఆరోగ్య సంరక్షణకు ఖర్చుపెడుతున్నాయి. అందువల్ల మనం కూడా కేటాయింపులు పెంచాల్సిన అవసరముంది.

జిడిపిలో 0.9శాతం నుండి 2-3శాతం వరకు ప్రభుత్వం ఖర్చు పెంచాలని ఎన్‌హెచ్‌ఎం డిమాండ్ చేస్తున్నది. ఇదిగాక స్వచ్ఛమైన త్రాగునీరు, ఆరోగ్యకరమైన పరిసరాల వంటి వాటికి కూడా కేటాయింపులు పెంచాలి.

**లక్ష్యాలు తీరలేదు, ప్రాధాన్యతలు పట్టుతప్పాయి :** పోషకాహార లోపాల నివారణకు సంబంధించి ఎఎంఆర్, ఎంఎంఆర్‌ల నిర్దేశించుకున్న లక్ష్యాలు నెరవేరలేదు. ఐసిడిఎస్‌లు, ఎన్‌హెచ్ఎంలు ఉన్నా పోషకాహారలోపం వల్ల జరిగే అనర్థాల భారం, జబ్బుల భారం పెరుగుతూనే ఉన్నది. రోగాల పాలవుతున్నవారిలో పురుషులకంటే స్త్రీలే అధికమని గణాంకాలు సూచిస్తున్నాయి. రోగగ్రస్తులకు, మరణాలకు మధ్య, చికిత్సా సౌకర్యాలకు, స్త్రీల ఆరోగ్య సంరక్షణా చర్యలకు మధ్య ఉన్న తేడా ఆందోళనకరంగా ఉంది.

ప్రసవ సమయంలో స్త్రీల మరణాలను తగ్గిస్తూ పునరుత్పత్తికి సంబంధించిన ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ స్త్రీల జీవితకాలం ఆరోగ్యంపట్ల ఎక్కువ శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. దానికి తగ్గట్టుగా ప్రణాళికలు రచించాలి. అందువల్ల గణాంకాల సేకరణలో పురుషులు, స్త్రీల వివరాలు విడివిడిగా తెలుసుకోవాలి.

**వాస్తవ సమాచారం :** ప్రభుత్వం సేకరించే సమాచారానికి, స్వతంత్రంగా సేకరించే వివరాలు, గణాంకాలకు విపరీతమైన వ్యత్యాసం ఉంటున్నది. అందువల్ల వీటిని క్రమబద్ధంగా తనిఖీచేయాలి. నెలవారీ సమీక్షలు తప్పనిసరిగా జరిపి ఈ సమాచారాన్ని విశ్లేషించి నివేదికలరూపంలో పంపిణీ చేయాలి.

**మరణాల సమీక్ష :** ప్రసవ సమయంలో జరిగే మాతా శిశు మరణాల వివరాలు సేకరించి, సమీక్షించి నివారణ చర్యలతో నివేదికలు రూపొందించి పంపిణీ చేయాలి.

**శిక్షణ:** మలేరియా నివారణకు ఒడిషాలో 'ఆశా' కార్యకర్తలకు శిక్షణ ఇచ్చినందువల్ల వారు చాలా కేసులను గుర్తించి ఆస్పత్రుల్లో చేర్పించడం జరిగింది. దానివల్ల ఈ విషయంలో కొంత ప్రగతి కనిపించినా పరీక్ష సాధనాలు తగినన్ని అందుబాటులో లేక ఆస్పత్రికి పంపేరోగుల సంఖ్య అనవసరంగా పెరగడమేకాక చికిత్సకూడా ఆలస్యమయింది.

**ఏకోన్ముఖమే శరణ్యం:** సత్ఫలితాలు రావాలంటే, రాబట్టాలంటే ఈ కార్యక్రమాలు, పథకాలు అమలుచేసే అన్ని మంత్రిత్వ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ ఏకోన్ముఖంగా ముందుకు సాగాలి. ఉమ్మడి ప్రణాళికలు, వ్యూహాలు రూపొందించుకోవాలి. కలిసికట్టుగా ఫలితాలు సమీక్షించుకోవాలి. ■


**యోజన**

**సెప్టెంబరు 2014** సంచిక **"పట్టణ ప్రణాళిక"** అనే ప్రత్యేకాంశంతోనూ, మరియు అక్టోబరు 2014 సంచిక **"అసంఘటిత రంగం"** ప్రత్యేకాంశంగా వెలువడనున్నాయి.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక చేరకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040-23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

*- సీనియర్ ఎడిటర్*

# యూఐడీ ప్రాజెక్ట్: సాక్ష్యం అవసరమా?

యూనిక్ ఐడెంటిఫికేషన్ ప్రాజెక్ట్ (యూఐడీ)కి ఎక్కడలేని ప్రాముఖ్యతను కల్పించడానికి మూడు ముఖ్యమైన అంశాలను తెరపైకి తెచ్చారు. ఒకటి అవినీతి, రెండు నియంత్రణ, మూడు సమీకృతం మరియు అనుసంధానం. అయితే సంబంధిత పథకాల అమలుపై అవగాహనా లేమితోనే ఈ మూడు అంశాలను యూఐడీతో జోడించారు. అనేక రాష్ట్రాల్లో ఇటీవలి అనుభవాలు ఏం చెబుతున్నాయి? అనేకానేక అవరోధాలున్నా యూఐడీ ప్రాజెక్ట్‌కన్నా అతి సాధారణ, సరైన సాంకేతిక పరిజ్ఞానంతో అవే లక్ష్యాలను సాధించవచ్చని నిరూపించాయి. మరోవైపు, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) చొరవతో వచ్చిన యూఐడీ అప్లికేషన్ పైలెట్ ప్రాజెక్టుల కారణంగా ఇతరత్రా వ్యవస్థల్లో తీవ్రాతితీవ్రమైన సమస్యలు ఉత్పన్నమయ్యాయి. అయినా యూఐడీని తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చింది. అదే కాకుండా అది వరకు ఉచితంగా ఉన్న గుర్తింపు సేవలకు కూడా రుసుము వసూలు చేయడం మరో దౌర్భాగ్యం.

**ప్రచార ఆర్భాటం!**

యూఐడీ ప్రాజెక్ట్‌కు ఎక్కడ లేని ప్రాముఖ్యతను తీసుకొని రావడానికి చేసిన ప్రచార పటాటోపంలో మూడు అంశాలున్నాయి: ఒకటి, జాతీయ ఉపాధి హామీ చట్టం (ఎన్ఆర్ఈజీఏ) మరియు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)ల్లో అవినీతిని అంతమొందించడం. ఇక పీడీఎస్‌లో అవినీతి సంబంధించి చూస్తే, యూఐడీ లేకుండానే తమిళనాడులో ప్రజా పంపిణీ అతి చక్కగా నిర్వహిస్తున్నారు. అతి సాధారణ సాంకేతిక పరిజ్ఞానాలైన కంప్యూటరైజేషన్, ఎస్ఎమ్ఎస్ ఎలర్ట్స్ వంటివాటితో పాటు ఇతరత్రా సంస్కరణలు చత్తీస్‌గఢ్, ఒడిషాల్లో సత్ఫలితాలను సాధించాయి. ఈ రాష్ట్రాల్లో పీడీఎస్‌లో దుర్వినియోగం యాభై శాతం నుంచి వరుసగా పది శాతానికి, ఇరవై శాతానికి తగ్గిపోయింది.

ఇక ఆధార్‌లోని బయో మెట్రిక్ అంశం కారణంగా చలామణిలో ఉన్న దొంగ, నకిలీ, బోగస్ రేషన్ కార్డులను తగ్గించి ఉంచడానికి దోహదపడి ఉండవచ్చు. అలాంటి నకిలీ రేషన్ కార్డుల కారణంగా ప్రజా పంపిణీ వ్యవస్థతో పాటు అనేక సంక్షేమ పథకాల్లో దుర్వినియోగం చోటు చేసుకుంటున్నది నిజమే. అయితే ఈ సమస్య పరిమాణం ఎంత ఉందో తెలిపే ఆధారాలు లేకపోవడం శోచనీయం. ఈ సమస్యను అర్థం చేసుకొనే క్రమంలో పది రాష్ట్రాల్లో పబ్లిక్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ఎన్‌టైటిల్‌మెంట్ ప్రోగ్రామ్స్ (పీఈఈపీ) సర్వే మరియు "పెన్షన్ సోషల్ ఆడిట్"ను చేపట్టడం జరిగింది. ఫించన్ లబ్ధిదారుల అధికారిక జాబితాలను సేకరించి, కొన్ని నమూనా గ్రామాల్లో జాబితాల్లో పేర్కొన్న విధంగా ఆయా గ్రామాల్లో, ఆయా గృహాల్లో లబ్ధిదారులు ఉన్నారాని విచారించి, వీరిలో ఆచూకీ తెలియనివారిని సర్వే బృందాలు గుర్తించాయి. ఈ జాబితాల్లోని 3752 మంది పెన్షనర్లలో సర్వే బృందాలు తొంభై తొమ్మిది శాతాన్ని పరిశీలించాయి. అందులో అత్యధికంగా 89 శాతం పెన్షనర్లనో లేదంటే వారి కుటుంబ సభ్యులనో సర్వే బృందాలు కలవగలిగాయి. అందులో అయిదు శాతం మృతిచెందిన పెన్షనర్లు, "ఇతరులు" ఆరుశాతం ఉండడాన్ని గుర్తించారు.

అనేక రాష్ట్రాల్లో బ్యాంకుల ద్వారా పింఛన్లను ఇస్తుండడంతో మృతి చెందిన పెన్షనర్ల అకౌంట్లలో పెన్షన్లు పేరుకుపోవడాన్ని అధికారులు గుర్తించారు. అయితే నగదు రూపంలో పెన్షన్లను చెల్లిస్తున్న ఒడిషా లాంటి రాష్ట్రాల్లో మృతి చెందిన పెన్షనర్లు గురించి సంబంధిత గ్రామ అధికారులు సరైన సమయంలోనే గుర్తించడం జరిగింది. ఇక "అలాంటి వ్యక్తి ఎవరూ గ్రామంలో లేరు" అన్న కేటగిరిలో మరియు "ఇతర" కేసుల్లో కొంత అతిక్రమణలు జరిగాయి. ఇందులో కొంతమంది శాశ్వతంగా వివాహం, ఉపాధి కారణంగా వలస పోవడం, లేదంటే సరైన పోలిక లేకపోవడం వంటివి అంటే తండ్రి పేరు సరిపోకపోవడం, అనుమానిత బోగస్ పేర్లు ఉన్నాయి. తరుచూ ఆ పెన్షనర్ అదే గ్రామ పంచాయతీకి చెందిన మరో రెవెన్యూ గ్రామానికి చెందినవాడై ఉండేవాడు. మరికొన్ని కేసుల్లో సర్వే బృందం ఆ గ్రామాన్ని సందర్శించినప్పుడు ఆ వ్యక్తి ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇక్కడ

**రీతికా ఖేరా,** ఆర్థికశాస్త్ర అధ్యాపకులు, ఐఐటి, ఢిల్లీ. e-mail : reetika.khera@gmail.com

మరో ఆసక్తికర అంశం ఏంటంటే ఈ మొత్తం శాంపిల్ సర్వేలో ఒకే ఒక బోగస్ పేరున్నట్లు బయటపడడం.

మొత్తం క్షేత్రస్థాయి వాస్తవాలతో పెన్షనర్ల జాబితా సరిపోలనప్పుడు, లబ్ధిదారులను సరిగా గుర్తించకపోవడంలో రికార్డులను సరిగా నిర్వహించక పోవడం తరచూ కనిపించింది. ఇక్కడే రికార్డులు అవినీతి కార్యాచరణకు కారణమయ్యాయి. ఉదాహరణకు ఒడిషాలోని తులసికాని గ్రామ పంచాయతీలో ఒక ఏడాది పాటు మృతి చెందిన ఇద్దరు పెన్షనర్ల ఫించన్‌ను దిగమింగేశారు. అయితే దాన్ని వెనువెంటనే అవినీతిగా గుర్తించలేం. ఉదాహరణకు జార్ఖండ్‌లో రికార్డులు కాలపరిమితి ముగిసిపోయినా (అంటే పెన్షన్ జాబితాలో మృతి చెందిన పెన్షనర్ పేరు కొనసాగుతున్నా) బ్యాంక్ అకౌంట్‌లో పెన్షన్ పడుతుండడంతో తప్పుడు మార్గాల్లో పెన్షన్‌ను తీసుకోవడం సాధ్యం కాదు.

ఇక ఎన్ఆర్ఈజీఏ విషయానికొస్తే, 2008–09 నుంచి బ్యాంకులు, పోస్టాఫీసు అకౌంట్ల ద్వారా కూలీని చెల్లించడం ద్వారా అవినీతి గణనీయ స్థాయిలో తగ్గించడం సాధ్యమైంది. నిజానికి యూఐడీ ఉనికిలోకి రాకముందే ఎన్ఆర్ఈజీఏ "ఆర్థిక చేయూతకు ఎంతో దోహదపడింది. అయినప్పటికీ, అవినీతి కొనసాగుతూనే ఉంది: బలవంతంగా, కూలీలతో కుమ్మక్కు కావడం, పోస్టాఫీసు అధికారులతో లాలూచీ పడడం. బలవంతం అన్నది ఎక్కడ జరుగుతుందంటే కూలీ డబ్బును బ్యాంకులు, పోస్టాఫీసుల నుంచి తీసుకున్న పిమ్మట కూలీలు అవినీతి అధికారులతో తమ కూలీలోని కొత్త మొత్తాన్ని బలవంతంగా పంచుకోవాల్సి వచ్చేది. కుమ్మక్కు అన్నది కూలీలు, క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్ల మధ్య చోటు చేసుకొనేది. అది ఏ విధంగా అంటే వ్యవస్థలోని లొసుగులను ఆధారం చేసుకొని పని చేసిన దినాలను తారుమారు చేయడం జరిగేది. ఆలాంటి కేసుల్లో యూఐడీ వ్యవస్థ ఏ విధంగానూ పనిచేయదు. ఇక్కడ లబ్ధిదారునికి తెలియకుండానే అతని లేదా ఆమె అకౌంట్‌ను సృష్టించి నిర్వహించేవారు. ఈ కేసులోనే యూఐడీ గుర్తింపు విధానంతో అవినీతిని నియంత్రించడం సాధ్యం అవుతుంది.

రెండోది, యూఐడీ ప్రాజెక్టును సామాజిక సమీకృతాన్ని సాధించేదిగా అభివర్ణించడం జరిగింది. కోటాను కోట్ల మంది సరైన గుర్తింపు లేకపోవడంతో సంక్షేమ పథకాల ఫలాలు అందుకోలేక పోతున్నారు. నిజానికి కోట్ల మంది ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారన్నది అక్షర సత్యం. అయితే వారు దూరంగా ఉండడానికి ప్రధాన కారణం వారికి తగిన గుర్తింపు లేకపోవడం కాదు. 2013లో నిర్వహించిన పీప్ సర్వేలో వారి వద్ద ఉన్న వివిధ గుర్తింపు కార్డుల గురించి ప్రజలను అడగడం జరిగింది. ఎన్ఆర్ఈజీఏ జాబ్ కార్డు రిజిస్టర్ ఆధారంగా 1900 వందల శాంపిల్ గృహాల్లో 95 శాతానికి ఓటర్ కార్డు, 85 శాతానికి రేషన్ కార్డు, 82 శాతానికి బ్యాంక్ లేదా పోస్టాఫీసు అకౌంట్, మరో 16 శాతానికి ఆధార్ నెంబర్ ఉండడాన్ని గుర్తించడం జరిగింది.

అనేక మంది సంక్షేమ పథకాలకు దూరంగా ఉండడంలో ప్రధాన కారణంగా తగిన స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, పేదలను ఉన్నవారి జాబితాలోకి చేర్చడం వంటి తప్పుడు కూడికలే! లబ్ధిదారుల సంఖ్య అనుగుణంగా బడ్జెట్ ఉండకపోగా, బడ్జెటే 'లక్షిత' లబ్ధిదారులను నిర్ణయిస్తోంది. 2005–06 నుంచి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం అతి నిరుపేదల్లో సగం మందిలో ఇరవై శాతానికి బీపీఎల్ రేషన్ కార్డులు లేకపోవడం మరింత శోచనీయంగా మారింది. ఈ విధంగా చూస్తే బడ్జెట్ పరిమితులను విస్మరించే తప్పులను యూఐడీ ఒక్కటే పరిష్కరించజాలదు.

దేశ జనాభాలో సగం మంది నుంచి మూడొంతుల మందిని ప్రజా పంపిణీ వ్యవస్థ పరిధిలో జాతీయ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చింది. అయితే జాతీయ ఆహార భద్రతా చట్టంతో నిమిత్తం లేకుండా ఒకదాని తరువాత ఒకటిగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార సబ్సిడీని మరింత విస్తారం చేయడం కారణంగానే కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఈ విషయంలో తిరస్కరించాయి. విశ్వజనీన కూడుకున్న పీడీస్‌లు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో నిర్వహిస్తుంటే చత్తీస్‌గఢ్, ఒడిషా, రాజస్థాన్ ఆఖరికి జార్ఖండ్ తమతమ రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి పీడీఎస్ వ్యవస్థను విస్తరింప చేశాయి.

**అనుసంధానం**

ఇక మూడో వాదన.. యూఐడీకి అనుసంధానించే ప్రయోజనాలు. ప్రస్తుత వ్యవస్థలో, అనేక గుర్తింపు కార్డుల్లో లబ్ధిదారుని నివాసం ప్రస్తావన తప్పనిసరిగా మారింది. ప్రజలు వలస వెళ్లినప్పుడు, వారి పాత గుర్తింపును బలవంతంగా కోల్పోవాల్సి వస్తుంది. ఉదాహరణకు, పీడీఎస్ నుంచి సబ్సిడీ రేషన్‌ను తను ఎక్కడైతే ఉన్నాడో అక్కడే పొందాల్సి వస్తుంది. అయితే నిజానికి పీడీఎస్‌ను ఆన్‌లైన్‌లో అనుసంధానిస్తే దాని వలన గొప్ప ప్రయోజనం ఉంటుంది.

దీని కోసం చత్తీస్‌గఢ్‌లోని ఆహారశాఖ అనుసంధాన పీడీస్‌ను రూపొందించే సవాల్‌ను స్వీకరించి, ఏప్రిల్, 2012లో "కేంద్రీకృత అంతర్జాల వాస్తవిక సమయ ఎలక్ట్రానిక్ పీడీఎస్ (కోర్ పీడీఎస్)ను ప్రారంభించింది. దీనిలో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను ఇవ్వడం జరిగింది. ఏటీఎం వంటి ఈ స్మార్ట్ కార్డులతో "కోర్ పీడీఎస్"ల్లో ఎక్కడైన తమ రేషన్ తీసుకోవడం సాధ్యం అవుతుంది. వీటిలో "పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) యంత్రాలుంటాయి. ఈ విక్రయ కేంద్రాలు మిని కంప్యూటర్‌లా నెట్‌తో అనుసంధానమై ఉంటాయి. ఇందులోకి ఒకసారి స్మార్ట్ కార్డు పెట్టగానే ఆ యంత్రం దాన్ని గుర్తించి

విక్రయాలను కొనసాగిస్తుంది. ఇక సర్వర్, మొబైల్ కనెక్టివిటీ సమస్యలు ఉన్న చోట్ల ఆఫ్‌లైన్ సేవలు కూడా ఇందులో లభిస్తాయి. ఆలాంటి కేసుల్లో రేషన్ కార్డు నెంబర్‌ను నమోదు చేసుకోవడం ద్వారా విక్రయాలు కొనసాగిస్తారు.

రాయపూర్‌లో రెండు దుకాణాలతో మొదలైన కోర్ పీడీఎస్ ఇప్పుడు 400 పీడీఎస్ కేంద్రాలకు విస్తరిస్తేనే అందులో 40 గ్రామీణ శాఖలు ఉండడం విశేషం. వీటిలో ఒక్కింట అయిదొంతుల లావాదేవీలను తమకు కేటాయించిన పీడీఎస్ కేంద్రాల నుంచి కాకుండా ఇతరేత కేంద్రాల నుంచి లబ్ధిదారులు సాగిస్తున్నారు. ఎక్కువ కేసుల్లో ఈ అనుసంధానం అన్నది వార్డులోపలే పరిమితం అవుతోంది. (చూడగా రాయపూర్‌లో పీడీఎస్ దుకాణాలు అత్యధికంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఇలా మారడంలో లబ్ధిదారునికి సౌకర్యంగా ఉండడమే ప్రధాన కారణం. కేటాయించి పీడీఎస్ దుకాణం లబ్ధిదారునికి ప్రతిసారి దగ్గరగా ఉండకపోవచ్చు, పైగా కిరాయికి ఉన్న వారు తరుచూ గృహాలు మార్చడం ఒక సమస్య కాగా, కొన్ని పీడీఎస్ దుకాణాల్లో స్టాకు త్వరగా అయిపోవడం మరో సమస్య. ఈ సుదీర్ఘమైన వాదనను కుదించి చెప్పాలంటే యూఐడీ లేకుండా కూడా అనుసంధానం సాధించవచ్చు.

ఇది అనుసంధానానికి యూఐడీనా లేదా స్మార్ట్ కార్డును ఎంచుకోవాల అన్న ప్రశ్నను లేవనెత్తుతుంది. స్మార్ట్ కార్డులు పరీక్షకు నిలబడ్డవి, సులభమైన సాంకేతికతతో ఉన్నవి. చత్తీస్‌గఢ్‌లో ఒక రేషన్ కార్డు హోల్డర్‌కు స్మార్ట్ కార్డు ఇవ్వడానికి అయిన వ్యయం రూ. 50. (మరోవైపు ప్రతి వ్యక్తికీ యూఐడీ నమోదుకు అయ్యే వ్యయం కూడా యాభై రూపాయలే). ఈ వ్యయ వ్యవహారాలు పక్కన పెడితే, యూఐడీ అనేక ఇతర సమస్యలను లేవనెత్తుతోంది. అవి.. నిఘా, ఆచూకీ పట్టుకోవడం, విషయ భద్రత, వ్యక్తిగత, పౌర స్వేచ్ఛ.

**యూఐడీ పైలెట్ ప్రాజెక్టుల వైఫల్యం!**

సృజనాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ సాంకేతిక పరిజ్ఞానాలను వాడుతున్న నేపథ్యంలో యూఐడీ పైలెట్ ప్రాజెక్టులు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటూ తరుచూ వైఫల్యం చెందుతున్నాయి. మైసూర్‌లో ఎల్పీజీ సిలెండర్ కొనుగోలుతో అనుసంధానం చేసిన యూఐడీ పైలెట్ ప్రాజెక్ట్ ఒకటి అమలు చేయడానికే సాధ్యం కాకపోవడంతో రద్దు చేయాల్సి వచ్చింది. జార్ఖండ్‌లో జాతీయ ఉపాధి హామీ పథకం చెల్లింపులను యూఐడీతో అనుసంధానం చేసే ప్రయత్నం జరిగింది. ఈ వ్యవహారంలో మీడియాలో వచ్చిన విపరీత కథనాలను లెక్కలోకి తీసుకోకపోయినా మూడు పైలెట్ జిల్లాల్లో ఒకటైన రాంచీలో మూడు గ్రామ పంచాయతీల్లో క్షేత్రస్థాయిలో ఈ నూతన విధానంలో దాదాపు ఎలాంటి చెల్లింపులు చేయలేకపోయారు. అది కూడా ఆయా గ్రామాల్లో కార్యక్రమాన్ని పర్యవేక్షించే అధికారిని సంతృప్తి పరిచేందుకు కట్టుదిట్టం చేసిన తనిఖీలు ప్రతిసారీ చోటు చేసుకున్నాయి ఈ పైలెట్ ప్రాజెక్టని పూర్తిగా ఎత్తివేయడం జరిగింది.

యూఐడీతో పీడీఎస్ వ్యవస్థను అనుసంధానం చేసే పైలెట్ ప్రాజెక్ట్ ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 'విజయవంతం' అయింది. దీని కోసం రెండేళ్ల సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో అతి పెద్ద, అంకితభావమున్న బృందం దీని కోసం పని చేసింది. 2012 సెప్టెంబర్‌లో జిల్లాలోని అయిదు శాతం పీడీఎస్ కేంద్రాల్లో పైలెట్ కార్యక్రమం ప్రారంభించారు. అప్పటి నుంచి ఇందులో విస్తరణ ఏమీ లేదు. ఇప్పటికీ ఈ కార్యక్రమం పూర్తి అనుసంధానతను సాధించలేదు.

యూఐడీ సంఖ్య, రేషన్ కార్డు సరిపోకపోతే, ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ కార్డు దారుని వాస్తవిక గుర్తింపు కోసం వేలిముద్రను కోరుతుంది. అయిదు ప్రయత్నాలకు అవకాశం ఇవ్వడం జరిగింది. విఫలమైతే అప్పుడు ఒకసారి వినియోగానికి పాస్‌వర్డ్ ఇవ్వడం జరుగుతుంది. బయో మెట్రిక్ గుర్తింపు, నెట్ కనెక్షన్ తదితరాలన్నీ విఫలమైతే తాత్కాలిక అవసరానికి ఒకసారి వినియోగానికి పాస్‌వర్డ్ ఇస్తారు. ఇందులో మొదటి ఏడాది గణాంకాలను పరిశీలిస్తే ఒకసారి వినియోగానికి ఇచ్చే పాస్‌వర్డ్ అన్ని లావాదేవీల్లోనూ పదమూడు శాతమే ఉంది. అయితే ఈ వైఫల్య స్థాయి చిన్నది కాకపోయినా, దీని గురించి ఎక్కడ చర్చ జరగకపోవడం గమనార్హం.

అయినా యూఐడీ ఊకదంపుడు కొనసాగుతూనే ఉంది. నవంబర్, 2012లో అమలులో ఉన్న పథకాలను నగదు బదిలీకి ఆధార్ ద్వారా అనుసంధానం చేస్తూ ప్రభుత్వం ప్రకటించింది. ఏడు నెలల తరువాత ప్రధానమంత్రి కార్యాలయంలో జరిగిన సమీక్షలో కేవలం తొమ్మిది శాతం లబ్ధిదారులకు సన్నాహాలు పూర్తి అయ్యాయని గుర్తించడం జరిగింది. దీన్ని పక్కనపెట్టి 2013, అక్టోబర్‌లో కేవలం ఆ ఏడాది చివరి నాటి వరకే అమలయ్యే "ధరల విధానాన్ని" అమలు చేయడానికి అవసరమయ్యే ధ్రువీకరణ సేవల దృక్పథ పత్రాన్ని యూఐడీఏఐ తెరపైకి తీసుకొచ్చింది. "ఈ-కేవైసీ వంటి వాటిని సేకరించడానికి ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు రుసుం స్వీకరించడమే ధ్రువీకరణ సేవల దృక్పథ పత్రం సారాంశం.

యాభై కోట్లకు పైగా యూనిక్ సంఖ్యల కార్డుల జారీ విజయాన్ని సాధించినా, యూఐడీ పైలెట్ ప్రాజెక్టుల్లో అనేక ప్రశ్నలు, వైఫల్యాలూ ఇంకా మిగిలే ఉన్నాయి. ఈ మధ్యలో రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వినూత్నంగా ఇతర సాంకేతిక పరిజ్ఞానాల సాయంతో అవినీతిని నియంత్రించడం సాధ్యమని నిరూపించాయి. అనేక అడ్డంకులున్న యూఐడీ వ్యవస్థ లేకపోయినా సమీకృతాన్ని, అనుసంధానతను సాధించడం సాధ్యమని రుజువు చేశాయి. దీనికి ప్రత్యేక సాక్ష్యం అవసరమే లేదు. ■

# కేంద్ర బడ్జెట్ 2014-15 :
# వాస్తవాలు, గణాంకాలు, పరిశీలనలు

ప్రస్తుతం దేశాన్ని పట్టిపీడుస్తున్న అనేక సమస్యలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన సమగ్ర విధాన పత్రం 2014-15 కేంద్రబడ్జెట్. ఈ బడ్జెట్‌పై ఎన్నో ఆశలుపెట్టుకున్న ప్రజల అంచనాలకు ధీటుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం కొన్ని సవాళ్లను ఎదుర్కొంది. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్ల చుట్టూనే ఈ బడ్జెట్ పరిభ్రమించింది. ఇందులోని భాగంగానే రక్షణ రంగంలోనికి విదేశీ ప్రత్యేక్ష పెట్టుబడులను అనుమతించడం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సంస్కరణలు, సబ్సిడీయేతర వంటగ్యాసు ధరలపెంపును అనుమతించడం వంటివి. రైల్వే ప్రయాణ ఛార్జీలు 14.2శాతం పెంపు, రవాణా ఛార్జీలు 6.5శాతం పెంపు, ఉల్లి, బంగాళాదుంపలను అత్యవసర నిర్వహణ చట్టం (ఎస్మా) లోనికి తేవడం వంటి చర్యలు కూడా చేపట్టారు.

**ఆర్థికాభివృద్ధిలో ప్రధాన సవాళ్లు**

అధికంగా వినియోగించే ఉల్లిపాయలు, బంగళాదుంపలు, పప్పుదినుసులవంటి వాటి ధరల కారణంగా ఆహార ద్రవ్యోల్బణం 9.5శాతానికి పెరిగింది. రెండవది, స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) గణనీయంగా పడిపోవడం. ఇది ప్రస్తుతం 4.5శాతం ఉండగా, 2012-13లో 4.7శాతం ఉండేది. దీనికి ప్రాథమిక కారణం పారిశ్రామిక వృద్ధి రేట్లు పతనమవ్వడమే. 2013-14కి పారిశ్రామిక వృద్ధిరేటు 0.5శాతంగా అంచనా వేయగా, ఇది దాదాపు శూన్యానికి పడిపోయింది. వ్యవసాయరంగంలో వృద్ధి గత ఏడాది నాలుగు శాతం మాత్రమే నమోదైంది. అయితే సేవల రంగంలో మాత్రం అత్యధికంగా తొమ్మిది శాతం (2013-14 ఆర్థిక సర్వే) ఉన్నప్పటికీ, అది వ్యతిరేక ప్రభావం చూపించింది. ఇక మూడోవది, చివరి సవాలు విదేశ సంబంధమైంది. పెరిగిన కరెంటు ఖాతా లోటు(సిఎడి) గత ఏడాది దిగుమతుల బిల్లును గణనీయంగా పెంచింది. 2012-13లో 4.7శాతం ఉన్న జిడిపి 2013-14కు 1.7శాతానికి తగ్గిందని 2013-14 ఆర్థిక సర్వే వెల్లడించింది. అయితే ఈ విధమైన తగ్గుదల తాత్కాలికమే ఎందుకంటే బంగారం దిగుమతి సుంకం పెంచడం వంటి చర్యలు సైతం ఫలితాలివ్వలేకపోయాయి.

ఏది ఏమైనా, ఈ సమస్యలు ఆర్థిక, సామాజిక అసమానతలకు దారితీయడంతో నూతన ప్రభుత్వానికి పెద్ద సవాలు విసురుతున్నాయి. గడచిన ఐదేళ్లలో ధనిక వర్గానికి, పేదలకు మధ్య ఉన్న వ్యత్యాసం దాదాపు రెట్టింపయ్యింది. ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మనదేశంలో విద్యా, ఆరోగ్య సూచి బాగా దిగువస్థాయిలో ఉంది. ప్రపంచంలోని ప్రతి ముగ్గురు నిరక్షరాస్యుల్లో ఒకరు భారతీయుడే. 6-14 సంవత్సరాల వయస్సు ఉన్న 200 మిలియన్ల బాలబాలికల్లో 120 మిలియన్ల మంది మాత్రమే పాఠశాలల్లో నమోదవుతున్నారు. 35శాతం మంది ఎనిమిదవ తరగతికి ముందే చదువుమానివేస్తున్నారు. ప్రపంచంలోని వ్యాధి పీడితుల్లో 21 శాతం మంది భారతీయులే(ప్రపంచ ఆరోగ్య సంస్థ 2013). శిశుమరణాలకు, బాలింత మరణాలకు ప్రపంచంలో మనదేశమే పుట్టినిల్లు. 2011లో శిశుమరణాల రేటు ప్రతి వెయ్యి మందికి 44గా ఉంది. 2010-12లకు గాను బాలింత మరణాల నిష్పత్తి (మెటర్నల్ మొబిలిటీ రేట్)179గా ఉంది. ఇది గ్లోబల్ సహస్రాబ్ది లక్ష్యాలకు దేశాన్ని ఎంతో దూరంగా ఉంచుతోంది.

విద్యా, ఆరోగ్యాలతో పాటు అధిక సంఖ్యాక గ్రామీణులకు భూ లభ్యత, ఉపాధి కల్పన కూడా పెద్ద సవాళ్లను విసురుతోంది. భూమిని అందజేయుట అనేది నేరుగా ఆహార భద్రత, పర్యావరణ సుస్థిరత మరియు పేదరిక చక్రంపై ప్రభావం చూపుతోంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం భూమిలేని గ్రామీణుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సాంఘిక బహిష్కరణలు, వర్ణ లింగ భేదాల ఆధారంగా జరిగే దోపిడి, లైంగిక అసమానతలు ఇత్యాదులు ఇంకా తమ అస్థిత్వాన్ని నిలుపుకుంటున్నాయి. ఆర్థిక ప్రగతి ఫలాలను తిరిగి పంపిణీ చేయడంలో పైవన్నీ అవరోధకంగా

**సోనా మిత్రా**
టీం హెడ్, సెంటర్ ఫర్ బడ్జెట్ గవర్నెన్స్ అకౌంటబిలిటీ, న్యూఢిల్లీ. e-mail : sona@cbgaindia.org

మారుతున్నాయి. ఇవే అత్యవసర సేవలు తదితర సామాజిక-ఆర్థిక ప్రగతికి అడ్డుగోడలుగా నిలుస్తున్నాయి.

ప్రధాన ఆర్థిక సామాజిక సమస్యలను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం ముందు ఆయా అసమానతలను నిర్మాణాత్మక విధానాల ద్వారా నిర్మూలించే బాధ్యత ఉంది. సామాజిక రంగాలకు సరైన బడ్జెట్ కేటాయింపుల అవసరం ఉంది. 2004-05కు గాను మొత్తం బడ్జెట్‌లో అంటే స్థూల దేశీయోత్పత్తిలో అత్యల్పంగా 5.3శాతం సామాజిక రంగాలకు కేటాయించారు. గత దశాబ్దంలో దానిని పెంచినప్పటికి ఇంకా ఏడు శాతం వద్దే కొట్టిమిట్టాడుతోంది. ఈ ఏడు శాతంలో జిడిపిలో కేంద్ర బడ్జెట్ కేటాయింపులు రెండు శాతం మాత్రమే(అంటే ఆయా రాష్ట్రాల కేటాయింపులు మినహాయించగా). ఇంత స్వల్ప స్థాయిలో సామాజిక రంగాలకు కేటాయింపులు అనేది పలు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల కంటే తక్కువే.

నాణ్యత కొరవడిన మౌలికరంగాలు (ఉదా:స్కూళ్లు, ఆస్పత్రులు, అంగన్వాడీ కేంద్రాలు మొదలైనవి..) సేవలు అందించడానికి నైపుణ్యత, శిక్షణ పొందిన మానవ వనరుల కొరత వంటి సమస్యలతో కూనారిల్లుతున్నాయి. అలాగే కార్యక్రమాల నిర్వహణకు మానవ వనరుల కొరత (ఉదా: అకౌంట్లు, కార్యనిర్వహణకు పర్యవేక్షక సిబ్బంది). రంగాలలో వివిధ సేవలకు ఏర్పరిచిన ఆమోదయోగ్యం కాని చౌకబారు నిర్మాణాలు( యూనిట్లు), ఇవన్నీ సామాజిక రంగానికి ప్రజావనరులు అందకుండా చేస్తున్నాయి. ఇటీవలి సంవత్సరాల్లో సామాజిక భద్రత చెల్లింపులపై వెచ్చించిన వ్యయం (వృద్ధాప్య పింఛను పథకం, వితంతు పింఛను పథకం, వికలాంగుల పింఛను పథకం) జిడిపిలో 0.15 శాతం కంటే తక్కువ. ఈ నేపథ్యంలో పై సమస్యలకు కేంద్ర బడ్జెట్ 2014-15 పరిష్కారాన్ని చూపగలదని ఆశిద్దాం.

### కేంద్ర బడ్జెట్ 2014-15లో ప్రణాళిక ప్రాధమ్యాలు

కేంద్ర బడ్జెట్ 2014-15 పూర్తి పాఠం పైన పేర్కొన్న అనేక సవాళ్లను ప్రస్తావించింది. అయితే ఈ విధాన ప్రాధాన్యతలకు చేసిన కేటాయింపులు గత ప్రభుత్వాల కంటే ఏమంతమెరుగ్గాలేవు. గత ఐదేళ్లగా అత్యవసర సేవలు సమకూర్చడం, సాంఘిక భద్రత, అణగారిన వర్గాలకు రక్షణ కల్పించడం వంటి వాటికి కేటాయింపుల్లో అనుసరిస్తున్న విధానం-నిర్లక్ష్యం లేదా పిసినారితనంగా కనిపిస్తోంది. పన్ను-స్థూల దేశీయోత్పత్తి నిష్పత్తిని లెక్కించడంలో ప్రభుత్వాల వైఫల్యం, ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యయ విధానాలు, లోటు బడ్జెట్‌లు ఇవన్నీ సామాజిక రంగాలకు చాలినంత కేటాయింపులు జరగనీయకుండా చేశాయి.

నూతన ప్రభుత్వంపై కూడ దీర్ఘకాలికంగా స్థూల దేశీయోత్పత్తిని పెంచడం, అందుకుగాను తగిన దిశానిర్దేశాన్ని రూపొందించడం, ఇత్యాదుల్లో ప్రైవేటు రంగాల ఒత్తిళ్లు కన్పిస్తున్నాయి. ఫలితంగా సామాజిక రంగాల కేటాయింపుల్లో కోత అనివార్యమైంది. అయితే ఈ బడ్జెట్‌లోని దీర్ఘకాలిక విధానాలను, అనుసరించిన విస్తృత ఆర్థిక సంస్కరణలను దృష్టిలో ఉంచుకోవాలి.

### కేంద్ర బడ్జెట్ సమగ్ర పరిమాణం

కేంద్ర బడ్జెట్ 2014-15 మొత్తం రూ.17.94 లక్షల కోట్లు, కాగా మధ్యంతర బడ్జెట్ రూ. 17.63 లక్షల కోట్లు. అంటే మధ్యంతర బడ్జెట్ కంటే ప్రధాన బడ్జెట్ రూ.3100 కోట్లు అధికం. ఇది ప్రణాళిక వ్యయంలో మూడింట రెండొంతులు. ప్రణాళిక వ్యయం రూ.5.55 లక్షల కోట్ల నుంచి రూ.5.75 లక్షల కోట్లకు పెరిగింది. మిగిలిన ఒక భాగం ప్రణాళికేతర వ్యయం. ఇది ప్రస్తుత కేంద్ర బడ్జెట్ స్థూల దేశీయోత్పత్తిలో 13.9 శాతం, అలాగే మధ్యతర బడ్జెట్ జిడిపిలో 13.7శాతం.( పట్టిక- ఎ)

**పట్టిక :ఎ మొత్తం కేంద్ర బడ్జెట్ వ్యయం ( రూ.కోట్లలో)**

**Table A: Total outlay of Union Budget (in Rs. Crore)**

| | 2012-13 (Actuals) | 2013-14 (BE) | 2013-14 (RE) | 2014-15 (IB) | 2014-15 (BE) |
|---|---|---|---|---|---|
| **GDP (at current market prices)** | 10113281 | 11355073 | 11355073 | 12876653 | 12876653 |
| **Total Union Budget** | 1410367 | 1665297 | 1590434 | 1763214 | 1794892 |
| as % of GDP | 13.9 | 14.7 | 14.0 | 13.7 | 13.9 |
| Total Plan Expenditure | 413625 | 555322 | 475532 | 555322 | 575000 |
| as % of GDP | 4.1 | 4.9 | 4.2 | 4.3 | 4.5 |
| Total Non-Plan Expenditure | 996747 | 1109975 | 1114902 | 1207892 | 1219892 |
| as % of GDP | 9.9 | 9.8 | 9.8 | 9.4 | 9.5 |

Source: Union Budget 2014-15

### వనరుల సమీకణ విధానాలు

వనరుల సమీకరణలో భాగంగా బడ్జెట్ ప్రస్తుత విత్త సంవత్సరంలో అదనపు ఆదాయం కోసం అత్యధిక పన్నేతర రాబడిపై దృష్టిసారించింది. తాత్కాలిక బడ్జెట్‌లో ఇది రూ.1.8లక్షల కోట్లు కాగా ప్రస్తుత బడ్జెట్‌లో రూ.2.12 లక్షల కోట్లు. ఇది ఎలా సాధ్యమయిందంటే నూతన ప్రభుత్వం "డివిడెండ్లు మరియు లాభాలు"ల నుంచి అధిక మొత్తాలను ఆశిస్తోంది (రూ.77229 కోట్ల నుంచి రూ.90229 కోట్లకు పెంచుకోవడం. ఇది పిఎస్‌యులు నుంచి డివిడెండ్లు, ఆర్‌బిఐ, జాతీయ బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి ప్రభుత్వానికి మరలిన మిగులు) మరియు ఆర్థిక సేవల నుంచి పన్నేతర రాబడి( కమ్యూనికేషన్లు, రోడ్లు, వంతెనలు, విద్యుత్, ఇంధనం, బొగ్గు మరియు లిగ్నైట్, కొత్త మరియు పునరుత్పాదక ఇంధనం మొదలైనవి). ఇక్కడ మరో ప్రధాన అంశం ఏమంటే ఆర్థికమాధ్యం గరిష్ఠంగా ఉన్న దశలో ఆర్థిక సేవల ద్వారా

పన్నేతర ఆదాయంపై ఆధారపడడం . ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడులను ఉపసంహరించడం ద్వారా రూ.58425 కోట్లు సమీకరించనున్నారు. అయితే 2013-14 ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా సేకరించాల్సిన మొత్తం రూ.55814కోట్లు కాగా రూ.20841 కోట్లు మాత్రమే సేకరించగలిగారన్నది విస్మరించరాదు.

ప్రభుత్వం ఆదాయ మార్గాలలో ప్రధానమైన పన్నుల రాబడిని రూ.9,77,258 కోట్లుగా అంచనా వేశారు. ఇది మధ్యంతర బడ్జెట్‌లో రూ.9,86,417 కోట్లు. మదుపరులకు అనుకూలమైన వాతావరణం ఏర్పరచడం, సుస్థిరమైన పన్ను రాబడి విధానం-ఇవి ఈ ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలు. పన్ను -స్థూల దేశీయోత్పత్తిల నిష్పత్తిని స్థిరీకరించేందుకు ఈ పన్నుల విధానం ఎంచుకోబడింది. 17శాతం జిడిపి ఉన్న దశలో పన్ను-స్థూల దేశీయోత్పత్తిల నిష్పత్తి అణగారిన వర్గాల వార్షిక రక్షణ, అత్యవసర సేవలు, సామాజిక భద్రత కల్పించడంలో అవరోధంగా నిలుస్తోంది. స్థూల దేశీయోత్పత్తిలో భాగమైన నికర పన్నుల ఆదాయం స్థిరంగా ఉండగా, పన్నేతర ఆదాయాలలో పెరుగుదల కనిపిస్తోంది.

**పట్టిక:బి స్థూల దేశీయోత్పత్తిలో ఆదాయం మరియు ముఖ్య వసూళ్ల వాటా**

| | 2012-13 (Actuals) | 2013-14 (BE) | 2013-14 (RE) | 2014-15 (IB) | 2014-15 (BE) |
|---|---|---|---|---|---|
| **A** Revenue Receipts | 879232 | 1056331 | 1029252 | 1167131 | 1189763 |
| as % of GDP | 8.7 | 9.3 | 9.1 | 9.1 | 9.2 |
| Of which, | | | | | |
| Net Tax Revenue | 741877 | 884078 | 836026 | 986417 | 977258 |
| as % of GDP | 7.3 | 7.8 | 7.4 | 7.7 | 7.6 |
| Non-Tax Revenue | 137355 | 172252 | 193226 | 180714 | 212505 |
| as % of GDP | 1.4 | 1.5 | 1.7 | 1.4 | 1.7 |
| **B** Capital Receipts (net of Borrowings and other Liabilities) | 40950 | 66468 | 36643 | 67452 | 73952 |
| as % of GDP | 0.40 | 0.59 | 0.32 | 0.52 | 0.57 |
| **C** Fiscal Deficit | 490190 | 542499 | 524539 | 528631 | 531177 |
| as % of GDP | 4.8 | 4.8 | 4.6 | 4.1 | 4.1 |

కేంద్ర బడ్జెట్ 2014-15లో పన్నులకు సంబంధించిన అన్ని మినహాయింపుల మూలంగా కొల్పోయిన రాబడి రూ.5.73 లక్షల కోట్లు. ఇది 2013-14లో జిడిపిలో ఐదు శాతానికి సమానం. 2012-13లో ఆరు శాతం కంటే తక్కువ కోల్పోవాల్సివచ్చింది. పన్నుల్లో ఇంకా కోల్పోకుండా ఉండాలని, గతంలోని సంస్కరణలను కొనసాగించాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర పన్నులలో తరుగును నివారించేందుకు కఠిన చర్యలు ఈ బడ్జెట్‌లో ఉండాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో "వస్తువులు, సేవాపన్నులు, ప్రత్యేక్ష పన్నుల విధానంలో సంస్కరణలు మదుపరులు ఆశించినట్టుగా పన్నుల చట్టాలలో స్థిరత్వాన్ని తెస్తాయి, కాని దీని ప్రస్తుత రూపం పన్ను-స్థూల దేశీయోత్పత్తిల నిష్పత్తిని వృద్ధి చేయడానికి సరిపడదు" అని తెలిపారు.

## ప్రజావ్యయ ప్రాధాన్యాలు

ఇక వ్యయ రంగానికి వస్తే, అభివృద్ధి రంగాలకు మధ్యంతర బడ్జెట్‌లోని కేటాయింపులు దాదాపు అలాగే ప్రధాన బడ్జెట్‌లో పొందుపరుచబడ్డాయి. ముందు చెప్పినట్టుగా మధ్యంతర బడ్జెట్ కంటే రూ.31000 కోట్లు అధికంగా ప్రధాన బడ్జెట్‌లో కేటాయించబడ్డాయి. దీని వలన రక్షణ మంత్రిత్వశాఖకు రూ.6000 కోట్లు, రోడ్డు రవాణా -జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు రూ.300 కోట్లు అధనంగా సమకూరాయి. అంతేగాక సామాజిక సేవారంగాలకు చెందిన మంత్రిత్వశాఖల కేటాయింపుల్లో మార్పు చోటు చేసుకోకపోవడం లేదా స్వల్పంగా పెరగడం జరిగింది. ప్రధాన సామాజిక రంగాలైన గ్రామీణాభివృద్ధి. ఆరోగ్యం-కుటుంబ సంక్షేమం, స్త్రీ-శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖలకు మానవ వనరుల శాఖలకు రూ. వెయ్యి కోట్ల పెంపు లభించింది. రక్షణ, రోడ్డు రంగాల పెంపుదలను పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వ ప్రాధాన్యతలు అర్ధమవుతాయి.

కేంద్రప్రభుత్వ ప్రయోజిత పథకాలైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జాతీయ ఆరోగ్య మిషన్, సర్వశిక్షా అభియాన్ తదితర పథకాలకు మధ్యంతర బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాల్లో మార్పులేదు. 2013-14 రెవెన్యూ వ్యయంలో పేర్కొన్న పెంపు ఇందులోనిదే. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టానికి కేటాయింపు మాత్రం రూ.3400 కోట్లకు చేసింది. ఆహార సబ్సిడీ రూ.1.15 లక్షల కోట్లు అయితే దేశంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు కారణంగా ఉపాధిహామీ పథకం, ఆహార భద్రతలకు నిధులు పెంచాల్సిన ఆవశ్యకత ఉంది. ఇంకా ఉపాధి హామీ పథకానికి చెందిన గత ఏడాది వేతన బకాయిలు రూ.5000 కోట్లు ఉన్నాయి. వీటిని మినహాయిస్తే ఈ ఏడాది కేటాయింపులు చాలీచాలనివిగానే భావించాలి. ఆహార భద్రతకు సంబంధించి, జాతీయ ఆహార భద్రత చట్టం ఈ ఏడాది కూడా కొరతను చవి చూసింది(ఇందుకు 2014-15 సంవత్సరానికి రూ.1.37 లక్షల కోట్లు అవసరముంటుందని ఎస్.బి.జి.ఎ. అంచనా)

ఆరోగ్య భద్రత విశ్వజనీనమైన నేపథ్యంలో ఈ బడ్జెట్ ఉచిత మందులు, దీర్ఘకాలిక ప్రయోజనాలు, మెరుగైన వైద్య వసతులు కల్పిస్తోంది. అఖిల భారత వైద్య విజ్ఞానిక సంస్థ(ఎయిఐఎంఎస్)లు నూతనంగా నాల్గింటిని నెలకొల్పడం, గ్రామీణ వైద్య పరిశోధన కేంద్రాలు నెలకొల్పడం, నూతన వైద్య కళాశాలల ప్రతిపాదనలు ఈ బడ్జెట్‌లో స్వాగతించాల్సిన విషయం. అంతేగాక పొగాకు, కోలా లాంటి పానీయాలపై వాణిజ్య సుంకం పెంచడం కొంత మేరకు మంచి ఫలితాలు

నిస్తాయి. వైద్యవిద్యలో సిబ్బంది కొరతను బడ్జెట్ గుర్తించినప్పటికీ, సరైన వెసులుబాట్లు కల్పించాల్సి ఉంది. ఆరోగ్యానుబంధ విభాగాలకు నిపుణుల కొరతను, నైపుణ్య వైద్యులు, నర్సుల కొరత కారణంగా మెరుగైన వైద్య సేవలు అందించలేకపోతున్నారు. పాఠశాల విద్యలో కూడా సిబ్బంది కొరత ఉందని ఇటీవలి ఆర్థిక సర్వే లో పేర్కొన్నప్పటికీ ఈ బడ్జెట్‌లో వాటికి ప్రాముఖ్యత కనిపించలేదు.

బడ్జెట్ ప్రసంగంలో కొత్త పథకాలు, పైలెట్ స్కీములు, స్త్రీల భద్రత, లింగ వివక్షత తదితర విషయాలు పేర్కొన్నప్పటికీ కేటాయింపులు మాత్రం అంతంత మాత్రమే జరిగాయి. 2014-15లో 'నిర్భయ నిధి' కింద అందుబాటులోనున్న వనరులను, నిధులను ఉపయోగించడంపై సందేహాలు తలెత్తుతున్నాయి. స్త్రీహింసను నిరోధించడానికి ఆయా మంత్రి వర్గాలు తీసుకున్న చర్యలు నామమాత్రమే. వృద్ధులకు, స్త్రీలకు, గిరిజనాభివృద్ధి, గ్రామీణ యువత, ఆడ శిశువుల సంక్షేమం, మైనారిటీలు, పట్టణ రవాణా, మెరుగైన పాలన, వాతవరణ మార్పు, వ్యవసాయ రంగంలో పరిశోధన – అభివృద్ధి, పర్యాటకం, తదితర రంగాలకు రూ. వంద కోట్లు కేటాయించినా వాటి అమలుకు సరైన విధివిధానాలు రూపొందించలేదు. అత్యంత ఆవశ్యకతతో నిరీక్షిస్తున్న విభాగాలకు, వర్గాలకు ఇవిచాలకపోగా సరైన మార్గదర్శకాలు లేకుండా పోయాయి. ఇందుకు సంబంధించి కేటాయింపులు గణనీయంగా పెంచడం వలన మాత్రమే ఆయా రంగాలలో ఆశించిన ప్రగతి, ప్రభావం చూడగలుగుతాం.

వ్యవసాయం, తత్సంబంధిత రంగాలు, పంటల బీమా, నేల ఆరోగ్యం, వ్యవసాయ మార్కెటింగ్, పశుసంవర్ధక విభాగం, చేపల పెంపకం వంటివాటికి సంబంధించిన బడ్జెట్ ప్రస్థావనలు నిజంగా స్వాగతించ దగ్గవి. అయితే రైతులకు ఆదాయ భద్రతను ప్రభుత్వ విస్మరించింది. రూ.500 కోట్లతో 'ధరల స్థిరీకరణ నిధి' (తృణధాన్యాలు మరియు కూరగాయల కొరకు) ఏర్పాటు చేయడం మాత్రం నిత్యావసర సరుకుల ధరలు అదుపు చేయడానికి చేపట్టిన గట్టిచర్యగా భావించాలి. అయితే దీనికి సమగ్ర మార్గదర్శకాలు రూపొందించాల్సిఉంది. నల్లధనం అదుపులో ప్రత్యేక్షంగా పాల్గొంటున్న కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి), సెంట్రల్ బోర్డు ఫర్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్(సిబిఈసి), ఫైనాన్షియల్ ఇంటలీజెన్స్ యూనిట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తదితర పరిపాలనా యంత్రాంగాలను బలోపేతానికి అవసరమైన అదనపు వనరులు సమకూర్చాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ సంస్థలు 30 వేల మంది వరకూ సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్నాయని 2012లోని సిబిడిటి గణాంకాలు తెలియజేస్తున్నాయి. అవినీతి సమస్యను ఎదుర్కొనడానికి ఈ బడ్జెట్‌పై చాలా ఆశలు పెట్టుకోవడం జరిగింది.

చివరగా, మౌలిక వసతుల అభివృద్ధి కోసం, కేంద్ర బడ్జెట్ 2014-15లో ప్రభుత్వం- ప్రైవేటు భాగస్వామ్యం(పిపిపి) దిశగా నూతన ప్రస్థానం జరుగుతోంది. పట్టణీకరణ కారణంగా, భూసేకరణ కారణంగా, నిర్వాసితులైన వారికి పునరావాసం కల్పించడానికి ఎలాంటి ప్రస్తావనలు ఈ బడ్జెట్‌లో లేవు.

**కేంద్ర-రాష్ట్రాల వనరుల భాగస్వామ్యం**

ప్రైవాటితో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య దీర్ఘకాల వనరుల పంపిణీ, వ్యయపు నిబద్ధతలు దేశంలో చిరకాలం సుస్థిర పాలనకు దారితీస్తాయి. 1990 నుంచి గడచిన రెండు దశాబ్దాల కాలంలో భారతదేశంలో అటు కేంద్ర ప్రభుత్వం గాని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కాని ఆర్థిక వనరులపై పట్టు సాధించాయి. ఆర్థిక వనరులను రాష్ట్రాలకు బదలాయింపులో రాష్ట్రాల వ్యయాల సంఖ్యను అందుకోలేకపోయింది. రాష్ట్రాలకు సంయుక్త వనరులు బదలాయించాల్సిన ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం విస్మరించినట్లుగా తోస్తోంది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు( సిఎస్ఎస్)ల పునర్వ్యవస్థీకరణకు నియమించిన బి.కె.చతుర్వేది కమిటీ 2011లో తన నివేదికను సమర్పించింది. అందులో రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రణాళిలకు కేంద్ర సహాయం పెంచాల్సిందిగా సూచించింది. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్ 2014-15 అవే విధానాలను అనుసరించింది. ఫలితంగా రాష్ట్ర ప్రణాళికలకు కేంద్ర సహాయం రూ.1,11,313 కోట్లు(2013-14 రెవెన్యూ వ్యయం) నుంచి 2014-15లో రూ. 3,30,764 కోట్లకు (బడ్జెట్ వ్యయం) పెరిగింది. అయితే ఈ పెరుగుదల కృత్రిమమైనది. ఆచరణలో 10 శాతం విడుదలకాగా మిగిలినవి ఆయా పథకాల విధి విధానాల రూపకల్పన కోసం ఎదురు చూస్తున్నాయి. పారదర్శకత , బాధ్యతలకు సంబంధించి రాష్ట్ర బడ్జెట్‌లను నిర్లక్ష్యం చేసే సంప్రదాయాన్ని 2014-15 బడ్జెట్ ప్రక్కకు నెట్టింది. తద్వారా ప్రభుత్వ ఆర్థిక కేటాయింపులలో పారదర్శకత, బాధ్యతలు పెరుగుతున్నాయి. పెరిగిన ద్రవ్యోల్బణం కిందకి దిగజారిన స్థూల దేశీయోత్పత్తి ప్రధానంగా ఉన్న ఆర్థిక నేపథ్యంలో, జీవనోపాధులకు తగిన వనరుల్ని సమకూర్చడం, సామాజిక భద్రత, అత్యవసర సేవలను మెరుగు పర్చడం, ఇత్యాదులపై నూతన ప్రభుత్వం దృష్టిసారించాల్సి ఉంది. విపరీతమైనలోటు బడ్జెట్‌కు, స్థూల దేశీయోత్పత్తి తగ్గడానికి దారితీసే జనాకర్షక పథకాలవైపు నుంచి ప్రభుత్వం దృష్టి మరల్చాల్సిఉంది. అంతేగాక ప్రజలకు కనీస జీవన వసతులు కల్పించడం వంటి చర్యల ద్వారా సామాజిక ఆర్థిక అసమానతలను తగ్గించడం ద్వారా సర్వతోముఖ ప్రగతికి మార్గం సుగమం అవుతుంది. ■

# విశ్వ వీక్షణం

## మహమ్మారి



పంజాబ్‌లో మాదక ద్రవ్యాల మహమ్మారి 8–9 సంవత్సరాల చిన్న బాలుర నుండి మహిళల ను కూడా వదలటంలేదు. ఎక్కువగా యువత, పిల్లల దీని బారినపడుతున్నారు. రాష్ట్రంలో నిర్వహించిన ఒకసర్వే ప్రకారం 30శాతం విద్యావంతులైన యువతీయువకులు దీని బారినపడినట్లు తెలుస్తున్నది. ఫలితంగా చాలా కేసులలో వైవాహిక సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయి.

## రాత్రిళ్ళు ఎటిఎంలు ఉండవు




లావాదేవీలు ఎక్కువగా లేని ప్రాంతాలలో తమ ఆధారబ్యాంకు దూరంగాఉన్న లావాదేవీలు ఎక్కువగా లేని ఎటిఎంలను ఇకపై రాత్రి 10గం.ల నుండి ఉదయం 6 గం.ల వరకు మూసివేస్తారు. గత సంవత్సరం నవంబరులో బెంగుళూరులోని ఒక ఎటిఎంలో ఒక మహిళపై దాడి జరిగిన సంఘటనను పురస్కరించుకుని రిజర్వుబ్యాంకు ఆదేశం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తెలిపింది. ఇకపై సోర్సుబ్యాంక్ (కార్డుజారీ చేసిన బ్యాంక్) కాకుండా ఇతర బ్యాంకుల ఎటిఎంలలో చేసే లావాదేవీలు ఉచిత పరిమితిని ఐదు నుండి రెండుకు కూడా తగ్గించారు.

## ఢిల్లీ స్థాయి పెరిగింది



ప్రపపంచ వ్యాప్తంగా అధిక జనాభాగల నగరాలలో మన రాజధాని ఢిల్లీ (25మిలియన్ల జనాభా) ఇపుడు రెండవ స్థానంలో ఉన్నది. మొదటి స్థానంలో టోక్యో (38 మిలియన్లు) నగరం రికార్డు లకెక్కింది. ప్రపంచ జనాభాదినోత్సవ సందర్భంగా ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం జపాన్ రాజధానిలో జన సంఖ్య క్రమంగా తగ్గుతుండగా, భారత రాజధాని జనాభా మాత్రం 2030 నాటికి 36 మిలియన్లకు చేరుతుందని అంచనా. ఈ జాబితాలో మన ఆర్థిక రాజధాని ముంబై 21 మిలియన్ల జనాభాతో ఆరవ స్థానంలోనూ, 23 మిలియన్ల జనాభాతో ఐదవ స్థానంలో షాంఘయి ఉన్నాయి. జనాభా ఇంత తీవ్రంగా పెరగడం వల్ల ప్రాథమిక వ్యవస్థాపన సౌకర్యాలకు తీవ్ర కొరత ఏర్పడనున్నదని నిపుణుల అంచనా. పది మిలియన్లకన్నా ఎక్కువ జనాభా ఉన్న నగరాలు 1990లో కేవలం పది మాత్రమే. కాని వాటి సంఖ్య 2030 నాటికి 28కి చేరుతుందని అంచనా.

## భారత్‌లో పాకిస్తాన్ సిమ్‌కార్డులు



ఇకపై పాకిస్తాన్‌లో కొనుగోలు చేసిన సిమ్‌కార్డులు మన దేశంలో కూడా చెల్లుబాటు అవుతాయి. అయితే ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇంకా వెలువడాల్సి ఉంది. ద్వైపాక్షిక వ్యాపార సంబంధాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతోనే కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజీవ్ ఖేర్ ఈ మేరకు కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. వీసా పొంది మన దేశం వచ్చే పాకిస్తానీయులలో సంఘ వ్యతిరేక శక్తులు ఉండే అవకాశం తక్కువ కనుక ఈ నిర్ణయం వల్ల ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు మరింత పటిష్టమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే దుబాయి సిమ్‌లు మన దేశంలో చలామణి అవుతున్నాయి. ప్రస్తుతం పాకిస్తానీ వ్యాపారవేత్తలు భారత్‌తో స్కైప్ వంటి మాధ్యమాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే భారత సిమ్‌కార్డులు ఎన్నో పాకిస్తాన్‌లో చెల్లవు. ఇరు దేశాల మధ్య 2013–14 సంవత్సరంలో 2.6కోట్ల డాలర్ల విలువైన వాణిజ్యం జరిగింది. ఈ నిర్ణయం వల్ల ఈ వాణిజ్యస్థాయి మరింత పెరగవచ్చని నిపుణుల అంచనా!


## అరటిపండుతో అన్నీ లాభాలే

అరటిపండులో సుక్రోజు, ఫ్రక్టోజు, గ్లూకోజు అనే మూడు రకాల చక్కెరలు ఉంటాయి. పీచు పదార్థమూ ఉంటుంది. ఒక్క అరటిపండు తక్షణ, సంపూర్ణ శక్తినిస్తుంది. కేవలం రెండు అరటిపళ్లవల్ల వచ్చే శక్తితో గంటన్నరసేపు తీవ్రమైన శారీరక శ్రమ చేయవచ్చు. అందుకే



క్రీడాకారులందరూ తక్షణ శక్తికి అరటిపండును తింటారు. మానసిక కుంగుబాటు, రక్త హీనత, రక్తపోటు, అజీర్తి, గుండెలో మంట, అల్సర్లు, నరాల బలహీనత వంటి సమస్యలను తక్షణం నివారించడమేకాక గర్భవతులకు ఉండే మార్నింగ్ సిక్‌నెస్‌ను కూడా ప్రతిభావంతంగా నివారిస్తుంది. అంతేకాదు శారీరక ఉష్ణోగ్రతను సమస్థాయిలో కాపాడుతుంది ఈ కదళీఫలం. అందుకే అందరూ ప్రతిరోజూ అరటిపండు తినాలి.

## బ్యాండ్ఎయిడ్ ఎలా వచ్చిందో తెలుసుకుందాం?



మనకు ఏ కాస్త దెబ్బ తగిలినా, బ్లేడుకోసుకున్నా, రక్తం వచ్చినా వెంటనే బ్యాండ్ ఎయిడ్‌చుట్టుకుంటుంటాం. బ్యాండ్ఎయిడ్‌ను సృష్టించిన వ్యక్తిపేరు 'ఎర్లే డిక్సన్' ఈయన 'జాన్సన్ & జాన్సన్' కంపెనీ (అమెరికా)లో ఉద్యోగం చేసేవాడు. అయితే ఈయన భార్య ఇంట్లో వంట చేసేటపుడు తరచుగా చేయికోసుకోవడం, కాల్చుకోవడం వంటి ప్రమాదాలకు గురయ్యేది. అప్పట్లో తెగిన, కాలిన గాయాలకు దూదితో కట్టుకట్టడం తప్ప వేరే మార్గం లేదు. ఇది చాలా టైము పట్టే తతంగం డిక్సన్ తన భార్యకు పదే పదే కట్టు కట్టలేక సులభంగా ఉండే బ్యాండ్ ఎయిడ్‌ను 1920లో కనిపెట్టాడు. నడిమధ్యలో దూది ఉండి, సులభంగా అంటుకుపోయే ఈ టేప్‌ను తయారు చేశాక డిక్సన్‌కు ఇంట్లో కష్టాలు తీరాయి. ఈ సంగతి జాన్సన్ & జాన్సన్ వాళ్ళతో డిక్సన్ చర్చించాడు. ఇతని ఆలోచనను మెచ్చిన ఆ సంస్థ బ్యాండ్ ఎయిడ్ తయారు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు బ్యాండ్ ఎయిడ్ ఎంత ఆదరణ పొందుతుందో అందరికీ తెలిసిందే కదా! చూశారా! ఒక చిన్న ఆలోచన డిక్సన్‌తోపాటు అందరికీ ఎంత మేలు చేసిందో!

## రైల్వే స్టాపుల తగ్గింపు

ఇటీవలి కాలంలో పార్లమెంటు సభ్యుల వినతిమేరకు నూతనంగా ప్రారంభించిన రైళ్ళ స్టాపులలో ఆర్థికంగా గిట్టుబాటు కానివాటిని తొలగించనున్నారు. ఇటువంటి స్టాపులు దేశవ్యాప్తంగా దాదాపు



2400 ఉండగా (బీహారు నుండి కేరళ వెళ్లే రైళ్ళకు ఈ స్టాపులు మరీ ఎక్కువ) వాటిలో 1250స్టాపులను ఆర్థికంగా కానీ, సామాజికంగా కానీ గిట్టుబాటుకానివిగా గుర్తించారు. ఇలాంటి స్టాపులలో రైళ్లను ఆపటానికి ఒక్కొక్కదానికి ఇంధనము, ఇతర ఖర్చులకు సుమారుగా రూ. 8వేలు చొప్పున ఖర్చవుతున్నది. టికెట్ల వంటి మార్గాల ద్వారా వచ్చే ఆదాయం కేవలం రూ. 500లు స్థాయిలో ఉన్నది. ఇలాంటి నష్టం వెరసి సాలుకు 300కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. రైల్వేలకు ఆదాయ వనరులు క్లిష్టంగా ఉన్నందున గుర్తించిన ఈ 1250 స్టాపులను సెప్టెంబరు నెల నుండి తొలగించనున్నారు.

## మెమరీచిప్ కథ

ఈరోజుల్లో పిన్నలు, పెద్దలు అందరికీ మెమరీ చిప్ గురించి తెలుసు. అయితే, ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం మూడు రకాల చిప్‌లు అందుబాటులో ఉన్నాయి. అవి సెక్యూర్ డిజిటల్ (ఎస్.డి.), సెక్యూర్ డిజిటల్ హై కెపాసిటీ (ఎస్.డి.హెచ్.సి) మరియు సెక్యూర్ డిజిటల్ ఎక్స్‌టెండెడ్ కెపాసిటీ (ఎస్.డి.ఎక్స్.సి.) రకాలు.



**సెక్యూర్ డిజిటల్ చిప్ :** మెమరీ కార్డులలో దీనిని మొదటి తరంగా పరిగణిస్తారు. ఇది సాధారణంగా 2.1 మి.మీ మదంతో గరిష్ఠంగా 2 జిబి నిల్వ సామర్థ్యంతో ఉంటుంది. ఇది మూడు సైజుల్లో లభ్యమవుతుంది.

**సెక్యూర్ డిజిటల్ హై కెపాసిటీ :** రెండవ జనరేషన్‌కు చెందిన ఈ కార్డులు మొదటితరం, ఎస్.డి. కార్డుల వలెనే మూడు సైజుల్లో 2006 నుండి లభ్యమవుతున్నాయి. దీని నిల్వ సామర్థ్యం 4బిజి నుండి 32 జిబి వరకు ఉంటుంది.

**సెక్యూర్ డిజిటల్ ఎక్స్‌టెండ్ కెపాసిటీ :** మూడవ తరానికి చెందిన ఈ కార్డులు కూడా మూడు సైజుల్లో 48జిబి నుండి రెండు టెర్రాబైట్ సామర్థ్యం వరకు లభ్యమవుతున్నాయి.

ఇవేకాక అల్ట్రా హై స్పీడ్ బస్, సెక్యూర్ డిజిటల్ ఇన్‌పుట్ & అవుట్‌పుట్ వంటి అనేక రకాల మెమరీకార్డులు ఇండియన్ మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అంతేకాదు మెమరీ చిప్ పై ఒక చిన్న వృత్తంలో 2 సంఖ్య ఉంటే ఆ ఛిప్ సెకండ్‌కు రెండు ఎం.బి. స్పీడుతో రికార్డు చేయగల సామర్థ్యముంటుందని అర్థం. ఈ మెమరీ కార్డు నుండి ఏదైనా ఫైల్ పొరపాటున డిలీట్ అయితే దీనిని రీస్టోర్ చేయడానికి, కూడని సమాచారం మన మెమరీ కార్డులోకి ప్రవేశించకుండా నిరోధించడానికి తగిన సాఫ్ట్‌వేర్ కూడా నేడు మార్కెట్‌లో లభ్యమవుతున్నది.

*యోజన సంపాదకవర్గం*




# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 156 ప్రకారం, ఎవరి పదవీకాలం, భారతరాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకు ఉంటుందని రాసుంది?
(ఎ) ముఖ్యమంత్రి (బి) ప్రధానమంత్రి
(సి) రాష్ట్ర గవర్నర్ (డి) లోక్‌సభ స్పీకర్
2. 'టాంగ్' బహుమతి ఎవరికి ప్రకటించారు?
(ఎ) అల్బీ సాఛోస్ (బి) ఓపిఇసి
(సి) ఓపిసిడబ్ల్యు (డి) నెల్సన్ మండేలా
3. 1315 మీటర్ల పొడవున్న రైలు బ్రిడ్జి చీనాబ్ నదిమీద ఏ రాష్ట్రంలో నిర్మిస్తున్నారు?
(ఎ) జమ్ము & కాశ్మీర్ (బి) పంజాబ్
(సి) హిమాచల్ ప్రదేశ్ (డి) ఉత్తరాఖండ్
4. సైనా నెహ్వాల్ ఇటీవల ఏ టోర్నమెంట్ గెలుచుకున్నారు?
(ఎ) ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ సిరీస్ మహిళాసింగిల్స్ (బి) వింబుల్డన్
(సి) ఫ్రెంచ్ ఓపెన్ (డి) యుఎస్ ఓపెన్
5. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఎఐఐబి)లో ప్రధానపాత్ర వహిస్తున్నదెవరు?
(ఎ) జపాన్ (బి) చైనా
(సి) సింగపూర్ (డి) ఇండోనేషియా
6. ఇస్రోవారి GSLV-MKIII ఎక్స్‌పెరిమెంటల్ ఫ్లయిట్ ఎప్పుడు ప్రయోగిస్తారు?
(ఎ) ఆగస్టు 2014 (బి) 2015
(సి) 2016 (డి) 2018
7. PSLV - C2312 రాకెట్ ద్వారా పంపించిన ఐదు విదేశీ ఉపగ్రహాలేవి?
(ఎ) SPOT-7 (ఫ్రెంచ్) (బి) AISAT, (జర్మనీ) NLS 7.1 & NKS 7.2 (కెనడా)
(సి) VELOX -1 (సింగపూర్)(డి) పైవన్నీ
8. ఒక మార్షియన్ (అంగారక) సంవత్సరానికి ఎన్నిరోజులు?
(ఎ) 687 (బి) 365
(సి) 250 (డి) 400
9. క్యూరియాసిటీ వివరాలేవి?
(ఎ) నాసా సంస్థ, దీన్ని అంగారక గ్రహయాత్రకి పంపించింది (బి) గాలే క్రేటర్‌లో దిగి 8 కిలోల మీటర్లు ప్రయాణించింది (సి) గుండ్రని గులకరాళ్ళు, ఎండిపోయిన నదిలో కనిపించాయి (డి) పైవన్నీ
10. గ్యాస్ ఆథారిటీ ఆఫ్ ఇండియాకి ప్రస్తుతం ఉన్న గ్యాస్ పైప్ లైన్ పొడవు ఎంత? (కి.మి.లలో)
(ఎ) 8000(బి) 7000 (సి) 6000 (డి) 14000
11. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఎఐఐబి) వివరాలేవి?
(ఎ) 100 బిలియన్ల డాలర్ల రిజిస్టర్డ్ మూలధనంతోప్రారంభిస్తారు (బి) 22 దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి, దీనిలో చేరటానికి (సి) మౌలిక సదుపాయాలకోసం దేశాలకు రుణాలు ఇస్తారు (డి) పైవన్నీ
12. 'కాత్రా – ఉదంపూర్' రైల్వే లైన్ (జె & కె)ను ఇటీవల ఎవరు జాతికి అంకితం చేశారు?
(ఎ) ప్రధానమంత్రి నరేంద్రమోడి (బి) రాష్ట్రపతి
(సి) లోక్‌సభ స్పీకర్(డి) ఉపరాష్ట్రపతి
13. 'మారిటైంసిల్క్ రోడ్' ఎవరు ప్రారంభించారు?
(ఎ) చైనా అధ్యక్షుడు గ్జిజిన్‌పింగ్ (బి) ఇట్సింగ్
(సి) హుయిన్‌సాంగ్ (డి) ఫాహియాన్
14. పెట్రోలియం కెమికల్స్ & పెట్రో కెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్స్ (పిసిపిఐఆర్) ఎక్కడున్నాయి?
(ఎ) దహేజ్ (బి) విశాఖపట్నం & కాకినాడ
(సి) పారాదీప్ (డి) పైవన్నీ
15. భారతదేశపు బొగ్గు ఉత్పత్తిలో 81% బొగ్గు ఏ సంస్థ నుండి వస్తోంది?
(ఎ) కోల్ ఇండియా లిమిటెడ్ (బి) సింగరేణి కాలరీస్(సి) నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ (డి) ఇవేవీ కావు
16. 2013–14లో భారతదేశం ఎంత బొగ్గు దిగుమతి చేసుకుంది?(మిలియన్ టన్నుల్లో)
(ఎ) 150 (బి) 180 (సి) 140 (డి) 120
17. 2014 వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేత ఎవరు?
(ఎ) నోవాక్ డిజోకోవిచ్ (బి) రాఫెల్ నాడెల్
(సి) రోజెర్ ఫెదరర్ (డి) లియాండర్‌ఫేస్
18. 'వర్కింగ్ ఎ డెమోక్రటిక్ కాన్‌స్టిట్యూషన్ ఏ హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పీరియన్స్' రచయిత ఎవరు?
(ఎ) గ్రావిల్లీ ఆస్టిన్(బి) డా. బి.ఆర్. అంబేద్కర్
(సి) గజేంద్ర గడ్కర్ (డి) నాని ఫాల్కీవాలా
19. గంగామంథన్ (నేషనల్ డైలాగ్ ఆన్ గంగా) గురించి ఎక్కడ చర్చించారు?
(ఎ) న్యూఢిల్లీ (బి) హరిద్వార్
(సి) వారణాసి (డి) హుగ్లీ
20. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ (ట్రాయ్) బ్రాడ్ బ్యాండ్ మినిమం స్పీడ్ ఎంతగా నిర్ధారించింది?
(ఎ) 256 (బి) 512
(సి) 1014 (డి) 2028
21. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) POP : పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్ (బి) KBPS కిలో బైట్స్ పర్ సెకండ్ (సి) POS : పాయింట్ ఆఫ్ సేల్స్ (డి) పైవన్నీ
22. ఇన్సూరెన్స్ సెక్టార్‌లో ఎఫ్‌డిఐ పరిధిని ఎంతకి పెంచాలని యోచిస్తున్నారు?
(ఎ) 49%(బి) 30%(సి) 40% (డి)35%
23. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) IRDA : ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ & డెవలప్‌మెంట్ అథారిటీ (బి) IRDA : చైర్మన్ : టిఎస్ విజయన్ (సి) ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేట్ సంస్థలు : 2000 సంవత్సరం నుండి అనుమతించారు (డి) పైవన్నీ
24. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) మీటింగ్స్ విత్ రిమార్కబుల్ ఉమెన్ : కిరణ్‌సింగ్ (బి) ఒడిస్సీ ఆఫ్ మైలైఫ్ : శివరాజ్ పాటిల్ (సి) వార్ & గోల్డ్ ... క్వాశీక్వార్టరింగ్ (డి) పైవన్నీ
25. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) దిగ్రేట్ తమాషా... : జేమ్స్ ఆస్టిల్(బి) 'నేషనల్ సెక్యూరిటీ & ఇంటలిజెన్స్ మేనేజ్ మెంట్' : వప్పాల బాలచంద్రన్ (సి) నెట్‌వర్క్ ఆఫ్ రెబెలియన్ : పాల్‌స్టానిలాండ్(డి) పైవన్నీ
26. 2014 ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేత ఎవరు?
(ఎ) నోవాక్ డిజోకోవిక్ (బి) రాఫెల్ నాడాల్
(సి) లీ చాంగ్‌వీ (డి) విల్సన్ కిప్ సాంగ్
27. 'లోయర్ పెన్‌గంగా ప్రాజెక్టు' ఎక్కడ నిర్మించ తలపెట్టారు?
(ఎ) ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో (బి) ఖమ్మం జిల్లా
(సి) తూర్పు గోదావరి జిల్లా (డి) పశ్చిమ గోదావరి జిల్లా
28. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) నెవ్వర్ గో బ్యాక్ : లీ ఛైల్డ్ (బి) యాన్ ఒబీడియంట్ ఫాదర్ : అఖిల్ శర్మ (సి) ది పాంథర్ : నెల్సన్ డిమిల్లీ (డి) పైవన్నీ
29. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఎవరిపేరు పెట్టారు?
(ఎ) ప్రొ. జయశంకర్(బి) పి.వి. నరసింహారావు
(సి) కోమురంభీం (డి) కె.చంద్రశేఖర్
30. 4000 – 5000 సంవత్సరాల క్రితం అంతరించిన 'డెనిసో వాన్స్' మానవులనుండి వచ్చిన EPASI అనే జన్యువు ప్రాంతీయులతో కల్సిపోయింది?
(ఎ) టిబెట్ వారిలో (బి) శ్రీలంక ప్రజల్లో
(సి) తమిళులలో (డి) కన్నడిగులలో
31. 15వేల అడుగులు అంతకన్నా ఎక్కువ ఎత్తుకు వెళ్ళినపుడు, లో – ఆక్సిజన్ స్థాయి వలన వచ్చే సమస్యలు ఏవి?
(ఎ) కార్డియోవాస్క్యులర్ సమస్యలు (బి) రక్తం చిక్కబడటం (సి) హీమోగ్లోబిన్ ఉత్పత్తి అవసరానికి తగినట్లుగా రెగ్యులేట్‌కావడం (డి) పైవన్నీ
32. వంద సంవత్సరాల క్రితం, నయాగరా ఫాల్స్ మీద రాత్రిపూట వెన్నెల్లో ఏమి కనిపించేది?
(ఎ) చంద్రగ్రహణం (బి) లూనార్ బో (రాత్రిపూట ఇంద్రధనస్సు (సి) సూర్యగ్రహణం
(డి) అరోరా బోరియాలిస్

33. ఢిల్లీ – ఆగ్రా సెమి హైస్పీడ్ ట్రైన్ ఇటీవల ఎంత వేగంతో ప్రయాణించింది?
(ఎ) 160 KMPH (బి) 150 KMPH
(సి) 140 KMPH (డి) 120 KMPH

34. డా॥ హోమీజహంగీర్ భాభాకి సంబంధించినవి ఏవి?
(ఎ) ఆయన్ని భారత పరమాణుశక్తి ప్రోగ్రాం పితామహుడు అంటారు (బి) మెహ్రాన్‌గిర్ అనేపేరున్న ఆయన ఇంటిని ముంబయ్‌లో ఇటీవలే వేలంలో అమ్మారు (సి) సివి రామన్ ఆయన్ని లియోనార్డో డావిన్సీకి ఆధునిక కాల సమ ఉజ్జీ అన్నాడు (డి) పైవన్నీ

35. గతంలో ఫ్రాన్స్ నుండి ఏవి కొనాలని భారత్ ప్రతిపాదించింది?
(ఎ) రాఫేల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు (126 నెం.&ఫ్రెంచ్ న్యూక్లియర్ రియాక్టర్లు (ఇపిఆర్) (బి) ఎయిర్ క్రాఫ్ట్ కారియర్ (సి) కార్లు (డి) మోటార్ సైకిళ్ళు

36. పెరుగుతున్న ఉల్లిపాయల ధరలను అదుపులో ఉంచటానికి ప్రభుత్వం ప్రకటించిన చర్యలేవి?
(ఎ) మినిమం ఎక్స్‌పోర్ట్ ప్రైస్ (ధర) : 500 డాలర్లు (ఒక మెట్రిక్ టన్నుకి)గా నిర్ధారించండి (బి) ఉల్లిపాయల్ని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయటం
(సి) అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మార్కెట్ కమిటీ (ఎపిఎం) యాక్ట్ నుండి పళ్ళు & కూరగాయ లను మినహాయించమని రాష్ట్రాలనుకోరడం
(డి) పైవన్నీ

37. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ , జెనీవాలో ఏ అంశాన్ని చర్చకు పెట్టింది?
(ఎ) ట్రేడ్ ఫెలిసిటేషన్ (టిఎఫ్)ప్రోటోకాల్
(బి) TRIPS (సి) STRIPS (డి) ఇవేవీ కావు

38. ఆర్‌బిఐ ఇటీవల ఎవర్ని డిప్యూటీ గవర్నర్‌గా మళ్లీ నియమించింది?
(ఎ) హరూన్‌రషీద్‌ఖాన్ (బి) ఉషాథోరట్
(సి) ఆనంద్ సిన్హా (డి) వీరెవరు కాదు

39. వింబుల్డన్ మహిళల (2014) సింగిల్ విజేత ఎవరు?
(ఎ) పెట్రాక్విటోవా (బి) సెరేనా విలియమ్స్
(సి) వీనస్ విలియమ్స్ (డి) సానియామీర్జా

40. ఆర్డర్ ఆఫ్ ఫ్రెండ్‌షిప్' అవార్డు, రష్యా, ఎవరికిచ్చారు?
(ఎ) విశ్వనాథన్ ఆనంద్ & బోరిస్ గెల్‌ఫాండ్ (బి) పి. హరికృష్ణ (సి) కోనేరుహంపి (డి) వీరెవరూ కాదు

41. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ISIS :ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ & అల్ షాం
(బి) ISISL: ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ & లెవాంటే
(సి) SIT : స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (డి) పైవన్నీ

42. 2014లో యూత్ ఒలింపిక్‌గేమ్స్ ఎక్కడనిర్వహిస్తారు?
(ఎ) నాన్‌జింగ్ (బి) బీజింగ్ (సి) షాంఘై (డి) జపాన్

43. ఇంటర్నేషనల్ ఆటమిక్ ఎనర్జీ ఏజన్సీ(ఐఎఇఎ) ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ) వియన్నా, ఆస్ట్రియా (బి) జెనీవా
(సి) పారిస్ (డి) న్యూయార్క్

44. భారతదేశం ఇటీవల(ఐఎఇఎ) యొక్క దేన్ని రాటిపై చేసింది? వివరాలేవి?
(ఎ) ఐఎఇఎ అదనపు ప్రోటోకాల్ (బి) సివిలియన్ (పౌర) న్యూక్లియర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లో పారదర్శక పెంచింది. (సి) న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్‌లో సభ్యత్వం పొందేందుకు అవకాశాలు ఎక్కువ అవుతాయి (డి) పైవన్నీ

45. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్ ?
(ఎ) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ : హైదరాబాద్
(బి) తారాపూర్ ఆటమిక్ పవర్ స్టేషన్ : మహారాష్ట్ర
(సి) కుడంకులం న్యూక్లియర్ పవర్ ప్లాంట్ : తమిళనాడు
(డి) పైవన్నీ

46. భారతదేశం ఐఎఇఎతో చేసుకున్న సేఫ్ గార్డ్స్ ఎగ్రిమెంట్ వలన, భారతదేశంలో ఏఏ పరమాణు శక్తి పరిశ్రమలు /విద్యుచ్ఛక్తి కేంద్రాల్లో పరిశీలనలోకి వస్తాయి?
(ఎ) కాక్రపార్ ఆటమిక్ పవర్‌స్టేషన్
(బి) రాజస్థాన్ ఆటమిక్ పవర్ స్టేషన్
(సి) తారాపూర్ ఆటమిక్ పవర్ స్టేషన్
(డి) పైవన్నీ (మొత్తం 20 ఫెసిలిటీలు ఉన్నాయి)

47. స్విస్ బ్యాంకుల్లో ఏ దేశాల ధనం అధికంగా ఉంది?
(ఎ) యుకె (277*) (బి) యుఎస్ఎ (193*) వెస్ట్ ఇండీస్ (100*) (సి) జర్మనీ (52.4*) (డి) పైవన్నీ వరుసగా (*బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు)

48. స్విస్ దేశంలో ఉన్న 283 స్విస్ బ్యాంకులలో ఉన్న 1.6 డాలర్ల ట్రిలియన్లలో భారతదేశ సొమ్ము ఎంత శాతం?
(ఎ) 0.15% (బి) 2% (సి) 4% (డి) 5%

49. రైల్వే మంత్రి సదానంద గౌడ, 2014-15లో ప్రతిపాదించిన కొత్త రైళ్ళలో ఏవేవి గలవు?
(ఎ) జనసాధారణ్ రైళ్ళు : 5 (బి)ప్రీమియం రైళ్ళు : 5 (సి) ఎసి ఎక్స్‌ప్రెస్ రైళ్ళు : 6 (డి) పైవన్నీ

50. డైమండ్ క్వాడ్రిలేటరల్ నెట్‌వర్క్ హైస్పీడ్ రైల్ దేన్ని కలుపుతూ వస్తుంది?
(ఎ) మెట్రోనగరాలను(బి) ఈశాన్య రాష్ట్రాలను
(సి) గుజరాత్‌లోని నగరాలను (డి)ఇవేవీకావు

51. భారతదేశ అటవీ ప్రాంతం గురించి ఏది కరెక్ట్?
(ఎ) మొత్తం అటవీ ప్రాంతం : 69.79 మిలియన్ హెక్టార్లు (లేక 21.23శాతం మొత్తం భారత భూభాగంలో (బి) చెట్లు ఉన్న ప్రాంతం : 91,266 చదరపు కిలోమీటర్లు
(సి) అటవీ ప్రాంతం & చెట్ల ఉన్న ప్రాంతం కలిపి 24.0 శాతం (డి) పైవన్నీ (ఇటీవల విడుదల చేసిన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2013 ప్రకారం)

52. భారతదేశ ఫారెస్ట్ పాలసీ, 1988 ప్రకారం ఎంత మేర అటవీ & చెట్ల ప్రాంతం ఉండాలని ధ్యేయంగా ఉంచారు?
(ఎ) 33%(బి) 40% (సి) 50% (డి) 60%

53. భారతదేశ పరమాణ శాస్త్ర విజ్ఞాన పితామహుడు డా. హోమిజహంగీర్ భాభా నివాస స్థలం ఏది, ఎక్కడ ఉంది?
(ఎ) మెహ్రాన్ గిర్, ముంబయ్ (బి) వైట్‌హౌస్, యుఎస్ఎ
(సి) ఎలిసిస్, పారిస్ (డి) 10, డేనింగ్‌స్ట్రీట్, లండన్

54. బంగాళాఖాతంలో బంగ్లాదేశ్‌కు ఎంత చెందుతుందని యుఎన్ ట్రిబ్యునల్ తన తీర్పులో తెలిపింది? (చదరపు కి.మీలలో)?
(ఎ) 19,467 (బి) 25,602
(సి) 30,000 (డి) 35,000

55. జలమార్గ్ వికాస్ (నేషనల్ వాటర్ ఫేస్-1 వివరాలేవి?
(ఎ) అలహాబాద్ నుండి హల్దియా వరకు ఉన్న గంగానది ప్రవాహం దూరం : 1620కిమీ
(బి) 6 సంవత్సరాల కాలంలో రూ. 4,200 కోట్ల ఖర్చు పెడతారు (సి) వాణిజ్య రవాణాకోసం ఈ మార్గం వాడతారు (డి) పైవన్నీ

56. “నమామి గంగ” వివరాలేవి?
(ఎ) రూ. 2037 కోట్లతో ఈ కార్యక్రమం చేపడతారు & ఇది సమగ్రప్రోగ్రాం, గంగానది పరిరక్షణకోసం (బి) ప్రార్థనా గీతం (సి) రవీంద్రుని పాట (డి) ఇవేవీ కాదు

57. వర్షాధార రైతులకోసం ప్రారంభించిన ప్రధానమంత్రి క్రిషి సించాయీ యోజన కోసం ఎంత కేటాయించారు? (కోట్ల రూపాయల్లో)
(ఎ) 1000 (బి) 500 (సి) 600 (డి) 700

58. స్టాట్యూ ఆఫ్ యూనిటీ వివరాలేవి?
(ఎ) కేంద్ర బడ్జెట్‌లో రూ. 200కోట్లు కేటాయించారు (బి) 182 మీటర్ల పొడవున్న 'భారత ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇనుప విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు (సి) గుజరాత్‌లోని, భరూభ్ దగ్గర సాధు బెట్‌వద్ద, (సర్దార్ సరోవర్ డ్యాం ఎదురుగా ఏర్పాటు చేస్తారు) (డి) పైవన్నీ

59. 2014-15 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ఏవేవి కేటాయించారు?
(ఎ) రైతులకు వ్యవసాయ పంట రుణాలు రూ. 8 లక్షల కోట్లు కేటాయించారు (బి) సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు వడ్డీరేటు 4%
(సి) నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్‌మిషన్ 100 జిల్లాలకు విస్తరించారు (డి) పైవన్నీ

60. ప్రొటీన్ రివల్యూషన్' ఏ పంటలకు సంబంధించింది?
(ఎ) వరి (బి) గోధుమలు (సి) పప్పుధాన్యాలు (ఇతర ప్రొటీన్‌లు ఉండే ఆహార వస్తువులు) (డి) చెరకు

61. శ్యాంప్రసాద్ ముఖర్జీ అర్బన్ మిషన్ వివరాలేవి?
(ఎ) గ్రామీణ ప్రాంతాలను పట్టణీకరణ చేయటానికి గుజరాత్ మోడల్‌ని ఉపయోగి స్తారు (బి) పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ పద్ధతిలో అమలు చేస్తారు (సి) ఇతర మిషన్ల నుండి నిధులు దీనికోసం లభిస్తాయి (డి) పైవన్నీ

62. గ్రామ ప్రాంతాలలో 24×7 కరెంట్ సప్లయ్ కోసం ప్రారంభించే దీనదయాళ్ ఉపాధ్యాయ్ గ్రామ జ్యోతియోజన కోసం 2014-15 బడ్జెట్‌లో ఎంతకేటాయించారు? (కోట్ల రూపాయల్లో)
(ఎ) 500 (బి) 1000
(సి) 1500 (డి) 2000

63. మహాత్మాగాంధీ 150వ జన్మసంవత్సరం సందర్భంగా 2019 నాటికి సంపూర్ణ పారిశుధ్యం కోసం ప్రారంభించే స్వచ్ఛ భారత్ అభియాన్ కోసం బడ్జెట్‌లో ఎంత కేటాయించారు? కోట్ల రూపాయల్లో?
(ఎ) 1000 (బి) 600 (సి) 400 (డి) 300

64. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) Prasad: నేషనల్ మిషన్ ఆన్ పిలిగ్రిమేజ్ రిజువేనేషన్ & స్పిరిట్యువల్ ఆగ్‌మెంటేషన్ డ్రైవ్ (బి) HRIDAY: నేషనల్ హెరిటేజ్ సిటి డెవలప్‌మెంట్ & ఆగ్‌మెంటేషన్ యోజన (సి) B2B : భారత్ టు భూటాన్ (డి) పైవన్నీ (నరేంద్రమోడీ ప్రభుత్వం వాడుతున్న పదాలు)

65. బ్రిటీష్ పరిపాలనా కాలంలో దేన్ని భారతదేశ వేసవికాలరాజధానిఅన్నారు? ఇతర వివరాలేవి?
(ఎ) సిమ్లా, హిమాచల్ ప్రదేశ్ (బి) సిమ్లాలో టౌన్‌హాల్‌ని 1908లో నిర్మించారు (సి) సిమ్లాని 'క్వీన్ ఆఫ్ హిల్స్' అనేవారు బ్రిటీష్‌వారు (డి) పైవన్నీ

66. లైఫ్ ఇన్సూరెన్స్‌ని ఎపుడు జాతీయం చేశారు?
(ఎ) 1956 (బి)1999 (సి) 1972 (డి) 1980

67. 2014 – 15 బడ్జెట్‌లో ఆదాయపన్ను మినహాయింపు పరిమితి ఎంతకు పెంచారు?
(ఎ) 2.5 (సీనియర్ సిటిజన్లకు 3.0)
(బి) 1.5 (సి) 2.0 (డి) ఇవేవీకావు

68. పండిట్ మదన్‌మోహన్ మాలవియా న్యూటీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం కోసం బడ్జెట్‌లో ఎంత కేటాయించారు? (కోట్లరూపాయల్లో)
(ఎ) 500 (బి) 300(సి) 200 (డి)150

69. జోహ్రా సెహగల్ నటించిన సినిమాలేవి?
(ఎ) సావరియా (2007) (బి) హందిల్ దేఖుకేసనయ్ (సి) దిల్‌సే & ఛీనీకమ్(డి) పైవన్నీ

70. 2014-15 బడ్జెట్‌లో 'బేటిబఛావో, బేటీ పఢావో యోజన' కోసం ఎంత కేటాయించారు? (కోట్ల రూపాయల్లో)
(ఎ) 100 (బి) 50 (సి) 40 (డి) 30

71.'మ్యూజియం ఆఫ్ టాలెరెన్స్' ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు?
(ఎ) న్యూయార్క్ (బి) లిమా, పెరు
(సి) లండన్ (డి) జెనీవా

72. 'గ్రోటేఛావెట్' (చిత్రాలు) ఎక్కడున్నాయి?
(ఎ) ఆర్డే ఛే ప్రాంతం, ఫ్రాన్స్(బి) మధ్యప్రదేశ్
(సి) అజంతాలో (డి) ఎల్లోరా గుహలలో

73. ఫిఫా 2014 వరల్డ్ కప్ మాస్కట్ (బొమ్మ)ఏది?
(ఎ) 'ఫులైకో', 3 బాండెడ్ ఆర్మలెడ్లో (బి) విల్లీ
(సి) జుక్‌వీ (డి) జువానిటో

74. 2014 కామన్‌వెల్త్ గేమ్స్ మస్కట్ ఏది?
(ఎ) క్లైడ్ (బి) గుర్రం (సి) ఏనుగు (డి) కంగారు

75. బ్రిక్స్ 6వ సమావేశం ఎక్కడ నిర్వహిస్తారు?
(ఎ) పోర్టావిజా (బ్రెజిల్) (బి) బోనస్ ఎయిర్స్
(సి) కింగ్‌స్టన్ (డి) పోర్ట్ ఆఫ్ స్పెయిన్

76. ఈశాన్య రాష్ట్రాల నుండి వచ్చి పలు ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజల సమస్యలు అధ్యయనం చేయటానికి నియమించిన కమిటీ ఏది?
(ఎ) ఎం.పి. బేజ్‌బారువా కమిటీ (బి) ఎం.బి. షా కమిటీ
(సి) సి. రంగరాజన్ కమిటీ (డి) పి.జె. నాయక్ కమిటీ

77. నూతన 'అరుణప్రభ' దేనికి సంబంధించినది?
(ఎ) 24×7 ఛానల్ (ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి (బి) వైద్యరంగం
(సి) వ్యవసాయ రంగం (డి) ఇవేవీకావు

78. 'డిజిటల్ ఇండియా' దేనిగురించి ఏర్పాటు చేశారు?
(ఎ) గ్రామస్థాయిలో బ్రాడ్‌బాండ్ కనెక్టివిటి గురించి (ఉన్నవాళ్ళకి, లేనివాళ్ళకి మధ్యగల తేడాని తగ్గించటానికి) (బి) పోస్టాఫీసులు
(సి) బ్యాంకులు (డి) ఇన్సూరెన్స్‌లు

79. ఫిఫా 2014 వరల్డ్‌కప్ విజేత ఎవరు?
(ఎ) జర్మనీ (బి) బ్రెజిల్
(సి) అర్జెంటీనా (డి) నికరాగువా

80. వాస్కోడిగామా స్టేడియం ఎక్కడుంది?
(ఎ) రియోడిజెనేరియా, బ్రెజిల్
(బి) కొచ్చి (సి) గోవా (డి) మాహే

81. బ్రెజిల్‌లోఉన్న 'సుగర్‌లోఫ్ పర్వత' ఎత్తు ఎంత? (మీటర్లలో)
(ఎ) 8848 (బి) 404(సి) 8000 (డి)7600

82. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (251) 2013 సంవత్సరంలో ఎన్ని క్రొత్త స్పీసేస్'కనుగొన్నది?
(ఎ) 248 (బి)96,000 (సి) 54 (డి) 21

83. 'సూపర్‌మూన్' ఎప్పుడు కనిపిస్తుంది?
(ఎ) పున్నమిచంద్రుడు, భూమికి అతిదగ్గరగా వచ్చినపుడు (బి) అమావాస్యనాడు
(సి) దశమినాడు (డి) ఇవేవికావు

84. 2018 నాటికి పబ్లిక్ సెక్టార్ బ్యాంకులలో ఎంత ఈక్విటీ (షేర్ల ధనం) కావాల్సి వస్తుంది? కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రకారం? (కోట్లరూపాయల్లో)
(ఎ)2,00,000 (బి) 2,40,000
(సి) 1,50,000 (డి) 80,000

85. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) నావా : రాజస్థాన్ (బి) గంజాం : ఒడిషా
(సి) మర్కనం : తమిళనాడు (డి) పైవన్నీ (మోడల్ ఉప్పు క్షేత్రాలు ఏర్పాటు చేస్తారు)

86. 2013–14 లో భారతదేశం ఎంత బంగారం దిగుమతి చేసుకున్నది? (టన్నుల్లో)
(ఎ) 670.14 (బి) 1013.92
(సి) 1170.34 (డి) 557.8

87. ఎర్త్ సిస్టం సైన్స్ ఆర్గనైజేషన్ – ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ (ESSO-INCOIS) ఎక్కడుంది?
(ఎ) చెన్నయ్ (బి) హైదరాబాద్
(సి) ముంబయ్ (డి) గౌరీబిదనూర్

88. ఎకనామిక్ థియరీ (సిద్ధాంతం) ప్రకారం దేన్ని 'రియల్ జిడిపి' అంటారు?
(ఎ) నామినల్ జిడిపికి, ఇన్‌ఫ్లేషన్ (ద్రవ్యోల్బణం) కి మధ్యగల తేడాను (బి)ఆర్థిక మాంద్యాన్ని
(సి) ద్రవ్యోల్బణాన్ని (డి) ధరల పతనాన్ని

89. 2014–15 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశ నామినల్ జిడిపి వృద్ధిరేటు ఎంత?
(ఎ) 13.4 (బి) 12.3 (సి) 5.4 (డి) 5.9

90. 'బ్రిక్స్ బ్యాంక్' వివరాలేవి?
(ఎ) దీన్ని బ్రిక్స్ దేశాల్లో ఏర్పాటు చేసుకుంటున్నాయి (బి) తొలి మూలధనం 50 బిలియన్ డాలర్లు (సి) షాంఘై నగరంలో దీని ఆఫీసు ఉంటుంది (డి) పైవన్నీ

91. బ్రిక్స్ దేశాల కంటింజెన్సీ రిజర్వ్ ఫండ్ కోసం 100 బిలియన్ల డాలర్లు ఏఏ దేశాలు ఎంతెంత ఇస్తున్నాయి?
(ఎ) చైనా : 41 బిలియన్ డాలర్లు (బి) బ్రెజిల్, ఇంఇయా, రషాయ : ఒక్కొక్కటి 18 బిలియన్ల డాలర్ల చొప్పున (సి) దక్షిణాఫ్రికా : 5 బిలియన్ డాలర్లు (డి) పైవన్నీ

92. UN అంచనా ప్రకారం 2050 నాటికి జనాభా గురించి ఏది కరెక్ట్? (బిలియన్లలో)
(ఎ) ప్రపంచ జనాభా : 9.55 (బి) ఇండియా జనాభా : 1.62 (సి) చైనా జనాభా : 1.38
(డి) పైవన్నీ

93. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్? (మిలియన్లలో)
(ఎ) ఢిల్లీ జనాభా : 25 (బి) ముంబయ్ జనాభా : 21 (సి) కోల్‌కత జనాభా : 15
(డి) పైవన్నీ (2014 నాటికి)

94. ' RV సింధు సాధన ' వివరాలేమిటి?
(ఎ) భారతదేశంలో నిర్మించిన తొలి పరిశోధనా నౌక (బి) CSIR నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ దీన్ని ఉపయోగిస్తుంది (సి) మార్మగోవా హర్బర్‌లో దీన్ని ప్రారంభించారు (డి) పైవన్నీ

95. తేను ఘాట్ డ్యాం ఏ నదిపై నిర్మించారు?
(ఎ) దామోదర్‌నది (బొకారో, జార్ఖండ్) (బి) హుగ్లి నది (సి) సువర్ణ రేఖనది (డి) భిల్లాం గన నది

96. సమ్మర్ సోలాస్టిస్ ఎప్పుడు?
(ఎ) జూన్ 22 (దీర్ఘమైనరోజు) (బి) మార్చి 21 (సి) సెప్టెంబర్ 23 (డి) డిసెంబర్ 22

**జవాబులు ( ఆగష్టు 2014)**

| | | | |
|---|---|---|---|
| 1 – సి | 25 – డి | 49 – డి | 73 – ఎ |
| 2 – ఎ | 26 – బి | 50 – ఎ | 74 – ఎ |
| 3 – ఎ | 27 – ఎ | 51 – డి | 75 – ఎ |
| 4 – ఎ | 28 – డి | 52 – ఎ | 76 – ఎ |
| 5 – బి | 29 – ఎ | 53 – ఎ | 77 – ఎ |
| 6 – ఎ | 30 – ఎ | 54 – ఎ | 78 – ఎ |
| 7 – డి | 31 – డి | 55 – డి | 79 – ఎ |
| 8 – ఎ | 32 – బి | 56 – ఎ | 80 – ఎ |
| 9 – డి | 33 – ఎ | 57 – ఎ | 81 – బి |
| 10 – ఎ | 34 – డి | 58 – డి | 82 – ఎ |
| 11 – డి | 35 – ఎ | 59 – డి | 83 – ఎ |
| 12 – ఎ | 36 – డి | 60 – సి | 84 – బి |
| 13 – ఎ | 37 – ఎ | 61 – డి | 85 – డి |
| 14 – డి | 38 – ఎ | 62 – ఎ | 86 – ఎ |
| 15 – ఎ | 39 – ఎ | 63 – ఎ | 87– బి |
| 16 – బి | 40 – ఎ | 64 – డి | 88 – ఎ |
| 17 – ఎ | 41 – డి | 65 – డి | 89 – ఎ |
| 18 – ఎ | 42 – ఎ | 66 – ఎ | 90 – డి |
| 19 – ఎ | 43 – ఎ | 67 – ఎ | 91 – డి |
| 20 – బి | 44 – డి | 68 – ఎ | 92 – డి |
| 21 – డి | 45 – డి | 69 – డి | 93 – డి |
| 22 – ఎ | 46 – డి | 70 – ఎ | 94 – డి |
| 23 – డి | 47 – డి | 71 – బి | 95 – ఎ |
| 24 – డి | 48 – ఎ | 72 – ఎ | 96 – ఎ |

*7వ పేజీ తరువాయి...*

## ఆర్థిక సుస్థిరతకు ఆశావహ దృక్పథం

సవాళ్లున్నాయి. ఆహార సబ్సిడీ ద్వారా అందించిన ఆహారం అట్టడుగు స్థాయికి చేర్చే బాధ్యత స్థానిక యంత్రాంగానిదే. స్థానిక సంస్థలు పూర్తి అవగాహనతో ఆయా ప్రాంతాల్లో నిజంగా అవసరమైన వారికి ఆహార సబ్సిడీలు అందజేయాలి.

బి) ఇక కిసాన్ వికాస్ పత్రం మరోసారి ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఈ పథకంలో వ్యవసాయేతర వ్యక్తులు భాగస్వాములయ్యే అవకాశం ఉంది.

సి) ఇక ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ మిషన్‌లో భాగంగా ప్రతి కుటుంబానికి రెండు బ్యాంకు ఖాతాలతో పాటు కొంత మేర డిపాజిట్‌లను కేంద్రం అందించనున్నది. ఈ పథకం ద్వారా బ్యాంకింగ్ రంగానికి దూరంగా ఉన్న వారికి ప్రయోజనం కలుగుతుంది. కానీ, ఆధార సంఖ్యను ప్రామాణికంగా పరిగణించని కారణంగా ఈ పథకం పై మరింత శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. తద్వారా పథకం కోసం నిర్దేశించిన నిధులు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది.

డి) ప్రస్తుత ప్రజాపంపిణీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించనున్న నేపథ్యంలో మరికొన్ని వస్తువులను సైతం ప్రభుత్వం పంపిణీ చేస్తే బాగుంటుంది. పరిశుభ్రతను పెంపొందించేందుకు సబ్బులు అలాగే కొన్ని మందులు, దోమ తెరలు అందిస్తే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం పథకం ప్రవేశ పెట్టినట్లు కూడా అవుతుంది.

ఈ) ఒక కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ద్వారా సేకరించిన నిధులను అభివృద్ధికి, ఉపాధి కల్పనకు ఖర్చు చేయాలి. 2013 కంపెనీ చట్టం ప్రకారం గుర్తించబడ్డ కంపెనీలు తమ లాభాల్లోంచి రెండు శాతం నిధులను సీఎస్ఆర్‌కు కేటాయించాలి. సీఎస్ఆర్ నిబంధనలు వర్తించాలంటే ఏదైనా కంపెనీ వ్యాపారం 500 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల్ని కలిగి ఉండాలి. లేదా కంపెనీ టర్నోవర్ 1000 కోట్లు దాటి ఉండాలి. లేదా కంపెనీకి ఐదు కోట్ల రూపాయల లాభం అయినా ఏటా వస్తూ ఉండాలి. సీఎస్ఆర్ నిధుల్ని ఖర్చు చేసేందుకు కంపెనీలకు వివిధ మార్గాలు ఉన్నాయి. ఈ నిధుల్ని కంపెనీలు సొంతంగా ఖర్చు చేయవచ్చు లేదా ఏదైనా ఎన్జీవో సంస్థకు విరాళాలు ఇవ్వవచ్చు. పారిశ్రామిక వర్గాల అంచనా ప్రకారం సుమారు 6000 కంపెనీలు సీఎస్ఆర్ నిబంధనలను అమలు చేయాల్సి ఉంది. చిన్న సంస్థల్లో 5 కోట్లకు పైగా ఏటా లాభాల్ని గడించే సంస్థలు చాలా ఉన్నాయి. వీటి నుంచి నిధులు సేకరిస్తే సుమారు 20 వేల కోట్ల నుంచి లక్ష కోట్ల వరకూ నిధులు పొందవచ్చు. సీఎస్ఆర్ నిధుల్ని సక్రమంగా ఖర్చు చేయడానికి ఒక అకౌంటింగ్ వ్యవస్థను లేదా ఒక రెగ్యులేటరీ సంస్థను ఏర్పాటు చేసి నిధుల్ని అవసరం ఉన్న చోట ఖర్చు చేయవచ్చు.

ఎఫ్) బడ్జెట్‌లో ప్రతిపాదించిన అదనపు రుణ రికవరీ ట్రిబ్యునళ్లు (డీఆర్‌టీ) నిరర్థక ఆస్తుల్ని గుర్తించి జప్తు చేసుకోవడంతో పాటు, రుణాల రికవరీకి ప్రణాళికను సమకూర్చుకొని బలోపేతం కావాలి. సాధారణంగా బ్యాంకింగ్ వర్గాల్లో ఒక అభిప్రాయం ఉంది. డీఆర్‌టీలు సాధారణంగా వినియోగ దారులకు అనుకూలంగా ఉంటాయని వీటి ద్వారా రుణ వసూళ్లను జరపలేమనే అభిప్రాయం ఉంది.

జీ) ఇక విద్య విషయంలో యువతకు కొత్త విద్యా సంస్థలతో పాటు విదేశీ విద్యాలయాలకు అనుమతిని ఇచ్చి ఉంటే విద్యావ్యవస్థ మరింత ధృడ పడి ఉండేది. ఉన్నత విద్యలో లోపాలతో పాటు తక్కువ వేతనాలు కూడా కారణాలుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వలస వెళ్తున్న విద్యార్థుల నైపుణ్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలి. అలాగే ఆయాదేశాల్లో ఏయే రంగాల్లో మానవ వనరుల కొరత ఉందో తెలుసుకోవాలి. విదేశీ విద్యా సంస్థలను దేశంలో అనుమతించడం ద్వారా ఆయా దేశాలకు సంబంధించిన కోర్సుల్ని ఇక్కడ ప్రవేశ పెట్టి వారికి అవసరమైన నైపుణ్యతను గుర్తించి తర్ఫీదు ఇచ్చే అవకాశం స్వదేశంలోనే కలుగుతుంది. ఫలితంగా విదేశాలకు వలస వెళ్లిన విద్యార్థులు దేశపు బ్రాండ్ అంబాసిడర్‌లుగా మారడంతో పాటు విదేశీ మారకం పెంచేందుకు దోహదపడతారు.

### క్లుప్తీకరణ

కేంద్ర బడ్జెట్ కేవలం ఆరువారాల వ్యవధిలో రూపొందించారు. ఆర్థిక మంత్రి వ్యూహాత్మకంగానూ వ్యవహరించి పూర్తి సహకారంతో రూపొందించారు. ప్రస్తుతం దేశీయ అంతర్జాతీయ ఆర్థిక సవాళ్ల నడుమ ఇదే వ్యూహం అనుసరించాలి. గడిచిన కొన్ని నెలలుగా పెరుగుతున్న కరెంటు ఖాతా లోటు నేపథ్యంలో బంగారం దిగుమతులను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే కొత్త ప్రభుత్వం ఈ విషయంపై చర్యలు తీసుకొంటే బంగారం ధరలు తగ్గుముఖం పడతాయని ఆశించారు. ఈ నేపథ్యంలో ఆర్థిక మంత్రి తమ విధానాల్ని ప్రకటించారు.

ఇక బడ్జెట్‌లో జనాభాలో ఒక మెజారిటీ భాగంగా ఉన్న వయోధికులపై దృష్టి సారించాల్సి ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల్లో చాలా వరకు వయోధికులను పూర్తిగా విస్మరించారు. **దేశంలో సుమారు 11 కోట్ల మంది ప్రజలు 60 ఏళ్లు దాటిన వయోధికులు ఉన్నారు. ముఖ్యంగా వయోధిక మహిళల్లో 90 శాతం మంది అసంఘటిత**

**రంగానికి చెందినవారే .** వీరు ఏ సామాజిక భద్రతా పథకానికి నోచుకోక పోవడం గమనార్హం. అయితే మూడు కోట్ల మంది వయోధికులు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కారణంగా నెలకు 500 రూపాయల పింఛను పొందుతున్నారు. మిగితా 8 కోట్ల మందికీ ఏఆధారమూ లేదు. అయితే దేశంలో ఆరోగ్య, వైద్య సేవల రంగం వెనుకబడి ఉంది. యూరప్ దేశాల్లో జీడీపీలో 8 నుంచి 10 శాతం వైద్య రంగంపై ఖర్చు పెడుతుంటే, మన దేశంలో ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. అయితే వయోధికుల కోసం కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సార్వజనీన పింఛన్ పథకము. బీమా పథకము ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉంది. తద్వారా వార్థక్యం ఉన్న వారికి తోడ్పాటు అందించినట్లవుతుంది. ఈ సార్వజనీన పింఛన్ పథకాన్ని వయస్సు పెరిగేకొద్దీ పెంచడంతో పాటు మహిళా పింఛను దారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది.

దేశంలో సవాలుగా పరిణమిస్తున్న వయోధికుల సంక్షేమార్థం ఒక ప్రణాళికను రూపొందించాలి. అలాగే వారి ఆర్థిక స్థితి గతులను గుర్తించే ప్రయత్నం చేయాలి. రెండో ముఖ్య విషయం దేశంలో వైద్య వార్థక్యానికి సంబంధించి ఒక్క ప్రధాన పరిశోధనా సంస్థ కూడా లేదు. దీని ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

కేంద్ర బడ్జెట్‌ను ఒక సారి నిశితంగా పరిశీలిస్తే గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే అనుసరించినట్లు కనిపిస్తుంది. కానీ విశ్లేషణాత్మకంగా పరీక్షించినట్లయితే బేధం కనిపిస్తుంది. భారతీయ విధానాలకు వ్యాపారాత్మక విలువలు జోడించినట్లు కనిపిస్తుంది. దీని వల్ల పలు రంగాల్లో పెను మార్పులకు ఆస్కారం కనిపిస్తున్నది.

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో సరైన విధానాన్నే అనుసరించారు. అంతర్జాతీయ అనుభవాలను దృష్టిలో ఉంచుకున్నారు. చాలా దేశాల్లో బడ్జెట్‌కు అంత ప్రాధాన్యత ఉండదు. అక్కడ ఆర్థిక విధాన ప్రకటనే కీలకమైనది. ప్రభుత్వ జమా ఖర్చులను ప్రస్తావించరు. ద్రవ్య విధాన ప్రకటనతో పాటు ఇతర సంక్షేమ పథకాలు ప్రత్యేకంగా ప్రస్తావిస్తారు. అలాగే ప్రభుత్వం ఖర్చు చేసే సబ్సిడీలను ఏదైనా ఒక కమిషన్ ద్వారా తెలియజేస్తారు. ఇలా ఆర్థిక అంశాలను తెలియజేస్తూ ఒక నిర్ణీత వ్యవధిలో బడ్జెట్ తయారు చేస్తారు.

ఇక ప్రస్తుత బడ్జెట్‌లో అదనపు చెల్లింపులతో పాటు ఎక్కువ మొత్తంలో రుణాలు తీసుకోవడం లాంటివన్నీ ఆర్థిక పరిమితిలోనే జరగాల్సిన అవసరం ఉంది. తద్వారా ఆర్థిక స్థిరీకరణకు కట్టుబడాల్సి ఉంది.

ఒక పరిపక్వత చెందిన విధానమే బడ్జెట్ రూపకల్పనకు ఆధారమయ్యింది. లేని పక్షంలో బడ్జెట్ లక్ష్యం లేకుండా సాగి ఉండేది. ఈకోణంలోచూస్తే బడ్జెట్ ఒక కొత్తరూపును సంతరించుకొని, సంస్క రణల దిశగా అడుగులు వేస్తూ నిర్మాణాత్మకంగా సాగింది. ■

*12వ పేజీ తరువాయి...*

## యమునా నది ప్రక్షాళన ఎదురయ్యే సవాళ్లు - అధిగమన చర్యలు

అవసరాలకు తగినంత సామర్థ్యంలేని ఎస్టీపీల స్థాయిని మరింత పెంచాలి. ప్రత్యామ్నాయ కాలువలు, లేదా నది పొడవునా మురుగు చేరకుండా అడ్డుకట్టల నిర్మాణం చేపట్టాలి. ఇవన్నీ సజావుగా సాగిపోవాలంటే మురుగు పంపింగ్ స్టేషన్లకు 24 గంటల విద్యుత్ సరఫరా అత్యంత కీలకం. నది పరిసరాల అభివృద్ధి మరొక మార్గం. "హరిత నగరం" భావనను ప్రోదిచేసేలా అటు పర్యావరణ హితంగా, ఇటు ఆర్థికపరంగానూ ఇది అనుసరణీయం. నదీ తీరాన్ని ఫౌంటెయిన్‌లతో నిండిన పార్కులుగా రూపొందించవచ్చు. కృత్రిమ జలపాతాలు ఏర్పాటు చేయవచ్చు. ఆటస్థలాలు, పచ్చిక బయళ్లను అభివృద్ధి చేయవచ్చు. జల క్రీడలు, నీటిపారుదల కాలువలు, నీటిగుంటలు, మొక్కల పెంపకం వగైరా చేపట్టవచ్చు. ఇవన్నీ కృత్రిమ ప్రాణవాయు సరఫరా సదుపాయాలుగానూ ఉపయోగపడతాయి.

**స్వీకరణ సామర్థ్యం పెంపు-కాలుష్య కారకాల అదుపు**

రుతుపవనాల సమయంలో నిల్వ చేసిన నీటిని, కొరత కాలంలో విడుదల చేయడంద్వారా నది ప్రవాహ సామర్థ్యాన్ని పెంచడం కోసం నీటి పారుదలను విస్తరించాలి. ప్రవాహానికి కృత్రిమ ప్రాణవాయు సరఫరా ఏర్పాటు చేయాలి. యమునతోపాటు దాని ఉపనదులకు, వ్యర్థ జలాలను తీసుకొచ్చే బహిర్గత కాలువలకు ప్రవాహం దిగువన తగిన యంత్రాలను అమర్చాలి. వీటితోపాటు ఉపరితల ప్రాణవాయు సరఫరా యంత్రాలు ఏర్పాటు చేయాలి. అంతర ప్రవాహ సెలయేళ్లు సృష్టించాలి. అంటే... యాప్ కింద తదుపరి కాలుష్య నివారణ చర్యలకు ఉపక్రమించే ముందు జల నాణ్యత నమూనా పరీక్షలు నిర్వహించడం ముఖ్యం. వీటి ఆధారంగా ప్రతిపాదిత చర్యలపై ప్రణాళిక కర్తలు ఒక అంచనా రూపొందించుకునే వీలు కలుగుతుంది. దీనికి సంబంధించి శుద్ధిచేసిన వ్యర్థ జలాల పున:శుద్ధి, పునరుపయోగం ఒక ప్రధాన అవకాశం. ఈ నీటిని వ్యవసాయం, తోటల పెంపకం, పారిశ్రామిక అవసరాలకు వాడుకోవచ్చు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో తాప ఉపశమనం కోసం వినియోగించవచ్చు. అంతేకాకుండా భూగర్భ జలాల పున:పూరకంగానూ, పునరుపయోగ జలాల మురుగు శుద్ధికి మళ్లించవచ్చు. ఈ చర్యలన్నిటితోపాటు వ్యవసాయ క్షేత్రాలు, నదిలో స్నానాలు, జంతువులను కడగటం, విగ్రహాల నిమజ్జనం వంటి ఇతర కాలుష్య కారకాలనుంచి విడుదలయ్యే కలుషితాల నిరోధం, నియంత్రణ కూడా ముఖ్యమే. పట్టణ, వ్యవసాయ ప్రాంతాల నుంచి పొంగిపొర్లే కాలుష్యాన్ని కూడా కనీస స్థాయికి తగ్గించవచ్చు. ఇందుకోసం నగరంతోపాటు శివార్లలోని నీటిపారుదల వ్యవస్థల నడుమ వాననీటి సంరక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలి. నదికి సమీపంలోని పొలాల నుంచి వ్యర్థ జలాలు నేరుగా కలవకుండా రెండువైపులాల ఒడ్డున, పొలాల చుట్టూ మట్టి కట్టలు, ఫిల్టర్లు నిర్మించడం కూడా అవసరమే. ■

# తాజా వార్షిక బడ్జెట్ : ఒక సమగ్రరూపం

పేదరికం నుంచి స్వేచ్ఛ కోరుతున్న భారతీయులు ఇప్పుడు అభివృద్ధిలో జాప్యాన్ని, పాలనలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేందుకు సిద్ధంగా లేరని, అందువల్ల ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వివేకవంతమైన ప్రణాళికతో ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తున్నదని ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ స్పష్టం చేశారు. 2014-15కు గాను 9 జులై 2014న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా ఆయన ప్రజలకు ఈ హామీ ఇచ్చారు.

ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మొత్తం ఖర్చు రూ. 17,94,892 కోట్లు కాగా పన్నులలో కేంద్రం వాటా రూ. 9,77,258 కోట్లు, పన్నేతర ఆదాయం రూ. 2,12,505 కోట్ల రూపాయలు కాగా 73,952 కోట్ల రూపాయలు పెట్టుబడులు, ఇతర రుణాల సేకరణ ద్వారా 73,952 కోట్లు ఉండగలదని అంచనా వేశారు. ఈ బడ్జెట్ అంచనాల ప్రకారం స్థూల దేశీయోత్పత్తిలో ఆర్థిక లోటు 4.1శాతం కాగా రెవెన్యూ లోటు 2.9శాతంగా ఉండగలదని అంచనా వేశారు.

రక్షణ బీమా రంగాలలో విదేశీ పెట్టుబడులను 40శాతం వరకు అనుమతించినప్పటికీ పూర్తి యాజమాన్య హక్కులు భారతీయులకే ఉండేలా చర్యలు తీసుకున్నారు. అలాగే స్మార్ట్ సిటీల అభివృద్ధి లక్ష్యంగా విదేశీ పెట్టుబడులకు అనుమతివ్వడానికి అవకాశం కల్పించారు. బ్యాంకింగ్ రంగంలో 2 లక్షల 40 వేల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులను ఆకర్షించేందుకు పౌరులను ప్రోత్సహించడానికి చర్యలు చేపట్టారు.

ఉపాధికల్పనకు అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు తగిన శిక్షణా కార్యక్రమాలను చేపట్టేందుకు స్కిల్ ఇండియా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు.

మెట్ట ప్రాంతాలలోని రైతులకు సాగునీటి వనరులను సమకూర్చేందుకు చేపట్టిన ప్రధానమంత్రి కృషి సింఛాయి యోజన కింద వెయ్యికోట్ల రూపాయలు కేటాయించారు. మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా 2019లోగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం కోసం 'స్వచ్ఛభారత్ అభియాన్' పథకాన్ని ప్రవేశపెట్టామని అరుణ్‌జైట్లీ చెప్పారు. అలాగే శ్యాం ప్రసాద్ ముఖర్జీ పట్టణాభివృద్ధి పథకాన్ని గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించనున్నారు. ఈ పథకం ద్వారా గ్రామాలలో సైతం పట్టణాలలో లభించే మౌలిక వసతులన్నీ లభించేందుకు వీలుగా ప్రైవేటు పెట్టుబడులను అనుమతించనున్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన కింద గ్రామీణ ప్రాంతాల విద్యుద్దీకరణ కోసం 500కోట్ల రూపాయలు కేటాయించారు.

గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు 'ప్రధానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన' కింద 14,389 కోట్ల రూపాయలు కేటాయించనున్నారు. వాటర్‌షెడ్ పథకాన్ని వేగవంతం చేసేందుకు 'నీరాంచల్' పేరిట ఒక పథకాన్ని ప్రవేశపెట్టారు. దీనికి 2,142 కోట్ల రూపాయలను తొలి విడతగా మంజూరు చేయనున్నారు. అంతేకాకుండా జాతీయ గ్రామీణ నీటి సరఫరా పథకం క్రింద 20వేల గ్రామాలలో తాగునీటి వసతి కల్పించేందుకు 3600కోట్ల రూపాయలు కేటాయించారు.

ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో నాలుగు ఎయిమ్స్ తరహా వైద్య సంస్థలను వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం ఢిల్లీ, చెన్నయ్‌లలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఏజింగ్ సంస్థలను ప్రారంభించనున్నారు.

**పత్రికా సమాచార కార్యాలయం, భారత ప్రభుత్వం, హైదరాబాద్**

ప్రాథమిక విద్యాభివృద్ధి కోసం 'సర్వశిక్షా అభియాన్' కింద రూ. 28,635 కోట్లు రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ కింద మరో రూ. 4966కోట్లు ఖర్చు కేటాయించగా ఈ పథకాలు నిర్వహిస్తున్న పాఠశాలల పనితీరును పరిశీలించేందుకు 30 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. ఉపాధ్యాయులకు తగిన శిక్షణ ఇచ్చేందుకు పండిట్ మదన్‌మోహన్ మాలవ్య న్యూ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కింద తొలి విడతగా రూ. 500కోట్లు మంజూరు చేశారు. ఉన్నత విద్యా ప్రమాణాల కోసం జయప్రకాష్ నారాయణ్ నేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ హ్యూమానిటీస్ సంస్థను మధ్యప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని సంకల్పించారు. జమ్ము, చత్తీస్‌గఢ్, గోవా, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో ఐదు ఐఐటిలు, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, బీహార్, ఒడిషా, మహారాష్ట్రలలో ఐదు ఐఐఎం సంస్థలను ప్రారంభించనున్నారు. దేశంలో ఈ ఏడాది 8500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల అభివృద్ధికి 37,880 కోట్ల రూపాయలను కేటాయించారు.

ఈ ఏడాది కొత్తగా 16 కొత్త పోర్టుల అభివృద్ధికి 11,635 కోట్ల రూపాయలను కేటాయించారు. అలహాబాద్, హాల్దియాల మధ్య గంగా నదిపై జలమార్గంలో రవాణా అభివృద్ధికోసం 'జలమార్గ్ వికాస్' కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు.

రక్షణ రంగానికి 2,29,000 కోట్ల రూపాయలు లభించగా ఈ ఏడాది ఒక ర్యాంక్ ఒక పెన్షన్' పథకం అమలు కోసం వెయ్యికోట్ల రూపాయలు కేటాయించారు. సరిహద్దులలో రైలు మార్గాలను అభివృద్ధి చేసేందుకు రూ. వెయ్యి కోట్లు కేటాయించారు. పోలీస్ వ్యవస్థ ఆధునీకరణ కోసం మూడువేల కోట్ల రూపాయలు అందచేయనున్నారు. మణిపూర్‌లో ఒక స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు జమ్ము కాశ్మీర్‌లో స్టేడియంల అభివృద్ధితోపాటు వివిధ ప్రాంతాలలో క్రీడా శిక్షణా సంస్థలను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అభివృద్ధికోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నామని మంత్రి హామీ ఇచ్చారు. మహిళల సంక్షేమానికి రూ. 98,030 కోట్లు, శిశు సంరక్షణకు రూ. 81,075కోట్లు, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి రూ. 53,706 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు.

**పన్నుల విధానం క్రమబద్ధీకరణ**

ఈ బడ్జెట్‌లో మధ్యతరగతి ఆదాయ వర్గాల వారికి, ఉద్యోగులకు రాయితీల వర్షం కురిపించారు. ఈ బడ్జెట్‌లో మొత్తం ఖర్చు రూ. 17,94,892 కోట్లు కాగా పన్నులలో కేంద్రం వాటా రూ. 9,77,258 కోట్లు. పన్నేతర ఆదాయం రూ. 2,12,505 కోట్లు కాగా 73,952కోట్లు రూపాయలు పెట్టుబడులు, ఇతర రుణాల సేకరణ ద్వారా రూ. 73,952కోట్లు ఉండగలదని అంచనా వేశారు. ఈ బడ్జెట్‌అంచనాల ప్రకారం స్థూల దేశీయోత్పత్తిలో ఆర్థిక లోటు 4.1శాతం కాగా రెవెన్యూ లోటు 2.9శాతంగా ఉండగలదని ఆర్థికమంత్రి వివరించారు. ప్రత్యక్ష పన్నుల ద్వారా రావాల్సిన ఆదాయంలో రెవెన్యూలోటు 22,200 కోట్ల మేరకు ఉండగా పరోక్ష పన్నుల ద్వారా 7,525కోట్ల రూపాయల మేరకు లాభం రానుంది.

ఈ బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయంపై విధించే పన్ను పరిధిని రెండు లక్షల నుంచి రెండున్నర లక్షలకు పెంచటం వల్ల ఉద్యోగ వర్గాల వారికి ఊరట లభించింది. వృద్ధులకు మూడు లక్షల రూపాయల వరకు ఎలాంటి పన్ను ఉండబోదు. అలాగే లక్షా యాభై వేల వరకు పెట్టుబడులపై ఆదాయపన్ను చట్టం 80-సి సెక్షన్ కింద రాయితీ లభిస్తుంది. సొంత ఇంటి నిర్మాణం, కొనుగోలుకోసం చేసిన అప్పులపై వడ్డీ చెల్లింపుల కింద లక్షా యాభైవేల వరకు లభిస్తున్న ఆదాయపన్ను రాయితీ పరిధిని రెండు లక్షలకు పెంచారు. అలాగే గతంలో 35వేల రూపాయల వరకు కుటుంబ ఖర్చులపై పన్ను రాయితీ లభిస్తుండగా ఈ పరిధిని ఇప్పుడు 45వేల రూపాయలకు పెంచారు.

పారిశ్రామిక వేత్తలు యంత్రాలపై పెట్టే పెట్టుబడులపై పన్ను రాయితీ మూడేళ్ళపాటు లభిస్తుంది.

విద్యుత్ ఉత్పత్తి, సరఫరా చేసే సంస్థలకు పదేళ్ళపాటు పన్ను రాయితీ లభిస్తుంది. ఇందువల్ల ఈ రంగాలలో పెట్టుబడులు పెట్టేవారు తమ ప్రణాళికను ముందుగానే రచించుకునే అవకాశం ఉంది.

యాసిడ్‌లు,నూనెలు, గ్లిజరిన్, పెట్రో కెమికల్స్ వగైరాలపై కస్టమ్స్ డ్యూటీ రాయితీ లభిస్తుంది. ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ మెషినరీ, పాదరక్షలు వగైరా తయారీలపై ఎక్సయిజ్ డ్యూటీ తగ్గించాలని నిర్ణయించారు. 19 అంగుళాల ఎల్‌సిడి, ఎల్ఇడి టీవీ ప్యానల్స్, సౌరవిద్యుత్ పరికరాలపై పూర్తి పన్ను రాయితీ ఉంటుంది. అనేక ఎలక్ట్రానిక్ వస్తువులపై పన్ను విధానాన్ని క్రమబద్ధీకరించారు.

సిగరెట్లు, పాన్ మసాలా, గుట్కా, టుబాకో, కూల్‌డ్రింక్‌లపై పన్ను పెంచడం ద్వారా ఆదాయం సేకరించాలని ఆర్థికమంత్రి తలపెట్టారు.

ఆదాయ పన్నుల శాఖను పటిష్టం చేసేందుకు కొత్తగా 60 ఆయకార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 13 విమానాశ్రయాలలోనూ, 14 ఓడలరేవులలోనూ 24 గంటలపాటూ కస్టమ్స్ సిబ్బంది వ్యాపారులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు.

## 5శాతం దాటనున్న ఆర్థికాభివృద్ధి - ఆర్థిక సర్వే

ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ 2013-14 సంవత్సరానికి ఆర్థిక సర్వేను పార్టమెంటులో ప్రవేశపెట్టారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2014-15) వృద్ధిరేటు 5.4 నుండి 5.9శాతం ఉండగలదని అంచనా వేశారు. గతంలో 2013-14 ఆర్థిక సంవత్సరంలో అనుకూలమైన వాతావరణ పరిస్థితుల వల్ల వ్యవసాయ రంగంలో అభివృద్ధి రేటు 4.7 శాతం నమోదైంది. అయితే పరిశ్రమలు తదితర రంగాలలో అభివృద్ధి ఆశించిన రీతిలో పెరగలేదు. ఫలితంగా ఇప్పటివరకు ఆర్థికాభివృద్ధి రేటు ఐదుశాతం లోపు గానే నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధిసాధించడానికి మూడు రంగాలలో దృష్టి కేంద్రీకరించాల్సి ఉన్నట్లు ఆర్థిక సర్వే పేర్కొంది. ద్రవ్యోల్బణాన్ని ప్రభుత్వ వ్యయాన్ని అదుపు చేయడం, పన్నుల విధానంలో సంస్కరణలు తీసుకురావడం ముఖ్యమని ఆర్థిక సర్వే సూచించింది. వ్యవసాయదారుల తమ ఉత్పత్తులను స్వేచ్ఛగా అమ్ముకునేందుకు నిల్వ చేసుకునేందుకు వెసులుబాటును కల్పించాలని ఆహారధాన్యాలు, ఎరువులపై అందచేస్తున్న సబ్సిడీలను క్రమబద్ధీకరించి వ్యవసాయదారులకు గృహస్తులకు ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని సూచించింది.

2012-13 ఆర్థిక సంవత్సరంలో 88.2 బిలియన్ డాలర్ల మేరకు ఉన్న ద్రవ్యలోటు 2013-14 ఆర్థిక సంవత్సరంలో 32.4 బిలియన్ డాలర్లకు తగ్గిపోవడం వల్ల బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్ పరిస్థితి మెరుగుపడింది. ఫలితంగా విదేశీ అప్పుల భారం కూడా అదుపులో ఉందని ఆర్‌బిఐ పేర్కొంది.

## అంతంత మాత్రంగా పారిశ్రామికాభివృద్ధి

అంతర్జాతీయ వాణిజ్య రంగంలో 2014 ఏప్రిల్ - మే నెలల నాటికి వాణిజ్య లోటు 42.4 శాతానికి తగ్గినట్లు ఆర్థిక సర్వే గుర్తించింది. గతంలో మూడు శాతం వరకు ఉన్న ఎగుమతుల వృద్ధిరేటు 2012 నాటికి 2.8 శాతానికి పడిపోయినప్పటికి అదే దామాషాలో దిగుమతులు కూడా తగ్గడం వల్ల వాణిజ్య లోటు కొంతతగ్గింది. 2013-14లో వాణిజ్య లోటు 27.8గా నమోదైంది. స్థూల దేశీయోత్పత్తిలో సేవారంగం విషయంలో భారతదేశం ప్రపంచంలో 12వ స్థానంలో ఉంది.(2012) స్థూల దేశీయోత్పత్తిలో సేవా రంగం వృద్ధిరేటు 9శాతం కాగా మన కంటే ముందర చైనా 10.9శాతం వృద్ధిరేటు నమోదు చేసుకున్నది. 2013-14లో సేవా రంగంలోకి విదేశీ పెట్టుబడులు 6.4బిలియన్ డాలర్ల వరకు ఉన్నప్పటికీ గతంతో పోల్చుకుంటే 6.1శాతం వరకు లోటు కన్పిస్తుంది. బొగ్గు, ఇనుము, సిమెంట్, రిఫైనరీ పరిశ్రమలలో మాంద్యంతోపాటు క్రూడాయిల్, సహజవాయువు ఉత్పత్తి కూడా 2012-13లో గణనీయంగా పడిపోయింది. 12వ పంచవర్ష ప్రణాళికలో ఆశించిన అభివృద్ధి లేకపోవడం వల్ల ఇతర పరిశ్రమలపై కూడా పడింది. ఫలితంగా మొత్తంమీద పారిశ్రామిక రంగంలో తగినంత అభివృద్ధి చోటు చేసుకోలేదని ఆర్థిక సర్వే వివరించింది.

## మహిళల పరిరక్షణకు ప్రత్యేక చట్టం

దేశ జనాభాలో సుమారు 70శాతంగా ఉన్న మహిళలు, చిన్న పిల్లల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురానున్నట్లు అరుణ్ జైట్లీ తెలిపారు. మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం గతంలో చేసిన చట్టాలలో లోపాలను సరిదిద్దవలసి ఉందని సూచించారు. ముఖ్యంగా మైనర్లపై అత్యాచారాలు నివారణ కోసం 2012లో ప్రవేశపెట్టిన చట్టం, మహిళలు పని చేసే చోట్ల లైంగిక వేధింపులను నివారించేందుకు 2013లో ప్రవేశపెట్టిన చట్టంపై సమగ్రంగా చర్చించాలని సూచించారు.

## భవిష్యనిధి పరిధిలోకి 67.11 లక్షల మంది

ప్రభుత్వ సర్వీసులో 2004 జనవరి తర్వాత చేరిన వారికోసం చేపట్టిన జాతీయ పెన్షన్ పథకం క్రింద 67.11లక్షల మంది సభ్యులకు 51147 కోట్ల రూపాయల మేరకు భవిష్యనిధిని ఏర్పాటు చేశారు. 2009 మే 1 తర్వాత ఈ భవిష్య నిధి పెన్షన్ పథకంలో చేరేందుకు సాధారణ పౌరులను కూడా అనుమతిస్తున్నారు.

## బడ్జెట్‌లో ముఖ్యాంశాలు

- ప్రధానమంత్రి కృషి సించాయీ యోజనకు వెయ్యికోట్ల రూపాయలు.
- దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజనకు రూ. 500కోట్లు.
- మహానగరాల్లో మహిళల రక్షణనిధి రూ. 150కోట్లకు పెంపు.
- 2019లోగా ప్రతి ఇంటికి మరుగుదొడ్ల ఏర్పాటు కోసం స్వచ్ఛ భారత్ అభియాన్ పథకం.
- ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలోని విదర్భ, ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్ ప్రాంతాల్లో ఎయిమ్స్ తరహాలో నాలుగు ఆసుపత్రులు ఏర్పాటు.
- హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, బీహార్, ఒడిషా, రాజస్థాన్‌లలో ఐదు ఐఐఎంలు ఏర్పాటు.
- వ్యవసాయోత్పత్తుల ధరలలో ఆటుపోట్లను తట్టుకునేందుకు వీలుగా 500కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు.
- స్మార్ట్ సిటీలను అనుసంధానం చేసేలా రవాణా సౌకర్యం మెరుగుపరిచే లక్ష్యంతో పారిశ్రామిక వాడల అభివృద్ధి.

- యువతకు తగిన ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు వీలుగా స్కిల్ ఇండియా పథకం రూపకల్పన.
- ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా విమానయాన సౌకర్యం కల్పించేందుకు అనువుగా ఒక వినూత్న పథకం ఆవిష్కరణ.
- ఈ ఏడాది ఎనిమిది వేల కిలోమీటర్ల మేరకు జాతీయస్థాయిలో రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక.
- ఒక ర్యాంకు – ఒక ఫించను పథకానికి మరో వంద కోట్ల రూపాయల కేటాయింపు.
- జాతీయ పథకంగా గుర్తించిన ఐక్యతా ప్రతిమ (స్టాట్యూ ఆఫ్ యూనిటీ) ఏర్పాటు కోసం రూ. 200కోట్లు మంజూరు.
- ఐదు ప్రత్యేక లక్ష్యాలతో ఏర్పాటుచేస్తున్న టూరిస్టు సర్క్యూట్ల అభివృద్ధికి రూ. 500కోట్ల కేటాయింపు.
- గంగానదిని సమగ్రంగా ప్రక్షాళన చేసేందుకు ఏర్పాటు చేసిన నమామి గంగే పథకం నిర్వహణకోసం రూ. 2037కోట్లు కేటాయింపు.
- కేదారనాథ్, హరిద్వార్, కాన్పూర్, వారణాశి, అలహాబాద్, పాట్నా, ఢిల్లీ నగరాల్లో నదీతీరాలను సుందరీకరించేందుకు వంద కోట్ల రూపాయలు కేటాయింపు.
- ఢిల్లీలో విద్యుత్ సంస్కరణలకు రూ. 200కోట్లు, నీటి పథకాల సంస్కరణకు మరో రూ. 500కోట్లు కేటాయింపు.
- కాశ్మీర్‌లో నిర్వాసితుల రక్షణకు, పునరావాసానికి రూ. 500కోట్ల కేటాయింపు.
- వ్యక్తిగత ఆదాయపన్ను రాయితీ పరిమితి మరో 50వేల రూపాయల వరకు పెంపు. లక్షా 50 వేల రూపాయల వరకు పెట్టుబడులపై ఆదాయపన్ను చట్టం 80–సి సెక్షను కింద రాయితీ.
- సొంత ఇంటి నిర్మాణం, కొనుగోలు కోసం చేసిన అప్పులపై వడ్డీ చెల్లింపుల కింద లక్షా యాభై వేల రూపాయల వరకు లభిస్తున్న ఆదాయపన్ను రాయితీ రెండు లక్షలకు పెంపు.
- దేశవ్యాప్తంగా ఒకేరకమైన విక్రయపన్ను అమలుకోసం కృషి, ఈ విషయంలో వివిధ రాష్ట్రాలు లేవనెత్తుతున్న సమస్యల పరిష్కారానికి చర్యలు.

**2013–14 సంవత్సరం వ్యవసాయ రంగంలో కీలకాంశాలు**

- 264.4 మిలియన్ టన్నులకు చేరిన ఆహారధాన్యాల ఉత్పత్తి.
- నూనెగింజల ఉత్పత్తి 32.4 మిలియన్ టన్నులుగా నమోదు.
- పప్పుధాన్యాల ఉత్పత్తిలో 19.6 మిలియన్ టన్నుల పెరుగుదల
- వేరుశనగ ఉత్పత్తిలో 73.17 శాతం పెరుగుదల
- మొత్తం మీద వ్యవసాయ రంగంలో 4.7శాతం వృద్ధిరేటు నమోదు.
- 126.2 మిలియన్ హెక్టార్ల మేరకు అదనపు భూమి సాగులోకి రావడంతో ఆహార ధాన్యాలు పండించే భూ విస్తీర్ణంలో 4.47 శాతం పెరుగుదల నమోదు.
- నూనె గింజల సాగు మరో 28.2 మిలియన్ హెక్టార్ల మేరకు విస్తరించడం వల్ల 6.42 శాతం పెరుగుదల నమోదు.
- కేంద్రం వద్ద జూన్ 1 నాటికి 69.84 మిలియన్ టన్నుల మేరకు ఆహార ధాన్యాల నిలువలు.
- కేంద్రంలో మొత్తం 229.1 మిలియన్ టన్నులకు చేరుకున్న ఆహారధాన్యాల విలువలు.
- గతంలో కంటే అందుబాటులో ఉన్న ఆహారధాన్యాల నిలువల్లో 15శాతం పెరగుదల.
- అందుబాటులో ఉన్న తలసరి ఆహారధాన్యాలు 186.4 కిలోలుగా అంచనా.
- వ్యవసాయోత్పత్తుల ఎగుమతులలో 5.1శాతం మేరకు వృద్ధి నమోదు.
- సముద్ర ఉత్పత్తుల ఎగుమతులలో 45శాతం అభివృద్ధి నమోదు.
- స్థూల దేశీయోత్పత్తిలో పశుపోషణ రంగం వాటా 4.1శాతంగా అంచనా.
- 2012–13 ఆర్థిక సంవత్సరంలో 132.43 మిలియన్ టన్నులకు చేరుకున్న పాల ఉత్పత్తులు.
- ప్రపంచం మొత్తంమీద పాల ఉత్పత్తుల వృద్ధిరేటు సగటున 2.2 శాతం కాగా భారత్‌లో పెరుగుదల రేటు 4.04శాతంగా నమోదు.
- 2013–14 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయరంగానికి పరపతి మొత్తం ఏడు లక్షల కోట్ల రూపాయలు.
- స్థూల దేశీయోత్పత్తిలో 13.9 శాతం మేరకు తగ్గిన వ్యవసాయ అనుబంధ రంగాల వాటా 2001 నుండి 2011 వరకు వ్యవసాయంపై ఆధారపడిన రైతుల సంఖ్య 127.3 మిలియన్ల నుంచి 118.7 మిలియన్లకు పడిపోయిన వైనం. ■

# ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం - రైల్వే బడ్జెట్



ప్రయాణికుల సౌకర్యాల పెంపు, భద్రతకు మరిన్ని చర్యలు చేపడుతూనే ఆర్థిక క్రమశిక్షణ ద్వారా నిర్ణీత వ్యవధిలో ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయడం ప్రధాన అంశాలుగా కేంద్ర రైల్వేమంత్రి డి.వి. సదానందగౌడ పార్లమెంటులో 2014-15 రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గత పాలనాలోపాలను సరిదిద్దుతూ, అలసత్వాన్ని నివారించి పనికిరాని పథకాలకు తిలోదకాలిచ్చి, నూతన జవసత్వాలతో రైల్వే శాఖను ముందుకు నడిపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ప్రభుత్వ రంగ సంస్థలలో మిగులు నిధులతోపాటు విదేశీ పెట్టుబడులను, ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో కొత్త ఒరవళ్ళతో రైల్వేలను శక్తివంతం చేసేందుకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారు.

ఇక అన్ని మేజర్ రైల్వే స్టేషన్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు, ఎస్కలేటర్‌లు, లిఫ్టులతోబాటు ప్రయాణికులకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనతోబాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత లభిస్తుంది.

భద్రత పెంచే విషయంలో రైళ్లలో లోపాలను ఎప్పటికప్పుడు పసికట్టి వాటిని సరిచేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొనేందుకు చర్యలు చేపడతారు. రైల్ ఓవర్ బ్రిడ్జ్‌లు, అండర్ బ్రిడ్జ్‌ల నిర్మాణానికి, మెయిన్ లైన్, సబర్బన్ రైళ్ళ బోగీలకు ఆటోమేటిక్ డోర్‌లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసేందుకు ప్రయోగాత్మకంగా ఒక పథకాన్ని చేపట్టనున్నారు. రైళ్లలో ప్రయాణించే మహిళల భద్రత కోసం, లేడీస్ కంపార్ట్‌మెంట్లలో భద్రతకోసం నాలుగువేల మంది మహిళా కానిస్టేబుళ్ళను నియమిస్తారు.

ఐటి పరిజ్ఞాన వినియోగం ఈ బడ్జెట్‌లో అత్యధిక ప్రాధాన్యత సంతరించుకుంది. నెక్స్‌ట్ జనరేషన్ ఈ టికెటింగ్ సౌకర్యం ద్వారా రైల్వే రిజర్వేషన్ పద్ధతిలో సమూలమైన మార్పులు తీసుకు రావడమేగాక, ప్లాట్‌ఫామ్ టికెట్లు అన్‌రిజర్వుడు సీట్ల కేటాయింపుకు కూడా ఈ సౌకర్యాన్ని విస్తరిస్తారు. రైళ్ళు ఏ వేళలో ఎక్కడ ఉన్నాయో తెలుసుకునేందుకు, తాము దిగవలసిన స్టేసన్ రాగానే ప్రయాణీకులకు మేల్కొల్పు అలారమ్ సౌకర్యాన్ని మొబైల్ ద్వారా అందచేసేందుకు పథకం సిద్ధమైంది. రానున్న ఐదేళ్లలో రైల్వేలను కాగితం వినియోగించే అవసరం లేని విధంగా మార్పు చేయనున్నారు.

రైల్వేల సిబ్బంది సామర్థ్యాన్ని పెంచేందుకు సాంకేతిక సిబ్బందితోపాటు ఇతర ఉద్యోగులకు కూడా తగిన శిక్షణ ఇచ్చేందుకు రైల్వే యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా సిబ్బంది సలహాలను వినియోగించుకునేందుకు వీలుగా ఒక ఇన్‌క్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు లభించాయి.

రైల్వేల ఆధునీకరణలో భాగంగా ముంబై - అహ్మదాబాద్ మార్గంలో బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయడమేగాక, మరో తొమ్మిది మార్గాలలో వేగాన్ని 160-200 కిలో మీటర్ల మేరకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నాలుగు మెట్రో నగరాలను అనుసంధానం చేసే విధంగా వజ్ర చతుర్భుజి (డైమండ్ క్వాడ్రిలేటరల్) నెట్‌వర్క్ ఆఫ్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టును చేపట్టడమేకాక దీన్ని మరిన్ని ముఖ్య కేంద్రాలకు కూడా విస్తరిస్తారు. ప్రైవేటు రంగ సంస్థల సహకారంతో విమానాశ్రయాల నిర్వహణ చేపట్టినట్లే కొన్ని గుర్తించిన రైల్వే స్టేషన్లను కూడా ప్రైవేటు సంస్థల సహకారంతో అంతర్జాతీయ స్థాయికి అభివృద్ధి చేస్తారు. రైల్వే స్టేషన్ల భవనాలపై కప్పులతోపాటు, ఇతర స్థలాలను కూడా సౌరశక్తి ఉత్పత్తికి వినియోగించుకునేందుకు వీలుగా చర్యలు చేపడతారు.

**పత్రికా సమాచార కార్యాలయం, భారత ప్రభుత్వం, హైదరాబాద్**

రైల్వేల అభివృద్ధికి తగిన వనరుల సమీకరణ కోసం పార్శిల్ వ్యాన్‌లు, మిల్క్ ట్యాంకర్లు, కూరగాయలు, పండ్లు రవాణా కోసం ప్రత్యేక బోగీల ఏర్పాటుకు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ తదితరసంస్థల సహకారంతో ప్రైవేట్ ఫ్రైట్ టెర్మినల్స్ ఏర్పాటుకు ప్రయత్నిస్తారు.

వివిధ ప్రాజెక్టుల నిర్మాణ, నిర్వహణలో పారదర్శకత తెచ్చేందుకు ఈ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తప్పనిసరి చేయడమేగాక, వాటి వివరాలన్నింటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. మరో రెండు నెలల్లో వ్యాగన్ల బుకింగ్‌కు కూడా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పద్ధతిని అనుసరిస్తారు.

సబర్బన్, మెట్రోపాలిటన్ రైల్వే సర్వీసుల్లో మరిన్ని సౌకర్యాలు పెంచేందుకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించారు. రానున్న రెండేళ్ళలో ముంబైలో 864 ప్రత్యేకమైన ఇఎంయు బోగీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. బెంగుళూరు పరిసరాల్లో కూడా ప్రస్తుతం ఉన్న రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

2014-15 రైల్వే బడ్జెట్‌లో 58 కొత్త రైళ్ళను ప్రవేశపెట్టడమే కాక 11 రైళ్ళను పొడిగించేందుకు కూడా ప్రణాళిక రూపొందించారు. 28 కొత్త లైన్ల ఏర్పాటు, గేజ్ మార్పిడి, డబ్లింగ్‌కోసం సర్వేలు చేపట్టేందుకు నిధుల కేటాయింపు జరిగింది. ప్రస్తుత బడ్జెట్ ద్వారా రైల్వేలకు 2014-15 సంవత్సరంలో 1,49,176 కోట్ల రూపాయలు వరకు ఖర్చు చేయాల్సి ఉండగా 1,64,374 కోట్ల రూపాయలు ఆదాయం లభిస్తుందని అంచనా వేశారు.

### రైల్వే ద్వారా పర్యాటకాభివృద్ధి

ఈశాన్య రాష్ట్రాల్లో ఎకో టూరిజం, ఎడ్యుకేషన్ టూరిజం విస్తరింపచేసేందుకు రైల్వే శాఖ ప్రణాళిక సిద్ధం చేసిందని రైల్వేశాఖ మంత్రి డి.వి. సదానందగౌడ చెప్పారు. అంతేకాకుండా తీర్థయాత్రలకు వెళ్ళేవారి కోసం దేవీ సర్క్యూట్, జ్యోతిర్లింగ సర్క్యూట్, జైన్ సర్క్యూట్ క్రిస్టియన్ సర్క్యూట్, ముస్లిం / సూఫీ సర్క్యూట్, సిక్ సర్క్యూట్, బుద్ధిస్ట్ సర్క్యూట్‌తోపాటు ప్రధానమైన ఆలయాలు ఉండే ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేకపర్యాటక ప్రాజెక్టులను కూడా తమ శాఖ చేపట్టనున్నట్లు రైల్వే మంత్రి బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలకు నిర్ణీత సమయాల్లో ప్రత్యేక రైళ్ళను నడిపేందుకు వీలుగా ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తారు. గదగ్ నుంచి బాగల్‌కోట్, బీజాపూర్, షోలాపూర్ మీదుగా పందర్‌పూర్ వెళ్ళేందుకు ఒక ప్రత్యేక రైలును ఏర్పాటు చేయనున్నారు. అలాగే రామేశ్వరం నుంచి బెంగుళూరు, చెన్నై, అయోధ్య, వారణాసి, హరిద్వార్‌లను కలుపుతూ మరో ప్రత్యేక రైలును కూడా ఏర్పాటు చేయనున్నారు. స్వామి వివేకానంద జీవన గమనంలో ముఖ్యమైన ప్రదేశాలను కలుపుతూ మరో రైలును ప్రవేశపెట్టడం ద్వారా ఆయన బోధనలను ప్రచారం చేసేందుకు కల్పించనున్నారు.

### ప్రధాన రైల్వే స్టేషన్లలో ఫుడ్ కోర్టులు

రైల్వే ప్రయాణీకులకు పరిశుభ్రమైన నాణ్యత కలిగిన ఆహార పదార్థాలను అందచేసేందుకు అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో ఫుడ్ కోర్టులకోసం ఈ బడ్జెట్‌లో కేటాయింపు జరిగింది. ప్రయాణీకులు ఎస్ఎంఎస్, స్మార్ట్ ఫోన్‌ల ద్వారా తమకు కావాల్సిన ఆహార పదార్థాలను ఆర్డర్ చేయవచ్చునని, ఇలా ప్రయాణీకులకు అందచేసే ఈ పదార్థాల నాణ్యతలను పరిశీలించేందుకు వీలుగా ఐవిఆర్ఎస్ మెకానిజం ద్వారా ప్రయాణీకుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు థర్డ్ పార్టీ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. న్యూఢిల్లీ - అమృత్‌సర్, న్యూఢిల్లీ - జమ్మూ తావి సెక్షన్లలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.

### ప్రయాణీకుల సౌకర్యార్థం మరిన్ని వసతులు

పరిశుభ్రమైన తాగునీరు, ప్లాట్‌ఫామ్ షెల్టర్లు, టాయిలెట్‌లు వగైరా సౌకర్యాలన్నీ ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో ప్రయాణీకులకు అందుబాటులో ఉంచేందుకు ప్రాధాన్యత నిస్తున్నారు. ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ సౌకర్యాలను కల్పిస్తారు. వృద్ధులు, వికలాంగులకు బ్యాటరీలతో నడిచే వీల్‌చైర్లు ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లు నిర్మాణాలలో కూడా ప్రైవేటు భాగస్వామ్యం ఉంటుంది.

### హైస్పీడ్ రైళ్లకోసం రూ.100 కోట్లు కేటాయింపు

దీర్ఘకాలంగా ఊరిస్తూ వచ్చిన బుల్లెట్ రైళ్ళ కల ప్రస్తుత బడ్జెట్ ద్వారా నిజం కాబోతున్నది. దేశంలోని నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలను కలుపుతూ హైస్పీడ్ రైళ్ళను నడిపేందుకు చేపట్టిన వజ్రచతుర్భుజి పథకంలో భాగంగా బుల్లెట్ రైలుతోపాటు మరిన్ని హైస్పీడ్ రైళ్ళు నడవనున్నాయి. తాజా రైల్వే బడ్జెట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సూచన మేరకు ఈ ప్రతిపాదనలు చోటు చేసుకున్నాయి. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.100కోట్లు కేటాయించారు. ముంబై - అహ్మదాబాద్ మార్గంలో బుల్లెట్ రైలు ప్రవేశపెట్టడంతోపాటు తొమ్మిది సెక్టార్‌లలో 160 నుంచి 200 కిలోమీటర్ల వేగంతో నడిచే రైళ్ళను ర్రవేశపెట్టేందుకు వీలుగా రైల్వే లైన్లను ఆధునీకరించేందుకు ఈ నిధులు వినియోగిస్తారు. దీనివల్ల ముఖ్యమైన నగరాల మధ్య ప్రయాణకాలం గణనీయంగా తగ్గడం ప్రయాణీకులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండగలదు.

### హైస్పీడ్ రైళ్ళు నడిచే మార్గాలు

1. ఢిల్లీ - ఆగ్రా (2) ఢిల్లీ - ఛండీఘర్ (3) ఢిల్లీ - కాన్పూర్
(4) నాగ్‌పూర్ - బిలాస్‌పూర్ (5) మైసూర్ - బెంగళూర్ -చెన్నై
(6) ముంబై - గోవా (7) ముంబై - అహ్మదాబాద్
(8) చెన్నై - హైదరాబాద్ (9) నాగ్‌పూర్ -సికింద్రాబాద్ ■

# రైల్వే బడ్జెట్ 2014 వాస్తవికత దిశగా

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌కు అనుకూల ప్రతికూల స్పందనలు ఎన్నో వ్యక్తమయ్యాయి. ఒకవైపు యాథార్థవాద మార్గంలో నిజాయితీగా చేసిన సరైన ప్రయత్నంగా అభివర్ణిస్తూనే, ఇంతవరకు తక్కువదృష్టికేటాయించిన అంశాలను అలాగే వదిలేశారు అనేమాట వినబడింది. ఏది ఏమైనప్పటికీ గత దశాబ్దకాలంగా వచ్చిన బడ్జెట్‌లలో ఇది నిస్సందేహంగా విశిష్టమైంది. ఏ అంశాలు / ప్రాధాన్యాలు ఈ విలక్షణతను ఆపాదించాయో మనమిపుడు పరిశీలిద్దాం.

**ప్రాధాన్యాలు**

గత పది సంవత్సరాలలో మొదటిసారిగా ఈ బడ్జెట్ నిజమైన సమస్యలను ప్రస్తావించింది. నేటికీ దేశంలోని అనేక ప్రాంతాలకు రైలు సౌకర్యంలేదనీ, దీనివలన ప్రధానంగా సరుకు రవాణాకు ఆటంక మవుతున్నదని అంగీకరించింది. గతంతో విధాన నిర్ణేతలు ఎన్నోసార్లు ఈ విషయాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఈ లింకేజీకి ప్రోత్సాహమివ్వాలని నిర్ణయించారు. దీనికోసం గతంలో సరిగా చేయని బడ్జెట్ కేటాయింపులపై ఇపుడు దృష్టిపెట్టాల్సి వచ్చింది. అదనపు కేటాయింపులతో పాటు అంతర్గత వనరులను కూడా గరిష్ఠంగా సమీకరించాల్సి ఉంది. ఇంతరకు హేతుబద్ధమైన ధరల విధానంపై దృష్టి పెట్టకపోవడం వల్ల ఈ అంతర్గత వనరుల సమీకరణకు అంతగా ప్రాధాన్యమివ్వలేదు.

ఇంతకీ అసలు హేతుబద్ధకమైన ధరల విధానం అంటే ఏమిటి? రైల్వేల వంటి సంస్థల సేవలకు ఉత్పత్తులకు ధరలను ఎలా నిర్ణయించాలి? ఈ విషయంలో విధాన నిర్ణేతలు ఇంతవరకూ అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. మనకు అనుభవం నేర్పిన పాఠమేమంటే నేరుగా మనకు అయ్యే ఖర్చు ఆధారంగా ధరలను నిర్ణయించరాదు అని అయితే ఇప్పటి వరకు దురదృష్టవశాత్తు మన ప్రభుత్వం అదే చేస్తూ వచ్చింది. ఈ విధానంవల్ల రైల్వే విభాగం సమతుల్య స్థితికి చేరదు. ప్రత్యామ్నాయంగా ఒక వైపు సంస్కరణలను ఆహ్వానిస్తూనే ఆటంకాలను తొలగించగలిగిన చర్యలకు అనేక మార్గాలు సూత్రాలు ఉన్నాయి. అయితే ఈ సూత్రాలలో వివిధ రకాల ధరలను సూచించాయి. రైల్వే వినియోగదారులకు అందించే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ధరలను నిర్ణయించారు. మరో మాటలో చెప్పాలంటే సేవల గిరాకీ లోని సంకోచ వ్యాకోచాలననుసరించి ఈ ధరలను సూచించారు. ప్రతి సేవను దీనిని అందించడానికి అయ్యే వ్యయంపై కొద్దివ్యత్యాసంతో ధరలను నిర్ణయిస్తే అవి డిమాండు సంకోచవ్యాకోచాలను ప్రతిఫలించవు. అందించే సేవలలో తేడాలు లేకుండా ఇలా ధరలను నిర్ణయిస్తే వినియోగదారులపై అధిక భారంపడదు.

ఆర్థిక కారణాలు చెప్పేదేమంటే ధరల నిర్ణయానికి ఎదురుగా కన్పించే వ్యయాలను మాత్రమే పరిగణనలోనికి తీసుకోకూడదు అని . అలాగే వివిధ కారణాలను నిర్ణయించే వ్యఅలను గుర్తించడంలో అస్పష్టత ఉండరాదు. లేకపోతే ప్రత్యామ్నాయంగా మార్కెట్‌లో అనేక రకాలు ధర నిర్ధారించిన విధానాలు అందుబాటుల ఉన్నాయి. సంస్కరణలకు మార్గం సుగమనం చేస్తూనే ఈ విధానాల సామర్థ్యాన్ని ప్రోత్సహించే విధంగా ఉంటాయి.

అందించే సేవలకు విలువకట్టే సూత్రాల ఆధారంగా ఈ ధరలను నిర్ణయిస్తున్నారన్నమాట! అయితే ప్రత్యామ్నాయాలు, మార్కెట్‌లో పోటీ సంస్థలు లేకపోతేనే ఈ విధానం ఉపయోగిస్తుంది. అయితే రవాణా సౌకర్యాలు, ప్రత్యామ్నాయ మార్గాలు చాలా వేగంగా విస్తరిస్తున్నాయి.

**ఎస్. శ్రీరామన్,** ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ ముంబయి. e-mail : sriraman_siva@hotmail.com

ముఖ్యంగా బహుముఖంగా విస్తరిస్తున్న రోడ్డు రవాణా సేవలు, రైల్వే సేవల విస్తరణకు ప్రతిబంధకంగా ఉన్నాయి. ప్రస్తుతం భారతీయ రైల్వేలు డిమాండు సంకోచ వ్యాకోచాలకు అనుగుణంగా అనుసరిస్తున్న నిర్దిష్టమైన ధరల నిర్ణయాక విధానమేదీ లేదు. అనేక ఉన్నతస్థాయి నిపుణుల సంఘాలు సిఫార్సుల మేరకు సరుకు రవాణా చార్జీలను క్రమానుగతంగా పెంచుతున్నారు కానీ ప్రయాణికులను చేరఏయేదానికి అవుతున్న ఖర్చు కన్నా చార్జీలు తక్కువగా ఉంటున్నా దానిపై ఎక్కువగా దృష్టి పెట్టలేదు. ఫలితంగా ప్రయాణికుల రవాణా వ్యయం ఆదాయాలలో 2000-01లో కిలోమీటరుకు పదిపైసలుగానున్న నష్టం 2012-13 నాటికి 23పైసలుకు పెరిగింది. ఈ లోపాన్ని సవరించాలి. అయితే వివిధ సేవల ఖర్చులను సరైన అంచనా వేయగలిగితేనే ఇది సాధ్యం. గరిష్ఠ సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకున్నపుడు నిజమైన ఒక హేతుబద్ధమైన ధరల నిర్ణయక విధాన రూపకల్పనకు వీలుకలుగుతుంది. అంటే వాణిజ్య దృష్ట్యా లేక సామాజిక దృష్ట్యా అనేది స్పష్టంగా నిర్ణయించాలి. అయితే ప్రస్తుత పరిస్థితులలో ఈ సందిగ్ధత ఉండకూడదు.

అయితే ఇతర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంటే ధరలను తక్కువగా నిర్ణయించవచ్చు. ఉదాహరణకు రాష్ట్ర రవాణాకన్నా రైలు రవాణా పర్యావరణానికి తక్కువ హానికల్పిస్తున్నపుడు వంటి సందర్భాలలో నన్నమాట! ఇలా ధరలు తక్కువగా నిర్ణయించడం వల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టాన్ని పర్యావరణానికి హాని కలిగించే సాధనాలపై అధిక ధరలను నిర్ణయించడం ద్వారా పూరించుకోవచ్చు. దీన్ని మరోమాటలో చెప్పాలంటే క్రాస్ సబ్సిడీ విధానాన్ని వీలైనంత త్వరగా ముగించాలి.

**బడ్జెట్ ప్రతిపాదనలు**

అనేకమైన ప్రతిపాదనలు ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నందున నూతన పథకాలకు ప్రణాళికలకు కొంత కాలం సెలవుప్రకటించాలి. నిజానికి 2009లో రైల్వే విభాగం వెలువరించిన శ్వేతపత్రంలో అలా నూతన ప్రాజెక్టులను ముమ్మరంగా ప్రస్తావించడం ప్రతిపాదించడంపై అభ్యంతరాలు వెల్లడయినాయి. ఎక్కువ రద్దీ ఉన్న మార్గాలలో వేగాన్ని పెంచడం సమర్థనీయమే కానీ, మరికొన్ని హైస్పీడు మార్గాల ప్రాథమిక సర్వేకు నిధులు కేటాయించడం బాగాలేదు. కేవలం విదేశాల్లో ఇలాంటి ప్రత్యేక హైస్పీడు కారిడార్లు ఉన్నాయని మనం వాటిని నకలు చేయబోవడం మన ఇంగితానికి పరీక్ష. ఇలాంటి ప్రాజెక్టులకు అనవసరంగా కేటాయించేందుకు రైల్వేల దగ్గర నిధులు అధికంగా లేవు. దీనికి బదులుగా ఇలాంటి కేటాయింపులకు పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యాలను ఆహ్వానించడం మేలు. సువర్ణ చతుర్భుజ హైవే ప్రాజెక్టులో అనేక మార్గాలలో ప్రైవేటు పెట్టుబడులు ఆయా మార్గాలలో తగిన ట్రాఫిక్ లేక గిట్టుబాటు కాకుండా ఉండటం మనకు తెలుసు. ఇలాంటి సందర్భాలలో పన్నుల సెస్సులు పెంచుకుంటూ పోలేరు కదా! ప్రతిపాదనల్లో ట్రాఫిక్ అంచనాలను అధికంగా చూపడమే దీనికి కారణం. బుల్లెట్ కారిడార్ ప్రతిపాదనల్లో ఈ విషయాలు రూపకర్తలు జాగ్రత్త వహించాలి. ప్రస్తుతం మన రైల్వేకు కావాలిసింది ఏమంటే దూర ప్రాంత మార్గాలను ఆధునీకరించడం. అంతేకాదు పట్టణ ప్రాంతాలో ప్రజారంగ సౌకర్యాలను మరింతగా విస్తృతపరచాలి. ఈ రెండు పనులూ సక్రమంగా చెస్తే మనకు బుల్లెట్ రైళ్ల ప్రతిపాదనకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉండదు. ఎక్కువ సంఖ్యలో రైళ్ళను ప్రారంభిస్తున్నామంటే దానికి తగిన గిరాకీ ఉన్నట్లే! ఇలాంటి అంశాలన్నింటినీ బేరీజు వేసి తగిన చర్యలు తక్షణం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

పట్టణ పొలిమేరల సేవలను మెరుగుపరిచేయత్నంలో ముఖ్యంగా మెట్రోపొలిటన్ నగరాలలో అతుకులు లేకుండా నేరుగా గమ్యానికి చేర్చే సేవలకు ప్రాధాన్యమివ్వాలి. ఇలాంటి సేవలు బెంగుళూరు లాంటి మహానగరాలలో పట్టణాభివృద్ధి విభాగం నిర్వహిస్తుండగా రైల్వేలు కలగచేసుకోవడం అనవసరం. స్థానికంగా ఇలాంటి సేవల సరఫరా దారులతో సమన్వయం అవసరం. రైల్వే విభాగం చొరవతీసుకుని ఒక ఉన్నత స్థాయి సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేయాలి.

సంస్కరణధోరణిలో చూస్తే విధాన రూపకల్పనకు విధాన అమలు నుండి వేరు చేయాలనే ప్రతిపాదన ఒకటి ఉన్నది. ఇదేమీ కొత్త ఆలోచన కాదు. అనేక ఉన్నతస్థాయి సంఘాలు ఈ మేరకు చేసిన సిఫారసులను పరిశీలించి ప్రాథమిక స్థాయి నుండే వివిధ విభాగాలను వేరు చేసే పని మొదలుపెట్టాలి. మరోమాటలో చెప్పాలంటే ఇది ప్రైవేటు పరం చేయడమే సంక్షేమ దృష్టితో చూస్తే రైల్వేలకు ఇదిలాభదాయకమే! ఇక పై రైల్వేలను ఒక ప్రజాసేవ విభాగంగా కాకుండా, ఒక వాణిజ్య కార్పొరేషన్‌లా పరిగణించడం మేలు.

స్థూలంగా ఈ రైల్వే బడ్జెట్ చక్కటి ప్రణాళికతోనే ఉన్నది. కాని దీన్ని పూర్తిగా సక్రమంగా అమలు చేసేందుకు కట్టుబడి లేదు. దీనిని నరిచేయాలి లేకుంటే వచ్చే బడ్జెట్‌లో వివరాలు ఇవ్వడం కష్టమవుతుంది. ఏది ఏమైనా సంస్థమనుగడ ప్రథమ ప్రాధాన్యం కావాలి. ■

**సామాజిక అనుసంధాన వేదిక**
**ఫేస్‌బుక్‌లో యోజన మాసపత్రిక లభ్యమవుతోంది.**
ఈ పత్రిక విశేషాలు, వ్యాసాలు, వ్యాసకర్తల వివరాలు
**https://www.facebook.com/pages/Yojana-Journal/181785378644304?ref=hl**
ఫేస్‌బుక్ అడ్రస్‌లో చూడవచ్చును.

*9వ పేజీ తరువాయి...*

## కేంద్ర బడ్జెట్ 2014-15 : వ్యూహాత్మక పునరేకీకరణ

### అడ్డంకుల్ని అధిగమించే మార్గాలు

గత బడ్జెట్‌ల్లో వివిధ రకాల ఆర్థిక వ్యయాల కూర్పు పెరిగి తద్వారా వైవిధ్య భరితమయిన ఆహార పదార్థాలకు డిమాండ్ పెరిగినప్పటికీ వ్యవసాయం మీద వున్న ఆంక్షల వల్ల సమాన రీతిలో సరఫరా స్పందనకు ఆటకంగా మారింది. ప్రభుత్వ ప్రేరేపిత భారీ బదిలీల వల్ల కూడా ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. దీని నుంచి నేర్చు కోవలసిన గుణపాఠం ఏమిటంటే అడ్డంకులు తొలగించడం. సరఫరా స్పందనపై ఆంక్షలు తొలగించడం వల్ల సమర్ధవంతంగా అడ్డంకులు అధిగమించవచ్చు. దీనిని బట్టి చూస్తే ఆర్థిక స్థిరీకరణ ఖర్చును తగ్గించడం కన్నా ముఖ్యమైన భూమికను పోషిస్తుందనడంలో సందేహం లేదు. రెండవది బదిలీలు సామర్థ్యం విస్తరణకు దోహదం చేసేదిగా వుండాలి. ప్రజాపెట్టుబడులు పెంపొందించే అంశానికి రెండు రకాల అవరోధాల్ని పేర్కొనవచ్చు. మొదటిది హేతుబద్ధమయిన ఖర్చుకు తోడ్పడటానికి అవకాశాలకు వ్యవధి ఖచ్చితంగా పడుతుంది. దీనికోసం ఖర్చుపెట్టే విధానంలో మార్పు రావాలి. రెండవది ఆర్థిక అవరోధాలు. దీనికి కారణం ప్రభుత్వ పెట్టుబడులు తగ్గడం. ప్రభుత్వ వ్యయాలు కూడా తగ్గించుకుంటే తప్ప ఆ పెట్టుబడులు పెరిగే అవకాశం కనిపించడం లేదు. ఈ సందర్భంలో ఈ బడ్జెట్‌లో ఖర్చును తగ్గించే పొదుపు చర్యలు తీసుకోలేదు. పన్నుల రాయితీ ఇవ్వడం వల్ల కూడా ప్రభుత్వం మీద అధిక భారం పడుతుంది. వ్యయ నిర్వహణ కమిషన్ రిపోర్టు అందుకునే నేపథ్యంలో హేతుబద్ధమయిన సబ్సిడీలు పెరిగాయి.

వీటిలో ముఖ్యంగా ఫెర్టిలైజర్ సబ్సిడీని పేర్కొనవచ్చు. దీని పరిమితి స్థూల దేశీయోత్పత్తిలో రెండు శాతం వుంది. దీనిని సాధించడానికి బడ్జెట్ అంచనాలో అధికలోటు లక్ష్యం, మధ్యంతర బడ్జెట్‌లో లోటును మళ్ళించి పెట్టుబడి ఖర్చును తగ్గించడం, అధిక మొత్తంలో డివిడెంట్ల చెల్లింపు తగ్గించడం ద్వారా మధ్యంతర బడ్జెట్‌లో వున్న మధ్యంతర బడ్జెట్‌లోని ఖర్చును మళ్ళించినట్టయితే బడ్జెట్ అంచనాల్లో లోటును అధిగమించవచ్చు. ఇటువంటి చర్యల వల్ల మార్కెట్లు దీర్ఘకాలిక లక్ష్యాలతో లోటును అధిగమించి పొదుపు మార్గం ద్వారా ఆర్థిక పురోభివృద్ధి సాధించవచ్చు. పొదుపు వ్యూహమే దీనికి మార్గంగా కనిపిస్తుంది.

ప్రభుత్వం దీర్ఘకాలం విత్తన స్థిరీకరణకు సుముఖంగా వున్నట్టు కనిపిస్తున్నప్పటికీ తీవ్రమైన అధిక ఖర్చుల వల్ల బలహీన పడిన ఆర్థిక వ్యవస్థ ఆందోళన చెందే అంశం. ఈ ఆర్థిక లోటును భర్తీ చేయడానికి స్వల్పకాలిక మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా ఇతర అంశాలను మెరుగుపరిచే అవకాశాలను కూడా చేజార్చుకునే ప్రమాదం కూడా వుంది. మొత్తం మీద నాణ్యమైన ఆర్థిక స్థిరీకరణకు ప్రభుత్వం కట్టుబడి వుండాల్సిన అవసరం వుంది. సరఫరాకు సంబంధించిన అంశాలు ద్రవ్యోల్బణానికి దోహదపడతాయి. దీనిలో ముఖ్యంగా యువత నిరుద్యోగిత. ప్రపంచంలో కల్లా భారతదేశంలో అధికంగా నిరుద్యోగిత వుంది. దీనిని తీవ్రంగా పరిగణించి వివిధ పాశ్చాత్య దేశాలు ఇప్పటికీ ఈ సమస్యను అధిగమించి అభివృద్ధి బాటలో నడుస్తున్నాయి. భారతదేశం కూడా ఈ దిశగా యోచించి పయనించడం అవసరం. పై అంశాలు ఉదహరించి చూసినట్లయితే వృద్ధిలో ఒడిదుడుకులు కనిపిస్తున్నాయి. అయినప్పటికీ దేశీయ ఆశావాదం పునరుద్ధరించిన సందర్భంలో అస్థిరంగా పెరుగుతున్న చమురు, డీజిల్ ధరలు, పటిష్టమయిన రూపాయి విలువ సబ్సిడీలను తగ్గిస్తాయి. ఆశాజనకంగా వున్న దేశీయ స్టాక్‌మార్కెట్ నేపథ్యంలో పెట్టుబడి ఉపసంహరణ ద్వారా వనరులను సమకూర్చుకోవచ్చు. మధ్యంతర బడ్జెట్‌లో ఆశాజనకంగా వున్న రెవెన్యూ ఆదాయ వసూళ్ళ అంచనాలు అలాగే కొనసాగించినట్లయితే రెవెన్యూ ఖర్చు (ఆర్ఇ) 2012-13 బడ్జెట్ కంటే 17.1 తక్కువగా వుండే అవకాశం వుంది. ఈ అసమానతలు జూదం వలే కొంత ఆశాజనకంగా వున్నప్పటికీ ఈ పాతకాలపు ఫలితమివ్వని వ్యూహాలుగా కనిపిస్తున్నాయి. పెట్టుబడుల ఉపసంహరణ అనే ఆర్థిక లక్ష్యాలను అధిగమించే విషయంలో పెట్టుబడి ఉపసంహరించడం ద్వారా దీర్ఘకాలిక అభివృద్ధి కుంటుబడి ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం కూడా వుంది. మరొక బాధించే అంశం సామర్థ్యం బదిలీలను పరిమితం చేయడాన్ని అధిగమించాలి. బదిలీలను పునఃరూపకల్పన చేయడం ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించే సమానమయిన అవకాశాలకు మార్గం సుగమనం చేస్తుంది. దీనిని సుస్థిర ప్రభుత్వమూ, కొత్త ప్రభుత్వమయిన ఎన్డీఏ తొలిదశలోనే స్వేచ్ఛగా ఉత్పాదకతను పెంచే సత్వర చర్యలను ప్రజాకర్షక పథకాల నుంచి అన్వేషించాలి.

### క్రియాశీలక చేర్పులు

ప్రజలు మంచి సేవలు, మౌలిక సదుపాయాలు, నీరు. పారిశుధ్యం, ఆరోగ్యం, విద్య వంటి మంచి పౌరసేవల్ని కోరుకుంటారు. రాజకీయ విశ్లేషణ ప్రకారం మంచి సేవల్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజాస్వామ్యం శ్రేయస్కరంగా నడుస్తుంది. విభిన్నమైన పరిస్థితులు వున్న భారతదేశంలో ఓటు బ్యాంకు రాజకీయాలు క్రియాశీలకంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వ లక్ష్యాల్ని పక్కదోవ పట్టిస్తున్నారు. ప్రధానంగా మధ్యతరగతి ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభావితులవుతున్నారు. పల్లెల నుంచి పట్టణాలకు వచ్చి చేరిన నయా మధ్యతరగతి కుటుంబీకుల సంఖ్యగణనీయంగా పెరగడంతో ప్రభుత్వం చేకూర్చే ప్రయోజనాల కంటే కూడా పనిదొరికినవారు లబ్ధిపొందే అవకాశం ఎక్కువగా వుంది.

మెరుగైన ఉద్యోగావకాశాల వల్ల అల్పాదాయ వర్గాలు లబ్ధిపొంది అభివృద్ధి చెందుతాయి. ఇదివరలో బాగా ప్రాచుర్యంలో వున్న సమ్మిళిత వృద్ధి నినాదాన్ని క్రియాశీల చేర్పుగా పరిగణించవచ్చు. ఉత్పాదక పెరుగుదలతో ఉద్యోగ అవకాశాలు భారీగా పెరగడం ప్రత్యక్ష బదిలీలు, పోషకాహారం, విద్య, ఇతర పథకాల ద్వారా సమర్థవంతమయిన పథకాల ద్వారా తీవ్రంగా పేదరికంలో వున్న వారికి నిరంతర లబ్ధి చేకూరుతుంది (గోయల్ 2014). వీటితో పాటు మంచి పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, గృహనిర్మాణం, నీటి సదుపాయం మొదలయినవాటి వల్ల సగటు పౌరుని జీవనం సులభ తరమవుతుంది. దీన్ని గృహ, నీటి పారుదలకు హెచ్చు మొత్తంలో ఖర్చు వెచ్చించినట్టుగా తెలుస్తుంది.

ఖర్చును తగ్గించి ప్రభుత్వ పథకాలను సవరించినట్లయితే అభివృద్ధికి దోహదపడుతూ మానవ సామర్థ్యం పెంపొందించవచ్చనేది (గోయల్ 2012) ఆయన వాదన. రెండవది చేసే ప్రతి ఖర్చు కూడా అవరోధాల్ని అధిగమిస్తూ అభివృద్ధి, ఉపాధికల్పన పెంచే విధంగా వుంటూ ప్రతి రూపాయి ఖర్చుకు ప్రయోజనం వుండాలి. ఇక్కడ జరిగిన పునఃకేటాయింపుల్ని చూసినట్లయితే మౌలిక సదుపాయాల రంగానికి కేటాయింపులు ఎక్కువుగా జరిగినట్టుగా, సామాజిక రంగాల మంత్రిత్వశాఖలకు తక్కువుగా జరిగినట్టు కనిపిస్తుంది. ఇదంతా కూడా మధ్యంతర బడ్జెట్‌లో జరిగింది. ప్రస్తుతం బడ్జెట్‌లో మాత్రం మార్పులతో కొనసాగుతుంది. బహుశా గత ప్రభుత్వ కేటాయింపుల వలన ఆర్థిక వ్యవస్థ కుంగిందని గ్రహించి అవి కొన్ని రంగాల్లో కేటాయింపులను కుదించడం తేలికగా భావించి' లేక కొన్ని మంత్రిత్వశాఖలు కేటాయించిన ఖర్చులు తగిన రీతిలో చేయక ఈ ఉద్దేశానికి వచ్చినట్టు కనిపిస్తుంది. అలాగే కొన్ని మంత్రిత్వశాఖలు భారీ మొత్తంలో ఖర్చు చేసినట్టు చూసిస్తుంది.

మనకున్న ఉద్యోగసామ్య వారసత్వం వల్ల వివరణాత్మక మార్పులు చేయడం సులువు కాదనేది గ్రహించవలసిన అంశం. కాని ప్రస్తుత ప్రభుత్వం సామాజిక రంగానికి భారీ కేటాయింపులు చేస్తూ తద్వారా అధిక అభివృద్ధిని కాంక్షిస్తూ మూలధన నిర్మాణానికి కూడా రెవెన్యూ వ్యయంగా పరిగణించి కార్మికులే కేంద్రంగా వుండే రంగాల్లో వస్త్ర, పర్యాటక, నిర్మాణ రంగాల్లో కేటాయింపులు చేస్తున్నారు. దీనంతటిని ప్రభుత్వం అమలు చేసే ప్రక్రియే కీలకంగా చెప్పవచ్చు.

గోయల్ (2010) బోధ గుణిక సూచిక ప్రకారం కేంద్ర ప్రణాళిక కేటాయింపుల్లో సంస్కరణలు చేపట్టిన అనంతర ప్రభుత్వాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ఫలితాలను సాధించింది (-0.6), అనంతరం యుపిఎ -1 (-3)' ఎన్‌డిఎ మూడవదిగా (-7.1) అయితే యుపిఎ- 2 దారుణంగా (-9.97) సాధించింది. ఈ ఫలితాల అనంతర నిర్ణయాలుగా ఇప్పటి ప్రభుత్వం వైదొలిగిన హామీలను నెరవేర్చే దిశగా పయనించాలి.

### క్రమంగా ప్రోత్సాహకాల పెంపు

వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి వ్యవస్థ కూడా సహకరించాలి. కాలం చెల్లిన పాలన వ్యవస్థ ఆలస్యానికి కారణమవుతుంది. ఇది 2009లో సుస్పష్టమయింది. లాభదాయకం లేని పరిశ్రమలకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం వలన మౌలిక సదుపాయాల నిర్మాణం అనుకున్న రీతిలో జరగక ఆలస్యమవుతుంది. కామన్‌వెల్త్ క్రీడల్లో జరిగిన భారీ అవినీతి కుంభకోణాలు కాగ్ రిపోర్టు ద్వారా 2010లో వెల్లడయింది. సిబిఐ విచారణల వల్ల ఇంకా కాలయాపన జరిగిన పార్శ్వాన్ని ఈ బడ్జెట్‌లో పేర్కొనలేదు. ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోల్చి చూస్తే 49 మంత్రిత్వశాఖలకు బడ్జెట్ కేటాయింపులు చేశారు. గత యుపిఎ ప్రభుత్వం 50 మంత్రిత్వశాఖలకు బడ్జెట్ కేటాయింపులు చేసింది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వ మంత్రిత్వశాఖలకు, పథకాలకు మధ్య సమన్వయ లోపం కనిపిస్తోంది. దీనిని పరిష్కార దిశగా ఆలోచన జరగాల్సివుంది. దీనికి బదులు తొలిపెట్టుబడితోనే ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తే అది ఆర్థిక మంత్రి నిస్సాహాయతే. దీనిని అధిగమించడానికి కొలమానంగా తొలి కేటాయింపులు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. పథకాలను సమర్థులకు మంజూరు చేయడం ద్వారా సత్ఫలితాల్ని సాధించవచ్చు. దీనికి సంస్థాగత మార్పులు చేసినట్టయితే ఆచరణ సాధ్యమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న నూతన సాంకేతిక పద్ధతులను, యంత్రాలను పాలనలో ఉపయోగించడం ద్వారా మెరుగుదల కనిపిస్తుంది. హేతు బద్ధం కాని ప్రోత్సాహకాల వల్ల ప్రజలకు కీడు జరిగే ప్రమాదం కూడా వుంది. ఉదాహరణ: సబ్సిడీలు ద్వారా వారికి మేలు జరుగుతుందని చెప్పలేం. అవి సమస్యలను కూడా సృష్టిస్తాయని చెప్పవచ్చు. సబ్సిడీలు, ధర మరియు కేటాయింపులను వక్రీకరణ చేసే అవకాశం కూడా వుంది.

కనీస మద్దతు ధర మరియు రాయితీలు, ఆహారధాన్యాల మీద కేంద్రీకరించడం ద్వారా మారతున్న కాయగూరల ధరలు, ప్రోటీన్లు, నూనె సబ్సిడీలను, ఇంధనం పొదుపు చేసే మార్గానికి ప్రత్యామ్నాయంగా చెబుతాం. ఇంధనంలో క్రాస్ సబ్సిడీలను' డీజిల్, కిరోసిన్‌ల వల్ల కాలుష్యం, అవినీతి పెరగడమే కాకుండా తీవ్రమయిన దీర్ఘకాల సామాజిక ఖర్చు పెరుగుతుంది. ఉదాహరణకు పంజాబ్‌లో క్యాన్సర్ వ్యాధి. సబ్సిడీలను ప్రత్యేక ఆదాయ బదిలీలుగా హేతుబద్ధమయిన మార్గంలో నిర్వహించాల్సిన అవసరం వుంది. కొన్ని లావాదేవీలు, ఖర్చులను మరియు ఫలితమివ్వని మధ్యవర్తిత్వపు ఖర్చులు ముఖ్యంగా పన్ను విధానం, పాలన చొరవ, పారదర్శకతకు, సరళీకరణ విధానాలకు ఫిర్యాదులను విని పరిష్కరించే ఉద్దేశం దీనిలో కనబడుతుంది. చట్టపరమయిన, పాలనాపరమయిన పన్ను వ్యాజ్యాలను, అనిశ్చితకు విచక్షణతో సంబంధం సులభం చేయడం ద్వారా, నివాస పన్ను చెల్లింపుదారులకు, ముందస్తు పన్ను నిర్ణయం ఉన్నతస్థాయి కమిటీని

ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం పరిశ్రమతో కలిసి పనిచేసే సమన్వయం ద్వారా సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనవచ్చు.

మాచ్యువల్ ఫండ్ ఆదాయాలను మూలధన లక్ష్యాలుగా పరిగణించి ఆదాయ పన్నుతో సంబంధం లేకుండా వ్యాపారులకు ప్రోత్సాహకాలు తగ్గించి పన్ను రాబడి సేవలకు, వస్తు సేవల పన్నులు ఆధారంగా పన్నురాబడి ఆదాయం పెరిగింది. లార్జ్ బేస్ ఫిలాసఫీ భారత జనాభాకు న్యాయమయిన ప్రమాణాలకు సరిపడుతుంది. అయితే పెరుగుతున్న భారత బిలియనర్ల తరగతి భారతదేశ అభివృద్ధికి ఎంతో దోహదపడగలరు. ధనికులపై కొనసాగుతున్న తాత్కాలిక సర్‌చార్జిలను ఇంకా మరికొంత పరిధి పెంచి శాశ్వత ప్రాతిపదికన కొనసాగించాలి. పన్ను చెల్లింపుదారుని గుర్తింపు క్రమసంఖ్య(టిన్ డేటాబేస్) ద్వారా నిరంతర వినియోగ పన్ను, వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) సామర్థ్యం పెరుగుతుంది. భారతదేశంలో 3శాతం మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు. ఇదే చైనాలో 20శాతంలో వుంది. అభివృద్ధికి భవిష్యత్ ఆశాజనకంగా వుంది. బడ్జెట్ కేటాయింపులు ఈ మొత్తంలో చాలా చిన్న అడుగు మాత్రమే.

**ముగింపు**

ఒక పద్ధతి ప్రకారం వ్యూహరచన చేసినప్పటికి ఈ అమరిక నామమాత్రమే. కారణం చాలా అంశాలను క్రోడీకరించబడటం జరగకపోవడం వల్ల తార్కికంగా అవి ఎలా పనిచేస్తాయో చెప్పలేం. ఇది దుర దృష్టకరం. ఎందుకంటే పెట్టుబడులు పెంచే చర్యలు, ఆర్థిక సామర్థ్యాన్ని పెంచే చర్యలు బలోపేతం చేసినట్టయితే వృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. అలాగే భారీ ఉపాధి కల్పనకు దోహదం చేసే రంగాలు, మౌలిక సదుపాయాలు, గృహనిర్మాణం, వ్యవసాయ మార్కెటింగ్, పంటల మీద దృష్టి సారించాలి. అయితే వ్యవస్థను మెరుగుపర్చడానికి ప్రోత్సాహకాలు అవసరం. దీనికి సంబంధించి ప్రజాఖర్చు, ప్రజాసేవలకు చిన్న ప్రారంభం జరిగింది. ఈ చర్యలు అభివృద్ధికి దోహదపడటమే కాకుండా సమానత్వాన్ని పెంపొందించే దిశగా, సామర్థ్య సృష్టికి ఉపకరిస్తూ ఆర్థిక స్థితిని అడ్డంకుల్ని అధిగమించడానికి అవకాశం కనిపిస్తుంది. ప్రభుత్వ వ్యయం మార్పు కూడా వినియోగం వైపు మొగ్గు చూపి ద్రవ్యోల్బణం పెంచడానికి కారణమయింది. ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయకుండా జాగ్రత్తపడి దాన్ని అధిగమించడానికి పాత విధానాన్ని కొనసాగిస్తూ ఎంతో కొంత ప్రతిఒక్కరికీ చేరేటట్టు చర్యలుకనిపిస్తున్నాయి. ఇవి చెప్పే విధానం సరిలేకపోతే అవగతం చేసుకునే అవకాశం వుండదు.

ఇవి చాలా ప్రమాదకరం. ఎందుకంటే రాజకీయాలను కూడా నిజమైన మార్పు అవకాశాలకు దోహదపడేలా వుండేటట్టు లేదు. మంచి స్పృహ వున్నప్పటికీ సరైన రీతిలో అమలు జరగడమే ప్రధానమైన విషయం. ■

*21వ పేజీ తరువాయి...*

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ - 2014లోని స్థూల ఆర్థికాంశాలు

ప్రభావవంతమైందని అంగీకరించక తప్పదు. ద్రవ్యోల్బణం అనేది పూర్తిగా ద్రవ్య సంబంధమైనదికూడా కాకపోవడం భారత్ లాంటి వర్థమాన దేశాల్లో వివాదస్పద మవుతున్నది.

**ఆర్థికవృద్ధి పునరుజ్జీవం**

ఆర్థిక వృద్ధిరేటు పడిపోవడానికి కారణం ప్రపంచవ్యాప్తంగా మందగించిన ఆర్థిక కార్యకలాపాలు అని చెబుతున్నారు. అయితే క్షీణత తరువాత కూడా మార్కెట్ ఆర్థిక వ్యవస్థకంటే సగటు వృద్ధి ఎక్కువగానే ఉందికదా అని ప్రభుత్వం సంతృప్తి వ్యక్తంచేస్తున్నది. కానీ విధాన నిర్ణయాలు దోష భూయిష్టంగా ఉండడంవల్లే వృద్ధిరేటు తగ్గిందనే వాదనలుకూడా వినిపిస్తున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రోత్సాహం, మైనింగ్ నిబంధనల పున: పరిశీలన, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సరుకు, సేవల పన్ను సంస్కరణవంటి చర్యలను బడ్జెట్‌లో ప్రతిపాదించినందువల్ల వృద్ధిరేటు పెరిగే అవకాశం ఉంది.

**సంస్థలు-ప్రభుత్వ పరిధి**

ఆర్థిక అభివృద్ధి లక్ష్యాలను కొన్నిదేశాలు అంత గొప్పగా ఎలా సాధించగలుగుతున్నాయనే అంశం మీద, వృద్ధి దశలను అధ్యయనం చేస్తున్న ఆర్థిక నిపుణులు ఈ మధ్య ఎక్కువగా సంస్థలమీద దృష్టి కేంద్రీకరిస్తున్నారు. సంస్థలంటే ఏవి! ఆటకు నిబంధనలలాగా సమాజంలో కొన్ని నియమాలు ఉండేవి లేదా పరస్పర సంబంధాలను నిర్వచించడానికి మనం రూపొందించుకున్న కొన్ని అడ్డుకట్టలే సంస్థలు-అని నార్త్(1991) నిర్వచించాడు. కొత్త ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్న సూత్రం-"తక్కువ ప్రభుత్వం-ఎక్కువ పరిపాలన". ఈ పాలన మార్కెట్ దిశగా కూడా ఉండవచ్చు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన వ్యయ సంస్కరణల సంఘ నియామకం సాహసోపేతమైన చర్య, హర్షించదగినది కూడా. అయితే ఈ వ్యయం కొన్ని శాఖలకే పరిమితమై ఉంది. బడ్జెట్ 2014 ప్రకారం-వ్యయంలో 8శాతం 10శాఖలలోనే ఎక్కువగా కేంద్రీకృతమయి ఉంది.

**ముగింపు**

ఆర్థిక వృద్ధి క్షీణించింది. దీన్ని పునరుద్ధరించడానికి కొత్త ప్రభుత్వం ముందున్న ఏకైక పరిష్కారం-సమంజసమైన విధాన ప్రాధాన్యతలను గుర్తించడం. బడ్జెట్‌లో పాత విధానాల కొనసాగింపూ ఉంది. కొత్త మార్పులకు అవకాశమూ ఉంది. ఈ మార్పులూ హర్షించదగినవే. ■

# అధికరణ - 370

ఇటీవలి కాలంలో రాజ్యాంగంలోని 370 అధికరణంపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నది.

- జమ్మూ - కాశ్మీరు ప్రజలకు ద్వంద్వ పౌరసత్వం ఉన్నది. వారికి జాతీయ జండాలు కూడా రెండు.
- అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికయితే జమ్ము కాశ్మీరులో మాత్రం 6 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి.
- భారత జాతీయ పతాకాన్ని కానీ, మరే ఇతర దేశ జాతీయ పతాకాన్నిగానీ అవమానపరచడం ఆరాష్ట్రంలో శిక్షార్హమైన నేరంకాదు.
- భారతీయ సుప్రీంకోర్టు పరిధి జమ్మూ కాశ్మీరు రాష్ట్రానికి వర్తించదు.
- భారతీయ చట్టాలు కూడా ఏవో కొద్ది మాత్రం రక్షణ విషయాల వంటివి మినహాయించి జమ్మూ కాశ్మీరుకు వర్తించవు.
- ఒక జమ్మూ కాశ్మీరు రాష్ట్ర పౌరుడు ఇతర భారతీయ రాష్ట్రాలకు చెందినవారిని వివాహమాడితే తన పౌరసత్వాన్ని కోల్పోతాడు.
- జమ్మూ కాశ్మీరు రాష్ట్రానికి, చెందినవారిని పెళ్ళాడిన పాకిస్తానీయులు కూడా జమ్మూ కాశ్మీరు పౌరసత్వం పొందుతారు.
- మనకున్న విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ అధికారాల వంటివి ఆ రాష్ట్రానికి వర్తించవు.
- కాశ్మీరు ప్రభుత్వం తమ ప్రజలపై ప్రధానంగా మహిళలపై షరియత్ చట్టాన్ని అమలు చేస్తుంది.
- ఆరాష్ట్రంలో గ్రామ పంచాయతి వ్యవస్థలేదు.
- జమ్ము కాశ్మీరు రాష్ట్రంలో హిందువులు సిక్కులు అల్ప సంఖ్యాక వర్గం క్రిందకు వస్తారు.

ఈ వివరాలన్నీ చదువుతుంటే నేటి తరాలలో చాలా మందికి ఆశ్చర్యం కలుగవచ్చు. మరిన్ని వివరాలకోసం మనం ఇపుడు పూర్తి వ్యాసంలోకి వెళ్దాం.

2014 సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోదీ నేతృత్వంలో బిజెపి స్పష్టమైన మెజార్టీ సాధించి సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆర్టికల్ 370పై మళ్ళీ చర్చ ప్రారంభమైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నరేంద్రమోదీ జమ్మూలో జరిగిన సభలో ప్రసంగిస్తూ ఆర్టికల్ 370పై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని సూచించారు. జమ్మూ - కాశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి లోక్‌సభకు ఎన్నికైన కేంద్రమంత్రి జితేంద్రసింగ్ కూడా ఆర్టికల్ 370పై చర్చజరగాలని డిమాండ్ చేశారు. అధికరణ 370 ద్వారా కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిగల రాష్ట్రంగా కొనసాగుతున్నది. దీనిద్వారా కాశ్మీర్ ప్రజలు పొందుతున్న ప్రయోజనాలను, నష్టాలను చర్చించాలని మేధావులు, రాజకీయ నాయకుల, కాశ్మీరు ప్రజలు కోరుతున్నారు.

**భారత యూనియన్‌లో సంస్థానాల విలీనం**

1947 ఆగస్టు 15 మనదేశానికి స్వాతంత్ర్యం లభించింది. అదే సమయంలో నాటి ఉపప్రధాని సర్దార్‌పటేల్ చొరవతో 562 సంస్థానాలు భారత్‌లో విలీనం అయ్యాయి. హైదరాబాద్, జునాగఢ్ సంస్థానాలు మాత్రం తాము పాకిస్తాన్‌లో కలవాలని భావించాయి. సర్దార్‌పటేల్ జునాగఢ్ నవాబ్‌ను ఒప్పించి ఆ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేశారు. హైదరాబాద్‌ను పోలీస్ చర్యతో 1948 సెప్టెంబర్ 17న భారత్‌లో కలిపారు. ఇకమిగిలింది కాశ్మీర్ సంస్థానమే.

ముస్లింలు అధికసంఖ్యలో గల జమ్మూ - కాశ్మీర్‌ను తమ దేశంలో కలుపుకోవాలని పాకిస్తాన్ భావించింది. అయితే కాశ్మీర్ రాజు రాజాహరిసింగ్ భారత పాకిస్తాన్‌లలో దేనిలోనూ కలపకుండా స్వతంత్రంగా వ్యవహరించటానికి నిర్ణయించాడు. ఈలోగా స్వాతంత్ర్యం వచ్చి నెలరోజులు గడవకుండానే 1947 సెప్టెంబర్ 10వ తేదీన పాకిస్తాన్ సైన్యం భారత్‌భూభాగంపై దాడిచేసి కాశ్మీర్‌లోని మూడోవంతును ఆక్రమించుకుంది. పాకిస్తాన్ కాశ్మీర్‌పై దాడి చేయటంతో పండిట్ నెహ్రూ ఐక్యరాజ్యసమితిని ఆశ్రయించారు. ఐక్య రాజ్య సమితి కాల్పుల విరమణ జరపాలని ప్రకటించి పాకిస్తాన్ సైన్యం వెనక్కుతగ్గాలని ఆదేశించింది. అయినజమ్మూ - కాశ్మీర్‌లోని మూడోవంతు భూభాగం ఆక్రమిత కశ్మీర్ (పిఓకే) పేరుతో ఇప్పటికీ పాకిస్తాన్ ఆధీనంలోనే వుంది.

**భారత యూనియన్‌లో కాశ్మీర్ విలీనం** : తమ భూభాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకోవటంతో భయపడిన రాజాహరిసింగ్ భారత ప్రభుత్వ సహాయంకోరాడు. భారతసైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని వెనక్కు తరిమివేయటం, అంతలో ఐక్యరాజ్యసమితి కాల్పుల విరమణ ప్రకటించడం జరిగింది. కాశ్మీర్‌ను భారత్‌లో విలీనంచేసే విధంగా

**కె. ప్రతాప్‌రెడ్డి,** పొలిటికల్ సైన్స్ విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్.

రాజాహరిసింగ్‌ను ఒప్పించడానికి కేంద్రప్రభుత్వం మాధవ సదా శివగోళ్వల్కర్‌ని పంపింది.

గోళ్వల్కర్ 17 అక్టోబర్,1947న శ్రీనగర్ చేరుకొని రాజాహరిసింగ్ మూడురోజులపాటు చర్చలు జరిపారు. చివరకు దిగివచ్చిన రాజాహరిసింగ్ కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసే ఒప్పందంపై 26 అక్టోబర్,1947న సంతకం చేశారు. ఆనాటినుంచి ఇప్పటిదాకా జమ్మూ – కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా కొనసాగుతున్నది. పాకిస్తాన్ ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో భారతపార్లమెంటు తీర్మానం ఆమోదించింది కూడా.

**ఆర్టికల్ 370 ఏర్పాటు** : జమ్మూ – కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయడానికి రాజాహరిసింగ్ అంగీకరించిన తరువాత షేక్ అబ్దుల్లా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూల మధ్య ఢిల్లీలో ఒక ఒప్పందం కుదిరింది. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తూ రాజ్యాంగంలో ఆర్టికల్ 370ని పొందుపరచాలని షేక్ అబ్దుల్లా చేసిన డిమాండ్‌కు ప్రధాని నెహ్రూ అంగీకరించాడు. అయితే రాజ్యాంగంలో ఆర్టికల్ 370 పొందుపరడానికి అప్పటి న్యాయశాఖా మంత్రి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంగీకరించలేదు. ఈ అర్టికల్‌ను ఏర్పాటు చేస్తే జమ్మూ – కాశ్మీర్ భారత్‌లో సంపూర్ణంగా విలీనంకావడానికి అవరోధం అవుతుందని డాక్టర్ అంబేద్కర్ భారత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాజ్యాంగసభలో ఆర్టికల్ 370 ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన గోపాలస్వామి అయ్యంగార్ ఈ ఏర్పాటు తాత్కాలికమేనని స్పష్టంచేశారు. కాశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు ఏర్పడిన తరువాత ఆరాష్ట్ర అసెంబ్లీని భారత్‌లో విలీనం అవుతున్నట్లు తీర్మానం చేస్తామని అప్పటి వరకు ఆర్టికల్ 370 కొనసాగించడం అవసరమని గోపాలస్వామి అయ్యంగార్ వాదించారు. ప్రధాని నెహ్రూ ఒత్తిడితో రాజ్యాంగసభ ఆర్టికల్ 370 ఏర్పాటుకు ఆమోదం తెల్పింది. రాజ్యాంగ సభ 1949 అక్టోబర్ 17న ఆర్టికల్ 306ఎ స్థానంలో పొందుపరిచిన ఆర్టికల్ 370 పై విస్తృతంగా చర్చజరిపింది. కాశ్మీర్‌లో పరిస్థితులు కుదుటపడిన తరువాత 1956 నవంబర్ 17వ తేదీన జమ్మూ – కాశ్మీర్ అసెంబ్లీ తమరాష్ట్రాన్ని భారత్ యూనియన్‌లో సంపూర్ణంగా విలీనం చేస్తూ ఒక తీర్మానం ఆమోదించింది. జమ్మూ – కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని ఆ తీర్మానంలో స్పష్టం చేశారు. ఆనాటితో కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు కావలసి వుంది అయితే ఇప్పటికీ ఆర్టికల్ 370 కొనసాగుతుంది.

**కాశ్మీర్ ప్రత్యేక హోదా అంశాలు**

1. జమ్మూ– కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగ పరిషత్ 1951 లో ఎన్నుకోబడింది. ఈ రాజ్యాంగ పరిషత్ నిర్మించిన రాజ్యాంగం 1957 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది. కాశ్మీర్ రాజ్యాంగము భారత రాజ్యాంగమును Constitution of India as applicable in relation to that state గా పేర్కొన్నది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాధినేతను సదర్ – ఇ – రియాసత్ అని ప్రభుత్వ అధినేతను వజీర్ – ఇ – అజమ్ అని అంటారు.
2. భారత రాజ్యాంగంలోని 4వ అధ్యాయంలో గల ఆదేశిక నియమాలు జమ్మూ – కాశ్మీర్ రాష్ట్రానికి వర్తించవు. ప్రాథమిక హక్కులలోని 19వ ప్రకరణ (స్వేచ్ఛహక్కు)పై ప్రత్యేక పరిమితులు విధించారు. 19(1)(ఎఫ్) 31(2) ప్రకరణాలు భారత రాజ్యాంగం నుండి తొలగించబడినప్పటికీ ఇవి జమ్మూ – కాశ్మీర్‌లో చెల్లుబాటు అవుతాయి. అనగా ఆస్తిహక్కు ఇప్పటికీ జమ్మూ – కాశ్మీర్‌లో ఒక ప్రాథమిక హక్కుగా పరిగణించబడుతున్నది.
3. భారత పార్లమెంట్‌కు రాష్ట్రపేరును గాని, రాష్ట్రసరిహద్దులను గాని ఆ రాష్ట్ర శాసనసభ యొక్క అనుమతి లేనిదే మార్చగల అధికారము లేదు.
4. 253 అధికరణ అనుసరించి అంతర్జాతీయ సంధి ఒప్పందాలను అమలు పరుస్తూ పార్లమెంట్ చేసే శాసనాలు ఈ రాష్ట్రానికి వర్తించవు.
5. అధికరణ 249 కింద భారత రాజ్యాంగసభకు రాష్ట్ర జాబితాలోని ఒక అంశముపై శాసము చేసే అధికారాన్ని పార్లమెంటుకు ఇచ్చే అధికారము గలదు. అయితే రాజ్యసభ యొక్క ఈ అధికారము జమ్మూ – కాశ్మీర్‌కు వర్తించదు.
6. పౌరసత్వ విషయములో శాశ్వత నివాసులను గుర్తించే అధికారము రాష్ట్ర శాసనసభకు మాత్రమే ఉంది. పార్లమెంట్‌కు దీనిపై ఏ అధికారము లేదు.
7. జమ్మూ – కాశ్మీరు రాష్ట్రములో శాశ్వత నివాసికాని వ్యక్తి ఏ స్థిరాస్థులను కొనుగోలు చేయరాదు.
8. ఆంగ్లో ఇండియన్‌లకు వెనకబడిన వర్గాలకు భారత ప్రభుత్వము కల్పించే రిజర్వేషన్‌లు ఈ రాష్ట్రానికి వర్తించవు.
9. అధికరణ 365 ను అనుసరించి కేంద్ర ఆదేశాలను పాటించ లేదన్న నెపముపై రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేసే అధికారము రాష్ట్రపతికి లేదు.
10. 360 ప్రకరణ క్రింద ఆర్థిక అత్యవసర పరిస్థితిని భారత ప్రభుత్వము విధించినచో అది ఈ రాష్ట్రానికి వర్తించదు.
11. రాష్ట్రపతి ఈ రాష్ట్రానికి గవర్నరును నియమించునపుడు రాష్ట్రప్రభుత్వమును సంప్రదించవలెను.


**అధికరణ 370 ద్వారా సమైఖ్యతకు భంగం**

రాజ్యాంగ బద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార పంపిణి ఉన్నట్లయితే అటువంటి ప్రభుత్వ విధానాన్ని సమాఖ్య ప్రభుత్వ విధానం అని పిలుస్తారు. భారత రాజ్యాంగంలో సమాఖ్య అనే పదాన్ని ఉపయోగించలేదు. రాష్ట్రాల సముదాయం అని పేర్కొనడం జరిగింది. సమాఖ్య ప్రభుత్వం పటిష్ఠవంతంగా ఉండాలంటే ప్రాంతీయపరమైన ఆకాంక్షలు, జాతీయ సమగ్రతలకు హాని కలిగించేవిగా ఉండకూడదు. అలాగే దేశంలోని పౌరులు జాతీయ సమగ్రత భావాన్ని కలిగి ఉండాలి. అధికార విభజన విషయంలో చిన్న పెద్ద రాష్ట్రాల మధ్య వ్యత్యాసాన్ని పాటించరాదు. కాని నేడు అధికరణ 370 జమ్మూ – కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి భారత సమాఖ్య విధానానికి అడ్డంకిగా ఉంది. దేశంలో ఏరాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదు అన్ని రాష్ట్రాలు సమానం, అన్ని రాష్ట్రాలు సమైఖ్య విధానం కలిగి వున్నాయి. ఒక్క జమ్మూ కాశ్మీర్‌కే ప్రత్యేకహోదా ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక అధికారాలనో అని దేశంలోని మెజార్టీ ప్రజల అభిప్రాయం.

*తరువాయి 57వ పేజీలో...*

*19వ పేజీ తరువాయి...*


**వనరుల సమీకరణ కేంద్ర బడ్జెట్ - 2014-15**




2012లో వోడాఫోన్ కేసుననుసరించి గత ప్రభుత్వం విధించిన దేశంలోని ఆస్తుల పరోక్ష బదలాయింఉపై పురాతన సవరణలను వెనక్కి తీసుకోవాలనే ఒత్తిడి ప్రభుత్వంపై ఉంది. విస్తృతంగా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్న పన్ను ఎగవేత నేపథ్యంలో ఈ సవరణల కొనసాగింపును స్వాగతిస్తున్నారు.

బహుళజాతి సంస్థల పన్ను ఎగవేతను అరికట్టడానికి బౌస్ ఎరోసన్ & ప్రాఫిట్ షిఫ్టింగ్ (బిఇపిఎస్) పేరిట పన్నుల సంస్కరణలను జి 20 ఓఇసిడి దేశాలు ఇటీవలే ఒక ప్రాజెక్టును చేపట్టాయి.

ఆర్థికమంత్రి భవిష్యత్‌లో గత సవరణలను ఏమాత్రం సవరించమని వివరణ ఇచ్చినప్పటికీ ఏదేని నిర్ణయం తీసుకునే ముందు గత సవరణల నుండి ఉత్పన్నమయ్యే వివాదాలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) ఏర్పాటు చేసే ఉన్నత స్థాయి కమిటీ సమీక్షిస్తుంది. వ్యక్తిగత ఆదాయ మదుపుదారులకు ఊరట కలిగిస్తూ, ఆదాయపు పన్ను మినహాయింపు పరిధిని రూ. 2లక్షల నుండి రూ. 2.5లక్షలకు పెంచారు.




గత సంవత్సరం నుండి అమలౌతున్న అత్యంత ధనవంతులపై విధించే సర్‌చార్జ్ బడ్జెట్‌లో కొనసాగించారు. దీనిని అందరూ స్వాగతించారు. పరోక్షపన్నుల విభాగంలో చక్కెర కలిసిన ఎరేటెడ్ పానీయాలపై ఐదు శాతం ఎక్సైజు సుంకం విధించారు. పొగాకు ఉత్పత్తులపై విధించిన ఎక్సైజు సుంకం 11శాతం నుంచి 72శాతానికి విధించారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వులను అనుసరించి నల్లధనం వెలికితీతపై ప్రత్యేకపరిశోధనా బృందానికి బడ్జెట్లో రూ. 8.93కోట్లు కేటాయించారు. కిసాన్‌వికాస్ పత్రాలను చిన్నమదుపరుల ప్రయోజనార్థం తిరిగి వినియోగంలోకి తెచ్చారు. ఇది నల్లధనం వెలికితీతలో కీలకంగా మారుతుందని అంచనా.

**పన్నుల సరళి**

ఆర్థిక మంత్రి ప్రత్యక్షపన్నుల ప్రతిపాదనలు ద్వారా కలిగే నష్టం రూ. 22,200కోట్లుగాను, పరోక్ష పన్నుల ద్వారా కలిగే లాభం రూ. 7,525కోట్లుగాను ఉంటుందని అంచనావేశారు. ధనిక పేద తేడా లేకుండా అందరినీ ప్రభావితం చేసే పరోక్ష పన్నులతో పోలిస్తే, ప్రత్యక్ష పన్నులు వ్యక్తుల చెల్లింపు సామర్థ్యంపై ఆధారపడి ఉంటాయి. పన్నుల సరళి వ్యక్తుల, వ్యక్తుల సమూహం, సంస్థలు, కంపెనీల సంపద, ఆదాయం, ఆస్తులపై సమకూరే ఆదాయం వృద్ధిచెందే కొద్దీ వీరు చెల్లించే ఆదాయంపన్ను కూడా పెరుగుతుంది. పురోగామి పన్నుల సరళి సమన్యాయం అనే సూత్రం నుంచి ఉత్పన్నమైంది. మొత్తం పన్నురాబడిలో ప్రత్యక్ష పన్నుల రాబడి సమన్యాయానికి ఒక ఉదాహరణ.

**భారతదేశం చైనాలలో**

భారతదేశం, చైనాలలో పన్నుల సంస్కరణలపై 2009లో ఒక పరిశోధన పత్రం సమర్పిస్తూ పికెట్టీ, కియాన్‌లు పురోగామి పన్నుల విధానాలపై క్రింది విధంగా వ్యాఖ్యానించారు. పెరిగే అసమానతలను అభివృద్ధి ఫలాలతో నియంత్రించే వక్రీకరణకు ఏమాత్రం అవకాశం లేని విధానం.

జి-20 దేశాలతో పోలిస్తే 50శాతం పన్ను రాబడిలో ప్రత్యక్ష పన్నుల వాటా భారతదేశంలో 37.7 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాలైన దక్షిణాఫ్రికాలో 57.5శాతం), ఇండోనేషియా (55.85) రష్యా (41.3శాతం)లలో భారతదేశంతో పోలిస్తే మెరుగైన పురోగామి పన్నుల సరళి అమలుతోఉంది. భారతదేశంలో సంపద స్థిరాస్తి భవనాలు, వారసత్వ ఆస్తి, బహుమతులపై విధించే ఆస్తిపన్ను పన్నుల రాబడిలో వాటా 0.40శాతం మాత్రమే. బ్రిక్స్ దేశాలలో ఇది సగటున 4.85శాతం జి-20 దేశాలలో సగటున 7.60శాతంగా ఉంది. ఈ నేపథ్యంలో పన్నుల సంస్కరణలు అమలు ప్రయోజనకారిగా ఉండాలి. ముఖ్యంగా వారసత్వపన్ను విధించడంతో పాటు సంపద పన్నుల సంస్కరణలు

చేపట్టాలి. దురదృష్టవశాత్తూ, పురోగామి పన్నుల విధానం లేమిని అధిగమించే చర్యలేవి బడ్జెట్‌లో పేర్కొనలేదు.

**పన్ను మినహాంపులు**

పన్ను మినహాయింపుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఒనగూరిన నష్టం 2011-12లో 5.9శాతంగా ఉంటే, ఇది 2012-13లో 5.7శాతానికి, 2013-14లో ఐదు శాతానికి తగ్గింది కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దీనిని పరిమాణాత్మకంగా సూచించినప్పటికి ఇది పెరుగుతూ వస్తోందని గమనించాలి. కార్పొరేట్ ఆదాయపు పన్ను అందరూ భావించినట్లు కాకుండా పన్నుల రాబడి నష్టం కస్టమ్స్ డ్యూటీ వలన అత్యధికం.

ఈ మినహాయింపులు / కోతలు చట్టబద్ధమైన పన్నులు చెల్లించడంకంటే, ప్రభావవంతమైన తక్కువ పన్నురేట్లు చెల్లింపు ఎందువలన జరుగుతుందో వివరిస్తాయి. కంపెనీలు రూ. 500కోట్లుకన్నా ఎక్కువ లాభం పొందినట్లయితే చట్టప్రకారం చెల్లించవలసిన 30శాతం కన్నా 20.97శాతం చెల్లిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పన్ను మినహాయింపులను సమీక్షించడం ఎంతైనా అవసరం. అయితే సహేతుకమైన మినహాయింపులను ఆర్థిక, సామాజిక కోణంలో విశ్లేషించి ప్రోత్సాహకాలు అందించడం అవసరం. ప్రతి మినహాయింపును ఖర్చు ప్రయోజనం దృష్టితో విశ్లేషించిదానిని కాలపరిమితితో కూడిన మినహాయింపులుగా సంస్థాగతం చేసినట్లయితే మినహాయింపుల లక్ష్యాన్ని మనం అవగతం చేసుకోవచ్చు.

ఆర్థిక మంత్రిత్వశాఖ గణించిన రెవెన్యూ నష్టం కొన్ని భావనలపై ఆధారపడి ఉంటుంది. ఈ మినహాయింపులను ఉపసంహరిస్తే వసూలు అయిన రాబడి జిడిపిలో 5శాతం ఉంటుందని లెక్కించలేము. 2013-14 సంవత్సరానికి చేపట్టిన ఆర్థిక సర్వే మినహాయింపులను తత్సంబంధమైన సమాచారాన్ని విశ్లేషించి మినహాయింపుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని పేర్కొంది.

**ముగింపు**

కేంద్ర బడ్జెట్ 2014-15 ను పెట్టుబడి దారులను ప్రోత్సహించే బడ్జెట్‌గా వర్ణించవచ్చు. ఇది పన్నుల విభేదాల పరిష్కారానికి దృష్టి సారించింది. గత సవరణలను అత్యంత ధనికులకు ఆదాయంపన్నుపై సర్‌చార్జి కొనసాగించడం వంటి ఆదాయం పెంచుకోవడానికి ఉపయోగపడే విధానాలుగా స్వాగతించారు. ప్రత్యక్ష పన్నులైనటువంటి ఆదాయం పన్ను ద్వారా రాబడి పెంచుకోవడానికి ప్రభుత్వం కృషిచేయాల్సిఉంది. కేంద్ర ప్రభుత్వ పన్నుల విధానంలో మినహాయింపులను సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ■

*55వ పేజీ తరువాయి...*

## అధికరణ - 370

**స్థానికులపై ఆర్టికల్ 370 ప్రభావం**

రాష్ట్రంలో ఆర్టికల్ 370 అమలులో వున్నందువల్ల భారతదేశంలోని ఇతర ప్రాంతాలవాసులెవ్వరూ ఆస్తులు కొనుగోలు చేయలేరని ప్రజలు భావిస్తున్నారు. అయితే జమ్మూ - కాశ్మీర్‌లో ఆస్తులు కొనుగోలు చేయాలంటే శాశ్వత నివాస ధ్రువపత్రం (పర్మనెంట్ రెసిడెంట్ సర్టిఫికేట్స్) ఉండాలని ఆ రాష్ట్ర శాసన సభ ఒక తీర్మానం చేసింది. ఈ నిబంధన కారణంగానే జమ్ము - కాశ్మీర్ రాష్ట్రానికి చెందని భారతీయులెవ్వరూ అందాల కాశ్మీర్‌లో ఆస్తులు కొనుగోలుచేసే అవకాశంలేదు.

జమ్మూ - కాశ్మీర్‌కు చెందిన యువతి ఎవరైనా రాష్ట్ర వెలుపలి వ్యక్తిని వివాహం చేసుకుంటే ఆమెకు మాత్రమే పిఆర్సీ వుంటుంది. ఆమె భర్త లేదా సంతానానికి పిఆర్సీజారీచేయరు. ఈ నిబంధనల కారణంగా దేశవిభజన సమయంలో పాకిస్తాన్‌కు వలసవచ్చిన లక్షలాది ప్రజలు కూడా ఇప్పటికీ కాందిశీకులుగానే మిగిలిపోయారు.

పాకిస్థాన్ నుంచి వచ్చిన పౌరులెవ్వరికీ పిఆర్సీ లేకపోవడంతో వారు ఆస్తులను కొనుగోలు చేయలేకపోవడంతో పాటు స్థానికంగా ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులవుతున్నారు. అదే విధంగా ఆర్టికల్ 370 కారణంగా జమ్మూ - కాశ్మీర్‌లో దేశంలో ఇతర ప్రాంతాల్లో అమలులోవున్న విధంగా రిజర్వేషన్లు అమలు కావడం లేదు. 1989లో రాజీవ్‌గాంధీ చొరవతో భారత పార్లమెంట్ 73వ రాజ్యాంగ సవరణ తీర్మానం ఆమోదించింది. ఫలితంగా దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం అయింది. అయితే 73వ రాజ్యాంగసవరణ జమ్మూ - కాశ్మీర్‌లో అమలులో లేదు. దీనికి కారణం ఆర్టికల్ 370.

**ఆర్టికల్ 35 ఎ :**


ఆర్టికల్ 370 కి రక్షణ కల్పించడానికి రాజ్యాంగంలో ఆర్టికల్ 35 ఎ అనే దాన్ని రాష్ట్రపతి ఆర్డర్ ద్వారా పొందుపరిచారు 1954లో రాష్ట్రపతి ఆదేశాల ద్వారా జమ్మూ - కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తూ రాజ్యాంగంలో ఆర్టికల్ 35ఏను చేర్చడం జరిగింది. దీనివల్లనే 370 దానంతట అదే నిర్వీర్యమైపోతుంది. జమ్మూ - కాశ్మీర్‌లో శాశ్వతపౌరుల హక్కుల రక్షణ కోసం ఈ అధికరణాన్ని ఆమోదించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగాలు, ఆస్తుల సేకరణ రాష్ట్రంలో స్థిరనివాసం ఏర్పచుకోవటం, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి అర్హత - తదితర హక్కులు స్థానికులకు ఆర్టికల్ 35 ఏ ద్వారా సంక్రమించాయి. ఆర్టికల్ 35 ఏ ను రద్దుచేస్తే జమ్మూ - కాశ్మీర్‌లో ఎటువంటి హక్కులు లేకుండా కాందిశీకులుగా నివసిస్తున్న వారికి కూడా ప్రయోజనం కలుగుతుంది. అని కొందరి వాదన.

ఆర్టికల్ 370 కొనసాగించాలా వద్దా దీనివల్ల కలిగిన లాభ నష్టాలేమిటి? అన్న అంశంపై నేడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. జమ్మూ-కాశ్మీర్ దేశంలోని ఇతర ప్రాంతాల మాదిరిగా అభివృద్ధి చెందాలంటే కల్లోల కాశ్మీరంలో శాంతియుత వాతావరణం నెలకొనాలంటే ఆర్టికల్ 370 పై చర్చజరగడం - జమ్మూ - కాశ్మీర్ రాష్ట్ర ప్రజలకు ప్రయోజనకరం. ■

# అస్పృశ్యతపై పోరాడిన 'నారాయణగురు'

'ఒక్కటే సమాజం, ఒక్కటే ధర్మం, ఒకే దేవుడు, ఆయనే అందర్నిశాసిస్తున్నాడు' అనే సందేశాన్ని సమాజానికి అందించిన మహాపురుషుడు 'నారాయణగురు' ఆయన కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురానికి దగ్గరనున్న చంపఝుంటి అనే గ్రామంలో కుట్టియమ్మ, శ్రీమదన్ ఆసాన్ దంపతులకు 20 ఆగష్టు, 1854లో జన్మించారు. ఆయన ముద్దుపేరు 'నాను'. ఆయన 'ఎఝువా' తెగకు చెందిన దళిత పేద కుటుంబంలో జన్మించారు.

'నాను' తండ్రి మదన్ ఆసాన్ వృత్తిపరంగా వ్యవసాయదారుడు. ఆసాన్ విద్యావంతుడై మళయాళ, సంస్కృత భాషలలో పరిజ్ఞానంతో బాటు జ్యోతిష, ఆయుర్వేద విద్యలలో పరిచయం సాధించారు. దీంతో ఆ గ్రామస్తులు ఆయనకుటుంబాన్ని ఎక్కువగా గౌరవించేవారు. ఆసాన్ ఆ ఊరి వారికి మానవతాదృక్పథంతో సేవలు చేస్తుండేవాడు. 'గురు' జన్మించిన జాతి ఏదైనా ఆయన తండ్రి అప్పట్లో రామాయణ, భారత, భగవతాదిధార్మిక గ్రంథాలను అధ్యయనం చేయడమేగాక, తన ఇంట్లోనే సభలు, సమావేశాలు నిర్వహించి ధర్మప్రచారాన్ని సాగించిన వ్యక్తి. అందుచేత నారాయణ గురుకు అక్కడే అప్పుడే ధార్మిక – ఆధ్యాత్మిక – సామాజిక విషయాలపై బీజం పడిందని చెప్పుకోవచ్చు. తద్వారా వేదోపనిషత్తులు అధ్యయనం చేసి బాల్యంలోనే ఆయన ఆచార్యపీఠం అలంకరించగలిగారంటే అది అతిశయోక్తికాదు. ఇద్దరు గురువుల వలన నారాయణ గురు ప్రభావితమైనారని చెబుతారు. వారిలో ఒకరు 'కుంజన్ పిళ్ళై' (చట్టాంభీస్వామి). పిళ్ళై గురులో దాగినట్టి చైతన్య శక్తిని గమనించారు. ఆయన ప్రేరణతోనే నాను – 'నవమంజరి' అనే తొలి రచన గావించడం విశేషం. రెండవ గురువు తిక్కొడ్ అయ్యబూ' వీరి నుంచి 'గురు' యోగవిద్యలో గల సారాన్ని అర్థంచేసుకోగలిగారు. ఇటువంటి విద్యలెన్ని నేర్చినా నారాయణగురులో ఇంకా ఏదో సాధించాలనే తపన మానవ సమాజానికి తానేదో చేయాలనే ధ్యాస ఆయనను మనశ్శాంతిగా ఉండనివ్వక పోవడం విశేషమైన అంశం.



తొలిగురువు 'కుంజన్ పిళ్ళై' (చట్టాంపి) నారాయణ గురు ఇద్దరూ ఆత్మ జ్ఞానము, విచక్షణలతో పరస్పరం గ్రహించి తృప్తి చెందారు. వీరిరువురూ దేశాటనము గావిస్తూ తమిళనాడులో గల మదురై, తిరునల్వేలిల వంటి పవిత్ర క్షేత్రాలను దర్శించారు. క్రమేపి తమిళభాషలో ప్రావీణ్యాన్ని సంపాదించారు. అతి తక్కువ సమయంలో ఆభాషలోగల పలు రచనలు చక్కగా అర్థం చేసుకుని, భాష మీద పట్టుసాధించి ప్రసంగించగల నేర్పును స్వంతం చేసుకోగలిగారు. తమిళుల పవిత్ర గ్రంథముగా పేరుపొందిన 'తిరుక్కురళ్' నుంచి ఎన్నో దృష్టాంతములు తమ ప్రసంగాలలో ఇవ్వగల స్థితికి చేరగలిగారు. వారిద్దరినీ 'స్వామి' అని సంబోధించేవారు.

తమ ధ్యాన సాధనకోసం ఆ గురు శిష్యులిద్దరు 'నాగర్‌కోయిల్' సమీపంలో గల ఒక కొండ గుహను ఎన్నుకొన్నారు. దానిపేరు 'మరుత్వామలాయ్'. ఆ గుహ సమతలమైన భూమితో, ప్రశాంతంగా,

**డా. మంతెన సూర్యనారాయణ రాజు**
ఫ్రీలాన్స్ రచయిత

పరిశుభ్రంగా, ఎప్పుడు స్వచ్ఛమైన గాలి వీస్తూ ఉండే ప్రాంతం. ఆ కొండ గుహ దిగువ ప్రాంతాల్లో దట్టమైన అడవి ఉన్నది. ధ్యానముద్రలో ఉంటూ కందమూలాలు, ఆకులు, కాయలు తింటూ సెలయేటి నీటిని తాగుతుండటం చేస్తుండేవారు. అక్కడి జనం నారాయణగురును ఒక మానవాతీతమైన శక్తిగల యోగిగా పరిగణిస్తూ గౌరవించసాగారు. వారికి స్వామి దేవుని అవతారమనే నమ్మకం కలిగింది.

నారాయణ గురు వద్దకు హిందువుల, క్రైస్తవులు, ముస్లింలు ఇంకా విభిన్న మతాలు వారు వచ్చి ఆయన దీవెనలు పొందేవారు. నారాయణగురు, స్వామి అవతారమని భావన కలిగేనాటికి నిమ్నజాతుల వారికి దేవాలయ ప్రవేశం లేదు. అటువంటి సాంఘిక అంతరాలున్న సందర్భంలో ఎరుకలకోసం శివాలయాన్ని 'గురు' నిర్మించడం ఒక సామాజిక చైతన్యం. ఆ ఆలయ పరిసరాలలో మానవులు అందరూ సమానులే అని ఈ ఆలయమున కులమత వర్ణ విభేదాలు పాటించక అందరూ కలిసి ఉండుటకు...' అని ఆయన రాయించి జనం కళ్ళు తెరిపించగలిగారు.

శివుని విగ్రహ ప్రతిష్ఠాపనలో నారాయణ గురు ఎటువంటి ఆర్భాటాలకు తావివ్వకుండా పూజాధికాలులేకుండా నిరాడంబరంగా చేయించడం విశేషం. అదీగాక ఉపాసన, సాధకులకు కేవలం పవిత్రమైన హృదయం ఉంటే చాలునని, మంత్ర తంత్రాలు, కర్మకాండలు అవసరం లేదు అని సందేశమివ్వడం విశేషం. మన జాతిపిత గాంధీజీ కన్నా చాలా సంవత్సరాల ముందుగానే నారాయణగురు మద్యపాన నిషేధం గురించి ప్రజల్ని హెచ్చరించి ఉన్నారు. ఆలయ నిర్మాణం తలపెట్టినపుడు ఎవరైనా ఎక్కువగా డబ్బు ఖర్చు చేస్తూ ఆడంబరాలకు పోక, అలంకారాలకు, నగలకు ధనాన్ని వెచ్చించడం తగదని బోధించారు. దేవునికోవెల నిర్మాణ సమయంలో గర్భగుడితోపాటు విశాలమైన, గాలివెలుతురు ఉన్న గదులు నిర్మించాలనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేయడం వారి విజ్ఞతకు నిదర్శనమని చెప్పితీరాలి.

తాను తలపెట్టిన కార్యక్రమాలపేరున నారాయణ గురు 1903లో 'శ్రీ నారాయణ ధర్మ పరిపాలన యాగము' అనే సంస్థను స్థాపించారు. 1906లోనే వయోజనుల కొరకు రాత్రి బడి నెలకొల్పడం కూడా విశేషమనే పేర్కొనాలి. పలువిద్యా సంస్థలు, కళాశాలలు, పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు సంస్కృత పాఠశాలలు, బ్రహ్మవిద్యాలయాలు (వివిధ మతాల తులనాత్మక అధ్యయనం కోసం) అనాథ శరణాలయాలు వంటి వాటిని నారాయణగురు ఏర్పాటు చేయడం ఆయన ధార్మిక గుణానికి నిదర్శనం. 'గురు' శిష్య పరంపర గురించి కొద్దిగా చెప్పుకోవాల్సి వస్తే ఎన్. కుమారన్ ఆసాన్, డా. పల్పు మూలూర్ ఎస్ పద్మనాభ ఫణిక్కర్, మితవేది, సి.కృష్ణన్, టి.కె. మాధవన్, సహోదరన్ అయ్యప్పన్, స్వామి సత్యవ్రతన్, డా. నటరాజన్ క్రమంలో నిలుస్తారు.

నారాయణగురు జంతుహింస తగదని చెబుతూ జంతుబలి చేయకూడదని నొక్కి వక్కాణించారు. ప్రజలను ఉద్దేశించి ఏ వ్యక్తి సోమరిగా బ్రతక కూడదని , ప్రయోజనకరమైన ఉత్పాదకత గలిగి, కార్యకలాపాలలో పాల్గొనాలని హితబోధ చేశారు. తనకు నచ్చిన లేదా తాను మెచ్చిన మతమును స్వీకరించడానికి ప్రతి వ్యక్తికీ ఈ సమాజంలో హక్కు, అవకాశం ఉందని చాటి చెప్పారు. వర్ణాంతర వివాహాలను సహ పంక్తిభోజనాలను ఆయన ప్రోత్సహిస్తూ వచ్చారు. నిరుపేదలు, హీనకులస్థులైనా సరే ఉన్నత విద్య నేర్చుకునేటందుకు మిగిలిన స్థితిగతులు కలవారు సహాయసహకారాలు అందించాలని ఎలుగెత్తి చాటారు. మనిషికీ మనిషికీ మధ్య ఏమాత్రం తేడా లేదని పేర్కొంటూ కులము, మతము, వర్ణము, వర్గము, తెగ, అంతస్థు, వంశము మొదలైనవాటి బట్టి ఒక వ్యక్తి యొక్క స్థాయి గుర్తించే పద్ధతిని ఆయన వ్యతిరేకించారు.

1913లో ఆల్వాయిలో 'అద్వైతాశ్రమం స్థాపించారు. 1918లో శ్రీలంక దేశానికి వెళ్లి తన బోధనల ద్వారా అక్కడ ప్రజలలో చైతన్య స్ఫూర్తిని కలిగించారు. 1925లో గాంధీజీ , రవీంద్రనాథ్ ఠాగూర్ నారాయణ గురును సందర్శించారు. ఆయన చేస్తున్న సామాజిక సేవల్ని ఎంతగానో కొనియాడారు. నారాయణగురు భక్తులకుతన వాక్యాలుగా 'దేవుని పూజ కేవలం మందిరంలోనే కాదు' ప్రతి ఇంటా ప్రతి హృదయంలో జరగాలి. అన్నింటా ఆయన ఉనికిని చూడగలగాలి. ఈశ్వరుని పూజ, సర్వత్రా జరుగుతుంది. ప్రతిసారీ విగ్రహం అక్కర్లేదు. శ్రద్ధ, భక్తి, కర్తవ్య, నిష్ఠలతో మందిరానికి వెళ్ళు. ఈ సిద్ధాంతాన్ని జీవితంలో ధృఢంగా ఆచరించు. ఇదే నిజమైన పూజ అని చెప్పేవారు. సమాజ శ్రేయస్సే తన ధ్యేయంగా కృషిచేసిన నారాయణగురు 1928 సెప్టెంబరు నెల 20 తేదీన పరమపదించారు. ■

## విధి లిఖితం

టెలిఫోన్ కనుగొన్న అలెగ్జాండర్ గ్రహంబెల్ ఆ టెలిఫోన్‌లో తన తల్లితోను, భార్యతోను జీవిత కాలంలో మాట్లాడలేకపోయారు. కారణం వారిద్దరూ బధిరులు కావడమే.



# పిల్లలకు తల్లి పాలే అమృతం



అవి మల్టీనేషనల్ కంపెనీలు. ప్రజల ఆరోగ్యం కన్నా... వాటికి లాభాలే మిన్న. ప్రపంచంలోనే ప్రముఖ కంపెనీలు కొన్ని.... తల్లిపాలకి ప్రత్యామ్నాయమంటూ తమ కృత్రిమ ఉత్పత్తుల్ని ప్రచారం చేసుకుంటున్నాయి. నిజానికి ఇవి చాలా అనారోగ్యకరమంటూ మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థ వాటికి పోటీగా ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. యునిసెఫ్ కూడా బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలని మించిన ఔషధం లేదని ప్రచారం చేస్తోంది. శిశువు ఆరోగ్యానికి తల్లిపాలు చాలా ముఖ్యమైనవి. తల్లిపాలు తాగే పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి దీర్ఘకాలిక రోగాలు దరిచేరవని డబ్ల్యుహెచ్ఓ, యునిసెఫ్ లాంటి ఎన్నో సంస్థల పరిశోధనల్లో రుజువైంది. తల్లిపాలు తాగే పిల్లల తెలివితేటలు కూడా చురుకుగా ఉంటాయని తేలింది. పిల్లల మానిసిక, శారీరక ఆరోగ్యానికి కూడా తల్లిపాలు ఎంతోమంచివి. తల్లిపాలు తాగేవారితో పోలిస్తే, తాగనివారిలో ఎన్నో సమస్యలుం టాయంటారు పిల్లల వైద్యులు. తల్లిపాలతో తల్లీ పిల్లల మధ్య అనుబంధం కూడా పెరుగుతుంది. కాని దురదృష్టవశాత్తు చాలా మంది తల్లులు కంపెనీల ప్రచారాలకు మోసపోయి డబ్బాపాల వైపు మొగ్గుచూపుతున్నారు. కంపెనీలు కూడా నాలుగోనెల నుంచి తమ ఉత్పత్తులను వాడాలని విషప్రచారం చేస్తున్నాయి. కాని తక్కువ వయస్సులోనే కృత్రిమ ఉత్పత్తులు వాడటం వలన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని పలు పరిశోధనల్లో తేలింది.

పిల్లలకేకాదు, తల్లులకు ఇది చాలా ఆరోగ్యకరం. రొమ్ముపాలు ఇచ్చేవారిలో బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు గర్భం వచ్చే అవకాశం చాలా తక్కువ. ప్రసవానంతర ఇబ్బందుల నుండి త్వరగా కోలుకుంటారు. తొందరగా బరువు తగ్గుతారు. అలాంటివారికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది. ప్రపంచవ్యాప్తంగా 2001లో ఐదు సంవత్సరాలకు లెక్కలు తీస్తే... 2.3 మిలియన్ల చిన్న పిల్లలు చని పోయారు. 2012 తర్వాత ఇండియా లో 1.4 మిలియన్ల చిన్న పిల్లలు బరువు తక్కువగా పుట్టి చనిపోయిన వారే. అందులో ప్రపంచ లెక్కల్లో ఇండియాలోనే 20శాతం మరణాలు నమోదవుతున్నాయి. **2012లో డబ్ల్యుహెచ్ఓ జరిపిన పరిశోధనల్లో 6 నెలల్లోపు వయసున్నవారిలో తల్లిపాలు తాగినవారి శాతం 39మాత్రమే. ఇక భారత్ విషయానికి వస్తే... 41శాతం మంది తల్లులు మాత్రమే రొమ్ముపాలు ఇస్తున్నట్లు తెలిసింది.** తల్లిపాల ప్రయోజనాల గురించి అవగాహన లేకపోవటమే దీనికి కారణం. అయితే డబ్బా పాల వల్ల డయేరియాతోపాటు శ్వాసకోశ సమస్యలు, ఇన్ఫెక్షన్లు, అలర్జీ, ఊబకాయం, దయాబెటిస్, గుండె జబ్బులతో పాటు భయంకరమైన క్యాన్సర్ సంబంధిత వ్యాధుల ముప్పులు పొంచి ఉంటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. పిల్లలకు 6 నెలల వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని యునిసెఫ్ ప్రచారం చేస్తోంది. ప్రతి

**బొల్లం తిరుపతి**

రీసెర్చ్‌స్కాలర్, జర్నలిజం డిపార్ట్‌మెంట్, శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్

ఏటా ఆగస్ట్ 1 నుండి 7 వరకు తల్లిపాల వారంగా ప్రకటించి తల్లుల్లో అవగాహన తీసుకురావడానికి ప్రయత్నం చేస్తోంది యునిసెఫ్.

**తల్లిపాల వల్ల పిల్లలకు లాభాలు**

1. నెలలు నిండకుండా పుట్టిన వారికి తల్లి పాలు జీవనాధారంగా మారతాయి. తల్లిపాలు శిశువుల సున్నితమైన పేగులకు సరిపోయేవిధంగా మరియు సులభంగా జీర్ణమవుతాయి.
2. నిత్యం తల్లి పాలు పట్టడం వల్ల గ్యాస్ట్రో సంబంధిత, పట్టు జలుబు, మూత్ర సంబంధమైన, చెవి, అంటు వ్యాధులు రాకుండా శిశువుకు రక్షణ కల్పిస్తాయి.
3. తల్లిపాలు వల్ల ఆస్తమా, తామర వంటి అలర్జీ వంటి రోగాలు దరి చేరకుండా రోగనిరోధక శక్తిని పెంచి ప్రాణాపాయం నుంచి కాపాడుతాయి.
4. చిన్న వయస్సులో వచ్చే మధుమేహం, బ్లడ్‌క్యాన్సర్ (లుకేమియా) వంటి తీవ్ర ప్రమాదకరమైన, అతి ఖరీదైన జబ్బులు రాకుండా రక్షణ కలిగిస్తాయి.
5. తల్లిపాలు పిల్లలు మెదడు త్వరగా అభివృద్ధి చెందడంలో కీలకపాత్ర పోషిస్తాయి. కొవ్వు ఆమ్లాలు కలిగి ఉండే తల్లిపాలు తాడగం వల్ల పిల్లల్లో సృజనాత్మక వికాసం మెరుగు పడుతుంది. ముందు ముందు పిల్లల్లో మరింతగా తెలివి తేటలు పెంచేలా జ్ఞాపకశక్తిని పెంచుతాయి.
6. తల్లి నుంచి సంక్రమించే వ్యాధుల నుంచి కూడా తల్లిపాలు కాపాడుతాయి. తల్లిపాలల్లో ఉండే పోషకాలు ప్రతినిరోధకాలుగా ఉండి, అనారోగ్యాన్ని కలిగించే రక్త కణాలను నియంత్రిస్తాయి. **తల్లి అనారోగ్యంగా ఉన్నా... పాలల్లో ఉండే రోగ నిరోధక శక్తి పిల్లలను ప్రాణాపాయం నుంచి రక్షిస్తుంది.**
7. తల్లిపాలు నెలలు నిండకుండా పుట్టిన వారికి కూడా ప్రాణవాయువుతో సమానం. శిశువులు తక్కువ బరువుతో పుట్టడం వల్ల ఇన్ఫెక్షన్లు త్వరగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. తల్లిపాలల్లోని ఇన్సులిన్ పిల్లల బరువు పెరిగేలా త్వరగా కొవ్వు సృష్టించడానికి సహాయపడతాయి. పిల్లల్లో పెరుగుదల కూడా త్వరగా ఉంటుంది. మంచి కేలరీస్ లభించడం వలన జీర్ణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.
8. పిల్లలు పాలు తాగేపుడు తల్లి దగ్గరగా ఉండడం వల్ల తల్లి యొక్క బాడి టెంపరేచర్ పిల్లలపై పడుతుంది. తల్లి పొత్తిళ్లల్లోని వెచ్చని ఒత్తిడి కూడా పిల్లల శరీరాకృతిని మార్చేస్తుంది. ఒకరి నుంచి ఒకరి స్పర్శ ద్వారా అనుబంధం పెరుగుతుంది.

**పాలివ్వడం వల్ల తల్లులుకూ లాభాలే...**

1. గర్భవతిగా ఉన్నపుడు కలిగే అనర్థాలు ప్రసవం తర్వాత పిల్లలకు పాలివ్వడం వల్ల చాలా వరకు తొలగిపోతాయి. దానికి నిపుణుల సహాయ సహకారాలు అందుతాయి.
2. ప్రసవం తర్వాత తల్లులు పూర్తి ఆరోగ్యవంతంగా ఉండడానికి పిల్లలకు పాలివ్వడం శ్రేయస్కరం. ఇతరత్రా దుష్పరిణామాలు జరగకుండా ఆరోగ్యవంతంగా ఉండగలుగుతారు.
3. గర్భాశయానికి వచ్చేజబ్బులు నుంచి కూడా దూరంగా ఉండవచ్చు. గర్భాశయం కూడా డెలివరీకి ముందున్న స్థాయిలోనే ప్రసవం ఉంటుంది. అలాగే పొట్ట పరిమాణం తగ్గడానికి సహాయ పడుతుంది. గర్భవతిగా ఉన్నప్పుడు అపరిమితంగా పెరిగిన శరీర బరువును కూడా చాలా వరకు తగ్గిస్తుంది.
4. ప్రసవం తర్వాత అయ్యే రక్తస్రావం మరియు రక్తహీనత ప్రమాదం నుంచి బయట పడేందుకు సహాయపడుతుంది.
5. మోనోపాజ్ సమయంలో వచ్చే రొమ్ముక్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, బోలు ఎముకలు వ్యాధి నుంచి రక్షణ కల్పిస్తుంది. ఎముకలు గట్టి పడడానికి తల్లిపాలు ఇవ్వడమే పరిష్కారం.
6. పిల్లలకు పాలు ఇవ్వడం వల్ల శరీరంలో అదనంగా ఉన్న కొవ్వు పదార్థాలు కరిగిపోతాయి. తల్లుల గర్భం బరువు త్వరగా కోల్పోవడానికి మంచి మార్గం.
7. తల్లిపాలు కూర్చొనిగాని, పడుకుని గాని ఇవ్వడం అనేది వైద్యులు ఇచ్చేసూచనలను బట్టి ఉంఉంది. పిల్లలకు పాలివ్వడం ద్వారా తల్లుల బిజీ షెడ్యూల్‌లోనూ విరామ సమయం తీసుకోవడానికి వీలు కలుగుతుంది.
8. పిల్లలకు పాలు ఇవ్వడం వలన అదనపు శక్తి సామర్థ్యాలు పోతాయన్న తల్లులకు అపోహలు ఉండకూడదు. దానివల్ల ఎలాంటి ఆరోగ్య ఖర్చులు ఉండవు. శరీర ఉష్ణోగ్రతలో కూడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సరైన సమయంలో, సరైన పరిణామంలో, సరైన వాతావరణంలో ఇవ్వడానికి పిల్లలకు తల్లిపాలే మంచి ఆహారంగా ఉంటాయి.
9. తల్లిపాలు పూర్తిగా ఉచితం. ఎలాంటి ఖర్చులేని ఆహారం, పిల్లలకు కావాల్సినవన్ని పోషకాలు ఉన్న నిండైన ఆహారం, నిజం చెప్పాలంటే అమృతంతో సమానం.

**మదర్ మిల్క్ బ్యాంక్‌లు పిల్లలకు వరం**

తల్లి పాల ప్రాధాన్యతను గుర్తించిన డబ్ల్యుహెచ్ఓ, యునిసెఫ్‌లు చాలా కాలం క్రితమే ప్రత్యామ్నాయాలను అన్వేషించాయి. కొంత మందిలో కొన్ని సమస్యలవల్ల పాలు రాని వారిని దృష్టిలో పెట్టుకొని మదర్ మిల్క్ బ్యాంక్ విధానాన్ని తెరమీదకు తెచ్చి విజయాన్ని సాధించాయి. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలి. తల్లి నుంచి అది సాధ్యం కానపుడు మరో విధంగానైనా తల్లిపాలు పాపకు పట్టించాలి. తల్లిపాలు బ్యాంక్‌ను లాభాపేక్షలేని సంస్థగా నిర్వహిస్తోంది హ్యూమన్ మిల్క్ బ్యాంకింగ్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా. ఇది మిల్క్ బ్యాంకును 1974లోనే అమెరికాలో ప్రారంభమై నెలలు నిండకుండానే పుట్టిన పిల్లలకు జీవనాధారంగా మారింది. దీన్ని ఆధారంగానే తీసుకొని ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల బ్యాంక్‌లు ఇప్పుడిప్పుడే మొదలవు తున్నాయి. 1990లో మిల్క్ బ్యాంక్‌లను మొదలుపెట్టిన బ్రెజిల్ కూడా మంచి ఫలితాలను సాధించింది. పిల్లల మరణాల రేట్లను చాలా వరకు తగ్గించింది. యునిసెఫ్ లెక్కల ప్రకారం ఆదేశంలో ఐదు ఏళ్ళలోపు చిన్న పిల్లల్లో ప్రతి వెయ్యి మందిలో 14 మంది చనిపోతున్నారు. ఇండియాలో మాత్రం ఆ రేటు వెయ్యికి 56గా నమోదైంది. మెడికల్ జనరల్ ఆఫ్ వెస్టర్న్ ఇండియా ఫిబ్రవరిలో ఓ వ్యాసం ప్రచురించింది. ఆ లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 517 హ్యూమన్ మిల్క్ బ్యాంక్‌లుంటే ఇండియాలో ఇప్పటివరకు 14 మాత్రమే ఉన్నాయి.

డబ్ల్యుహెచ్ఓ, యునిసెఫ్, హ్యూమన్ మిల్క్ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా నిబంధనల ప్రకారం బ్రిటన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లినికల్ ఎక్స్‌లెన్సీ పాలు దానం చేసే తల్లుల విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. ఎవరి నుంచి పడితే వారి నుంచి కాకుండా ఆరోగ్యవంతమైన తల్లి నుంచే పాలను తీసుకోవాలని నిర్ణయించింది. అలాంటి వారిని మదర్ మిల్క్ బ్యాంక్‌కు డోనర్‌గా గుర్తిస్తారు. వారికి కూడా పలు ప్రత్యేక పరీక్షలు చేయించాలన్న నిబంధన ఉన్నది. ఆ నిబంధనల ప్రకారం...

1. తల్లిపాలు దానం చేసే వారి ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా పరిక్షించి అన్ని విధాలుగా సంతృప్తిగా ఉంటేనే డోనర్‌గా గుర్తింపు నిస్తారు.
2. తల్లిపాలు దానం చేసే తల్లి సీరం పరిస్థితిపై కూడా స్క్రీనింగ్ నిర్వహించాలి.
3. తల్లిపాలు దానం చేసే వారు గుండెకు సంబంధించిన వ్యాధులు ఉన్నాయా అన్న దానిపై పూర్తిస్థాయి వైద్యపరీక్షలు చేయించాలి.
4. ప్రతి 2 నుంచి 6 నెలలు మధ్య ప్రతి హెచ్ఐవి 1 & 2, హెచ్‌టిఎల్‌వి 1 & 2, హెపటైటీస్ బి & సి తదితర పరీక్షలు చేయించాలి.

**భారత్‌లో మదర్ మిల్క్ బ్యాంక్‌లు**

మన దేశంలో తల్లిపాలు బ్యాంకులకు పునాది పడింది మాత్రం ముంబైలో 1989లో బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫెర్నాండేజ్ ఆసుపత్రిలో మదర్ మిల్క్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థను ఢిల్లీ కేంద్రంగా పనిచేసి ఎన్‌జిఓ సంస్థ నిర్వహిస్తోంది. రాజస్థాన్‌లో 2005లో ఉదయ్‌పూర్ కేంద్రంగా ఎన్‌జిఓ సంస్థ మహేష్ ఆశ్రం మొదటి తల్లిపాల బ్యాంకును ఏర్పాటు చేసింది. బ్యాంక్ ద్వారా పాలు అందించే వారిలో ప్రాణాపాయం ఉన్న పిల్లలకే మొదటి ప్రాధాన్యత ఇస్తారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ఆసుపత్రిలో ఇప్పటి వరకు 660 మంది తల్లులు మిల్క్ డోనర్లుగా పేర్లు నమోదు చేసుకున్నారు. 450 మంది పిల్లలకు దానం చేస్తున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదటి తల్లి పాల కేంద్రం (మదర్‌మిల్క్ బ్యాంక్) హైదరాబాద్‌లో ఏర్పాటైంది. ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల సంఘం, లోటస్ చిల్డ్రన్ హాస్పిటల్ సంయుక్తంగా జూన్ ఒకటిన మదర్ మిల్క్ బ్యాంక్‌ను ప్రారంభించాయి. ప్రభుత్వ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశు విహార్‌లో ఉన్న పిల్లలకు సరైన తల్లిపాలు లేక చనిపోతున్నారు. వారికి తల్లిపాల బ్యాంక్‌లు ప్రాణాధారంగా మిగులుతాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం దక్షిణాది రాష్ట్రాల్లో అపుడే పుట్టిన ప్రతి వెయ్యి మందిలో 62 మంది శిశు మరణాలు నమోదవుతున్నాయి. ఓక్కో తల్లికి సాధారణంగా ప్రతిరోజు 600 మిల్లి లీటర్ల పాలను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంటుంది.

తక్కువలో తక్కువ బరువుతో పుట్టినపిల్లలకు తల్లిపాలు చాలా ముఖ్యం. అలాంటి వారికి మదర్ మిల్క్ బ్యాంక్ నుంచి తల్లిపాలను తీసుకొచ్చి తాగించినట్లయితే పిల్లల బరువులో త్వరగా పురోగతి సాధించవచ్చని పిల్లల డాక్టర్లు సూచిస్తున్నారు. వైద్య పరిశోధనల మేరకు బ్యాంక్‌ల్లో కూడా నిజమైన తల్లి పాలనే నిల్వ చేస్తారు. మెడికల్ కౌన్సిల్ నిబంధనల మేరకు 62.5 సెంటిగ్రేడ్‌లో 30 నిమిషాల వరకు ఫ్రీజర్‌లో నియంత్రించడం వల్ల 80 శాతం నిల్వ చేయబడుతుంది. బ్యాంక్‌లో నిల్వ చేసిన పాలు కూడా 99శాతం సురక్షితమైనవి.

**తల్లిపాలపై కాలుష్యప్రభావం**

పిల్లలకు అమృతంలా పనిచేసే తల్లి పాలు కూడా విషంలా మారవచ్చని డబ్ల్యుహెచ్ఓ హెచ్చరిస్తోంది. తల్లిపాలల్లో ప్రాణాలు తీసే భయంకరమైన రసాయనాలు వున్న నిజం అందర్నీ భయపెడుతుంది. పసికందుల భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. నీటి కాలుష్యం, గాలి కాలుష్యం గురించి తెలుసు. ఇపుడు తల్లిపాలు కూడా కాలుష్యమై పోతున్నాయని ఈ మధ్యకాలంలో జరిపిన పరిశోధనల్లో తేలింది. పారిశ్రామికవాడల్లో ఉండే తల్లులు తాగేనీరు, తినే ఆహారం, పీల్చేగాలి... అంతా కాలుష్యమే కావడంతో... అక్కడ నివసించే బాలింతల పాలు కూడా విషమైపోతున్నాయి. పాలల్లో ఆక్సిడెంట్స్, క్రోమియం, వివిధ రసాయనాలు ఉన్నట్టు పరిశోధనలో తేలింది. ఆ పాలల్లో ప్రాణాంతకమైన రసాయనాలు ఉండడం వల్ల పిల్లలకు క్యాన్సర్ వచ్చే అవకాశంతోపాటు, కాలేయానికి సంబంధించిన పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం కూడా ఉందంటున్నారు వైద్యులు. ■

## మీకు తెలుసా ?

### ఉద్యోగుల యాజమాన్యం

ప్రజలే ప్రభువులు అన్న నానుడిని ఆధారంగా చేసుకుని 'ఉద్యోగులకు 'వాటాలద్వారా యాజమాన్యం' అమలులోకి వచ్చింది. ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలు రెంటిలోనూ అమలుకానున్న ఈ



పథకం ప్రకారం ఉద్యోగులు తమ సంస్థలో కొన్ని నిర్ణీత వాటాలను కొనుగోలు చేయవచ్చు. లేదా యాజమాన్యాలే తమ ఉద్యోగులకు వేతనంలో భాగంగానో లేదా పెట్టుబడిరూపంలోనో కొన్ని వాటాలను కేటాయించవచ్చు. ఈ వాటాలకొనుగోలుకు యాజమాన్యాలే ఉద్యోగులకు రుణసౌకర్యంకూడా కల్పించవచ్చు. మార్కెట్ రేట్ల ప్రకారం విలువ పెరుగుతూ తగ్గుతూ ఉండవచ్చు. ఈ ఆదాయంపై కంపెనీలు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యోగి వాటాదారులకు మాత్రం ఈ పన్ను మినహాయించబడుతుంది. 21 సంవత్సరాలపైబడి వయస్సు కలిగిన శాశ్వత ఉద్యోగులందరూ ఈ పెట్టుబడిలో పాల్గొనవచ్చు. ఉద్యోగుల సీనియార్టీ ప్రకారం మరిన్ని వాటాలను కేటాయించడాన్ని వెస్టింగ్ అంటారు. అయితే ఉద్యోగి రాజీనామా చేసినా, పదవీ విరమణ చేసినా, లేదా మరణించినా అట్టి ఉద్యోగి పేరున ఉన్న వాటాలకు వారికీ, లేదా వారి వారసులకు మార్కెట్ ప్రకారం చెల్లించాలి. ప్రైవేటు కంపెనీల్లో ఇలాంటి వాటాదార్లయిన ఉద్యోగులకు ఓటింగు హక్కు ఇవ్వడం సంస్థ యాజమాన్య నిర్ణయమైతే ప్రభుత్వ రంగ సంస్థలలో మాత్రం ఓటింగుకు తప్పనిసరి హక్కుదార్లు అవుతారు.

### మారకపు నిధులు




ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్) లంటే వాటాలు, డిబెంచర్ల వంటి సాధారణ మారకపు నిధులే! స్టాక్ ఎక్ఛేంజ్‌ల ద్వారా లావాదేవీలు జరిగే ఈ ఇటిఎఫ్‌లు అంతర్జాతీయంగా నాస్‌డాక్ – 100, స్టాండర్డ్ ఆండ్ పూర్ 500, డైజోన్స్ వంటి సంస్థల ద్వారా కూడా మారకంలో ఉన్నాయి. ప్రస్తుతం స్టాక్ వ్యాపారంలో తళతళలాడుతున్న ఈ ఇటిఎఫ్‌లు పన్ను మినహాయింపులు, తక్కువఖర్చుతో ఉండే లక్షణాలుతో ప్రథమ స్థానంలో ఉన్నాయి. వీటి మరో ప్రత్యేకత ఏమిటంటే వీటిమూల విలువకు ఎప్పుడూ హామీ ఉంటుంది. మ్యూచువల్ ఫండ్లు, యూనిట్లు రెండింటి లక్షణాల కలబోతగా ఉండే ఈ నిధులను రోజు ప్రారంభంలోనో లేదా ముగింపులోనో ఎప్పుడైనా అమ్మవచ్చు.

వీటి నిర్వహణకు ఎక్కువ కష్టపడాల్సిన పనిలేదు. చిన్న స్థాయిలో అధిక లాభాలనిచ్చే ఈ మూలధన పెట్టుబడులు వ్యక్తిగత పెట్టుబడుల కన్నా అధికస్థాయిలో అమ్మకపు కొనుగోలు అవుతాయి. అతి సులభంగా నగదుగా మర్చుకునే సౌలభ్యంతో ఉండే ఈ పెట్టుబడులు అంతర్జాతీయంగా స్టాండర్డ్ అండ్ పూర్ వారి స్పై మార్కుతో ఈ నిధులు ఎక్కువగా మారకం అవుతున్నాయి. మన దేశంలో ఇంతవరకు 2.3 బిలియన్ డాలర్ల స్థాయిలో ఈ పెట్టుబడులు ఉన్నాయి. రానున్న రెండు సంవత్సరాలలో ఈ నిధులు పెట్టుబడుల మార్కెట్‌లో ప్రధాన పాత్రవహిస్తాయని అంచనా. ఈ నిధులు నిర్వహణ వర్తమాన సంవత్సరం జూన్ నెలవరకు 37శాతం లాభం గడించాయి. గడచిన ఒక్క నెలలోనే ఈ పెట్టుబడి కింద 900 మిలియన్ డాలర్లు స్టాక్‌మార్కెట్‌కు చేరాయి.

*యోజన సంపాదకవర్గం*

# బయోడీజిల్ - ప్రపంచ భవిష్య ఇంధనం

పెట్రోలు మరియు బొగ్గు నిక్షేపాలే దేశ అభివృద్ధికి ప్రథమ అవసరాలు. భూమి అపారమైన ఖనిజ సంపద. ముడి చమురు, సహజవాయువు, జలవనరులకు నిలయం భూగర్భసంపద మెండుగా ఉన్న దేశాలు ప్రపంచలో అగ్రరాజ్యాలుగా ఎదిగాయి. అనతికాలంలో సంపన్నదేశాలుగా అవతరించాయి. అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు ఊహించనంతగా పెరిగాయి. దేశం ముఖచిత్రాన్ని మార్చేసే శక్తి భూగర్భ సంపదకు ఉంది. అలాంటి భూగర్భ సంపదలో ముడిచమురు సహజ వాయువులు మొదటిస్థానంలో ఉన్నాయి.

ఈసహజ వాయువును, పెట్రోల్‌ను మనం ఉత్పత్తి చేయలేము. ఇది భవిష్యత్‌లో పూర్తిగా అంతరించిపోయే ప్రమాదంకూడా ఉంది. రవాణా పారిశ్రామిక రంగాలకు ఇంధనమే ఆధారం. ఇప్పటికీ ఈ రవాణా రంగానికి ఇంధనం తక్కువగా ఉన్నది. మునుముందు ఇంకా తగ్గుముఖం పడుతుంది. అదికాక సరిపడని ఇంధనంతో పారిశ్రామిక రంగాల్లో నష్టాలను చవిచూస్తున్నాము. దీనికి పరిష్కారం బయోడీజిల్‌ను ఉత్పత్తిచేయడం ఒకపద్ధతి కాగా సౌరశక్తిని ఉత్పత్తిచేయడం మరోపద్ధతి.

జీవ ఇంధనం ఆధునీకీకరణే తారకమంత్రమైన మొక్కల ద్వారా ఇంధనాన్ని ఉత్పత్తి అనే పద్ధతిని పునరుద్దరించడం పలు విధాలుగా శ్రేయస్కరమనిపిస్తుంది. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ ప్రోత్సాహకాల ద్వారా ఇటువంటి చర్యల అమలుకు ఉపక్రమించాలి. విద్యుత్ ఇంజన్లకు బదులు బయోడీజిల్ ఇంజన్లను వాడి వ్యవసాయంలో పారిశ్రామిక రంగంలో ప్రోత్సాహకాలను అందించడం వలన ఇంధన రంగంలో మనం ముందడుగు వేయగలము.

దేశం అభివద్ధి చెందాలంటే ఆ దేశ ఖనిజ సంపద మీద ఆధారపడుతుంది. విద్యుత్‌శ్చక్తి వినియోగం రవాణా, పారిశ్రామిక రంగం మొత్తం భూమి పొరలలో దాగి ఉన్న పెట్రోలు మరియు బొగ్గు నిక్షేపాలపై



ఆధారపడి ఉంటుంది. రోజు రోజుకు పెరుగుతున్న ఖనిజ అవసరాలు చేస్తుంటే భూ పొరలలో దాగిఉన్న ఖనిజ సంపద అతి త్వరగా క్షీణించే ప్రమాదం ఉంది. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న కొన్ని దేశాలకు ఇంధనము అనేది అతి ముఖ్యమైనది. ఇలాంటి పరిస్థితులలో ప్రపంచ దేశాలు ఇంధనం యొక్క రేటును రోజు రోజుకు పెంచేస్తున్నారు. మనము ప్రస్తుతం 70శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్నాము. భవిష్యత్తులో అది 85శాతం పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ప్రత్యామ్నాయ ఇంధనం కనుగొనడం అత్యవసరం. మొక్కల ద్వారా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేసి పెట్రోల్ స్థానాన్ని భర్తీ చేయవచ్చు.

ఆవిష్కరణను పురస్కరించుకుని ఆగస్టు 10వ తేదీని ప్రపంచ బయోడీజిల్ దినోత్సవంగా గుర్తించారు. కూరగాయాల గింజల నుండి తీసిన బయోడీజిల్ వలన ఆరోగ్యానికి హాని ఉండదు. జంతు కళేబరాలు నుండి తీసిన తైలము రవాణా రంగంలో మానవజాతికి హానికరంగా ఉంటుంది. బయోడీజిల్ అనేది ఒక అద్భుతమైన శక్తి. డీజిల్ ఇంజన్‌లో

*తరువాయి 66వ పేజీలో...*

**కె. కమల్ దాస్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్

# బ్రిక్స్ బ్యాంకు : నూతన అభివృద్ధి బ్యాంకు

ప్రపంచ దేశాలు నేడు ఏకవర్గపాలన నుండి బహుళ స్వామ్యం వైపు వేగంగా పయనిస్తున్నాయి. అలాగే ఏకధృవ ప్రపంచానికి నేడు రోజులు చెల్లిపోయాయి. నాటో, వార్సా, యూరోపియన్ యూనియన్, సార్క్, ఏసియన్, జి-7, జి-20ల వంటి దారిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలయిన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు అంతర్జాతీయంగా తమ వాణిజ్య వ్యాపార, సామాజిక ఆసక్తుల పరిరక్షణతోపాటు సాటి మూడవ ప్రపంచదేశాల ప్రగతి ఆశలు సజీవంగా ఉంచడంకోసం "బ్రిక్స్" కూటమిగా ఏర్పడటం నిన్నటిమాటే. ఈ కూటమి ఇటీవల 'పోర్టాలెజా', బ్రెజిల్‌లో జరిగిన తన ఆరవ వార్షిక సర్వసభ్య సమావేశంలో మరో ముందడుగు వేసింది. మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రస్తావించినట్లు ఒక నూతన మూలధన నిర్మాణ నిధిని, 'నూతన అభివృద్ధి బ్యాంకు' పేరిట సర్వసమ్మతితో ఏర్పాటు చేసింది. ఈ నిధి ఏర్పాటు ప్రస్తావనేకాదు నామకరణం కూడా మన ప్రధాన మంత్రిదే!

ఇంత వరకు అభివృద్ధి - ఆర్థిక సహాయాలు అంటే పశ్చిమదేశాలదే పైచేయిగా ఉన్నది. వారిపై ఉన్న ఈ ఒత్తిడిని తగ్గించి బడుగు దేశాలకు చేయూతనివ్వడంలో ఈ ద్వితీయ శ్రేణి దేశాలు ఐదూ కలిసి ఈ నిర్ణయం తీసుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకుల వలెనే ఈ నూతన అభివృద్ధి బ్యాంకు కూడా అంతర్జాతీయ ఆర్థిక పునర్నిర్మాణానికి చేయూతనిస్తుంది. అలాగని ఈ బ్యాంకు పైనచెప్పిన రెండు పశ్చిమదేశ సంస్థలకు పోటీగా కాక, పూరకంగా పనిచేస్తుంది. ఐదు సభ్యదేశాలూ, ఒక్కొక్కటీ తన వాటాకు కనీసం పది బిలియన్ డాలర్లకు తగ్గకుండా వాటాలు వేసుకుని 50 బిలియన్ డాలర్లకు తగ్గకుండా మూలధన నిధితోను, 100కోట్ల చరమూలధనంతోను తన కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించాయి. ఈ ఐదు సభ్యదేశాలలో ఆర్థికంగా అగ్రరాజ్యామైన చైనా తన వాటాగా 41 బిలియన్ డాలర్లు, బ్రెజిల్, ఇండియా, రష్యాలు




తలా 18 బిలియన్ డాలర్లు, చివరగా దక్షిణాఫ్రికా మాత్రం ఐదు బిలియన్ డాలర్లు పెట్టుబడిని మొదటి దశలో అందచేస్తాయి. ఈ ఐదు దేశాల ఉమ్మడి ఆర్థిక పరిమాణం మొత్తం ప్రపంచ ఆర్థికంలో ఐదవ వంతుగాను మొత్తం ప్రపంచ జనాభాలో 40శాతం ప్రజలతోనూ ఉన్నందున ఈ బ్యాంకు పనితనంపై అంతర్జాతీయంగా ఆశావహమైన ప్రతిస్పందనలు వెలువడుతున్నాయి.

ఈ ఏడాది జూలై 15 నుండి అవతరణలోకి వచ్చిన ఈ బ్యాంకు ప్రధాన కార్యాలయం షాంఘైలో ఉంటుంది. దీని ప్రథమ అధ్యక్షునిగా ఒక భారతీయుని, బోర్డు చైర్మన్ పదవికి బ్రెజిల్ దేశస్థుని నియమిస్తారు. ఈ బ్యాంకు ఆఫ్రికన్ ప్రాంతీయ కార్యాలయాన్ని దక్షిణ ఆఫ్రికాలో ఏర్పాటు చేస్తారు. ప్రపంచ ఆర్థిక కార్యకలాపాలలో అమెరికా ప్రభావాన్ని తగ్గించడానికి ఈ బ్యాంకు పనిచేస్తుంది. అయితే విశ్లేషకులలో 'అంతర్జాతీయంగా అత్యధిక స్థాయిలో విదేశీ మారక నిల్వలున్న చైనా ఈ బ్యాంకును అంతర్జాతీయ విపణిలో తన ప్రాభవాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఉపయోగించవచ్చునీ పైగా బ్యాంకు ప్రధాన కార్యాలయం షాంఘయిలో ఉండటం దీనికి మరింత దోహదపడుతుందని' అనుమానాలున్నాయి. కొందరు భారతీయ

**వేదగిరి విజయకుమార్,** సీనియర్ ఎడిటర్, యోజన (తెలుగు)

**గమనిక**

**రచయితలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుసరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి. వ్యాసాలను పేజిమేకర్,మరియు పిడిఎఫ్ ఫార్మెట్‌లోనూ 15వ తేదీలోపు హామీ పత్రంతో పంపాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. రచయితలు గమనించగలరు.

*– సీనియర్ ఎడిటర్*

విశ్లేషకులైతే మోడీగారి ఈ ఆలోచన దీర్ఘకాలంలో మన ఆర్థిక వ్యవస్థకు హానిచేయవచ్చని కూడా శంకిస్తున్నారు. ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధులు చేరలేని అంశాలలో ఈ నూతన అభివృద్ధి బ్యాంకు తన సేవలను అందించగలదని ఆశిస్తూ ఐ.ఎం.ఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టిన్ లగార్డ్ బ్యాంకుకు తన అభినందనలు తెలియచేశారు.

నూతన ప్రపంచ నిర్మాణంలో ఈ బ్యాంకు తన పాత్రను విజయవంతంగా నిర్వహించాలంటే మూడు అంశాలలో ప్రత్యేకశ్రద్ధ వహించాలి. మొదటిది బ్రిక్స్ సభ్యదేశాలు ఇటీవల అభివృద్ధిరేటులో మందగమనం వంటి వివిధ రకాల సమస్యలను ఎదుర్కొన్నాయి. వీటి ప్రభావం బ్యాంకుపై ఉండకూడదు. సభ్యదేశాలకు వివిధ అంతర్జాతీయ విధానాలపై అభిప్రాయాలు భిన్నంగా ఉన్నా బ్యాంకు నిర్వహణలో నిర్దేశిత లక్ష్యాలకోసం ఉమ్మడి కార్యాచరణ ఉండాలి. జి–7 సభ్యదేశాల వలె కాక, బ్రిక్స్ సభ్యదేశాలన్నీ ఇంకా అభివృద్ధిచెందుతున్న దేశాలేకనుక అభివృద్ధి కార్యకలాపాలలో మానసిక భావసారూప్యతతో కృషిచేస్తాయని ఆశించవచ్చు.

రెండవది బ్యాంకు యాజమాన్యం చైనా పెద్దన్నపాత్రకు ఊతమివ్వరాదు. అసలు బ్యాంకు ఏర్పాటే ప్రపంచాన్ని ఏకధృవం నుండి మళ్లించేందుకు అయినపుడు నిర్వహణా లోపాలు అమెరికాపాత్రలో చైనాను నిలిపేటట్లు చేస్తే లక్ష్యం వీగిపోయినట్లే! ఈ విషయంలో చైనా కూడా తగురీతిన జాగరూకత వహించాలి. మూడవ అంశం ప్రపంచ ఆర్థికంలో ఇంతవరకు పశ్చిమగాలివీచింది. ఎక్కడయితే ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ ద్రవ్యనిధి విఫలమయ్యాయో, ఆయా రంగాలలో ఈ నూతన అభివృద్ధి బ్యాంకు శ్రద్ధ వహించాలి. దీనివల్ల పోటీని తట్టుకుంటూ ప్రపంచబ్యాంకు ఐఎంఎఫ్‌లు మరింత పారదర్శకంగా తమ కార్యకలాపాలను కొనసాగించవలసి ఉంటుంది. ఈ ప్రగతిగామిదేశాలు తమ కలలను ఈ నిధి ద్వారా ఎంతమేరకు నిజం చేసుకుంటాయో వేచి చూడాల్సి ఉంది. ■

*64వ పేజీ తరువాయి...*

## బయోడీజిల్ – ప్రపంచ భవిష్య ఇంధనం

వెజిటబుల్ ఆయిల్స్ రసాయన చర్యవల్ల బయోడీజిల్‌గా మార్చబడుతుంది. ఆ రసాయన విధానం ట్రాన్‌సెస్టిరిఫికేషన్ అంటారు. ఈపద్ధతి 1853 సం.లో డఫ్ఫీ మరియు జె. పాట్రిక్ అనే శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

ట్రాన్స్ సెస్టిరిఫికేషన్ అనేపద్ధతిలో సోడియం, హైడ్రాక్సైడ్ లేదా పోటాషియం హైడ్రాక్సైడ్‌ను మిథైల్ ఆల్కహాల్, సమక్షంలో చర్య జరిపి పునరుత్పత్తి చెయ్యబడే ముడిపదార్థాన్ని విచ్ఛిన్నం చేసి మిథైల్ ఇస్టర్ (బయో డీజిల్) మరియు గ్లిసరాల్ అనబడే బై–ప్రాడక్ట్‌ను తయారుచేస్తారు. బయోడీజిల్‌ను మనం పూర్తి ఇంధనంగా ఉపయోగించితే దానిని బి 100గా పిలుస్తారు. ఇది పెట్రోల్‌తో కలపితే దానిని బి ఎక్స్ఎక్స్‌గా పిలుస్తారు. ఇందులో ఎక్స్ ఎక్స్ అనగా బయోడీజిల్ యొక్క శాతమును తెలియచేస్తున్నది. ఉదాహరణకు బి 20 అనగా 20శాతం బయోడీజిల్ మరియు 80శాతం పెట్రోల్ అని అర్థము. బయోడీజిల్‌ను మనము పూర్తి స్వచ్ఛమైన ఇంధనంగా ఉపయోగించవచ్చును. లేదా పెట్రోల్‌లో కలిపి ఉపయోగించవచ్చును. బయోడీజిల్ బస్సులు ప్రస్తుతము యూరప్ మరియు మిడ్ వెస్టన్ యునైటెడ్ స్టేట్స్‌లో రవాణా వాహనాలుగా పరుగులు తీస్తున్నాయి. భారత దేశంలో ఈ బయోడీజిల్ ప్రయోగంలో జట్రొపాకర్కస్, తెలుగులో కానుగు చెట్టు అనే మొక్కను ఉపయోగించి ఇంధనం ఉత్పత్తి చేసే ప్రయోగ పురోగతిని సాధించింది.

ఢిల్లీ నుండి అమృతసర్ వెళ్ళే రైలులో బి5 (5శాతం బయోడిజిల్)ను ఉపయోగించగా ప్రయాణంలో ఎలాంటి మార్పు కనబడలేదు. మనము ఉపయోగించే వేప, కరంజ, మహుల, కుసుమ మొదలగు విత్తనాల నూనెలను కూడా బయోడీజిల్‌గా మార్చవచ్చును. ఈ విషయంలో భారతదేశం పురోగతిని సాధించింది. ప్రస్తుతం అమెరికా దేశంలో సోయాబీన్ తైలాన్ని బయోడీజిల్‌గా మార్పిడి చేసి ఇంజన్లలో వాడుతున్నారు.

నూరు శాతం బయోడీజిల్‌ను ఉపయోగించి మెర్సిడెస్ బెన్జ్ సి 220, సిడిఐ అనే కారును దేశంలో కొన్ని రాష్ట్రాల గుండా సురక్షితంగా 13.5 కిలోమీటర్ ఫర్ లీటర్ మైలేజ్‌తో పెట్రోల్ కారుతో సమానంగా ప్రయాణించింది.

భారత ప్రభుత్వ ప్రణాళిక సంఘం జులై 2002లో జీవ ఇంధన ప్రోత్సాహానికి ఒక కమిటీని వేసింది. అక్టోబరు 2005 సం.లో కేంద్ర పెట్రోలియం సహజవాయువుల మంత్రిత్వశాఖ జనవరి 2006 కల్ల బయోడీజిల్‌పాలసీని అమలు చేస్తామని ప్రకటించింది. బయోడీజిల్ బోర్డును ఏర్పాటు చేసి సంవత్సరానికి 5లక్షలు టన్నుల బయోడీజిల్‌ను ఉత్పత్తి చేయాలని మరియు వాటికి కావాల్సిన జట్రోప కర్కస్ మొక్కలను పెంచాలని నిర్ణయించింది. ■

# హాజియా మార్జియా - కార్గిల్ నుంచి ఓ రాజకీయ ప్రేరణ

ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ నుంచి ఓటమి ఎరుగని రాహూల్‌గాంధీతో తలపడడం ద్వారా స్మృతి ఇరానీ వార్తల్లో వ్యక్తిఅయ్యారు. ప్రతిపక్షానికి చెందిన ప్రధాని అభ్యర్థిపై ఘాటైన వ్యాఖ్యల ద్వారా ప్రియాంకా గాంధీ రోజూ వార్తల్లో ఉన్నారు. ఎన్నికల కమిషన్‌తో ఒంటరి పోరాటం చేయడం ద్వారా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, అలాగే జయలలిత, సుష్మాస్వరాజ్, బృందాకరత్, షాజీయా ఇల్మీ, ఉమాభారతి ఇలా పురుషాధిక్య ప్రపంచంలో తమదైన గుర్తింపు సాధించిన మహిళా రాజకీయ నాయకుల జాబితా పెద్దదే ఉంటుంది. వీరికి ప్రజలు, మీడియా సహకారం ఉండడంతో వారి వారి స్థాయిలో పోరాటం సాగించారు. అయితే నగరాలకు వేలాది మైళ్లదూరంలో సామాజిక కట్టుబాట్లకు, పురుషాధిక్యతకు వ్యతిరేకంగా ఒక నిశ్శబ్ద పోరాటం జరుగుతోంది. ఈ పోరాటం తన గుర్తింపుకోసం కాకుండా ప్రజల మద్దతును కాంక్షిస్తోంది. జమ్ము మరియు కాశ్మీర్ వేసవి రాజధాని శ్రీనగర్‌కు 213 కిలోమీటర్ల దూరంలో లడఖ్ మంచు ఏడారిలో ఉంది కార్గిల్. వార్తలకు దూరంగా ఉండే కార్గిల్ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మరలా వార్తల్లోకి వచ్చింది. ఈ మారుమూల నదీతీర ప్రాంతంలో రాజకీయాలు, పురుషాధిక్యత మహిళలకు సమాన హక్కులు లేకుండా చేయడంలో సమాన భాగస్వామ్యం కలిగివున్నాయి. సంప్రదాయాలను పక్కనపెట్టి మహిళల రాజ్యాధికారం కోసం శపథం చేసిన మహిళల్లో 51ఏళ్ళ హాజియా మార్జియా ఒకరు. కార్గిల్‌కు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న కుగ్రామమైన తూమైల్‌కు చెందిన ఆమె సుఖప్రదమైన కుటుంబం నుంచి రాజకీయ క్షేత్రంలోకి అడుగుపెట్టారు. 1999లో కార్గిల్ యుద్ధం తరువాత ఈ ప్రాంతం ప్రాచర్యంలోకి వచ్చింది కానీ, లేకపోతే మహిళల వికాసం రాజకీయ ప్రాతినిథ్యం వంటి అంశాలకు బారెడు దూరం. అయితే పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతో 2002లో తుమైల్ కాలనీ నుంచి పంచాయతీ ఎన్నికల్లో హాజియా బరిలో దిగారు. అయితే మద్దతులేని పరిస్థితులు, ఇతరుల దూషణలు ఆమెను ఎన్నికల బరి నుంచి వైదొలిగేలా చేశాయి. అయితే 2003లో లడాఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్నికలను కార్గిల్‌కు కూడా విస్తరించడంతో ఆమెలో కొత్త ఆశలు చిగురించాయి. ఈ కౌన్సిల్‌ను హిల్‌కౌన్సిల్‌గా వ్యవహరిస్తారు. ఇందులో 30 మంది కౌన్సిలర్లు ఉంటారు. వారిలో 26మంది కౌన్సిలర్లను వారి వారి నియోజకవర్గాల నుంచి ఎన్నుకుంటారు. మరో నలుగురు సభ్యులను మైనార్టీ మరియు మహిళా వర్గాల నుంచి ఎంపిక చేస్తారు. క్రమశిక్షణతో కూడిన అభివృద్ధి పనులు, పారదర్శకత, బాధ్యతను జిల్లా యంత్రాంగంలో పెంపొందించడానికి ఈ కౌన్సిల్ కృషి చేస్తుంది. గ్రామస్థాయిలో జరిగే పనుల ప్రణాళికలో పంచ్‌ల, సర్పంచుల అభిప్రాయాలను పరిగణన లోనికి తీసుకుని దాన్ని బ్లాక్ హెడ్ క్వార్టర్స్ స్థాయిలో ముఖ్య కార్యనిర్వహణ కౌన్సిలర్లు ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్లతో సమీక్షిస్తుంది. డార్జిలింగ్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ తరహా నమూనాతో ఇక్కడి హిల్ కౌన్సిల్‌ను 1995లో ఏర్పాటు చేశారు. తరువాత 2003లో సరిహద్దు ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కార్గిల్ జిల్లాను దీనిలో చేర్చారు. హాజియా నూతనంగా ఏర్పాటైన కౌన్సిల్‌లో సభ్యత్వం సాధించే అవకాశాన్ని చేజిక్కించుకోవడానికి వెనుకంజ వేయలేదు. కేవలం రాజకీయ అధికారం ఉంటే సమాజాన్ని మంచిగా నివాసయోగ్యంగా చేయాలనే తమ దక్షతను ఎవరు ప్రశ్నించలేరని ఆమె విశ్వసిస్తారు. నిరంతరం ఎదుర్కొంటున్న నిర్హేతుకవిషయాలకు, అన్యాయానికీ వ్యతిరేకంగా ఆమె పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. కొన్నేళ్లు ఇరాన్‌లో గడిపిన హాజియా భారత్‌కు తిరిగి వచ్చి తన గ్రామంలో ఒకే ఒక ప్రాథమిక పాఠశాల ఉండడం చూసి కలతచెందారు. అది కూడా శిథిలావస్థలో ఉండడం మరింత బాధపెట్టింది. సమాజానికి తనవంతు సేవగా ఆమె తన ఇంటి క్రింది అంతస్తును ప్రాథమిక పాఠశాలగా మార్చి 17 సంవత్సరాల పాటు తానే నడిపింది. అంతేకాకుండా తన సామాజిక వర్గాన్ని ఇందులో భాగస్వామిని చేయతలచారు. గ్రామంలో ఉన్న పోరంబోకు స్థలాన్ని ప్రాథమిక పాఠశాల నిర్మాణానికై ఇవ్వాలని కోరారు. అయితే ఈ పవిత్ర కార్యక్రమానికి స్థానికులను, అధికారులను ఒప్పించడంలో విఫలమయ్యారు. 'లా – ఇల్మీ (జ్ఞానం లేకపోవడం) స్కూలు విద్యకు ఉన్న ఔన్నత్యం తెలుసుకునే జ్ఞానం గ్రామస్తులకు లేకపోవడం

*తరువాయి 69వ పేజీలో...*

చరఖా ఫీచర్స్

ఆగస్టు 20 నాటికి మలేరియా పరిశోధన జరిగి 117 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా

# మలేరియా నిర్మూలన డా. రోనాల్డ్ రాస్ నిర్విరామ పరిశోధన

భారతదేశం వంటి ఉష్ణమండల ప్రాంతాలలో చికెన్‌గున్యా, డెంగ్యూ, ఎనసెఫలైటిస్, మలేరియా వంటి జ్వరాలు తరచుగా సంభవిస్తున్నాయి. మన దేశ ప్రజలు ఎదుర్కొనే వ్యాధులలో ఒకటైన మలేరియా పరిశోధన గూర్చి తెలుసుకోవడం అనివార్యం. మలేరియా వ్యాధిపై పరిశోధన మొట్టమొదటిగా హైదరాబాద్ జంటనగరమైన సికింద్రాబాద్‌లో జరిగింది. మలేరియా వ్యాధి కారక జీవిపై నిర్ధారణ జరిగి 2014, ఆగస్టు 20 నాటికి 117 సంవత్సరాలు గడించాయి. మలేరియా వ్యాధికారక క్రిమిపై 16 సంవత్సరాల పాటు (1881-1897) వరకు ఇండియాలో విస్తృతంగా పరిశోధన చేసి, 1902లో రెండవసారి వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన ప్రవాస భారతీయ శాస్త్రవేత్త డా. సర్ రోనాల్డ్ రాస్ చిరస్మరణీయుడు. ఒక శతాబ్దకాలం నుండి ఉష్ణమండల దేశాలలో వ్యాపించిన మలేరియా జ్వరానికి సూక్ష్మజీవి ప్లాస్మోడియం (ప్రోటోజోవా పరాన్నజీవి) కారణంగా గుర్తించాడు రాస్. నాలుగు జాలుగుని (కార్లు) ఉండే ఈ పరాన్నజీవి ప్రథమ అథిధేయి ఆడ ఎనాఫిలస్‌దోమ రక్తం తర్వాత ద్వితీయ అతిథేయి మనిషేనని డా. రాస్ 1897 ఆగస్టు 20న నిర్ధారణ చేశారు.

సర్ రోనాల్డ్ రాస్ సైన్యానికి వైద్య సేవలు అందించేవారు. ఆయన 1857 మే 13న నేటి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఆల్మోరా అనే ప్రదేశంలో జన్మించారు. రాస్ తండ్రి క్లాంప్‌బెల్ క్లే గ్రాంట్ రాస్ బ్రిటీష్ ఇండియన్ ఆర్మీ జనరల్. రాస్‌ను ఎనిమిదేళ్ళ వయస్సులోనే చదువు నిమిత్తం ఇంగ్లాండ్ పంపించారు. రాస్‌కు గణితం, చిత్రలేఖనం, సంగీతం, సాహిత్యం అంటే ఆసక్తి. కాని వైద్యవృత్తిలో స్థిరపడాలని తండ్రి కోరిక ప్రకారమే రాస్ మెడిసిన్ పూర్తిచేసి 1881లో ఇండియన్ మిలిటరీ అకాడమిలో చేరారు. ఆ కాలంలోనూ రాస్‌చాలా మంది జ్వరపీడుతులకు క్వినైన్‌తో వైద్యం మొదలు పెట్టారు. కొద్దిమందికి సరైన వైద్యం అందక చనిపోయారు.



వైద్య విద్యపూర్తి చేసిన రాస్ బెంగుళూరులో ఏడేళ్ళపాటు రెజిమెంటల్ వైద్యాధికారిగా పనిచేశారు. రాస్ నివసించే బంగ్లాలో దోమలు విపరీతంగా ఉండేవి. ఒక పీపా నిండా దోమ లార్వాలు ఉండటం గమనించి పీపాలోని నీటిని పారబోశారు. దోమ లార్వాలు తొలగించబడటం తో దోమల ఉత్పత్తి కొంత తగ్గింది. ఇలా దోమలను క్రమంగా నిరోధిస్తే మలేరియాను నిర్మూలించవచ్చునే పరికల్పనకు వచ్చారు. ఆ కాలంలోనే మలేరియా వల్ల దాదాపు ఒక మిలియన్ మంది చనిపోవడం రాస్‌ను కలచివేసింది. రాస్ మలేరియాపై పరిశోధన చేయాలనే ఆసక్తితో ఇంగ్లాండ్ వెళ్లి, మైక్రోస్కోపిక్ మెలకులవలపై డిప్లొమా కోర్సు పూర్తి చేశారు. 1894 - 95 మధ్య రెజిమెంట్ వైద్యాధికారిగా నియమితుడయ్యారు. అప్పటికే మలేరియాతో బాధపడుతున్న సైనికుల రక్తంలోని మలేరియా పరాన్నజీవిపై పరిశోధన మొదలుపెట్టారు. తర్వాత డా. పాట్రిక్ మాన్సన్‌తో రాస్‌కు పరిచయం ఏర్పడింది. అతడు రాస్ పరికల్పనకు దోమలు ఫైలేరియాతో పాటు మలేరియాను కూడా మోసుకు వెళ్తాయనే సిద్ధాంతం జత చేశారు. దోమలు వాటి ఉదరంలో కశాభాలు కలిగిన స్పోర్‌లు నీటిలోకి చేరుతాయి. ఈ నీటిని తాగిన వారికి ఫైలేరియా సంక్రమిస్తుంది. కాని మలేరియా రావడానికి మాత్రం నీరు కారణం కాదు. స్థానికంగా

**గుమ్మడి లక్ష్మీనారాయణ**
ఉపాధ్యాయుడు, నర్సంపేట, వరంగల్ జిల్లా.

ఉన్న దోమలను బ్రిండిల్స్ దోమలుగా, గోధుమ వర్ణపు దోమలుగా విభజించారు. ఇలా పాట్రిక్ ప్రోత్సాహంతో తన పరిశోధనను కొనసాగించారు.

మలేరియా పరాన్నజీవులు దోమ శరీరంలోకి ఒక ప్రత్యేకమైన పద్ధతిలో ప్రవేశిస్తుంటాయి. ఆ వ్యాధి కారకదోమ కుట్టినపుడు కొంత ద్రవము మానవ శరీరంలోకి ప్రవేశించడం వలన మలేరియా వస్తుందని రాస్ పరికల్పన చేశారు. దీని నిరూపణకోసం మలేరియా వ్యాధిగ్రస్తునికి ఒక దోమతో కుట్టించి ఆ దోమతో ఆరోగ్యవంతున్ని కుట్టించినా మలేరియా సోకలేదు. అంటే మలేరియాకు కారణమైన ప్రత్యేక దోమను గుర్తించి పరిశోధించసాగారు. 1897లో తన పరిశోధనను సికింద్రాబాద్‌లో మొదలుపెట్టారు. ఒకచోట గోడమీద మచ్చల రెక్కల దోమను గుర్తించి వాటిని ఛేదనం చేసి మైక్రోస్కోప్‌లో పరిశీలించారు. అలాగే వ్యాధిగ్రస్తుల రక్తం గ్రహించిన తర్వాత ఆ దోమలోని ప్రతి కణాన్ని మైక్రోస్కోప్‌లో పరిశీలించారు. 1897 ఆగస్టు 15న రాస్ సహాయకుడు తీసుకు వచ్చిన దోమల లార్వాలలో కొన్ని మచ్చల రెక్కల దోమలు కూడా ఉన్నాయి. మలేరియా రోగిని దోమ కుట్టేలా చేసి రక్తాన్ని పరిశీలించగా అర్ధచంద్రాకారపు నిర్మాణాలు కన్పించాయి. 1897 ఆగస్టు 20న మరొక దోమలో 12 మైక్రానుల వ్యాసమున్న స్పష్టమైన గుండ్రని కణాలు దోమ ఉదరభాగంలోని కణాల్లో నల్లని మచ్చలున్నాయి. ఆ దోమను ఆడ అనాఫిలస్ దోమగా కనుగొన్నారు. రాస్ కనిపెట్టిన మలేరియా సంక్రమణ మార్గము వరుసగా వ్యాధిగ్రస్తుని రక్తం, దోమ లాలాజల గ్రంథులు దోమకాటు ద్వారా ఆరోగ్యవంతునికి సంక్రమణ.

రాస్ మలేరియాకారకజీవి ప్లాస్మోడియంను దోమలో నిర్ధారించిన సంచలనాత్మక పరిశోధనకు 1902 లో నోబెల్ బహుమతి లభించింది. అనారోగ్యానికి గురైన రాస్ 1932, సెప్టెంబర్ 16 నాడు లండన్‌లో మరణించారు. రాస్ మలేరియా పరిశోధన స్మారకార్థం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో Ronald ross insitute of Parasitology విభాగాన్ని ప్రభుత్వం స్థాపించింది. ప్రతి ఏటా ఆగస్టు 20వ తేదీన రోనాల్డ్‌రాస్ కృషికి గుర్తింపు ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ మలేరియా నిర్మూలన దినంగా పాటించడం అనవాయితీగా మారింది. ప్రభుత్వం ప్రజలు మలేరియా రహిత ఆరోగ్య సమాజం కోసం పాటుపడటమే రోనాల్డ్ రాస్‌కు ఇచ్చే ఘనమైన నివాళి!

**సవరణ**

**యోజన జులై 2014 సంచిక** (పేజీ-37) **లో ప్రచురితమైన "జనాభా నియంత్రణ - సామాజిక బాధ్యత"**అనే వ్యాసంలో ప్రపంచ జనాభా 1981 జులై 11నాటికి 50కోట్లకు అని ముద్రించబడింది. దీనిని 500కోట్లుగా చదువుకోగలరు.

*67వ పేజీ తరువాయి...*

### హాజియా మార్జియా - కార్గిల్ నుంచి ఓ రాజకీయ ప్రేరణ

విచారకరమని' ఆమె నిట్టూర్పులు విడుస్తారు. లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కు 2008 నవంబర్‌లో కార్గిల్‌లో జరిగిన రెండవ సాధారణ ఎన్నికల ద్వారా ఆమె చిరకాల కృషి ఫలించింది. హిల్‌కౌన్సిల్‌చరిత్రలోనే ప్రప్రథమ మహిళా సభ్యురాలిగా సగర్వంగా ఎన్నికయ్యారు. ప్రతి ఒక్కరు రాజకీయాల్లో ప్రవేశించి వారి న్యాయబద్ధ హక్కులను సాధించుకోవాలని, తాను భౌతికవాదాన్ని నమ్మనని, తన జీవితాన్ని సామాజికసేవ, సమాజ అభివృద్ధికి అంకితం చేస్తానని కార్యదక్షత ఉన్న హాజియా స్పష్టమైన, ఖచ్చితమైన వాణిని వినిపిస్తున్నారు. కౌన్సిల్‌సభ్యురాలిగా తన నాలుగేళ్ళ పరిపాలనతో తన వాక్కులకు కట్టుబడి నిజమైన పరిపాలన అందించారు. ఒకరి నైపుణ్యతకు హోదాను కొలమానంగా తీసుకోకూడదనీ, తాను తన విధిని ఒక అధికారిగా కాకుండా ఒక నిబద్ధతగల పౌరురాలిగా నిర్వర్తిస్తానని ఆమె భరోసా ఇస్తున్నారు. ఆమె పలు నీటి కాలువల ఏర్పాటు, కాంక్రీటు ఫుట్‌పాత్‌లు, చాలా పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబరేటరీలను ఏర్పాటు చేశారు. ఉద్యోగావకాశాలు, ఆదేశ స్వయం సహాయక బృందాలకు ఆర్థిక తోడ్పాటు ఆమె పదవీకాలపు విజయాలు. ప్రతి బాలికకు బయటకు వచ్చి గౌరవ మర్యాదలతో పనిచేసుకునే హక్కు ఉందని తద్వారా ఆమె ఆదర్శప్రాయ పౌరురాలిగా ఎదగాలని హాజియా కాంక్షిస్తున్నారు. ఆమెలాంటి గట్టి మహిళను తాను చూడలేదని, ఆమె తాను పురుషులు ఎక్కువగా ఉన్న కార్యాలయంలో తాను మైనార్టీగా ఉండి కూడా సమాజాభివృద్ధిపై తన వాణిని వినిపించడంలో ఎపుడు వెనుకంజ వేయలేదని, ఆమె మాట్లాడితే పోట్లాడడానికి ఎవరూ సాహసించరనీ ఎందుకంటే ఆమె సరైన కారణంతో సరైన సమయంలో పని పూర్తిచేయడానికి కృతనిశ్చయురాలు కావడమేని స్థానికుడు హుస్సేన్ అంటారు. ఆమె ఎటువంటి రాజకీయ పార్టీల్లో సభ్యురాలు కానప్పటికీ స్వచ్చందంగా అవసరార్థులకు సహాయ సహకారాలు అందచేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటారు. ఆమె తన సోదరికి చెందిన సంప్రదాయ దుస్తులు, పరికరాలు, ఊలు, గ్లౌవ్స్‌లు, సాక్సులు విక్రయించే వ్యాపారంలో కూడా సహాయకారిగా ఉంటున్నారు. మహిళలకు కుటుంబ పోషణ, ఇతర అవసరాలు తీర్చే చాలా చిన్న పరిధి మాత్రమే ఉందనే తప్పుడు భావనకు అలవాటుపడ్డ మహిళలు, పురుషుల ధోరణి మార్చడంలో కృతకృత్యులయ్యారు. కార్గిల్ యువతకు ఆదర్శంగ నిలిచారు. మహిళలు పురుషులతో సమానంగా భుజానికి భుజంకలిపి పనిచేస్తూ పురుషులకంటే మెరుగ్గా రాణించగలరని నిరూపిస్తున్నారు. పదవి, ప్రచారంకోసం తాపత్రయ పడి ఏదో చేశామని చెప్పుకునే నేటి ప్రఖ్యాత నాయకులు చేస్తున్న దాని కంటే కార్గిల్ సమాజంకోసం హాజియా ఎంతో కృషిచేస్తున్నారు. ■

# చట్ట సభలలో మహిళా ప్రాతినిధ్యం - ఒక పరిశీలన

ఈనాటికి సమాజంలో, ఇళ్లలో మహిళలు, బాలికలు తగినంత గౌరవం లభించటంలేదు. మహిళలకు సరైన ప్రోత్సాహం కల్పించినట్లయితే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందనడానికి ఉదాహరణ 13 సంవత్సరాల పూర్ణిమ. ఈ గిరిజన యువతి అతి చిన్న వయస్సులో ఎవరెస్టు శిఖరం అధిరోహించింది. **మన జాతిపిత మహాత్మాగాంధీ మహిళలకు భాగస్వామ్యం కల్పించినపుడు సమాజ అభ్యున్నతి త్వరితంగా సాధ్యపడుతుందని ఏనాడో ప్రబోధించారు.** దాదాపుగా దేశ జనాభాలో సగం ఉన్న స్త్రీ మూర్తుల్ని సమర్థ మానవ వనరులుగా తర్చీదిద్దకుండానే సమానత్వం సాధికారతలంటూ ఊదరగొట్టే ప్రభుత్వాలు చట్ట సభల్లో మూడోవంతు రిజర్వేషన్లపై మాట పెగలడం లేదు. ప్రపంచ ఆర్థిక వేదిక (World Economic Forum) తెలియజేసిన దాని ప్రకారం స్త్రీ–పురుషులిరువురు దాదాపు సమాన హక్కులు అనుభవిస్తున్న దేశాలు ఆర్థికంగా ఎంతో పటిష్ఠంగా వున్నాయి. మహిళలు, బాలికలకు సరైన ఆరోగ్యం, వైద్య, ప్రజా ప్రాతినిధ్యం, మార్కెట్ వ్యవహారాలలో చోటు దక్కని దేశాలతో పోలిస్తే ఆదేశాలు సమర్థంగా ముందుకెళ్తున్నాయి. పురుషులతో సమానంగా మహిళ రైతులకు విత్తనాలు, ఎరువులు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో తెస్తే ప్రపంచంలో పోషకాహార లోపం ఎదుర్కొంటున్న ప్రజల సంఖ్య 10 కోట్ల నుంచి 15 కోట్ల దాకా తగ్గుతుందని ఐక్యరాజ్య సమితి వ్యవసాయ సంస్థ అంచనా వేసింది.

మహిళలకు ఓటు హక్కును డిమాండ్ చేసిన మహిళలకు రాజకీయ హక్కులను సాధించిన ఎమిలి డెవిసన్ 1872 అక్టోబర్ 11న జన్మించారు. 1919 సంవత్సరంలో మరణించారు. ఈమె అంత్యక్రియ సమయంలో **'ఉమెన్ సోషియల్ అండ్ పొలిటికల్ యూనియన్'** ఆవిర్భవించింది. ఈమె ద్వారా స్త్రీ వాదపు తొలి అడుగుపడింది. ఇలా పడిన అడుగు ఆతర్వాత అమెరికాలో మలి అడుగయింది. తరువాత 1960లో అమెరికాలో స్త్రీవాద ఉద్యమం ఆకాశానికి అందింది. భారతదేశంలో మొదటిసారిగా మహిళలు స్వదేశీ ఉద్యమంలో 1905–08 మహిళల ప్రస్థానం ప్రారంభమైంది. 1917 డిసెంబర్‌లో అనిబిసెంట్ మరియు కొంతమంది మహిళలు బ్రిటిష్ ప్రధాన కార్యదర్శిని కలిసి మహిళ ఓటు హక్కు గురించి డిమాండ్ చేశారు. 1918లో బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశంలో ఎన్నికల సంస్కరణల గురించి Word Economic Forumని నియమించింది. ఈ కమిటీకి కూడా మహిళా నాయకులు కలిసి తమ విన్నపాన్ని సమర్పించారు. ఈ కమిటీ భారతదేశంలో ఉన్న సాంఘిక పరిస్థితుల కారణంగా స్త్రీ ఓటు హక్కు గురించి ఆలోచిస్తామని హామి ఇచ్చి 1919లో ఓటు హక్కు కల్పించారు. ఈ హక్కును ఉన్నత కుటుంబాలలో ఉన్న చదువుకున్న స్త్రీలకు మాత్రమే కల్పించారు. మొదటిసారిగా బ్రిటిష్ కాలంలో 1921లో మద్రాస్, ముంబయిలలో జరిగిన ఎన్నికలలో మొదటిసారిగా మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 1923లో బెంగాల్‌లో, 1926లో పంజాబ్ మరియు మధ్య ప్రావిన్స్‌లలో, 1929 బీహార్ సంస్థానాలలో ఓటు హక్కును కల్పించారు. 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం మహిళలు మొదటిసారిగా ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హత సాధించారు. కాని 1935 నుండి 2014 వరకు మహిళలకు సంపూర్ణమైన స్థాయిలో పార్లమెంటు మరియు అసెంబ్లీలలో సరియైన ప్రాతినిధ్యం కల్పించిన దాఖలాలు లేవు.

**కొన్ని ముఖ్యమైన మహిళా చట్టాలు**

**1) మహిళ పోలీస్ స్టేషన్‌లో సపోర్ట్ సెంటర్లు :** మహిళల సమస్యలను పోలీస్ స్టేషన్‌లు సమర్థవంతంగా పరిష్కరించని కారణంగా మొదటిసారిగా మహారాష్ట్రలో మహిళా సపోర్ట్ సెంటర్లను ప్రారంభించారు. ఈ విధానాన్ని 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరంగల్, అనంతపురం, కరీంనగర్ మొదలగు జిల్లాలో ప్రారంభించారు. దీని ప్రధాన ఉద్దేశ్యం మహిళల సమస్యలను సత్వరంగా పరిష్కరించడం.

**2) ఐ.పి.సి. 376 – స్త్రీలపై అత్యాచారం :** స్త్రీకి ఇష్టం లేకుండా ఆమెను బలవంతంగా కాని లేక బెదిరించిగాని ఆమెపై అత్యాచారం చేసినా లేక ఆమెకు మతిస్థిమితం లేకపోయినా, మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేసినా, అతడు అత్యాచారనేరం చేసినవాడు అవుతాడు.

**అజ్మీరా శంకర్,** డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్

ఈ నేరం క్రింద జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తారు.

**3) ఐ.పి.సి. 498 – గృహ హింస చట్టం :** భారతీయ శిక్షా స్మృతిలోని 498 గృహ హింస చట్టానికి అధనంగా 498ఏ చేర్చేవరకు అత్తింట హింసకు గురవుతున్న మహిళలకు ఊరటనిచ్చే సెక్షనేది లేదు. ఈ చట్టం ప్రకారం డబ్బుకోసం భార్యని భర్తే కాకుండా అతని బంధువులు, తల్లీ తండ్రి ఆడపడుచులు హింసిస్తే అది నేరం అవుతుంది.

**4) ఐ.పి.సి. 304బి :** పెళ్ళైన ఏడు సంవత్సరాలలో ఎవరైనా స్త్రీ కాలిన గాయాలవల్లగానీ, శరీరాన్ని అయిన ఇతర గాయాల వల్లగానీ అనుమానాస్పద స్థితిలో మరణించి, ఆమె మరణానికి ముందు ఆమె భర్తగాని, బంధువులుగా కట్నం గురించి క్రూరంగా ప్రవరిస్తే అది వరకట్న నేరం అవుతుంది.

- ప్రసూతి సౌకర్య హక్కుల చట్టం, 1961 ప్రకారం మహిళలకు 180 రాజుల ప్రసూతి సెలవులను ఇస్తుంది.
- లింగనిర్ధారణను నిలువరించి మహిళలను రక్షించటం కోసం భారత ప్రభుత్వం 1994లో పి.ఎన్.డి.టి. చట్టాన్ని అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం లింగ నిర్ధారణ చట్టపరంగా నేరం.
- బాల్య వివాహాలను రూపుమాపాలనే ఉద్దేశంలో 2008 లో బాల్య వివాహాల నిరోధక చట్టం రూపొందించారు.

**మహిళా రిజర్వేషన్ బిల్లు**

సమాజంలో వెనుకబాటకు గురైన వారికి ప్రత్యేక హోదా కల్పించి వారి అభివృద్ధికి సహాయం అందించటం రిజర్వేషన్ విధానం యొక్క ముఖ్య ఉద్దేశం. సమాజంలో వెనుకబడిన తరగతులకు చెందిన ఎస్.సి., ఎస్.టి., బి.సి.లతో పాటు మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్‌ను కల్పించాలని చాలా సంవత్సరాలుగా మహిళ సంఘాలు ఉద్యమాలు చేయగా భారత ప్రభుత్వం మొదటిసారిగా మహిళల స్థితిగతులపై అధ్యయనం చేయటంకోసం 1971లో ఫుల్ రేణు గుహ సారథ్యంలో కమిటీని నియమించి ఈ కమిటీ మూడు సంవత్సరాలు పరిశీలించి 1974లో దేశంలో తొలిసారిగా మహిళల పరిస్థితిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం క్షేత్రాస్థాయిలో స్థితిపై వాస్తవాలను కళ్లకు కట్టింది. సామాజిక ఆర్థిక రంగాలలో మహిళల దయనీయ స్థితిని వెల్లడించిన ఆ నివేదిక ముఖ్యంగా శిశుమరణాలు, స్త్రీ, పురుష నిష్పత్తి, నిరక్షరాస్యత వంటి విషయాలలో స్త్రీల వెనుకబాటుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కమిటీ అధ్యయనం నిర్వహించిన దశలో దేశంలో స్త్రీ–పురుష నిష్పత్తి 1000–930 గా ఒకటి నుంచి అయిదేళ్లలోపు బాలికా శిశు మరణాలు ఏటా వెయ్యికి 95 గా ఉన్నాయి. మహిళల అక్షరాస్యత 20 శాతానికి అటు ఇటుగా ఉంది. తరువాత 40 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత మహిళ వాస్తవ పరిస్థితులపై పామ్ రాజ్‌పుత్ నేతృత్వంలో యు.పి.ఏ. సర్కారు ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి బృందం. 2014 ఫిబ్రవరిలో ప్రాథమిక నివేదికను మహిళ–శిశు అభివృద్ధి శాఖ మంత్రికి అందజేసింది. ఈ నివేదికల ప్రకారం దేశంలో పిండదశ నుంచే గండాలను ఎదుర్కొంటున్న ఆడ శిశువులను మొగ్గలోనే నులిమేస్తున్న కారణంగా స్త్రీ–పురుష నిష్పత్తి వెయ్యికి 940 దగ్గరగానే వుంది. మొత్తం 45 లింగ నిర్ధారణ కేంద్రాలు ప్రభుత్వం అనుమతితో ఉండగా అనుమతి లేని సెంటర్లు దేశంలో చాలా వున్నాయి. వీటి ద్వారా అనుమతి లేని చోట నిర్ధారణలు జరిపి గర్భస్రావం తల్లి ఇష్టం లేకుండా జరిపించే సంఘటనలు దేశంలో చాలా జరుగుతున్నాయి. స్త్రీ పురుష సమానత్వానికి తన ఆవిర్భావ లక్ష్యాలోనే చోటు కల్పించిన ఐక్యరాజ్య సమితి, మహిళలపై అన్ని రకాల దుర్విచక్షణను అంతమొందించే సమగ్ర కార్యచరణను 1979 నాటికి సర్వ ప్రతినిధి సభలోనే ఆమోదించింది. దానికి కట్టుబడటంతో ప్రభుత్వం నిర్లక్ష్యం మహిళలకు సమానత్వం సాధికారతను ఎండమావులుగా మార్చేస్తోంది. ఈ విధానంతో ప్రభావితమైన భారత ప్రభుత్వం ఐదవ ప్రణాళిక (1974–79) కాలంలో మహిళలపై వివక్షను తగ్గించుటకు కొన్ని పథకాలను రూపొందించింది.

రాజీవ్ గాంధీ ప్రభుత్వ సమయంలో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును 1989 సంవత్సరంలో పార్లమెంటులో ప్రవేశ పెట్టారు. ఈ సవరణ చట్టం పి.వి.నరసింహారావు కాలం 24 ఏప్రిల్, 1993న ఆమోదించారు. 73వ రాజ్యాంగ సవరణ బిల్లు మహిళల సాధికారత చరిత్రలో మైలురాయి వంటిది. దీని వల్ల అధికార వికేంద్రీకరణ జరిగి గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు రాజకీయాలలో పాలు పంచుకునే అవకాశం లభించింది. దీని ద్వారా స్థానిక సంస్థలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించారు మరియు పంచాయతి రాజ్ సంస్థల అధ్యక్ష పదవులలో మూడవ వంతు స్థానాలు మహిళలకు కేటాయించారు. తద్వారా రాజకీయాల్లో మహిళలకు ప్రాతినిధ్యం పెరుగుతుంది. దీని ద్వారా మహిళల యొక్క సమస్యలను రాజ్యాంగబద్ధ సంస్థలలో పోరాడి సాధించుకోవడానికి వీలు కలుగుతుంది. వెనుకబడిన తరగతులకు చెందిన ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు రాజకీయాలలో భాగస్వామ్యం లభించింది. ఈ చట్టం ద్వారా వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధి కొరకు ఐ.టి.డి.ఏ., డి.ఆర్.డి.ఏ.ఐ. ఎస్.సి., ఎస్.టి. విత్త సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి చేయూత నివ్వడం జరిగింది. 74వ రాజ్యాంగ సవరణ మూలంగా పట్టణ ప్రాంతాలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ రెండు చట్టాలు మహిళలకు ప్రగతిని సాధించుటలో చాలా కృషి చేశాయి.

భారత ప్రభుత్వం మహిళల సమస్యలను పరిష్కరించుటకు జాతీయ మహిళ కమిషన్ ఏర్పాటుకు 1990 సంవత్సరంలో తీర్మానం చేయగా 1992 లో ఏర్పడింది. ఇందులో ఒక చైర్‌పర్సన్, ఐదుగురు సభ్యులుంటారు. వీరిని రాష్ట్రపతి నియమిస్తారు. దీని మొదటి చైర్మెన్

జయంతి పట్నాయక్. ఇది మహిళల సమస్యలను పరిష్కరించటంతో పాటు మహిళల అభివృద్ధి, సాధికారతకు అహర్నిశలు కృషి చేస్తుంది. 1996లో "యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్" మొట్ట మొదటిసారిగా లోకసభ మరియు రాష్ట్రాల విధాన సభలలో మహిళల కోటాను రూపొందించారు. 1998-1999 లో ప్రవేశ పెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లు వివిధ కారణాలతో వీగిపోవటం జరిగింది. తిరిగి 2008లో యు.పి.ఏ.-1 ప్రభుత్వం మహిళ రిజర్వేషన్ బిల్లును రాజ్య సభలో ప్రవేశపెట్టారు. బిల్లు పాస్ కాలేదు. దీని తరువాత యు.పి.ఏ.-2 ప్రభుత్వం 2013లో 108వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు చట్ట సభలలో 33శాతం రిజర్వేషన్ కల్పించటం జరిగింది. కాని అమలు చేయటంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. 2014 మోడి ప్రభుత్వంలో ఏడుగురు మహిళ మంత్రులున్నారు. ఈ ప్రభుత్వం సమయంలో కొంత ఊరట లభించింది. కాని నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వంలో మహిళల ప్రాధాన్యతను పూర్తిగా విస్మరించటం జరిగింది. తెలంగాణలో మొత్తం 119 స్థానాలుండగా మహిళల సభ్యుల సంఖ్య 10కి మించలేదు మరియు గమనించదగ్గ మరో విషయం ప్రభుత్వం మంత్రులలో ఒక మహిళ ప్రతినిధి లేకపోవటం గమనార్హం. రాజకీయాలలో మహిళ భాగస్వామ్యం కల్పిస్తున్న దేశాలు చాలా వరకు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి. అవి ప్రధానంగా

**మహిళ రిజర్వేషన్ ఇతర దేశాలలో**

రువాండా దేశం ప్రపంచంలో మహిళలకు 56 శాతం కంటే ఎక్కువ సీట్లు కేటాయిస్తుంది. స్వీడన్ (47శాతం), దక్షిణాఫ్రికా (45శాతం), ఐస్‌లాండ్ (43శాతం), అర్జెంటినా (42శాతం), నెదర్లాండ్ (41శాతం), నార్వే మరియు సెనెగల్ (40శాతం). పాకిస్తాన్ (22శాతం), చైనా (30శాతం) మహిళ సభ్యులను నియమిస్తున్నారు.

ప్రపంచంలో మొదటిసారిగా మహిళలకు ఆస్తిపరమైన హక్కులను కల్పించిన దేశం చైనా.

**భారత లోక్‌సభలో మహిళ సభ్యులు**

| సంవత్సరం | మొత్తం స్థానాలు | మహిళ సభ్యులు | మొత్తం శాతం |
|---|---|---|---|
| 1952 | 499 | 22 | 4.4 |
| 1957 | 500 | 27 | 5.4 |
| 1962 | 503 | 34 | 6.8 |
| 1971 | 521 | 31 | 5.9 |
| 1977 | 544 | 19 | 3.5 |
| 1980 | 544 | 28 | 5.1 |
| 1984 | 517 | 44 | 8.1 |
| 1989 | 544 | 27 | 5.2 |
| 1996 | 543 | 40 | 7.4 |
| 1998 | 543 | 43 | 7.9 |
| 1999 | 543 | 49 | 8.8 |
| 2004 | 543 | 45 | 8.2 |
| 2009 | 543 | 59 | 10.1 |
| 2014 | 543 | 61 | 12.3 |

భారత ప్రభుత్వం 2009 ఆగస్టు 27న మహిళ సాధికారతను సమర్థిస్తూ మరో ముందడుగు వేసింది. మహిళలకు పంచాయతి రాజ్ వ్యవస్థలో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బీహార్ మొదట మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించింది. దేశంలో 2,52,000 పంచాయతీలు మహిళలకు కేటాయించారు. కేంద్ర మంత్రివర్గం ఈ బిల్లును ఆమోదించి, 243డి నిబంధనలో చేర్చారు. దేశంలో మొత్తం 28 లక్షల పంచాయతీలకు ఎన్నికైన సభ్యులలో 9.7 లక్షల మంది మహిళలున్నారు. ఇందులో బీహార్‌లో అధికంగా 54.1శాతం ఉండగా తరువాత ఆంధ్రప్రదేశ్‌లో 50శాతం, కర్ణాటకలో 42.9శాతం కేటాయించింది.

**2014 బడ్జెట్‌లో మహిళ అంశాలు**

2014 జులై 10న ప్రవేశ పెట్టిన బడ్జెట్ మహిళల కోసం వినూత్న పథకాన్ని ప్రారంభించింది. 'బేటి బచావ్, బేటి పడావ్' అనే పథకానికి 100 కోట్లు కేటాయించింది. రాష్ట్రాలలో మహిళల భద్రత మీద ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు 'సేఫ్టీ ఫర్ ఉమెన్ ఆన్ పబ్లిక్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్' పేరుతో పథకాన్ని 50 కోట్లు కేటాయించింది. పెద్ద నగరాలలో మహిళలపై నేరాలు పెరుగుతున్నందు 'క్రైసిస్ మేనేజ్‌మెంట్ సెంటర్స్' ఏర్పాటుకు పూనుకుంది. కేంద్ర హోంశాఖ వీటికి నిర్భయ ఫండ్ నిధి నుండి నిధులు అందుతాయి. గ్రామీణ కూలీలు, పేదలు, రైతులతోపాటు ప్రత్యేకించి మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా ప్రతి ఇంటికి రెండు బ్యాంకు అకౌంట్లు ఉండేలా ప్రయత్నిస్తోంది. భారతీయ పురుషాధిక్య సమాజంలో ఆర్థిక నిర్వహణ మహిళల చేతుల్లో ఉంటేనే ఆ కుటుంబం నిలదొక్కుకుంటుంది. ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాదేశిక ప్రాంత పరిధిలోని అన్ని జిల్లాల్లో ఈ ఏడాది సంక్షోభ నిర్వహణ కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదన, ఆయా ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులలో వేటి ఏర్పాటు, నిర్భయ ఫండ్ నుంచి నిధులు కేటాయింపు. జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం. 'ఆజీవిక' కేంద్ర మహిళ స్వయం సహాయక సంఘాలకు నాలుగు శాతం వడ్డీతో ఇస్తున్న బ్యాంకు రుణ సహాయం మరో వంద జిల్లాలకు పొడిగింపు, ప్రస్తుతం ఈ వసతిని వర్తింప చేస్తున్న జిల్లాలకు అదనంగా మారోవంద జిల్లాలోని మహిళ స్వయం సహాయక సంఘాలు ఈ ప్రయోజనాన్ని పొందే అవకాశం కలిగింది. ఆడపిల్ల సంక్షేమానికి అ్యధిక ప్రాధాన్యతనిస్తు వారి అభ్యున్నతి కోసం కొత్తగా ప్రత్యేక చిన్న తరహా పొదుపు పథకం. దేశం అభివృద్ధి పథంలో పమనించాలంటే మహిళలను రాజకీయాలలో భాగస్వామ్యం చేయటంతో పాటు వారికి చేయూత ఇవ్వవలసిన అవసరం వుంది. ■

# భూతాపం- మానవాళి భవిష్యత్తు

పర్యావరణంలో తీవ్రమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. హిమానినదాలు వేగంగా కరిగిపోతున్నాయి. సముద్రమట్టాలు ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. ఫలితంగా తీర ప్రాంతాలు అన్నీ కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. రుతుపవనాలరాక అయోమయంలో పడిపోతోంది, అసలు ఇంతకీ పర్యావరణానికి ఏమైంది? వాతావరణంలో ఈ భీకర మార్పులకు కారణమేంటి? ఈ ప్రశ్నలన్నింటికి ఒకే సమాధానం అదే 'భూతాపం' (గ్లోబల్ వార్మింగ్).

అసలు భూతాపం అంటే ఏమిటి? దానివలన మానవులకి వాటిల్లే నష్టమేంటి? శాస్త్రవేత్తల ప్రకారం ఈ భూతాపానికి ప్రధాన కారణం మానవాళి చర్యలు. వాటివలన గ్రీన్ హౌస్ వాయువులు వాతావరణంలో అవసరమైన దానికంటే ఎక్కువ మోతాదులో విడుదల కావటంవలన భూమి యొక్క ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతోంది. ముఖ్యంగా కార్బన్‌డైఆక్సైడ్, మీథేన్ వంటి గ్రీన్ హౌస్ వాయువులు వాతావరణంలో సహజంగానే ఉండి భూమిపై రేడియో ధార్మికతను తగ్గించి ఉష్ణోగ్రతలను నియంత్రిస్తాయి. కానీ నేడు వాటి ఉత్పత్తి విపరీతంగా పెరిగిపోవటంవలన ఉష్ణోగ్రతలను నియంత్రించాల్సిన ఈ వాయువులే వేడిని పెంచేస్తున్నాయి. నేడు ప్రపంచ వ్యాప్తంగా శిలాజ ఇంధనాల వాడకం రోజు రోజుకు పెరుగుతుంది. తద్వార గ్రీన్ హౌజ్ వాయువులు వాతావరణంలోకి పెద్ద సంఖ్యలో చేరుతున్నాయి. వాతావరణంలోకి చేరే కార్బన్‌డైఆక్సైడ్ వేడిని గ్రహించి పరిసరాలు విపరీతంగా వేడెక్కేలా చేస్తుంది. ఉదాహరణకు ఒక్క హైదరాబాద్ నగరంలోనే రోజుకు దాదాపు 30 లక్షలకు పైగా వాహనాలు రోడ్లపై పరుగు తీస్తున్నట్లు అంచనా. వాటి నుండి వెలువడే కార్బన్‌డైఆక్సైడ్ ఎంత పరిమాణంలో ఉంటుందో ఊహించవచ్చు.

సూర్యుని నుండి వచ్చే మొత్తం వేడి భూమికి చేరకుండా అడ్డుకునే ఓజోన్ పొరకు మనం నిత్యం ఉపయోగించే క్లోరోఫ్లోరో కార్బన్‌వలన ఏర్పడిన రంధ్రం రోజురోజుకు పెరుగుతుండడంతో భూమి యొక్క ఉష్ణోగ్రత తీవ్ర స్థాయిలో రెట్టింపు అవుతుంది. ప్రపంచంలో విడుదల అవుతున్న మొత్తం కార్బన్‌డైఆక్సైడ్ లో 25శాతం వాటా థర్మల్ పవర్ ప్లాంట్‌దే. తద్వారా ప్రకృతి సమతల్యము దెబ్బతింటుంది. విచ్చలవిడిగా చెట్లు నరికివేయడం కూడా ఉష్ణోగ్రతల్లో మార్పులకు ప్రధాన కారణమని చెబుతున్నారు. తరిగిపోతున్న అడవులను కాపాడుకోమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

గతంలో సముద్ర తీరానికి చాలా దూరంలో జనవాసాలు ఉండేవి కాబట్టి సముద్ర తీరం నుండి చల్లగాలులు భూమి మీదకు వీచేవి కాని ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. సముద్ర తీరంలోనే జనవాసాలు వెలుస్తున్నాయి. సర్వేల ప్రకారం మూడు అడుగుల ఎత్తులో 100 మిలియన్ల ప్రజలు నివసిస్తున్నారు. దీంతో సముద్రగాలులు భూమి మీదకు వచ్చే అవకాశం తగ్గిపోయింది. వేడి పెరిగిపోవటానికి ఇది కూడ ఒక కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉష్ణోగ్రత రెండు డిగ్రీలు పెరిగితే సముద్ర మట్టాలు విపరీతంగా పెరిగి భారతదేశంలోని ముంబయి , కొలకత లాంటి తీరప్రాంతాల నుండి సుమారు ఏడు మిలియన్ల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించవలసి వస్తుందని ఇందిరా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ వారు తేల్చేశారు. ఈ క్రింది అంశాలను పరిశీలిస్తే భూతాపం తీవ్రత ఏ స్థాయి ఉందో అర్థం అవుతుంది.

1) వాతావరణ మార్పులపై ప్రపంచ వాతావరణ సంస్థ, ఐక్యరాజ్య సమితి అధ్వర్యంలో 1998 సం.లో ఏర్పాటు చేసిన అంతర్ ప్రభుత్వాల బృందం (ఐ.పి.సి.సి) 2007 నివేదిక ప్రకారం భూతాపం వలన ఈ శతాబ్దం చివరి నాటికి సముద్ర మట్టాలు 7 నుండి 23 ఇంచుల మేర పెరుగనున్నాయి.
2) 1880 సం. నుండి భూమి యొక్క సరాసరి ఉష్ణోగ్రత 1.4 ఫారన్ డిగ్రీలు పెరిగింది.
3) గడిచిన 400 సం.రాలలో 20వ శతాబ్దంలో చివరి మూడు దశాబ్దాలు అత్యంత వేడి నమోదైన సంవత్సరాలు అని వాతావరణంపై జరిగిన అధ్యయనాలు చెబుతున్నాయి.
4) మల్టీనేషనల్ ఆర్కిటిక్ క్లైమేట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ వారు 2000–2004 సం.ల మధ్య చేసిన సర్వే ప్రకారం అలస్కా, పశ్చిమ కెనడా, రష్యాలలో సాధారణ ఉష్ణోగ్రత రెండింతలైంది.
5) 2040 సం. నాటికి ఆర్కిటిక్ ప్రాంతంలోని మొత్తం మంచు కరిగిపోయి మంచురహిత ప్రాంతంగా తయారుకానుంది.

**కొల్లు శ్రీనివాస్**
జూనియర్ లెక్చరర్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, నల్గొండ జిల్లా. e-mail : srinivaskollu007@gmail.com

6) 40 సం.లలో మోంటానా హిమానీనది జాతీయ పార్కులో 150 హిమానీనదాలు ఉండేవి. కానీ ప్రస్తుతం 25 మాత్రమే ఉన్నాయి.

7) గడిచిన 2 వేల సం.లలో కూడ పెరిగినంత స్థాయిలో సముద్ర మట్టం చివరి 100 సం.రాలలోనే ఏడు అంగుళాల స్థాయికి పెరిగింది. దీనిని బట్టి మంచు కరిగే తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. ఈ పరిణామం తీరప్రాంత ప్రజల్లో కలకలం రేపుతుంది.

8) 2000-09 దశాబ్దం అత్యంత ఎక్కువ ఉష్ణోగ్రత నమోదైన దశాబ్దంగా శాస్త్రవేత్తలు గుర్తించారు.

9) 2011 లెక్కల ప్రకారం ప్రతి సెకనుకు 1000 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ వాతావరణంలో విడుదల చేయబడుతుంది.

10) పారిశ్రామిక విప్లవం ప్రారంభించబడిన వాటి నుండి భూమిపై కార్బన్‌డై ఆక్సైడ్ స్థాయి 34 శాతం మేర పెరిగింది.

11) 2100 సంవత్సరం నాటికి భూమి యొక్క సాధారణ ఉష్ణోగ్రత 5.8 డిగ్రీలు పెరగనుందని అంచనా.

ఈ వైపరీత్యాలను పరిశీలించినట్లైతే రానున్న కాలంలో ఇప్పుడున్న భూగోళం స్వరూపమే మారిపోయే ప్రమాదం లేకపోలేదు.

**నదుల భవితవ్యం ప్రశ్నార్థకం**

హిమాలయాలలో మొత్తం 55 వేల హిమానీనదాలు కలవు. ఇవి ప్రస్తుతం ప్రమాదపుటంచున ఉన్నాయి. ఇవన్నీ కరగిపోతే అక్షరాల 200 కోట్ల మంది ప్రజల బ్రతుకులు ఛిద్రమవుతాయి. వీటిపై ఆధారపడిన నదులు ఎండిపోతాయి, దీంతో ఈ నదులపై నిర్మించిన ప్రాజెక్టులు నిరుపయోగం అవుతాయి.

భారతదేశంలోని జీవనదులకు మూలాధారం హిమానీనదాలు భూగోళంలో మరెక్కడా లేనంతగా హిమాలయాలలోని హిమానీనదాలు కరిగిపోతున్నాయి. జియాలజిస్టుల సర్వే ప్రకారం గంగా నదికి మూలాధారమైన గంగోత్రి హిమానీనదం 6 నెలల కాలంలో 15 మీటర్ల మేర కరిగిపోయింది. కొన్ని కోట్లమందికి జీవనోపాధి ఈ గంగ.

చైనా నదులకు అత్యంత కీలకమైన హిమానీనదం "మింగ్ యాంగ్" ఇది 40 ఏళ్ళలో ఏడు శాతం మేర కుచించుకు పోయింది. కేవలం వైశాల్య తగ్గటం మాత్రమే కాదు. మందం కూడా వేగంగా తగ్గిపోతుంది. ఈ ప్రాంతంలోని హిమానీనదాలలో 2/3 వంతు మరో 40 ఏళ్ళలో కరిగిపోతాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దీనివలన తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని చైనా కరువుతో అల్లాడిపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భూతాపం మరో రెండు డిగ్రీలు పెరిగితే డాన్యుబ్, మిసిసిపి, అమేజాన్, ముర్రే, డార్లింగ్ నదులు ప్రవాహ తీవ్రతను కోల్పోతాయి. నైలు, గంగానది తీవ్రత 20శాతం పెరుగుతుంది. ఈ రెండు నదులలో వర్షాకాలం మాత్రమే నీటిమట్టం పెరుగుతుంది. ఎండాకాలంలో మాత్రం తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు తప్పవంటున్నారు. ప్రమాదపుటంచున ఉన్న ఈ నదీ వ్యవస్థను కాపాడుకోకపోతే ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల మధ్య జరిగే యుద్ధాలు కేవలం నీటికోసం మాత్రమే జరుగుతాయనటంలో అతిశయోక్తి లేదు.

**ఆర్థిక వ్యవస్థపై ప్రభావం**

భూతాపం తన పంజాను ఆర్థిక వ్యవస్థపై కూడా విసురుతుంది. ఈ గ్లోబల్ వార్మింగ్‌లలో కనుమరుగైపోతున్న నదులవలన నీటికొరత తీవ్రతరమై వ్యవసాయ భూములన్నీ ఎడారులవుతాయి. పచ్చటి నేలలు పెనువిపత్తులకు నాశనం అవుతాయి. ఊహించని వరదలు ప్రపంచాన్ని ముంచేస్తాయి. ఫలితంగా ఆర్థిక వ్యవస్థపై పెనుభారం పడుతుంది. 2025 నాటికి తీవ్ర ప్రమాదంలో చిక్కుకునే దేశాలలో భారత్ ఒకటిని బ్రిటీషు ప్రమాద నివారణ సలహా సంస్థ "మాఫిల్ క్రాఫ్ట్" తన వార్షిక నివేదికలో వెల్లడిరచింది. దాని ప్రకారం వచ్చే 30 ఏళ్ళలో విపరీత వాతావరణ పరిస్థితుల కారణంగా ఆర్థికంగా దెబ్బతినే నగరాలలో కోల్‌కత, ముంబయిలు ఉన్నాయి.

వాతావరణ మార్పులవలన ప్రపంచ ఆర్థిక ఉత్పాదనలో 31 శాతం వరకు కోల్పోవలసి రావచ్చు. భూతాపం పెరిగి సంభవిస్తున్న వరదలు, తుఫానులు, కరువులు వంటి ఉత్పాతాలవలన ప్రపంచం గడిచిన 30 ఏళ్ళలో నాలుగు లక్షల కోట్ల డాలర్లమేర నష్టపోయిందని 25 లక్షల మందికిపైగా మరణించారని ప్రపంచ బ్యాంకు తెలియ చేసింది. ఈ వాతావరణ మార్పులు ముఖ్యంగా పేద, మద్యాదాయ దేశాల స్థూల దేశీయోత్పత్తి (జి.డి.పి.) ని దారుణంగా దెబ్బ తీస్తున్నాయి. 2010లో సెయింట్ లూసియాపై విరుచుకుపడ్డ హరికేన్ థామస్ ఆ దేశ జి.డి.పి. లో 43శాతం తుడిచి పెట్టేసింది.

భారత్‌లాంటి వ్యవసాయధార దేశంలో వాతావరణ మార్పుల కారణంగా ఉత్పాదికశక్తి క్షణించి జి.డి.పి.లో ప్రాధమిక రంగం వాటా గణనీయంగా తగ్గిపోతుంది. పర్యావరణ మార్పుల కారణంగా మరో మూడు దశాబ్దాలలో గ్లోబల్ జి.డి.పి. అస్తవ్యస్థం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. భూతాపానికి ఏటా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తిలో 1.6 శాతం (1.2 లక్షల కోట్లు) తడిచిపెట్టుకు పోతాయని గణాంకాలు చెబుతున్నాయి.

**4వ డిగ్రీ**

ఇప్పుడు ప్రపంచం మొత్తాన్ని 4వ డిగ్రీ వణికిస్తోంది. భూ ఉష్ణోగ్రతలు 4 డిగ్రీలు పెరిగితే జరిగే పరిణామాలు ఊహించటం కష్టమే అంటున్నారు పర్యావరణ వేత్తలు. ప్రపంచ బ్యాంకు, ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలన్నీ ఇప్పుడు 4వ డిగ్రీ ప్రళయం మీద ప్రపంచాన్ని అప్రమత్తం చేసే పనిలో పడ్డాయి. కార్బన్స్ విడుదలను తగ్గిస్తే తప్ప ఈ ముప్పు నుండి తప్పించుకోవటం సాధ్యంకాదని నిపుణులు తేల్చేస్తున్నారు. ఉష్ణోగ్రత ఏమాత్రం పెరిగినా ప్రపంచం పెనుముప్పువైపు పరుగు పెడుతున్నట్లే లెక్క. ఐ.పి.సి.సి. అధ్యయనాల ప్రకారం ప్రపంచ ఉష్ణోగ్రతలు తొందరతోనే రెండు డిగ్రీలు పెరుగుతాయని ప్రకటించింది. ■

మన జాతీయ జెండాకు

జరుగుతున్న అవమానాలను గుర్తించి

కేంద్ర ప్రభుత్వం

ప్లాస్టిక్ త్రివర్ణ పతాకాలను

అమ్మడాన్ని, వినియోగించడాన్ని

తక్షణమే నిషేధించింది.

ఈ ఆదేశాన్ని ఉల్లంఘించిన వారికి

జామీను లేని

మూడు సంవత్సరాల

కారాగార శిక్ష.



Publishing date 10th August 2014, posted on 14 August, 2014

Yojana (Telugu) August, 2014 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2012-14


# అందరికీ నచ్చే
# విజ్ఞానాన్ని పంచుదాం
# మనం పుస్తకాల ద్వారా




**ప్రచురణల విభాగం**

**సమాచార – ప్రసార మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం**

e-mail : dpd@sb.nic.in, businesswing@gmail.com

website : publicationsdivision.nic.in

Now on Facebook at www.facebook.com/publicationsdivision


Printed and Published by Ms. Ira Joshi, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288